22-07Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:41 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
22-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 172, పేజీలు : 10+6 వెల : 6.50

లలితసంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇకలేరు 2లో
రాజ్యసభ ప్యానెల్ వైస్‌చైర్మన్‌గా విజయసాయి


శుక్రవారం పోలవరం వద్ద వరద ఉధృతి దృశ్యం


ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్న వరద

## ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత
### మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద నిలకడగా వరద

**ధవళేశ్వరం,జూలై 21, ప్రభాతవార్త:** అఖండ గోదావరికి వరదల సీజన్ గత యేడాదితో పోలిస్తే ఈ సీజన్ ఆలస్యంగా మొదలైంది. గత నాలుగు రోజులనుండి అల్పపీడన ప్రభావంతో గోదావరి వరద ఉధృతి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వచ్చినా, వరద ఉధృతి శుక్రవారం సాయంత్రం నుండి నెమ్మదిగా తగ్గుతూ వస్తోంది. భద్రాచలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 43.70 అడుగులకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, అనంతరం శుక్రవారం ఉదయం గం:11లు నుండి ≫2

## పేదల ఇళ్ల నిర్మాణం కేసులో హైకోర్టు తీర్పు వాయిదా




**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో సీఆర్డీఏ పరిధిలోని ఆర్‌జోన్ -5 భూముల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఆర్‌జోన్-5 భూముల్లో నివేశన స్థలాలు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ,. స్టేను కోరుతూ ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టులను అమరావతి ప్రాంత రైతులు ఆశ్రయించారు. అయితే వారికి ప్రతికూలరీతిలో ఉభయకోర్టులు తీర్పును ఇచ్చాయి. దీంతో ఈ ప్రాంతంలో పేదలకు భూములను ఏపీ ప్రభు త్వం ఇళ్ళ స్థలాలను కేటాయించింది. ఇక్కడ ఇళ్ళ నిర్మాణానికి సన్నద్ధమవుతుంది. దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఇళ్ళ నిర్మాణానికి అనుమతిని ఇవ్వలేదని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్ళను నిర్మించకుండా న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జీవో నెంబరుపై 45పై హైకోర్టు,సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదని, కాబట్టి నిర్మాణాలు చేసుకోవచ్చని అర్థమని ప్రభుత్వ న్యాయవాదులు తమ వాదనను ధర్మాసనానికి వివరించారు. గత ప్రభుత్వం ఇక్కడ 1652 ఎకరాలను విక్రయిస్తే స్పందించన వారు. పేదలకు ఇళ్ళస్థలాలను ఇచ్చి,ఇళ్ళు నిర్మించి ఇస్తుంటే అడ్డుకుంటున్నారని న్యాయవాదులు వా దనలు విన్పించారు. ప్రతివాదులన్యాయవాదులు ఈ భూములను రైతులుపూర్తిగా సీఆర్డీఏకి అప్పగించలేదనివాదించారు. భూ ములపై ప్రభుత్వానికిగాని,సీఆర్డీఏకిగాని హక్కులేదని వాదించారు. ఉభయ వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పునురిజర్వు చేసినట్లు ప్రకటించింది.

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్


శుక్రవారం చేనేత కార్మికుల ఖాతాల్లో నేతన్న నేస్తం నగదు బటన్ నొక్కి జమ చేస్తున్న సీఎం జగన్

### సీఎం జగన్ ఎద్దేవా
### దత్తపుత్రుని అసత్యప్రచారాన్ని ఎవరూ నమ్మరు
### వెంకటగిరిలో ఐదోవిడత 'నేతన్న నేస్తం' నగదు బటన్ నొక్కి జమచేసిన సీఎం

**వెంకటగిరి, జులై 21, ప్రభాతవార్త:** మాజీ సీఎం చంద్రబాబునాయుడు దగ్గర దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ వలంటీరుగా పని చేస్తున్నారని సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలో ఐదో విడత నేతన్న నేస్తం నగదు ల్యాప్‌టాప్ బటన్‌నొక్కి చేనేత కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి దత్తపుత్రుడు బాబుకు వలంటీరుగా పని చేస్తున్నట్లు విమర్శించారు. దత్తపుత్రుడు బాబు దగ్గర ప్యాకేజీ తీసుకొని విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. దుష్ట చతుష్టాలు ప్రభుత్వం, తమ మంత్రులు, ఎమ్మెల్యేలపై దుష్ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లను దత్తపుత్రుడు విమర్శించడం విచారకరమన్నారు. వలంటీర్లు అవ్వ తాతల వద్దకు వెళ్లి చిరునవ్వుతో ప్రతినెల ఒకటో తేదిన సూర్యోదయం ముందే పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై కట్ట కట్టుకొని కొంత మంది అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి అసత్య ప్రచారాల్నినమ్మరని చెప్పారు. 2024 ఎన్నికల్లో దత్తపుత్రుడు టీడీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. వైసీపీది సంక్షేమ ప్రభుత్వం అని, టీడీపీది సంక్షభ ప్రభుత్వం అని తెలిపారు. బీసీలు వెనుకబడిన వారు కాదని, బ్యాక్‌బోన్ లాంటివారని తెలిపారు. చేనేత పరిశ్రమ వలన దేశానికి మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. చేనేత కార్మికులకు ఇప్పటివరకు నాలుగు దఫాలు ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. ఇప్పుడు ఐదవ దఫా ఖాతాలో జమ చేస్తున్నట్లు వివరించారు. 80 వేల మంది చేనేత కార్మికులకు 193 కోట్ల 63 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు ≫2

# వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర
### ఛార్జిషీట్‌లో వెల్లడించిన సిబిఐ
### 259వ సాక్షిగా షర్మిల

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కలిసి కుట్ర పన్నారని సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో వుంది. గత జూన్ నెల 30వ తేదీన ఈ ఛార్జిషీట్‌ను సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేయగా దీనికి సంబంధించిన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ ఛార్జిషీట్‌లో అనేక అంశాలను ప్రస్తావిం చిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో వై.ఎస్ షర్మిల వాంగ్మూలాన్ని తీసుకోవడంతో పాటు ఆమెను 259వ సాక్షిగా పరిగణించారు. ఆమెతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత సిఎస్ అజయ్ కల్లాం సహా మరికొందరి సాక్ష్యాలను సిబిఐ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది.

వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో గత నెల దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని అంశాలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిల పాత్ర వుందని మొదటి నుంచి చెబుతూ వచ్చిన సిబిఐ దీనికి అనుగుణంగానే ఛార్జిషీట్‌లో వీరి గురించి అనేక వివరాలను పొందు పరచింది. వివేకా హత్యకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారనేది ముమ్మాటికీ వాస్తవమని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు కుట్ర పన్నడంతో పాటు సాక్ష్యాల చెరిపివేతకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు పాల్పడ్డారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలోనే వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డిని ఎ6గా, భాస్కర్ రెడ్డిని ఎ7గా అవినాష్ రెడ్డిని ఎ8గా చేర్చామని సిబిఐ పేర్కొంది. రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగిందని సిబిఐ పేర్కొంది. కడప జిల్లా రాజకీయాల్లో వివేకా చురుకైనపాత్రపోషిస్తుండడంతో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ≫2

## సోలార్ పరిశ్రమలో విరిగిపడిన మట్టిపెళ్లలు
### ఇద్దరు కార్మికులు దుర్మరణం
### మరో నలుగురికి తీవ్రగాయాలు



**నంద్యాల, జూలై 21, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతంలో ఉన్న సోలార్ పరిశ్రమలో శుక్రవారం మట్టిపెళ్ళలు పడి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు గత కొన్ని నెలలుగా ఆ పరిశ్రమలో పనిచేస్తున్నారు. శుక్రవారం పనిచేయడానికి టన్నల్‌లోకి ప్రవేశించిన కార్మికులు ఐదుమంది ముందుగానే లోపలికి వెళ్లారని మరో ఇద్దరు వెళ్తుండగా మట్టి పెళ్లలుపడి అక్కడికక్కడే మృతిచెందారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మోనో బిక్ బొక్రా (42) సోనా బోక్రా (33)అనే కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయినట్లు తెలుస్తోంది. మరికొంతమంది ≫2



## రోడ్డుప్రమాదంలో యువకుని మృతి
### కాన్వాయ్ నుంచి దిగి మానవత్వం చాటుకున్న మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని చూసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి చలించిపోయి కాన్వాయ్ దిగి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలులో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి మార్కాపురం నుంచి ఒంగోలుకు బయలుదేరారు. మార్గమద్యంలోని పేర్నమిట్ట వద్ద కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలోఓయువకుడు మృతిచెంది రోడ్డుపై ≫2





కోల్‌కతాలో శుక్రవారం టిఎంసి మద్దతుదారులు భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్

≫ తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒక నిజం, ఆయన ఒక నమ్మకం అని సంబోధించారు. మాట తప్పని మడమ తిప్పని నేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర పండుగను గుర్తించాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బీసీ భవన్, ఆల్తూరుపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిధులు కావాలని కోరగా ఆయన వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పండుగ గుర్తిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్యేలు సంజీవయ్య, బియ్యంరెడ్డి, ఎమ్మెల్సీ మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ- సర్వే పరిధిలో ఇనాం భూముల వివరాల నమోదు

## ప్రభుత్వ తాజా నిర్ణయం

**విజయవాడ,జూలై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూముల సమగ్ర రీ సర్వేను ప్రభుత్వం నిర్వహింపచేస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా సాగుతున్న ఈ రీసర్వే పరిధిలో ఇనాం సర్వీసు భూముల వివరాలును చేర్చాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు వీలుగా ఇనాం భూములను రెవెన్యూ రికార్డులో చేర్చాలని నిర్ణయించింది.ఇందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ అధికార యంత్రాంగం జిల్లా అధికారులు ఆదేశించింది.ప్రభుత్వం సమగ్ర రీసర్వేను నిర్వహించి,భూములకు హక్కులకు శాశ్వత ప్రయోజనం కల్పిస్తోంది.ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తం భూమి హక్కు రీసర్వేను 2000లకుపైగా గ్రామాల్లో నిర్వహించింది.తద్వారా హక్కుదారులకు భూహక్కు ధ్రువీకరణ పత్రాలను అందజేసింది.అయితే ఈ రీ సర్వే సందర్భంలో ఇనాం సర్వీసు భూముల వివరాలు నమోదు చేయడం లేదని పలువురు ప్రభుత్వానికి ఆయా కార్యక్రమాల్లోను,స్పందనలోను ఫిర్యాదు చేసారు.వీటిపై స్పందించిన ప్రభుత్వం ప్రజలనుంచి వచ్చిన అభ్యర్ధనలపై రెవెన్యూశాఖ స్పందించి ఆ ఇనాం భూములను రీసర్వే పరిధిలోకి తీసుకుని వెళ్ళాలని ఆదేశించింది.ఇనాం రద్దు(సవరణ) చట్టం 16/2013ను అనుసరించి రైతు వారి పట్టాపై అమి మ్న భూములను నిషిద్ధ జాబితాలో చేర్చారు. రీ- సర్వే సమయంలో వాటి వివరాలను రికార్డుల్లో నమోదు చేయడం లేదు,ఈ క్రమంలో ప్రజా అభ్యర్ధనను అనుసరించి ఇనాం సర్వీసు భూముల పట్టాదారులు/వారసులు/అనుభవదారులు, కొనుగోలుదారుల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని ఆ శాఖకు స్పష్టతను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఇనాం భూముల హక్కుదారులకు వారి ఆధీనంలో భూము లపై శాశ్వత పరిష్కారానికి వీలు చిక్కుతుంది.ఈ సమస్యపై సుదీర్ఘకాలం ఇనాం దారులు ప్రభుత్వా నికి విజ్ఞాపనలు చేస్తూ వస్తున్నారు.రీసర్వేవలన ఇనాం భూములకు ప్రత్యేకించిన గుర్తింపు ఉంటుంది.

# వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

≫ శివశంకర్ రెడ్డిలు రాజకీయ కారణాలతో కక్ష పెంచుకుని వివేకాకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వివరించింది. 2017 ఎంఎల్‌సి ఎ న్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మినహా మిగిలిన ప్రాంతాలలో గెలవడం వైసిపి శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ తెలిపింది. గెలుస్తామన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని, అయితే పులివెందుల డివిజన్‌ను అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు పర్యవేక్షిస్తూ వివేకా ఓటమికి కారణమయ్యారని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడిం చింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు తనకు వెన్నుపోటు పొడవడంతో వివేకా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఎర్ర గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని సిబిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కడప ఎంపి టికెట్ అవినాష్ రెడ్డికి దక్కకుండా వుండేందుకు వివేకా యత్నించారని, దీంతో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వివేకాపై కక్ష పెంచుకుని, నేర చరిత్ర వున్న శివశంకర్ రెడ్డి ద్వారా హత్యకు కుట్ర పన్నారని సిబిఐ పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి, బాస్కర్ రెడ్డిల పాత్రపై మరిన్ని ఆధారాల కోసం ఫోటోలు, గూగుల్ టేకౌట్, ఫోన్ల లొకేషన్ డేటా వివరాలను ఈ సందర్భంగా సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. వివేకా హత్య కేసులో డబ్బులు ఎవరు సమకూర్చారనేది ఇంకా వెల్లడికా లేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసుపై ఇంకా విచారణ సాగుతోందని. వివేకా ఇంట్లో వైపై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు సిబిఐ ఛార్జిషీట్‌లో వుంది. ఇందుకోసం అమెరికా అధికారులతో సంప్రదించామని సిబిఐ వెల్లడించింది, పలు మొబైల్ ఫోన్లకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలు త్రివేంద్రం సీడాక్ నుంచి అందాల్సి వుందని, ఇదే సమయంలో హత్య జరిగిన సమయంలో వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక కూడా రావాల్సి వుందని సిబిఐ కోర్టుకు తెలిపింది. వివేకా హ త్యలో వివేకా పిఎ కృష్ణా రెడ్డి పాత్రపై అనుమానాలు వున్నా తగిన ఆధారాలు లభించలేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసులో వివేకా ఇంట్లో పనిమనిషి లక్ష్మీ ఆమె కుమారుడు ఏదుల ప్రకాష్‌లు ఈ కేసులో అనుమానితులని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు సంబంధించి సాక్ష్యాలను చెరిపివేసినపుడు వై.ఎస్ మనోహార్ రెడ్డి అక్కడే వున్నా , అతని ప్రమేయంపైనా ఆధారాలు లభించలేదని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సవాల్ చేయడంపైనా సిబిఐ ప్రస్తావించింది. సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జూలై 18వ తేదీన విచారించిన సుప్రీం ధర్మాసనం, జూన్ 30వ తేదీన దాఖలు చేసిన ఛార్జిషీట్ వివరాలను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పాటు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పైనా రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ రెండు అంశాలపై సెప్టెంబర్ రెండవ వారంలో విచారణ జరగనున్నందున దీని తరువాత సుప్రీం కోర్టు ఆదేశానుసారం వివేకా హత్య కేసులో తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది.

**వివేకా హత్య కేసులో 259వ సాక్షిగా షర్మిల**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో వై.ఎస్ షర్మిలను సిబిఐ అధికారులు సాక్షిగా పరిగణించారు. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొన్న సిబిఐ ఈ సందర్భంగా ఆమె వాంగ్మూలాన్ని కోర్టుకు సమర్పించింది. కాగా షర్మిల వాంగ్మూలంలో పలు కీలక విషయాలు వుండడం గమనార్హం. హత్యకు కొన్ని నెలల ముందు వివేకా బెంగళూరులోని తన ఇంటికి వచ్చారని షర్మిల సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. కడప ఎంపిగా పోటీ చేయాలని ఆయన తనను కోరారని, ఎంపిగా అవినాష్ రెడ్డి పోటీ చేయరాదని వివేకా చెప్పారని ఆమె తన వాంగ్మూలంలో వివరించారు. అవినాష్‌కు కడప ఎంపి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పించాలని ఆయన కోరారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా పలుమార్లు ఒత్తిడి చేయడంతో తాను ఎంపికి పోటీ చేసేందుకు ఇష్టపడ్డానని షర్మిల తెలిపారు. తన తల్లి విజయమ్మపై బాబాయ్ పోటీచేసిన తరువాత తమ కుటుంబంతో ఆయనకు కొంత దూరం పెరిగిందని, ఈ కారణంగానే ఎంపి టికెట్ తనకు రాదని ఆయన భావించి వుంటారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓడిపోయేందుకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలతో పాటు మరికొందరు కారణమని షర్మిల సిబిఐకి తెలిపారు. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా...లోపల కోల్డ్ వార్ వుండేదని షర్మిల తెలిపారు. కాగా షర్మిలతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డిగా వున్న కృష్ణ మోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లాం, వైసిపి సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జగన్ అటెండర్ గోపరాజు నవీన్‌ల వాంగ్మూలం కూడా సిబిఐ తన ఛార్జిషీట్‌లో వుంచింది.



మహిళలపై దుశ్చర్యలకు నిరసనగా మణిపూర్‌లో గిరిజనులు శుక్రవారం భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత

≫ 44.70 అడుగులకు చేరుకుని స్థిరపడింది.గోదావరి ఎగువ భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకోవడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను పూర్తిగా ఎత్తివేసారు.దాంతో తొమ్మిది లక్షల 75 వేల 187 క్యూసెక్కుల వరదనీరు నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది.ధవళేశ్వరం బ్యారేజీ వద్ద శుక్రవారం సాయంత్రం 11.60 అడుగుల వరకు వరద ఉధృతి కొనసాగి సాయంత్రం ఏడు గంటలనుండి నిలకడగా మారింది.మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు రాకుండా వరదనీరు నెమ్మదిస్తుండడంతో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు కొంత ఊరట లభించింది.గోదావరి పరివాహక ప్రాంతాలలో గత 24 గంటలలో అల్పపీడన ప్రభావం తగ్గి వర్షాలు కురవకపోవడంతో రాబోయే రెండు, మూడు రోజుల్లో నది తీవ్రత బాగా తగ్గి సాదారణ స్థాయికి చేరుకోగలదని అధికారులు బావిస్తున్నారు.

గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం,పేరూరులలో నది నీటిమట్టాలు తగ్గుతూ వస్తున్నాయి.భద్రాచలంలో 44.20 అడుగుల నుండి 41.74 అడుగులకు, పోలవరంలో 11.640 మీటర్ల నుండి తగ్గుతూ వస్తోంది.శుక్రవారం డెల్టా కాలువలకు 11,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

# రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా విజయసాయి



**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వి.విజయసాయిరెడ్డి రాజ్యసభ వైస్ చైర్మన్ల ప్యానెల్‌కు ఎంపికయ్యారు. ఈ ప్యానల్‌ను ఇటీవల పునర్వ్యవస్థీకరించినట్టు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ గురువారం సభలో ప్రకటన చేశారు. ప్యానల్ వైస్ చైర్మన్లలో సగంమంది మహిళలు ఉన్నారని ఆయన చెప్పారు. కొత్త ప్యానెల్ వైస్ చైర్మన్లుగా ఎంపికైన సభ్యుల్లో విజయసాయిరెడ్డితో పాటు పిటి ఉష, ఎస్.ఫాం గ్నోన్ కోన్యాక్, ఫౌజియా ఖాన్, సులతా దేవ్, ఘనశ్యామ్ తివారీ, హనుమంతయ్య, సుఖేందు శేఖర్ రాయ్ ఉన్నారు. రాజ్యసభ నిబంధనల ప్రకా రం ఎంపీలను ఈ ప్యానెల్‌కు చైర్మన్ నామినేట్ చేయాలి. చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమ యంలో వీరిలో ఒకరు సభను నడుపుతారు.

# రోడ్డుప్రమాదంలో యువకుని మృతి

≫ పడిఉండటాన్ని చూసిన మంత్రి తీవ్రంగా చలించిపోయాడు. తన వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేసి కాన్వాయ్ నుంచి దిగిన మంత్రి సురేష్ యువకుడు మృతదేహం వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన వివరాలను తెలుసుకున్న మంత్రి సత్వర చర్యలు చేపట్టాలని ప్రమాదస్థలం నుంచే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అధికారులు, పోలీసులతో మాట్లాడిన మంత్రి త్వరితగిన యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. యువకుడు కోల్పోయిన బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని, వాహన చోదకులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. యువకుడి ప్రమాదఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

22-7-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

చవితి ఉ.05-54; పుబ్బ మ.02-30

వర్జ్యం రా.10-21 ల 12-05

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం:** అనుకోని ధన ప్రాప్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. స్వల్ప ధన నష్టం.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 689123
2nd Prize Rs.7000/- 76110
3rd Prize Rs.3500/-
14261 22915 27554 31521 33756
53639 58742 65129 67622 72590
4th Prize Rs.200/-
0253 0347 0982 1327 1362 2827 4109
5172 5670 6170
5th Prize Rs.100/-
0781 0833 2729 3340 3503 4384 7699
7867 7887 8453
6th Prize Rs.50/-
0004 0980 3107 4436 5822 7171 9115
0078 1408 3444 4449 5858 7174 9138
0081 1667 3468 4453 5865 7292 9252
0091 1698 3483 4594 5891 7592 9268
0115 1783 3522 4636 5898 7618 9328
0190 1797 3759 4772 6067 7637 9535
0214 2040 3761 4873 6174 7725 9574
0313 2362 3777 4898 6177 8142 9612
0331 2583 3792 4943 6549 8150 9686
0395 2615 3875 5253 6563 8170 9763
0517 2877 4165 5349 6775 8203
0565 3006 4298 5434 6834 8532
0694 3010 4333 5600 6890 8627
0791 3046 4345 5665 6922 8974
0954 3100 4348 5783 6993 9072

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 193852
2nd Prize Rs.7000/- 44580
3rd Prize Rs.3500/-
03989 16892 28665 32125 57800
60379 62803 66174 69763 88806
4th Prize Rs.200/-
0221 1129 1375 5166 5427 6323 6485
7167 8501 8564
5th Prize Rs.100/-
1439 2342 2599 3270 3527 4447 6284
9012 9546 9826
6th Prize Rs.50/-
0435 2373 3570 5031 6290 7395 8975
0576 2381 3597 5082 6466 7559 9253
0612 2562 3678 5113 6587 7646 9260
0642 2573 3779 5156 6601 7740 9265
1012 2645 3801 5260 6691 7751 9331
1081 2648 4018 5312 6764 7805 9473
1183 2780 4107 5320 6801 7910 9711
1185 2915 4243 5366 6861 7978 9750
1695 2931 4286 5542 6917 8286 9804
1697 3004 4585 5549 7016 8322 9811
1762 3089 4687 5577 7037 8366
1926 3152 4774 5592 7039 8432
1976 3352 4890 5641 7042 8509
2113 3473 4954 5879 7375 8754
2116 3528 4972 6188 7386 8814

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 756779
2nd Prize Rs.7000/- 36171
3rd Prize Rs.3500/-
08617 13264 21296 35833 54745
63480 64671 69735 77615 81449
4th Prize Rs.200/-
0055 0931 1015 1582 2551 2709 3233
3713 5505 8257
5th Prize Rs.100/-
1195 1360 1581 2533 2807 4794 7845
9185 9383 9451
6th Prize Rs.50/-
0015 1483 2338 3187 5154 6664 9169
0090 1508 2339 3207 5204 6731 9270
0116 1529 2355 3354 5215 6798 9418
0262 1653 2397 3688 5222 6813 9542
0368 1879 2515 3689 5586 7387 9696
0421 1904 2604 4030 5617 7413 9705
0700 1969 2779 4095 5781 7476 9736
0734 1992 2790 4312 5951 7791 9830
0908 2127 2825 4343 6046 7835 9895
0911 2163 2872 4400 6093 7857 9972
0985 2219 2941 4470 6188 7910
1171 2223 3075 4508 6201 7948
1244 2274 3080 5018 6220 7982
1403 2276 3124 5034 6255 7987
1425 2326 3151 5080 6392 8761

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 417544
2nd Prize Rs.7000/- 87246
3rd Prize Rs.3500/-
04233 13252 45319 49172 50881
57380 59700 73606 75325 96766
4th Prize Rs.200/-
0762 0830 1141 1507 3326 3691 4403
6581 9453 9852
5th Prize Rs.100/-
0817 1154 1619 2553 2723 6149 6409
8086 8779 9937
6th Prize Rs.50/-
0075 1335 2820 4215 6598 7443 9289
0275 1356 3138 4435 6606 7457 9520
0297 1424 3192 4485 6630 7532 9581
0353 1550 3323 4697 6814 7578 9702
0419 1770 3354 4789 6820 7624 9747
0497 1969 3458 4941 6931 7762 9889
0546 2102 3482 5143 6959 7921 9929
0679 2126 3489 5256 6998 7955 9971
0718 2176 3586 5385 7000 8228 9975
0990 2178 3602 5885 7039 8322 9995
1018 2466 3623 5923 7057 8375
1030 2511 3682 6224 7102 8430
1163 2608 3761 6450 7136 8623
1210 2798 3972 6588 7144 8637
1322 2808 4161 6589 7296 8646

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 888118
2nd Prize Rs.7000/- 70612
3rd Prize Rs.3500/-
00732 02165 09113 25891 32541
32857 39517 40629 74136 75960
4th Prize Rs.200/-
1243 2469 2739 3384 3501 4245 4520
5055 7080 8387
5th Prize Rs.100/-
0479 1028 1077 2788 4379 5249 5528
7186 7203 8428
6th Prize Rs.50/-
0025 1671 3037 3729 5071 7201 8835
0104 1739 3072 3787 5119 7227 9018
0289 2065 3150 3912 5391 7271 9082
0398 2077 3201 4021 5431 7325 9131
0418 2085 3310 4197 5479 7402 9383
0800 2143 3333 4237 5486 7448 9489
0808 2177 3343 4317 5558 7518 9563
0860 2187 3356 4493 5745 7624 9623
0926 2466 3367 4496 6113 7852 9654
1081 2627 3386 4570 6316 7930 9957
1144 2677 3499 4796 6323 7973
1214 2859 3601 4801 6334 8052
1254 2862 3603 4896 6420 8290
1617 2932 3617 4931 6477 8760
1643 3017 3619 5049 7017 8834

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 429836
2nd Prize Rs.7000/- 32820
3rd Prize Rs.3500/-
20454 21601 22377 25404 31523
35278 44465 55446 55948 58043
4th Prize Rs.200/-
1018 1491 2178 2505 3751 4373 4515
4997 6459 6650
5th Prize Rs.100/-
2398 3196 6537 7032 7372 7483 7736
8735 9642 9663
6th Prize Rs.50/-
0020 2124 3048 4876 6001 7512 9043
0236 2339 3050 5023 6194 7548 9120
0369 2381 3155 5060 6226 7664 9485
0452 2451 3247 5161 6364 7704 9503
0540 2550 3306 5266 6383 7763 9545
0587 2567 3318 5288 6431 7799 9607
1061 2613 3380 5290 6668 7953 9627
1091 2678 3674 5386 6698 8024 9809
1094 2696 3723 5514 6739 8192 9877
1322 2734 3762 5712 6758 8345 9961
1447 2821 3912 5744 6984 8573
1472 2878 3986 5787 7210 8601
1660 2887 4153 5835 7259 8750
1732 2914 4506 5878 7448 8911
1800 2964 4575 5942 7475 8965

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 797375
2nd Prize Rs.7000/- 18070
3rd Prize Rs.3500/-
30366 37858 50434 54236 58892
62019 63506 83686 84172 92770
4th Prize Rs.200/-
0016 1993 3551 4703 5230 5702 6826
7469 7498 9261
5th Prize Rs.100/-
0127 0720 0908 1732 2851 4223 4710
5208 6180 8322
6th Prize Rs.50/-
0079 1936 3487 4865 5959 7262 8646
0270 2280 3505 5063 6030 7443 8749
0402 2352 3542 5077 6116 7461 8898
0655 2375 3571 5091 6190 7531 9082
0670 2476 3658 5308 6266 7584 9444
0762 2481 3827 5510 6358 7590 9445
1165 2534 3886 5552 6388 7662 9467
1173 2561 3900 5562 6455 7738 9578
1267 2705 4071 5579 6533 7742 9780
1332 2806 4144 5621 6682 7854 9927
1385 2858 4542 5756 6785 8089
1696 2949 4553 5767 6800 8153
1766 2950 4765 5797 6866 8314
1848 3348 4806 5848 7128 8412
1906 3404 4841 5953 7162 8436

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 548542
2nd Prize Rs.7000/- 66863
3rd Prize Rs.3500/-
05691 19796 25008 26862 27289
48957 68812 77807 81706 98566
4th Prize Rs.200/-
1511 2339 5097 5130 5303 5481 5687
5907 5953 6068
5th Prize Rs.100/-
2603 3045 3774 5536 6213 8077 8489
8829 9243 9317
6th Prize Rs.50/-
0169 1244 2948 4518 6420 8057 9400
0204 1277 3002 4526 6458 8149 9444
0218 1376 3009 4576 6644 8212 9478
0269 1433 3214 4594 6694 8213 9479
0276 1541 3301 4645 6777 8294 9621
0487 1556 3421 4708 6856 8330 9641
0598 1788 3468 4822 7001 8472 9648
0817 1848 3577 5100 7111 8500 9768
0865 2095 3765 5154 7138 8616 9815
0879 2124 3771 5656 7180 8882 9916
0965 2338 3813 5803 7370 8884
1040 2439 3887 5911 7710 8899
1109 2495 4307 6044 7829 8921
1110 2756 4504 6062 7873 8978
1241 2775 4515 6130 8035 9195

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 422838
2nd Prize Rs.7000/- 35919
3rd Prize Rs.3500/-
07082 09165 22817 49472 52265
58823 74474 77283 81198 88783
4th Prize Rs.200/-
0825 0910 1375 1952 6747 7175 7811
8075 9443 9911
5th Prize Rs.100/-
0563 2769 3688 3772 4485 4567 5748
6205 8941 9816
6th Prize Rs.50/-
0088 1569 3227 4599 6258 7738 8927
0127 1603 3365 4643 6404 7766 9136
0295 1685 3425 4646 6554 8048 9163
0429 1927 3555 4721 6587 8070 9388
0520 1989 3581 4821 6763 8164 9644
0568 2081 3846 4833 6801 8278 9739
0736 2176 3929 4875 6951 8281 9809
0746 2499 4038 5252 7151 8285 9910
0749 2527 4107 5601 7171 8366 9947
0872 2582 4111 5636 7198 8574 9984
1012 2846 4227 5820 7446 8606
1223 2977 4338 6083 7466 8621
1427 3031 4363 6181 7566 8758
1460 3077 4413 6236 7599 8781
1482 3154 4588 6243 7688 8888

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 137479
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
03678 10907 14676 22808 27427
34064 37204 80138 95282 99762
4th Prize Rs.200/-
0878 3254 4046 5627 6774 7450 7835
8476 8938 9574
5th Prize Rs.100/-
0073 2913 3141 3486 6993 7665 8672
8724 8731 9589
6th Prize Rs.50/-
0053 1581 4009 5140 6815 8123 9256
0284 1802 4025 5181 6894 8130 9282
0409 1937 4061 5259 6895 8292 9315
0477 1943 4067 5422 6939 8385 9364
0756 2024 4161 5426 7079 8437 9458
0822 2039 4219 5461 7155 8482 9500
0895 2125 4508 5538 7196 8577 9691
0903 2204 4589 5596 7339 8583 9878
0916 2468 4617 5709 7409 8696 9894
1084 2616 4792 5800 7412 8698 9923
1142 2623 4981 6007 7423 8701
1235 2877 4991 6058 7504 8841
1287 3446 5015 6108 7652 9156
1358 3665 5046 6279 7780 9165
1393 3819 5125 6471 7836 9209

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 948972
2nd Prize Rs.7000/- 72438
3rd Prize Rs.3500/-
15508 26330 37216 37860 48631
59406 61703 72808 83320 94105
4th Prize Rs.200/-
0902 3038 3342 4640 5560 5912 5947
6631 8451 9887
5th Prize Rs.100/-
0701 0928 1187 1434 1867 3460 5718
5998 7572 7672
6th Prize Rs.50/-
0027 1270 2972 4716 6439 7749 9187
0144 1350 3014 4740 6501 7781 9420
0154 1508 3160 4866 6629 7831 9531
0163 1606 3282 5090 6725 8144 9687
0212 1634 3429 5259 6769 8156 9846
0395 1731 3491 5309 6884 8309 9852
0413 1788 3629 5528 7083 8362 9867
0574 1805 3726 5651 7253 8444 9898
0775 1868 3915 5690 7257 8817 9963
0907 1904 3968 5848 7333 8843 9980
0908 1991 4328 5877 7413 8854
1023 2240 4331 5896 7562 8861
1026 2256 4419 5970 7603 8865
1051 2846 4536 6036 7666 8924
1193 2957 4551 6342 7744 9131

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 725932
2nd Prize Rs.7000/- 47934
3rd Prize Rs.3500/-
14508 25371 36377 47226 58876
69712 71527 82270 82585 93405
4th Prize Rs.200/-
1372 1422 2136 2601 2746 3174 3826
6379 7540 8934
5th Prize Rs.100/-
0613 2891 3234 3537 3555 5143 7595
7644 7871 8327
6th Prize Rs.50/-
0096 1387 2848 4573 5991 7855 9255
0119 1390 2869 4613 6042 8039 9305
0148 1439 2979 4650 6096 8144 9326
0206 1497 3001 4665 6162 8226 9360
0324 1618 3049 4901 6168 8359 9512
0388 1660 3123 4994 6227 8375 9687
0536 1726 3175 5192 6633 8414 9710
0660 1729 3345 5225 6744 8502 9820
0668 1839 3368 5385 7125 8516 9853
0743 2058 3700 5388 7172 8892 9952
0955 2193 3832 5590 7290 9055
1047 2421 4178 5657 7351 9140
1112 2447 4332 5735 7527 9142
1198 2505 4389 5746 7602 9174
1265 2587 4492 5772 7662 9191

# విరిగిపడిన మట్టిపెళ్లలు

≫ కార్మికులు తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్నారు. ఈసంఘటనపై యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు. కార్మికులు మృతి చెందడంతో మిగతా వందలాది మంది కార్మికులు ఆవేశంతో అక్రోశంతో రగిలిపోయి అక్కడ ఉన్నటువంటి కారును, ఫ్యాక్టరీ సామానును ధ్వసం చేశారు. కంపెనీ యాజమాన్యం ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికులను పనిలో దింపడం విశేషం. జిల్లా అధికారులు కూడ కంపెనీ యాజమాన్యం ఇష్టానుసారం చేసిన పనులు చూసి చూడనట్లు వ్యవహారిస్తుందని ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలించారు. వర్షాలు పడుతున్నందున టన్నల్ పై కెనాల్ ప్రవహిస్తున్నందున మట్టిపెళ్ళలు విరిగిపడి ఇద్దరు కార్మికులు మృతిచెందారని తెలిపారు. సంఘటన స్థలాన్ని సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు శ్రీదర్‌యాదవ్, గౌస్‌దేశాయ్, భాస్కర్, బాలవెంకటేష్‌లు, టిడిపి నాయకుడు గౌరు వెంకటరెడ్డి సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు కార్మిక చట్టం ప్రకారం న్యాయం జరగాలని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శవాలు తీసివేయకుండా తోటి కార్మికులు అడ్డుతగిలి న్యాయం జరగాలని అక్కడే భీష్మించుకొని కూర్చొన్నారు. జిల్లా లేబర్ అధికారి బషిరున్నిసా బేగం యాజమాన్యంతో మట్లాడి ఒక్కొక్క కుటుంబానికి రూ.28 లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు జరగకుండా కంపెనీ యాజమాన్యం పనిభద్రతతో పాటు రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఎన్‌ఐఎ అదుపులో ఆర్‌కె సతీమణి శిరీష



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** మావోయిస్టు అగ్ర నేత, దివంగత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ ఆర్‌కే సతీమణి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన శిరీషను శుక్రవారం సాయంత్రం ఎన్‌ఐఏ కేంద్ర దర్యాప్తు సంస్థ వారు ప్రత్యేక బలగాలతో ఆలకూరపాడు వచ్చి కారులో బలవంతంగా తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు. బంధువులకు ఎలాంటి సమాచారం లేకుండా బలవంతంగా శిరీషను అదుపులోకి తీసుకోవడం విరసం అగ్రనాయకులు శిరీష భావ జి.కళ్యాణ్‌రావు ఆవేదనతో టంగుటూరు పోలీసు స్టేషన్ వద్ద విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎంత ఎన్‌ఐఏ సంస్థ అయిన రాజ్యాంగాన్ని వారి చేతుల్లోకి తీసుకొని ఈ విధంగా అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యమా అని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అదుపులోకి తీసుకున్న శిరీషను వెంటనే విడుదల చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. శిరీషను ఎక్కడికి తీసుకెళ్లిందని కూడా పోలీసులు చెప్పడం లేదని కళ్యాణ్‌రావు ఆవేదనవెలిబుచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు.

# లలిత సంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇక లేరు

## 1500 పాటలకు సంగీతం, 8వేల గీతాలాపనలు
## సంగీతంపై అనేక విప్లవాత్మక పరిశోధనలు
## రేపు అంత్యక్రియలు



చిత్తరంజన్ (ఫైల్)

**హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త :** అమ్మ నేర్పించిన పలుకులతో స్వరాలు నేర్చుకొని ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహాభాష్యం చిత్తరంజన్ (84)తుదిశ్వాస విడిచారు. సుమారు 1500 పాటలకు సంగీతం అందించడంతో పాటు 8వేల పాటలు పాడారు. గానరత్న, కళారత్న, లలిత గంధర్వ, కళానిధి, లలిత సంగీత చక్రవర్తి, మధుర స్వరనిది, లలిత సంగీత సామ్రాట్ లాంటి అనేక బిరుదులు చిత్తరంజన్ సొంతమయ్యాయి. కులదైవం, స్వర్ణగౌరీ, విధివిలాసం, సూర్యచంద్రులు చిత్రాలకు పాటలు పాడిన ఆయన మన మహాత్ముడు, శ్రీయాదగిరి లక్ష్మీనంసింహస్వామి మహత్యం సినిమాలకు సంగీత దర్శకత్వం కూడా వహించడంతోపాటు అనేక డాక్యుమెంటరీ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. రంగాచార్యులు పేరుందేవిలకు జన్మించిన డాక్టర్ చిత్తరంజన్ నగరంలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వయోభారంతో అనారోగ్యం పాలు కాగా చాలా రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇతనికి ముగ్గురు ఆడపిల్లల సంతానం కాగా ఇద్దరు అమ్మాయిలు కూడా మరణించారు. రేపు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి పేరుందేవి స్వరాలు నేర్పిందని, ఆమె ఇంట్లోనే వయోలిన్ నేర్చుకునేదని, అది ఎంతో శ్రద్ధగా విని తనకు సంగీతంపై ఆసక్తి పెంపొం దించుకున్నారు. లలిత సంగీతం నేర్చుకోబాటు సంగీతంపై పరిశోధన చేయాలని ఆలోచనతో దేశంలోనే మొదటిసారిగా లలిత సంగీతాన్ని యూనివర్సిటీ కోర్సుల్లో చేర్చిన ప్రత్యేకత కూడా చిత్తరంజన్‌కే దక్కుతుంది. తండ్రి మహాభాష్యం రంగాచార్యులు దక్కన్ రేడియోలో ఇంజనీర్గా పనిచేస్తుండడంతో రేడియోలో ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమాల్లో కూడా చిత్తరంజన్ చురుగ్గా పాల్గొనేవారు.మంగళంపల్లి బాలమురళీకృష్ణ వద్ద కూడా శిష్యరికం చేసి అనేక గీతాలను ఆయన ఆలపించారు. రేడియోలో చేస్తున్న కార్యక్రమాల ద్వారా సాహిత్య దిగజం దేవులపల్లి కృష్ణశాస్త్రి, సినీ సంగీత దర్శకుడు, గాయకుడు ఘంటసాలతో మంచి స్నేహం ఏర్పడి అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఆల్‌ఇండియా రేడియోలో రెగ్యులర్ గాయకుడిగా సంగీత దర్శకుడిగా పనిచేసిన ఆయన 1997లో పదవి విరమణ చేశారు. చిత్తరంజన్ అంతిక్రియలను శనివారం నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.



## బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతల నుండి విరాళాలు భారీగా చేకూరుతున్నాయి. ఇందులో టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన దాత న్యాయవాది శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఉదయం 10లక్షల రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. గతనెలలోనూ ఈ దాత ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసులరెడ్డిని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు.



## జింకపిల్ల మృతి

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి జింకలపార్కులో అనారోగ్యంతో జింకపిల్ల మృతి చెందింది. తిరుమలకు అలిపిరి కాలినడక మార్గంలో జింకలపార్కు ఉంది. దీనిలో అనేకరకాల జింకలు, దుప్పులున్నాయి. వీటిల్లో జింకపిల్ల అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. పోస్టు మార్టమ్‌కోసం ఎస్వీ పశువైద్యకళాశాలకు తరలించారు.

## భక్తులకు సౌలభ్యంగా గోవిందుని దర్శనం,సేవా టిక్కెట్ల క్యాలెండర్

### గదుల బుకింగ్‌కు అవకాశం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు బుక్‌చేసుకునేందుకు వీలుగా క్రమపద్ధతిలో కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోలేని పరిస్థితి వచ్చేది.



ఇప్పుడు టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి ప్రతినెలా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారు చేసుకోవాలి. అలాగే మిగిలిన ఆర్జితసేవలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా ను 20వతేదీ మధ్యాహ్నం 3గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. 21న అంగప్రదక్షణ టోకెన్లు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. 24న వర్చువల్ సేవా టిక్కెట్లు,25న రూ.300 ఎస్ఇడి టిక్కెటు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. గదులకోసం 26,27న ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదు పాయం ఉంది.

## మహిళలను కించపరిచే పోస్టింగులు చేసే వారికి బుద్ధి చెబుతాం

### తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



**విజయవాడ,జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలను కించపరుస్తూ పోస్టింగులు చేసే వారి ఇళ్ళకు వెళ్ళి తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళా ఏపీ విభాగం అధ్యక్షురాలు,మాజీ ఎంఎల్ఏ వంగలపూడి అనిత హెచ్చ రించారు.విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ఆత్మగౌరవ నిరసన దీక్షా కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ బుగ్గలు నిమిరి, ముద్దులు విసిరి ఓట్లే యించుకున్నారన్నారు.ఓట్లేయించుకున్న జగన్ మహిళా ద్రోహి అని ఆరోపించారు. ఏపీ మహిళా మంత్రులు,శాసనసభ్యులు తప్పించి,మహిళలంతా బాధతో ఉన్నార న్నారు. పదవి పోయిన తరువాత ఇంకా తన పదవి ఉందనే భ్రమలో మహిళా కమి షన్ చైర్మన్ వాసిరెడ్డి ఉన్నారన్నారు.అమరావతి నిర్మాణం గురించి అడిగితే అమరా వతి మహిళల కట్టుబొట్టుగురించి మాట్లాడతారన్నారు. మణిపూర్‌లో కంటే మహిళల కంటే దారుణమైన పరిస్థితిని ఏపీలో మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు.జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే ఆయన భార్య గురించి మాట్లాడతారన్నారు. తల్లుల పెంపకం బాగోలేదని ఒక మంత్రి,ఒకటి,రెండు రేపులకే ఇంత గొడవ అని మహిళా మంత్రులే మాట్లాడ్డం విచారకరమన్నారు. వాలంటీర్లు మహిళలను వేదిస్తున్నారన్నారు.ఇందుకు సంబంధించి సుమారు 500ల కేసులు నమోదయ్యాయన్నారు. అయ్యన్న వంటి వాళ్ళపై రేప్ కేసులు పెడతారని, వలంటీర్లపై కేసులు పెట్టరని అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.సామాజిక మాధ్యమాల్లో మహిళలను ,ముఖ్యంగా ప్రభుత్వాన్ని ఆయా అంశాల్లో నిలదీసే వారిని అవమాన పరిచే వారిపై అత్యంత దారుణంగా ట్రోలింగ్స్ పెడుతున్నారన్నారు..ఈ దుర్మార్గపు చర్యలపై పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళినా ఉపయోగం లేదన్నారు.ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకుంటే లాభం లేదన్నారు.మహిళల ఆత్మగౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ట్రోలింగులకు ఏదున్నా పోస్టులు పెట్టొద్దని.ఏదివంటే రీతిలో పోరాడాలన్నారు. ప్రతి శుక్రవారం ఆత్మగౌరవ దినోత్సవం అంటూ వాసిరెడ్డి పద్మ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తాము కూడా శుక్రవారమే ఆత్మగౌరవ నిరసన దీక్ష చేపడతామన్నారు.

## రాజకీయాలకోసం శ్రీవాణిట్రస్ట్‌పై ఆరోపణలు

### ఆధారాలతో ముందుకురావాలని మంత్రి అంబటి సవాల్

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మిక ప్రచారం కోసమే శ్రీవాణ ట్రస్ట్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోందని, ఈ ట్రస్ట్‌ను పనిగట్టుకుని రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం మంచిదికాదని రాష్ట్రమంత్రి అంబటి



రాంబాబు పేర్కొన్నారు. ఆరోపణలపై ఆధారాలుంటే ముందుకురావాలని పిలుపునిచ్చారు. శ్రీవాణిట్రస్ట్ నిధులను టిటిడి ధార్మిక ప్రచారం కోసం వినియోగిస్తుందని వెల్లడించారరు. గొప్ప ఆశయంతో తీసుకువచ్చిన ఈ ట్రస్ట్‌ను అప్రతిష్టపాల్జేయడం మంచిదికాదన్నారు.శ్రీవాణి ట్రస్ట్ విధానాలు దళారీలకు చోటులేని విధంగా ఉందని అన్నారు. ట్రస్ట్ విధివిధానాలు, కార్యకలాపాల గురించి ఏమాత్రం తెలియని వాళ్ళే ఆరోపణలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇటీవల రాష్ట్రంలో ప్రతిపక్షాలు తిరుమల శ్రీవాణి ట్రస్ట్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ విమర్శించడం ,టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌కల్యాణ్ దీనిపై విమర్శనాస్త్రాలు సంధించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి అంబటిరాంబాబు తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాణిజ్యశాఖ కార్యాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ

**విజయవాడ,జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల హేతు బద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు అనుగుణంగా ఆయా కార్యాలయాల పరిధిలో తగిన చర్యలు చేపట్టేందుకు అధికార యంత్రాంగానికి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది.రెవెన్యూశాఖలో గతంలో విభాగపరంగా జరిగిన పునర్వ్యవస్థీకరణ-1లో కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి.దాంతో వాణిజ్యశాఖలో కొత్తగా ఏర్పాటైన,ఇప్పటికే ఉన్న కార్యాలయాల అవసరాలకు తగ్గట్లుగా ఉద్యోగులను నియమించాలని నిర్ణయించారు.అయితే కొన్ని కార్యాలయాల పరిధిలో అవసరానికి మించిన ఉద్యోగులను గుర్తించారు.మరి కొన్ని కీలక విభాగాల నిర్వహణకు తగినన్ని ఉద్యోగులు లేరని గుర్తించారు.ఈ అంశంపై పూర్తి పరిశీలన జరిగింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయం,డివిజన్లు,సర్కిళ్లు , ప్రాంతీయ కార్యాలయాలు, అప్పిలేట్ అథారిటీ,ఇతర కార్యాలయాల్లోని అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల హేతు బద్ధీకరణ జరిగింది.దీనిపై జారీ చేసిన నోటిఫికేషన్ ఆగస్టు 7వ తేదినుంచి అమలులోకి వస్తుంది.ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మొత్తం వాణిజ్య పన్నుల శాఖా కార్యాలయాల పరిధిలో ఖాళీలు లేకుండా చర్యలు తీసుకునే దిశలో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.ఇందుకు వీలుగా అధికంగా కార్యాలయాల్లో ఉన్న సిబ్బందిని,లేని కార్యాలయాల్లోని ఖాళీల్లో భర్తీ చేస్తోంది.

## వెంకన్న సేవలో సినీప్రముఖులు

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం పలువురు సినీనటులు దర్శించుకున్నారు. స్వామివారి దయతో అంతా మంచి జరగాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించామన్నారు. సినీరంగానికి మంచి రోజులు రావాలని కోరుకు న్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో సినీనటులు ప్రభుదేవా కుటుంబం, వేణు ఆలయం వద్దకు చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. ఆనందనిలయంలోని శ్రీనివా సుడిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





పట్టిసీమ ఎత్తిపోతల నుండి కృష్ణాకు నీరు విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

## పట్టిసీమ ద్వారా కృష్ణాకు నీరు

**పోలవరం జూలై 21 ప్రభాతవార్త:** పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గోదావరి నీటిని ఇరిగేషన్ అధికారులు స్విచ్ ఆన్ చేసి శుక్రవారం పట్టిసీమ వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కృష్ణాకు నీటిని విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి జలాలు పోలవరం వద్ద 15మీటర్లు దాటడంతో రెండు మోటర్లు ఆన్ చేశామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.రెండుమోటర్లు ఆన్ చేసిన వరద నీరు ఇటికలకోట డెలివిరీ పాయింట్ నుండి కుడికాలువ ద్వారా కృష్ణా తరలి వెళుతుందన్నారు.కృష్ణా డెల్టాలకు అవసరాన్ని బట్టి మరి కొన్ని మోటర్లు ఆన్ చేస్తామన్నారు.

**పెరుగుతున్న గోదావరి:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద జలలాలు పెరుగుతున్నాయి.కూనవరం వద్ద గోదావరి నదిలో కలుస్తున్న శబరి నదికితోడు కొండవాగులు కలుస్తుండంతో భారీగా వరద నీరు ప్రాజెక్టు వద్దకు చేరుకుంటుంది.డయాఫ్రమ్ వాల్‌ప్రాంతం అంతా వరద నీటితో మునిగిపోతుంది. మోటార్లు సహాయంతో నీటిని తోడిస్తున్న ఎగువ కాపర్ డ్యాం నుండి దిగువకు సిపిజీ ద్వారా పనులు చేసే ప్రాంతానికి భారీగా నీరు చేరుకుంటుంది.దీంతో పోలవరం ప్రాజెక్టులో పనులుకూడా నత్తనడకన నడుస్తున్నాయి.స్పిల్‌వే నుండి 7,38,262 లక్షల క్యూసెక్కులవరద దిగువకు ఇరిగేషన్ అధికారులు విడుదల చేస్తున్నారు.

## అభిషేకాలకు పాలప్యాకెట్లపై ఆంక్షలు

### టిక్కెట్లు లేని భక్తుల నిషేధం

### ఇఒ ఆదేశాలు

**శ్రీకాళహస్తి,జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాలకు భక్తులు బయటి నుంచి తెచ్చే పాలపాకెట్లను అనుమతించవద్దని ఇఒ కెవిసాగర్‌బాబు ఆదేశాలు జారి



అభిషేకం అనంతరం విశేషాలంకరణలో మృత్యుంజయస్వామి

చేసారు.అభిషేకాల సమయంలో టిక్కెట్లు లేని భక్తులను అనుమతించవద్దని స్పష్టం చేసారు. ముఖ్యంగా గురువారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద గురువారం విశేష సంఖ్యలో పూజలు అభిషేకాలు నిర్వహిస్తుంటారని అయితే టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు కాలుమోపటానికి కూడా వీలుండటం లేదని ఉచిత భక్తులు ముందు వరుసలో ఉంటున్నారని పేర్కొన్నారు. టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు అవకాశం కల్పించుటకు ఆలయ తనిఖీ దారులు,పర్యవేక్షకులు, ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి పకడ్బందీగా పని చేయాలని ఆదేశించారు. అభిషేక సమయంలో టిక్కెట్లు లేని భక్తుల ప్రవేశం నిషేధించాలన్నారు. అభిషేక సామగ్రి తెచ్చినా సిబ్బంది తీసుకొని అర్చకులకు అప్పగించాలన్నారు.

**సహజసిద్ధమైన పాలనే వాడాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు అభిషేకాలు నిర్వహిస్తుంటారు. అయితే స్వామి అమ్మవార్లు,పరివార దేవతలకు అభిషేకాలకు పాకెట్ పాలను వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేవలం 'సహజసిద్ధమైన పాలనే' ఉపయోగించాలని ఆదేశించారు.ఈ అంశానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలందిఉన్నాయని వాటిని అమలుచేయాలని ఇఒ సిబ్బందికి సూచించారు.భక్తులు అందించే కొబ్బరి కాయ, పూలు, పండ్లు కాకుండా ఇతర మరే నైవే ద్యలాను అందించినా మూలమూర్తులకు నివేదన చేయరాదని సూచించారు. అర్చకులు దేవస్థానం ఇచ్చే దిట్టంతోనే ప్రసాదాలు తయారు చేసుకోవాలని ఆదేశించారు. దానినే నివేదించాలన్నారు.ఈ అంశా లకు సంబంధించి ఫిర్యాదులం దినా వైఫల్యం చోటుచేసుకున్నా వైదిక, సెక్యూలర్ సిబ్బందిపై శాఖ పరమైన కఠినచర్యలు తీసుకోబడుతుందని పేర్కొన్నారు.

**ఆదేశాలు సరే! సమాచారం ఎక్కడ?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నియమనిబంధనలకు కొదవ లేదు. ధర్మకర్తల మండలి పలు సంస్కరణలకు సంబంధించి నిర్ణయం తీసుకుంది.అలాగే డ్రెస్‌కోడ్‌కు సంబందించి, సెల్‌ఫోన్లకు సంబంధించి రాష్ట్ర దేవాదాయశాఖ నుంచి సూచనలందాయి. అన్నింటిని అమలు చేయమని ఇఒ సింపుల్‌గా సిబ్బందికి ఆదేశాలు జారి చేస్తున్నారు.కానీ ఆలయంలో అమలు చేయాల్సినవి చేయకూడని అంశాలకు సంబందించి సమగ్ర సమాచారం, ప్రచారం లేనందువల్ల అమలు జరగటం లేదు. అంతేకాక ఆలయంలో నిషేధిత వస్తు సామగ్రి గురించి భక్తులకు సమాచారం అందించాల్సిన అధికారులు ఆ దిశగా ఎందుకో ఆచరించటం లేదు. దాంతో ఆలయంలో సిబ్బంది భక్తుల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా అధికారులు నియమనిబంధనలు తూ.చ.తప్పక పాటించాలనే అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. లేదంటే నిబంధనలు రికార్డులకు ఆచరణ గాలికి అన్నట్లు మారుతుంది.

## కిడ్నీ వ్యాధితో పిట్టల్లా రాలిన గిరిపుత్రులు

**ఎ కొండూరు, జులై 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో గత కొన్నేళ్లుగా కిడ్నీ మహమ్మారి కోరల్లో చిక్కుకొని వివిధ గిరిజన (లంబాడా) తండాల్లో గిరిపుత్రులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ కిడ్నీ సమస్య గత 20 సంవత్సరాలు పైగా ఉంది. ఈ కిడ్నీ సమస్యపై గత పాలకులు కూడా శాశ్విత పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణ నిధి ఈ విషయాన్ని సిఎం జగనన్న దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కిడ్నీ మహమ్మారి శాశ్విత నివారణకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నో చర్యలు చేపట్టారు. ప్రభుత్వం డయాలసిస్ రోగులకు రూ.10వేలు పింఛన్, మందులు, ఉచిత డయాలసిస్ కొరకు తిరువూరులో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుతో పాటు, స్థానికంగా ఎ కొండూరులో డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర మంత్రి విడదల రజని ద్వారా



కిడ్నీ వ్యాధితో మరణించిన వారు (ఫైల్)

ప్రారంభించడం పట్ల బాధిత గిరిజన తండాల లంబాడాలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు. ఈ రోగుల కోసం అంబులెన్స్ సౌకర్యం ఇంకా ఇతర ఎన్నో సౌకర్యాలు గత ప్రభుత్వం కంటే మెరుగ్గా చర్యలు తీసుకొని ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారు. దానికంటే ముందే కుదవ సంప్‌వెల్ ద్వారా తండా గ్రామాల్లో దళితపేటల్లో సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేసి ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా సింటెక్స్ ట్యాంకులను ప్రతిరోజు నింపడం ద్వారా వీరికి కృష్ణావాటర్ నిరాటంకంగా సరఫరా జరుగుతుంది. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఈ ప్రభుత్వం తమపట్ల జాలి చూపడం, దాని వెనుక ఎమ్మెల్యే రక్షణనిధి కృషి ప్రశంసనీయమని పలువురు గిరిజనులు కొనియాడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ కిడ్నీ వ్యాధి పెద్దలకు యువకులకు కూడా సోకడంతో మరణమృదంగా ఎక్కువగా కొనసాగుతుంది. ఇకనైనా ఈ కిడ్నీ మరణ మృదంగంపై ముఖ్యంగా 14 గిరిజన తండా గ్రామాల్లో తాగునీటిలో సిలికా ఎక్కు వగా ఉందని సర్వే నివేదికల్లో తేలిందని కేంద్ర మంత్రి సైతం ప్రకటించారు. ఇకనైనా ఈ నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలకు కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు ఈ కిడ్నీ వ్యాధి భవిష్యత్ తరాలకు సోకకుండా శాశ్విత నివారణ చర్యలుతీసుకొని గిరిపుత్రుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా కుటుం బాలు అనాధలు కాకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు, గిరిజన బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



నూతన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

## విశాల దృక్పథంతో సమస్యలు పరిష్కరించండి

### నూతన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను కోరిన ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార విషయంలో విశాల దృక్పథంతో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరారిమరెడ్డి డార్ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గుంతకల్లు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మనీష్ అగర్వాల్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తన పార్టీ నాయకులు దేవేంద్రప్ప తదితరులతో కలిసి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబిగా మార్చే అంశంతోపాటు, కసాపురం వంతెన విస్తరణ పనులపై విస్తృతంగా చర్చించారు. ఏమైనా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం నూతన డార్ఎం మనీష్ అగ ర్వాల్‌ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న పలు క ఆర్మిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో సీనియర్ డిసిఎం ఎస్.మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంత ఆలస్యంగా పని చేస్తే ఎలా?: అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



ముత్యాలమ్మ ఆలయంలో కళ్యాణమండపం పనులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ కళ్యాణమండపం, పట్టణానికి సమీపంలోని ఊరందూరు గ్రామంలో చేపట్టిన నీలకంఠేశ్వరస్వామి జీర్ణోద్ధారణ మరమ్మత్తు పనుల నత్తనడకన సాగుతుండటం పట్ల ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.కళ్యాణమండపం ఆధునికత పనులను రూ.34లక్షలతో, నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ రూ.40లక్షలతో చేపట్టారు.ఇక్కడ జరుగుతున్న పనులను శుక్రవారం ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి చైర్మెన్ పరిశీలించారు.ముత్యాలమ్మ కళ్యాణమండపాన్ని 2003లో నిర్మించారని అయితే ఇక్కడ నేటి అవసరాలు, జనం అభిరుచికి తగ్గట్లు ఏర్పాట్లు లేదని కాబట్టి మరమ్మతుల అవసరాల్ని గుర్తించి రూ.34లక్షలతో చేపట్టామన్నారు. ఇక్కడ విట్రిఫైడ్ టైల్స్, గ్రానైట్స్, స్టేయిన్లెస్ స్టీల్, ఎసి ఏర్పాటుకు పనులు చేపట్టామన్నారు. తాము బాధ్యతలు చేపట్టిన తరువాత ఏ ఏ ఆలయం జీర్ణోద్ధారణ గావించాలి? ఎక్కడెక్కడ ఏ సదుపాయాలు కల్పించాలనే దిశగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు.

**నీలకంఠేశ్వరస్వామి పనుల పరిశీలన:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని కొన్ని దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోలేదు.దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత పలు పురాతన ఆలయాలకు ప్రాధాన్యత కల్పిం చుటకు ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని రూ.40లక్షలతో పనులు చేప ట్టారు. ఈ పనులు చాలా ఆలస్యంగా జరుగుతుండటంతో ఇంజనీరింగ్ అధికారు లనూ ఇలా అయితే ఎలా' వచ్చేనెల బ్రహ్మో త్సవాల లోపు పూర్తి చేసి కుంబాభిషేకం చేయటానికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. దేవాలయాలకు సంబంధించిన పనులను తీసుకునే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయక చకచకా చేయాలని ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగంచర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను వేగవంతం చేయటానికి స్థపతి స్పందించాలని కూడా సూచించారు. ఎవరికి వారు కాకుండా అందరూ జవాబుదారితనంతో పని చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తుంటే ఎందుకు పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని చైర్మెన్ ప్రశ్నించారు. చైర్మెన్‌తో పాటు ఇంజనీరింగ్ఇఇ నూకారత్నం, ఎఇఇలు పవన్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టరన బాలాజి, ఎలక్ట్రికల్ ఎఇఇ మురళి,స్థపతి కుమార్ పాల్గొన్నారు. పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.



## రైల్వే జనరల్ తరగతి ప్రయాణికులకై ఎకానమీ మీల్స్


**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:**

రైల్వేమంత్రిత్వ శాఖ సాధారణ తరగతి బోగీల్లో ప్రయాణించే ప్రయానికుల సౌకరార్యర్థం పరిశుభ్రమైన, నాణ్యమైన భోజ నాన్ని సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకగా ఎకానమీ మీల్స్ విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో హైదరాబాద్, విజయవాడ,గుంతకల్లు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో జనరల్ తరగతి ప్రయాణికులకై రెండురకాల భోజన విధానాన్ని తాజాగా ప్రవేశపెట్టింది.

## ఇక గగన్‌యాన్‌పై ఇస్రో దృష్టి: ఎస్ఎంపిఎస్ పరీక్షలు విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్ తర్వాత ఇస్రో గగన్‌యాన్‌పై దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ముందస్తు పరీక్షలు మళ్లీ మొదలయ్యాయి. ఇందులో భాగంగా గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టం (ఎస్ఎంపిఎస్)ను విజయవంతంగా నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తల ఆధ్వర్యాన తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఐపిఆర్‌సి సెంటర్‌లోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఈ పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. ఈ పరీక్షలో 440 ఎన్ థ్రస్ట్‌తో ఐదు లిక్విట్ అపోజి మోటార్ ఇంజన్లు, 100 ఎన్ థ్రస్ట్‌తో 16 రియాక్షన్ కంట్రోల్ సిస్టంలు పరీక్షించారు. సుమారు 250 సెకన్ల పాటు నిర్వహించిన పరీక్షలో లిక్విడ్ అపోజి మోటార్ ఇంజన్లు, రియాక్షన్ కంట్రోల్ సిస్టం థ్రస్టర్లను పరీక్షించి సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ఇటువంటి హాట్ టెస్టులు గగన్‌యాన్ ప్రయోగానికి ముందు ఇంకా మరికొన్ని జరపాల్సి ఉంది. అన్నీ విజయవంతమైన తర్వాత మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరపడానికి శాస్త్రవేత్తలు ఉవ్విళ్లూరుతున్నారు. ఇటీవల జరిగిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌కు ఉపయోగించిన రెండు అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్లు గగన్‌యాన్ ప్రయోగానికి సరికొత్త ఊతమిచ్చినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఎస్200లుగా పిలిచే ఆ బూస్టర్లను సరికొత్త సామర్థ్యంతో శక్తివంతమైనవిగా రూపొందించడం, అవి గగన తలానికి గురితప్పకుండా దూసుకెళ్లడం వల్ల ఇటువంటి బూస్టర్లను గగన్‌యాన్ ప్రయోగానికి ఉపయోగించే అవకాశం ఉన్నట్లు ఇస్రో వర్గాలు చెబుతున్నాయి.

**పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం 30న:** శ్రీహరికోట నుంచి ఈ నెల 26న జరపతలపెట్టిన పిఎస్ఎల్‌వి సి-56 కమర్షియల్ రాకెట్ ప్రయోగాన్ని ఈ నెల 30కి మార్పు చేశారు. ఆ రోజు ఉదయం 6.30గంటలకే ఈ రాకెట్ సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఈ నెల 25న చంద్రయాన్-3కి సంబంధించి 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ జరపనున్న కారణంగా ఇస్రోశాస్త్రవేత్తలు ఆ మరునాడు ఉదయమే మరో ప్రయోగం హడావుడిగా జరపడం ఎందుకని, నాలుగురోజులు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది.



ఇస్రో నిర్వహించిన గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ పరీక్ష

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం.23 to 24/TO/EE/R&B/TKL/2023-24 తేది: 18.07.2023
టెక్కలి (R&B) డివిజన్‌లో 2 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : రూ. 25.99 లక్షలు 2 పనుల కొరకు. ఆన్‌లైన్‌లో బిడ్ జారీకి తేదీ : 24.07.2023 ఉ.10.00గం.కు. 31.07.2023 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in దర్శించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B డివిజన్, టెక్కలి.
DIPR.No. 10280/CL/Advt/1/1/2022-23 తేదీ: 21.07.2023

22-07Pg5fVS:Layout 1 1/1/02 6:43 AM Page 1



# పోలీసులే మమ్మల్ని అల్లరిమూకకు అప్పగించారు : మణిపూర్ బాధితురాలు

**ఇంఫాల్, జులై 21:** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపుపై కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన 21 ఏళ్ల మహిళ నేషనల్ మీడియా సంస్థకు సంచలన విషయాలు వెల్లడించారు. ఆ రోజున జరిగిన అమానవీయ ఘటన గురించి చెప్పారు. కాపాడాలని పోలీసులను ఆశ్రయిస్తే వాళ్లే తమను ఆ ఆందోళన చేస్తున్న గుంపు వద్ద వదిలేశారని పేర్కొన్నారు. అయితే ఈ వీడియో తీసిన సంఘటన తనకు గానీ, తన కుటుంబానికి గానీ తెలియదని తెలిపారు. ఆ అల్లరి మూకలో ఉన్న యువకులు తమపై అనాగరికంగా వ్యవహరించారని పట్టపగలే తనపై అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మే 3వ తేదీన కుకీ తెగకు చెందిన వారు భారీగా ర్యాలీ తీయడంతో మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభం అయ్యాయి. ఆ మరుసటి రోజు ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. మెయిటీ వర్గానికి చెందిన 800 మంది నుంచి వెయ్యి మంది గుంపు తమ గ్రామంపై దాడి చేస్తున్నారన్న సమాచారంతో తాను, తన తండ్రి, సోదరుడితో కలిసి పారిపోయి అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు వివరించారు. తమతో మరో ఇద్దరు మహిళలు కూడా వచ్చినట్లు తెలిపారు. అయితే పోలీసులు తమను అక్కడి నుంచి స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో మెయిటీ వర్గానికి చెందిన గుంపు అడ్డుకుందని దాంతో పోలీసులు తమను వారికి అప్పగించారని వెల్లడించారు. వారు తమపై దాడి చేస్తుండగా అడ్డుకున్నందుకు తన తండ్రి, సోదరుడిని అక్కడికక్కడే కొట్టి చంపారని చెప్పారు. ఇద్దరు పురుషులు చనిపోవడంతో మిగిలిన ముగ్గురు మహిళల్లో ఒక మహిళ తప్పించుకుందని అనంతరం తనతో పాటు మరో మహిళపై ఆ గుంపు అమానుషంగా ప్రవర్తించినట్లు వివరించారు. ఆ ఇద్దరు మహిళల్లో వయసులో చిన్న అయిన తనను పట్టపగలే బహిరంగంగా గ్యాంగ్‌రేప్ చేశారని తెలిపారు. పోలీసులే తమను ఆ అల్లరి మూకకు అప్పగించారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమను బట్టలు విప్పాలని తీవ్ర బలవంతం చేశారని అనంతరం నగ్నంగా చేసి ఊరేగింపు చేశారని పేర్కొన్నారు. తమ ప్రైవేట్ భాగాలపై చేతులు వేసి ఇష్టం వచ్చినట్లు చేశారని జరిగిన ఘోరాన్ని తలచుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఆ తర్వాత తనపై అత్యంత అమానవీయంగా సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పారు. అనంతరం ఆ అల్లరి మూక తమను అక్కడే వదిలేసి వెళ్లారని దీంతో తాము అక్కడి నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మే 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నారని ఆ మహిళ పేర్కొన్నారు. అయినా నిందితులను పట్టుకోవడంగానీ అరెస్టులు చేయడంగానీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై గ్యాంగ్ రేప్ చేసిన వారిలో కొంతమందిని మాత్రమే తాను గుర్తుపట్టగలనని మిగతా వారు ఎవరో తనకు తెలియదని పేర్కొన్నారు. తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో తన సోదరుని స్నేహితుడు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో బయటకు వచ్చేంత వరకు తనకు గానీ, తన కుటుంబానికి గానీ వీడియో తీసినట్లు తెలియదని పేర్కొన్నారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కారణంగా ఇంటర్నెట్‌పై నిషేధం విధించారని అందుకే ఇంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త కూడా స్పందించారు. తాను భారత సైన్యంలో పనిచేశానని కార్గిల్ యుద్ధ సమయంలో పోరాటం చేసినట్లు చెప్పారు. ఆ అల్లరిమూక జంతువులలాగే తన భార్య, మరో మహిళపై అమానవీయంగా ప్రవర్తించారని, ఆయుధాలతో చంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.

# శ్రీలంక తమిళుల కోసం 13వ అధికరణం అమలుచేయాలి

**న్యూఢిల్లీ,జులై 21:** శ్రీలంకతమిళులపట్ల ఆత్మగౌరవం, హుందాజీవనం కలిగించేందుకువీలుగా శ్రీలంక రాజ్యాంగంలోని 13వ అధికరణాన్నిఅమలుచేయాలని ప్రధాని నరేంద్రమోడీ ఆదేశ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కోరారు. శ్రీలంక అధ్యక్షుడు సంక్షోభం తర్వాత మొట్టమొదటిసారిగా భారత్‌లోపర్యటించారు. ప్రధాని మోడీతో భేటీ అయిన రణిల్ అనేక మౌలికవసరుల ప్రాజెక్టులపై సుదీర్ఘచర్చలుజరిపారు. రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరగాలంటే అభివృద్ధిపరంగా సంయుక్త కార్యాచరణ అవసరమని మోడీ సూచించారు. భారతీయ సంతతికి చెందిన తమిళుల ఆర్థిక వృద్ధికి అభివృద్ధికి సహాయ ప్యాకేజిని కూడా యమోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. శ్రీలంకలో తమిళులు నివసించడం ప్రారంభించి 200 ఏళ్లు అవుతున్న సందర్భంగా అక్కడి తమిళులకు ప్రధానిమోడీప ప్యాకేజిని ప్రకటించారు. గత ఏడాది తీవ్రసంక్షోభంలో ఉన్న సమయంలో భారత్ అందిం చిన సాయం మరువ లేనిదని సవాళ్ల మ య కాలం లో భా రత్ చే యూ త నిచ్చిందని రణిల్ విక్రమ్ సింఘే పేర్కొన్నారు.

అధ్య క్షుడు విక్రమ్‌సింఘే తనకు సమగ్ర ప్రణాళిక అంద చేసారని, శ్రీలంక తమిళుల ఆకాంక్షలను అక్కడిప్రభుత్వం నెరవేర్చగలదని పూర్తి నమ్మకంతో ఉన్నట్లు మోడీ పేర్కొన్నారు.

# నేడు ప్రధాని మోడీ 77 వేలమందికి నియామక పత్రాలు
## దేశవ్యాప్తంగా 44 కేంద్రాల్లో వర్చువల్‌గా ప్రారంభం

**న్యూఢిల్లీ,జులై 21:** ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి ఉద్యోగాలు పొందిన 70వేల మందికి నియామక పత్రాలను అందించనున్నారు. శనివారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఈనియామకపత్రాల జారీ కార్యక్రమం ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా ఈరోజ్ గార్‌మేళాల 44 కేంద్రాల్లోజరుగుతుంది కేంద్రప్రభుత్వ శాఖల్లో ఈ నియామకాలు జరుగుతాయి. కేంద్రపాలితప్రాంతాలు, కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఈ కొత్త అభ్యర్థులు నియమితులవుతారని ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఆ తర్వాత అభ్య ర్థులనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రెవెన్యూ, ఆర్థికసేవలు, పోస్టల్‌శాఖ, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, రక్షణరంగం, ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవరులు, వ్యక్తిత్వ వికాసం శిక్షణ, హోంశాఖ వంటి వాటిల్లో వీరికి నియామకాలుజరిగాయి. ఉపాధికల్పనకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, యువతకు భరోసా ఇచ్చేందుకు ఈ పత్రాలు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యువతకు అర్థవంతమైన, అనుకూలమౌఐన అవకాశాలు లభిస్తాయి. నియామకపత్రాలు అందుకున్న వారిని సుశిఇతులగా తయారుచేసేందుకు కర్మయోగి ప్రారంభం అనే ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐజిఓటి కర్మయోగి పోర్టల్‌లో ఇపుడు 580కి పైగా ఈలెర్నింగ్‌కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎక్కడినుంచయినా, ఏ ఎలక్ట్రానిక్‌ఫరికరంనుంచి అయినా సరే అందుబాటులోకి తెచ్చుకునే సౌకర్యం ఉందని పిఎంఒ కార్యాలయం వెల్లడించింది.

# జడ్జిల ప్రొటోకాల్ అనేది విశేషాధికారం కాదు: సిజెఐ

**న్యూఢిల్లీ, జులై 21:** న్యాయమూర్తుల ప్రొటోకాల్ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదేం విశేషాధికారం కాదని, ఆ సౌకర్యాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించడమూ సరికాదని, తద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల్లో గౌరవమూ తగ్గిపోతుందన్న అభిప్రాయమూ ఆయన వ్యక్తంచేశారు. ఈ మేరకు పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు తన అభిప్రాయంతో కూడిన లేఖలు రాశాయన. తీర్పులతోనే కాదు, ప్రొఫెషనల్ ఆటిట్యూడ్‌లోనూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తరచూ వార్తల్లో నిలుస్తుండడం చూస్తున్నాం. సుప్రీం కోర్టు కఫేటేరియాను సందర్శించడం, న్యాయస్థానం కార్యాలయాల పనితీరుతో పాటు అక్కడ పనిచేసే వాళ్ల పోస్టుల పేర్లను మార్చాలని ప్రతిపాదించడం లాంటి చర్యలతో ప్రశంసలు అందుకున్నారాయన. ఈ క్రమంలో తాజాగా ఓ హైకోర్టు న్యాయమూర్తి తనకు రైలు ప్రయాణంలో ఎదురైన ఇబ్బందికర అనుభవం పట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తూ, సదరు రీజినల్ రైల్వే మేనేజ్ నుంచి కోర్టు రిజిస్ట్రార్ ద్వారా వివరణ కోరడం తెలిసే ఉంటుంది. ఈ పరిణామంపై స్పందించే క్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖలు రాశారు. రైల్వే సిబ్బందిపై హైకోర్టుకు క్రమశిక్షణా పరిధి' ఉండదని సిజెఐ డివై చంద్రచూడ్ లేఖల్లో న్యాయ మూర్తులకు గుర్తు చేశారు. అలాగే ప్రొటోకాల్ అనేది విశేషాధి కారం కాద న్న విషయం గుర్తిం చు కోవాలని సూచిం చా రా యన. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థలో స్వీయ ప్రతిబింబం, కౌన్సెలింగ్ అవసరమంటూ అభిప్రాయపడ్డారాయన. న్యాయమూర్తులు తమకు అందుబాటులో ఉన్న ప్రొటోకాల్ సౌకర్యాలు ఉపయోగించు కోవడంలో తప్పు లేదు. కానీ, ఆ సమాజం నుంచి వాళ్లను వేరే చేసే విధంగా, లేదంటే తమను తాము ప్రత్యేక వ్యక్తిగా చూపించుకునే ప్రయత్నం చేయకూడదు. కోర్టుల్లోనే కాదు, బయటా న్యాయపరమైన అధికారాన్ని తెలివిగా అమలు చేయాలి. తద్వాఆర న్యాయవ్యవ స్థపై విశ్వసనీయత, చట్టబద్ధతను అలాగే న్యాయమూర్తుల సమాజ. గౌరవం నిలబడుతుంది. అంతేకానీ, ఆ సౌకర్యాలతో ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు. అలాగే న్యాయవ్య వస్థపై బహిరంగ విమర్శలు చేసేందుకు దారి తీయకూడదు. నా ఈ అభిప్రయాలను తెలియచేస్తున్నానని, ఇక మీ అభిప్రా యాలను తనతో పంచుకోవాలని' హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులను కోరారాయన. అలహాబాద్ హైకోర్టు జడ్జి గౌతమ్ చౌదరి తాజాగా రైలు ప్రయాణంలో ఇబ్బంది ఎదుర్కొన్నారు. తన భార్యతో కలిసి పురు షోత్తం ఎక్స్‌ప్రెస్‌లో న్యూఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్ వెల్తున్న సమయంలో ఆయ నకు చేదు అనుభవం ఎదురైంది. రైలు ఆలస్యం తో పాటు సమయానికి భోజనం దొరక్కపోవడం లాంటి పరిస్థి తులను ఎదుర్కొన్నారు. ఆ సమ యంలో ఆయన రైల్వే పోలీసులు, రైల్వే సిబ్బంది నుంచి బదులు కోసం చూడగా, ఫలితం లేకుండా పోయింది. దీంతో న్యాయమూర్తి అనే తన గౌర వానికి భంగం వాటిల్లిం వదం టూ ఆయన ప్రయాగ్ రాజ్‌లోని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌ను వివరణ కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా లేఖ పంపించారు.

# పొరుగు రాష్ట్రాల నుంచి మణిపూర్‌కు డిఐజి స్థాయి అధికారులు

**న్యూఢిల్లీ, జులై21:** జాతుల మధ్య ఘర్షణలో అట్టుడుకుతున్న మణిపూర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి సీనియర్ పోలీస్ అధికారులను తరలి స్తున్నారు. ఈ క్రమంలో నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి ఇద్దరు డిఐజి స్థాయి అధికారులను మణిపుర్‌కు పంపారు. ఆ రాష్ట్రంలోని దాదాపు 5,000 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లను మరింత ప్రభావంతంగా వినియోగించుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను నిర్వ హించే పరిధులను పునర్వ్యవస్థీకరించారు. ఈ క్రమంలోనే సీనియర్ అది.కారులను తరలించి బాధ్యతలు అప్పగించారు. పునర్ వ్యవస్థీకరణ చేసిన పరిధి లోని సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను కొత్త అధికారులు చూడ నున్నారు. సీఆర్‌పిఎఫ్ డిజి సుజయ్‌లాల్ థోసెన్ కేంద్ర హోం శాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది పూర్తిగా అసాధారణ పరిస్థితి. గతంలో ఇక్కడ కేవలం ఆరు కంపెనీల సిఆర్‌పిఎఫ్ దళాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 57 కంపెనీలు విధులు నిర్వహిస్తున్నాయి. ఈ కొత్త అధికారులు అక్కడ కనీసం ఆరు నెలల పాటు విధులు నిర్వహిస్తారు. దీంతో వారు అక్కడ తగిన రీతిలో బాధ్యతలు నిర్వహించ గలుగుతారు అని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవల ఐజి ఆయుష్మాన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తు తం మణిపూర్‌లో పరిస్థితి దృష్ట్యా సిఆర్‌పిఎప్ దళ్ళాలు భారీ ఎత్తున మోహరించాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి డిఐజిస్థాయి అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి డిఐజి స్థాయి అధికారులు ఇక్కడి బాధ్యతలను స్వీకరిస్తారు అన్నారు.

**Ref.B1/307/2021, dated 20-07-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

## ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అల్లూరి సీతారామరాజు కూనవరం మండలం టేకుబాక గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ ను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంనను సరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

జిల్లా : అల్లూరి సీతారామరాజు  గ్రామం : టేకుబాక  మండలం : కూనవరం

| వ. నెం. | సర్వే నెం. | భూ వివరములు | డోర్. నెం. | ప్లాటు నెం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వభావం | హద్దులు తూ | ప | ఉ | ద | చెట్ల వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 24 | గ్రామ కంఠం | 1-1 1-1/A | 1 | బొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల గొడౌన్ బోర్, నుయ్యి | ఖాళీ స్థలం | V.V.రాజ్ కుమార్ | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | జామ-1, నారింజ -1, కొబ్బరి -1 వేప -1, సుబాబుల్-1, చింత - 1 , మామిడి 1, జామ-1, సీతఫలం -1, రేగు -1 |
| 2 | 24 | గ్రామ కంఠం | 1-2 | 3 | బొప్పన వి.వి.రాజకుమారి తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు | బొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర | పంచాయితీ కార్యాలయము | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | .. |
| 3 | 24 | గ్రామ కంఠం | 1-2/A | 4 | బొప్పన వీర వెంకట నాగేశ్వర రావు తండ్రి శ్రీరామమూర్తి | సిమెంటు రేకుల గొడౌన్ | బొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | బొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | వేప - 1, తాటి చెట్లు -3, రావి - 1, చింత చెట్లు - 2, రేగు - 1 |
| 4 | 24 | గ్రామ కంఠం | 1-4 | 5 | బొల్లి రాంబాబు తండ్రి నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | పంచాయితీ కార్యాలయము | ఐతంరాజు సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | జామ-1 |
| 5 | 24 | గ్రామ కంఠం | 1-5 | 6 | బట్టు భాస్కర రావు తండ్రి వెంకటరత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | అదమ్మ | రోడ్ | ఐతంరాజు సావిత్రి | .. |
| 6 | 24 | గ్రామ కంఠం | 1-6 | 7 | ఐతంరాజు సావిత్రి భర్త బాజీ | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 7 | 24 | గ్రామ కంఠం | 1-10 1-9/A | 8 | ఈసంపల్లి ఆదమ్మ భర్త అచ్చయ్య ఈసంపల్లి రమణ భర్త నాగేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ మోటర్ | బట్టు భాస్కర రావు | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | జామ 2, బత్తాయి - 1 |
| 8 | 24 | గ్రామ కంఠం | 1-13 | 9 | కర్నాటి లక్ష్మి భర్త నాగేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | వెల్లంకి వెంకన్న | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 9 | 24 | గ్రామ కంఠం | 1-11 | 10 | వెల్లంకి వెంకన్న తండ్రి రాంబాబు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | కర్నాటి లక్ష్మి | అంజనేయస్వామి గుడి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 10 | 24 | గ్రామ కంఠం | 1-14 | 11 | పచ్చిక శ్రీదేవి భర్త వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇలు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్ | తాటి చెట్లు - 3 |
| 11 | 23 | గ్రామ కంఠం | 1-17 | 12 | బల్లెం చుక్కమ్మ భర్త, లేటు నారాయణ | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | ఖాళీ స్థలం | బల్లెం జగన్నాధం | బల్లెం వీరరాంబాబు | ఖాళీ స్థలం | జామ 3 |
| 12 | 23 | గ్రామ కంఠం | 1-15 | 13 | బల్లెం పెద రాఘవులు తండ్రి చినవీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | రోడ్ | బల్లెం వెంకటరావు | బల్లెం నారాయణ | నారింజ 1, జామ 1 |
| 13 | 23 | గ్రామ కంఠం | 1-16 | 14 | బల్లెం వెంకట రావు తండ్రి పెద రాఘవులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | కుమారస్వామి | రోడ్ | పెద రాఘవులు | జామ 1, |
| 14 | 23 | గ్రామ కంఠం | 1-18 | 15 | బల్లెం జగన్నాధం తండ్రి మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బల్లెం నారాయణ | బల్లెం వెంకటేశ్వర్లు | N.కుమారస్వామి | రోడ్ | నారింజ 1 , జామ 1 |
| 15 | 23 | గ్రామ కంఠం | 1-19 | 16 | బల్లెం వెంకటేశ్వర్లు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | జగన్నాధం | ఖాళీ స్థలం | బల్లెం చిట్టెమ్మ | దారి | .. |
| 16 | 23 | గ్రామ కంఠం | 1-20 | 17 | బల్లెం చిట్టమ్మ భర్త మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు | జగన్నాధం | ఖాళీ స్థలం | కుమారస్వామి | వెంకటేశ్వర్లు | -- |
| 17 | 23 | గ్రామ కంఠం | 1-21 | 18 | నాగులంచ కుమారస్వామి తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు | దారి | రాధాకృష్ణ | వెంకటరెడ్డి | చిట్టెమ్మ | తాటి చెట్టు - 1, సీతాఫలం - 4, |
| 18 | 23 | గ్రామ కంఠం | 1-22 | 19 | బల్లెం రాధాకృష్ణ తండ్రి పెదరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | రాము | దావీదు | ఖాళీ స్థలం | సీతాఫలం 1 |
| 19 | 23 | గ్రామ కంఠం | 1-22A | 20 | చిత్రపు వెంకటరెడ్డి తండ్రి గురువులు | సిమెంటు రేకుల ఇల్లు | దారి | దారి | కుమార స్వామి | రోడ్ | -- |
| 20 | 23 | గ్రామ కంఠం | 1-24 | 21 | నాగులంచ దావీదు తండ్రి రాజు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి. ఐ షీట్‌షెడ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | వెంకటరెడ్డి | సరోజినీ | రోడ్ | రాధాకృష్ణ | .. |
| 21 | 23 | గ్రామ కంఠం | 1-25 | 22 | మామిళ్ళ సరోజినీ భర్త వెంకటేశ్వర్లు | తాటాకుల ఇల్లు | దావీదు | సత్యనారాయణ | రోడ్ | రాము | .. |
| 22 | 23 | గ్రామ కంఠం | 1-26 | 23 | మామిళ్ళ రాము తండ్రి ధర్మయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల షెడ్ తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్ | జగన్నాధం | సత్యనారాయణ | సరోజినీ | ఖాళీ స్థలం | .. |
| 23 | 23 | గ్రామ కంఠం | 1-27 | 24 | మామిళ్ళ నరేశ్ తండ్రి రాము | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రాము | ఖాళీ స్థలం | జామ 1 |
| 24 | 23 | గ్రామ కంఠం | 1-29 | 25 | కర్రి సత్యనారాయణ తండ్రి సుబ్బయ్య | పెంకుటిల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | సరోజినీ | రాజేశ్ | రోడ్ | ఖాళీ స్థలం | మామిడి 1 |
| 25 | 23 | గ్రామ కంఠం | 1-30 | 26 | సాయిలి రాజేశ్ తండ్రి సుబ్రహ్మణ్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆర్‌సిసి గొడౌన్ ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్, నుయ్యి | సత్యనారాయణ | రేశయ్య | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 26 | 23 | గ్రామ కంఠం | 1-30/1 | | సాయిలి శ్రీనివాస్ తండ్రి సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 27 | 23 | గ్రామ కంఠం | 1-30/2 | | సాయిలి జయశ్రీ భర్త సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 28 | 23 | గ్రామ కంఠం | 1-31 | | సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ | | | | | | జామ 1(సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ) |
| 29 | 23 | గ్రామ కంఠం | 1-31/1 1-32 | | సాయిలి అశోక్ కుమార్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | .. |
| 30 | 23 | గ్రామ కంఠం | 1-31/2 | | సాయిలి అనిల్ కుమార్ తండ్రి సత్యనారాయణ | | | | | | .. |
| 31 | 23 | గ్రామ కంఠం | 1-33 | 27 | కొక్కిరేణి చిన రమణ తండ్రి వెంకటరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రేశయ్య | ఖాళీ స్థలం | జామ 1 |
| 32 | 23 | గ్రామ కంఠం | 1-34 | 28 | కొక్కిరేణి రేశయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | వీరరమణ | చిన రమణ | సీతాఫలం 1 |
| 33 | 23 | గ్రామ కంఠం | 1-34/1 | | కొక్కిరేణి వెంకన్న తండ్రి రేశయ్య | | | | | | |
| 34 | 23 | గ్రామ కంఠం | 1-35 | 29 | కొక్కిరేణి రమణ భర్త అంజన రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు తాటాకుల వంటషెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | సాయిలి రాజేశ్ | రాములు | రోడ్ | రేశయ్య | .. |
| 35 | 23 | గ్రామ కంఠం | 1-36 | 30 | కొక్కిరేణి ఉమాశంకర్ తండ్రి రాములు | తాటాకుల ఇల్లు | రేశయ్య | వెంకటేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 36 | 23 | గ్రామ కంఠం | 1-37 | 31 | కొక్కిరేణి రాములు తండ్రి ముక్కయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | రమణ | వెంకటేశ్వర రావు | రోడ్ | ఉమాశంకర్ | జామ 1 |
| 37 | 23 | గ్రామ కంఠం | 1-38 | 32 | సాయిలి వెంకటేశ్వర్లు తండ్రి సత్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లులు-2 సిమెంటు రేకుల పశువుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్-1 | రాములు | కర్రి శ్రీనివాస్ | రోడ్ | ఖాళీ స్థలం | కొబ్బరి 1, జామ 1 |
| 38 | 23 | గ్రామ కంఠం | 1-39 | | సాయిలి సత్యం తండ్రి వీరయ్య | | | | | | |
| 39 | 23 | గ్రామ కంఠం | 1-40 | 33 | కర్రి శ్రీనివాసు తండ్రి వెంకట అప్పయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సాయిలి వెంకటేశ్వర రావు | సత్యనారాయణ | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 3 |
| 40 | 23 | గ్రామ కంఠం | 1-41 | 34 | సుధా జోగరావు తండ్రి రామయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-3 ప్రహరీగోడ బోర్-1 | కర్రి శ్రీనివాసు | పూర్ణానందం | రోడ్ | సాయిలి వరప్రసాద్ | కొబ్బరి 1, నారింజ 1 |
| 41 | 23 | గ్రామ కంఠం | 1-45 | | సుధా సూర్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 42 | 23 | గ్రామ కంఠం | 1-43 | | సుధా సత్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 43 | 23 | గ్రామ కంఠం | 1-42 | 35 | సుధా కొండలరావు తండ్రి జోగరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | పూర్ణానందం | సుధా జోగరావు | ఖాళీ స్థలం | కొబ్బరి 1, సీతాఫలం 1 |
| 44 | 23 | గ్రామ కంఠం | 1-46 | | S.V.N.K.L.P.వినోద్ కుమార్ తండ్రి సూర్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | సపోట 1 |
| 45 | 23 | గ్రామ కంఠం | 1-44 | | సుధా సాయివరప్రసాద్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | కొబ్బరి 1, |
| 46 | 23 | గ్రామ కంఠం | 1-47 | 36 | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ | సుధా సత్యనారాయణ | ఖాళీ స్థలం | రోడ్ | పూర్ణానందం | -- |
| 47 | 23 | గ్రామ కంఠం | 1-48 | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | సుధా సత్యనారాయణ | మామిళ్ళ గురు | పూర్ణానందం | పూర్ణానందం | |
| 48 | 23 | గ్రామ కంఠం | 1-48/A | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పూర్ణానందం | ఖాళీ స్థలం | |
| 49 | 23 | గ్రామ కంఠం | 1-49 | 37 | మామిళ్ళ రాజు తండ్రి ధర్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | ఖాళీ స్థలం | మామిళ్ళ గురు | ఖాళీ స్థలం | సీతాఫలం 2 |
| 50 | 23 | గ్రామ కంఠం | 1-50 | 38 | మామిళ్ళ గురుప్రసాద్ తండ్రి రాజు | తాటాకుల ఇల్లు తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | శికుమారి | రోడ్ | రాజు | నారింజ 1 |
| 51 | 23 | గ్రామ కంఠం | 1-51 | | మామిళ్ళ గాంధీ తండ్రి రాజు | | | | | | |
| 65 | 23 | గ్రామ కంఠం | 1-66 | 50 | ముదిగొండ సావిత్రి భర్త అక్కాలు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్స్-2, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 ప్రహరీగోడ బోర్‌మోటర్ | వెంకట సత్యనారాయణ | పూర్ణయ్య | రోడ్ | గంగాధర్ | .. |
| 66 | 23 | గ్రామ కంఠం | 1-67 | | ముదిగొండ వెంకటేశ్వర రావు తండ్రి అక్కాలు | | | | | | .. |
| 67 | 23 | గ్రామ కంఠం | 1-70 | 51 | ఐతంరాజు గంగాధర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | అరవ రమణయ్య | పూర్ణయ్య | వెంకటేశ్వర రావు | ఖాళీ స్థలం | .. |
| 68 | 23 | గ్రామ కంఠం | 1-69 | 52 | ముదిగొండ పూర్ణయ్య తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | వెంకటేశ్వర రావు | కామేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 1, సీతాఫలం 1 |
| 69 | 23 | గ్రామ కంఠం | 1-71/1 | 53 | పగిలి ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు | పూర్ణయ్య | సతీశ్ | రోడ్ | కామేశ్వర రావు | -- |
| 70 | 23 | గ్రామ కంఠం | 1-73 | | పగిలి రాజేశ్వరి భర్త వెంకటేశ్వర్లు | | | | | | |
| 71 | 23 | గ్రామ కంఠం | 1-72 | 54 | పగిలి కామేశ్వర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణయ్య | సతీశ్ | రాజేశ్వరి | ఖాళీ స్థలం | .. |
| 72 | 23 | గ్రామ కంఠం | 1-74 | 55 | కర్రి వాసమ్మ భర్త బాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | కామేశ్వర రావు | నరసింహారావు | రోడ్ | కర్రి సతీశ్ | -- |
| 73 | 23 | గ్రామ కంఠం | 1-75 | 56 | కర్రి సతీశ్ కుమార్ తండ్రి భాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | కామేశ్వర రావు | నరసింహారావు | వాసమ్మ | ఖాళీ స్థలం | జామ 1 |
| 74 | 23 | గ్రామ కంఠం | 1-76 | 57 | సాయిలి నరసింహారావు తండ్రి వీర వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | వాసమ్మ | శకుంతల | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 75 | 23 | గ్రామ కంఠం | 1-77 | 58 | సింహాద్రి శకుంతల భర్త వెంకటేశ్వరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | నరసింహారావు | దారి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 76 | 23 | గ్రామ కంఠం | 2-4 | 59 | అరవ రాంబాబు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | తాటి చెట్లు - 5, జామ 2 |
| 77 | 23 | గ్రామ కంఠం | 2-3 | 60 | అరవ శ్రీను తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | తాటి చెట్లు - 5, కానుగ - 1, జామ 1 |
| 78 | 23 | గ్రామ కంఠం | 2-2 | | అరవ కళావతి భర్త, లేటు వెంకయ్య, | | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | |
| 79 | 23 | గ్రామ కంఠం | 2-5 | 61 | మేక రత్తయ్య తండ్రి అబ్బాయి | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | M.హరికిరణ్ | రోడ్ | జామ 2 |
| 80 | 23 | గ్రామ కంఠం | 2-7 | 62 | మేక వీర వెంకట హరికృష్ణ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | జామ 3, సీతాఫలం 1, నారింజ 1 |
| 81 | 23 | గ్రామ కంఠం | 2-6 | 63 | మేక వీర వెంకట రవికిరణ్ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | వేప చెట్టు - 1, చింత చెట్టు - 1, సీతాఫలం 2 |

మిగతా 5వ పేజీలో...

22-07Pg6fVS:Layout 1 1/1/02 6:44 AM Page 1



# చదువు పూర్తికాగానే ఉద్యోగం, ఉపాధి

## -ఐఐటిలకు దీటుగా ట్రిపుల్ఐటిలు, ఈ కళాశాలల్లో పిజి కోర్సుల నిర్వహణ,
## - దేశంలో అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాల్లో ఎపి వర్సిటీలు
## - ట్రిపుల్ ఐటి పాఠ్య ప్రణాళికల్లో అంతర్జాతీయ ప్రామాణికాలు : సిఎంజగన్

**విజయవాడ,జూలై21ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సాంకేతిక విద్యారంగంలో నూతన ఆవిష్కరణలను మార్పులను అందిపుచ్చుకొంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీలు ఐఐటీలకు దీటుగా విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్నాయన్నారు.ఇక్కడ కోర్సులు పూర్తి చేసి వచ్చిన వారికి బడా సంస్థల్లోను ,ప్రభుత్వరంగంలోను ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. విద్య,వైద్యరంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున వైద్యరంగం నాడు,నేడు కార్యక్రమం కొనసాగుతొందన్నారు.దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రా ష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనా న్నరు.ఉన్నత విద్య, ట్రిపుల్ ఐటీలు,వైద్యవిద్యపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఈ ఏడాది ట్రిపుల్ ఐటిల్లో సీట్ల కోసం వచ్చిన స్పందన,అడ్మిషినల్ ఫిల్ కావడం,మెరిట్లో ముందస్తున ప్రభుత్ వ విద్యాసంస్థలు ఉండటం విశేషమని స్పష్టం చేసారేఉ. నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ.పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్ధతు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సి న పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిబ ఉన ఓన వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రి క్రూట్మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు.విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్ధతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు.బోధనతో పాటు,కోర్శులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు.శ్రీకాకుళం,ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో త్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్శులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సులను కుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలనా న్నరు.ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు.సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.అంతేకాకుండా ప్రతి కాలేజీ కుడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యే ఆస్తుల వేలం!

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి సంబంధించిన ఆస్తులను వేలం వేస్తున్నట్లు కెనర బ్యాంక్ సికింద్రబాద్ శాఖ వారు ప్రకటన ఇవ్వడంతో ఒక్కసారిగా పుట్టపర్తిలో హాల్చల్ మొదలైంది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బ్యాంకులకు ఎగనామం పెడుతున్నారంటూ సర్వత్రా ప్రచారం ముమ్మరం కావడంతో అటు రాజకీయ వర్గాల్లోను, ఇటు సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేగుతోంది. కెనరా బ్యాంకు వారి వద్ద ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హామీ దారుగా ఉండి మైసర్స్ ఏఎస్ఆర్ఇంజనీరింగ్అండ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ (ప్రస్తుతం మైసర్స్ సాయి సుధీర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్) పేరుతో తీసుకున్న రుణాలు ఏప్రిల్ 30వ తేది నాటికి రూ.908.20 కోట్ల వరకు చెల్లించాలని, సదరు మొత్తానికి సంబంధించి కిస్తులను సకాలంలో చెల్లించకపోవడంతో ఆగస్టు 18వ తేదిన ఆయన ఆస్తులను వేలం వేస్తున్నట్లు ఈ నెల 2వ తేదిన జారీచేసిన ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డికి సంబంధించిన ఆస్తులలో తెలంగాణ రాష్ట్రంలోని మెడ్చల్, గండిపేట, మణికొండ, కర్నూలు, జిల్లాలోని దిన్నదేవర పాటు, అనంతపురం నగరాలలో ఉన్న స్థలాలు, కక్కలపల్లిసమీపంలోని భూమి,రాయదుర్గంనియోజకవర్గంలోని గ్రామదట్ల, టి.వీరాపురం గ్రామల పరిధిలో ఉన్న భూములు, కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సమీపంలో ఉన్న యలహంక వద్ద సైట్లు, కొడిగినహళ్ళి విరూపాక్షపురం వద్ద ఉన్న స్థలాలు, హుబ్లీ సమీపంలోని ఉన్న ఆస్తులను వేలం వేయనున్నట్లు సదరుప్రకనటలో తెలియజేశారు. దీంతో ఇదే అదునుగా ప్రతిపక్ష పార్టీలతో పాటు, సొంత పార్టీ నుండి టికెట్ను ఆశిస్తున్న వారు కూడా తమదైన శైలిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీరును సామాజిక మాధ్యమాలలో ఎండగడుతూ హాట్టాపిక్గా మార్చారు. ఎక్కడ చూసినా ఈ అంశంపైనే చర్చోపచర్చలు సాగుతుండడంతో శుక్రవారం ఎమ్మెల్యేనే స్వయంగా మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వడం జరిగింది. తమ కంపెనీ అంచెలంచెలుగా పెరిగి ఉన్నత స్థాయికి చేరుకుందన్నారు. తమ వ్యాపార సంబంధాలు కెనరా బ్యాంకుతో రెండు దశాబ్దాలుగా ముడిపడి ఉన్నాయని, ఇప్పటి దాకా జరిగిన పరపతి వ్యవహారాల్లో రూ.375 కోట్లు బ్యాంకుకు చెల్లింపులు చేశామన్నారు. తమ కంపెనీ వివిధ రాష్ట్రాల్లో ప్రగతి పనులు కొనసాగిస్తోందని, ప్రత్యేకించి తమ కంపెనీ ప్రభుత్వం కల్పించే మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు మాత్రమే చేపడుతోందన్నారు. సుమారు 1500 కోట్ల పైచిలుకు పనులు ఇప్పటికీ వివిద రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయన్నారు. అయితే గత రెండేళ్ళుగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిన సందర్భంలో తమ కంపెనీ చేపట్టిన పనులకు ప్రభుత్వ పరంగా చెల్లించాల్సి న పెండింగ్ బిల్లులు దాదాపు రూ.350 కోట్లవరకు నిలువ ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లులు కనుక సకాలంలో మంజూరై ఉంటే బ్యాంకులకు చెల్లించాల్సి న బకాయిలను సకాలంలో చెల్లించి ఉండేవారమని ఆయన తెలియజేశారు. 2014లో తాము హిందూపురం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసినప్పుడు ఎఎస్ఆర్ ఇంజనీరింగ్ సంస్థ నుండి వైదొలిగానన్నారు. తదుపరి తమ కుటుంబ సభ్యులకు తన సంస్థ నిర్వహణ బాధ్యతలను అప్పగించానన్నారు. వాస్తవంగా వ్యాపార రంగంలో ఒడిదుడుకులు సహజమేనని, గతంలో కూడా ఇలాంటి వాటిని చవిచూశానన్నారు.చెల్లింపులో జాప్యం జరిగిందే తప్ప బ్యాంకుల రుణాల ఎగవేత అనే అంశమే ఉత్పన్నం కాదన్నారు. కాగా, ఈ విషయమై స్పందించిన తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే దుద్దుకుంట స్థిరాస్తులు రూ.50 కోట్ల మేర ఉండవచ్చని, అలాంటప్పుడు కెనరా బ్యాంకు రూ.908 కోట్ల రుణాన్ని ఎలా మంజూరుచేసిందని ప్రశ్నించారు. తన భార్య, తండ్రితో సాయి సుధీర్ కన్స్ట్రక్షన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటుచేసుకొని జగన్ బినామీ అంటూ కోట్లకు ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులకు టోకరా వేసి విదేశాలకు పరారైన విజయ్మాల్యా, నీరవ్మోడి,లలిత్ మోడిలు గుర్తుకు వచ్చేలా ఎమ్మెల్యే వ్యవహారం ఉందని, లోకేష్ తన పాదయాత్రలో ఓడిసి బహిరంగ సభలో మాట్లాడుతూ, దుద్దుకుంట కాదు, దోపిడి కుంట శ్రీధర్ రెడ్డి అంటూ ఎండగట్టిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. పుట్టపర్తిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి జలగలా పీడించి పీల్చిపిప్పి చేస్తున్నారని, లక్షలకు లక్షలు దోచుకుంటున్నట్లు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో బీడుపల్లి మల్లికార్జున రెడ్డికి చెందిన 46 ఎకరాలను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేశాడన్నారు. బ్యాంకులు సామాన్యునికి రూ.10 వేల రుణం ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెడతాయని, ఇన్నికోట్లను దుద్దుకుంటకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జగన్ బినామీగా ఆయన చెప్పుకుంటున్నాడని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. ఇంకా ఎన్ని కోట్లకు కుచ్చుటోపి పెడతాడో తెలియదని, సిబిఐతో కానీ, సిట్టింగ్ జడ్జితో కానీ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

## భర్త నాలుకను కొరికేసిన భార్య

**తుగ్గలి,జూలై 21,ప్రభాతవార్త** మండల పరిధిలోని ఎల్లమ్మ గుట్ట గ్రామంలో శుక్రవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఏకంగా భర్త నాలుకనే భార్య కొరికేసింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గుంటూరు జిల్లాకు చెందిన చందునాయక్,ఎల్లమ్మ గుట్ట తాండ గ్రామానికి చెందిన పద్మావతితో 2015లో ప్రేమ వివాహం జరిగింది. దాదాపు రెండేళ్ళ వీరి కాపురం సంతోషంగా సాగింది. వీరికి ఇద్దరు సంతానం కలరు. అయితే వీరు గత రెండేళ్లుగా వీరి పచ్చని కాపురంలో తరచూ గొడవలు పడుతుండేవారు. ఈ గొడవల్లో పద్మావతి భర్త ఆమె వద్దకు వెళ్లడంతో ఆమె ఒక్కసారిగా అతనిపై పడి అతడి నాలుకను కొరికేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన చందు నాయక్ చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న జొన్నగిరి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### శాంతిభద్రతల విషయంలో

# పోలీసుల సేవలు అభినందనీయం

**ఒంగోలు క్రైమ్, జూలై 21, ప్రభాతవార్త :** శాంతిభద్రతల విషయంలో ఏపీ పోలీసు శాఖ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఒంగోలు ఎంపీ నిధులతో దాదాపు రూ.2కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా నిర్మించిన పోలీసు కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్ అండ్ గెస్ట్ హౌస్ను రాష్ట్ర హోంశాఖ, విపత్తు నివారణ శాఖ మంత్రి తానేటి వనిత, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, గుంటూరు రేజర్ ఐజీ జి.పాలరాజు, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్కుమార్, ఎమ్మెల్సీ కే.శ్రీకాంత్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజలకు సేవలందించడానికి నిత్యం అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వం పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, దాని ద్వారా పోలీసులు చాలా చక్కగా సేవలందిస్తున్నారని, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, జీరో ఎఫ్ఐఆర్ పద్దతి మా ప్రభుత్వ హయాంలోనే తీసుకురావడం జరిగిందని, నేడు పోలీసులు ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా సత్వరమే స్పందించి విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నారని, మహిళల భద్రతే ధ్యేయంగా ప్రతి జిల్లాలో దిశా పోలీసు స్టేషన్ను ఏర్పాటు చేశామని, దాదాపు కోటి 60 లక్షలతో దిశ యాప్ రిజిస్ట్రేషన్లు చేయించి మహిళలకు అత్యవసర సమయంలో రక్షణ సేవలు అందిస్తున్నారని, మహిళలు, యువతులు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉందని, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల మాన, ప్రాణ,ధనాలనుకాపాడుటకు ఎల్లప్పుడు పోలీసు వ్యవస్థ అహర్నిశలు శ్రమిస్తుందని అన్నారు.

4వ పేజీ తరువాయి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 82 | 23 | గ్రామ కంఠం | 2-8 | 64 | కర్రి సుదర్శన్ రావు తండ్రి పిచ్చయ్య | జీ ఐ షీట్ ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ తాటాకుల షెడ్ ప్రహరీగోడ బోర్‌మోటర్ | కర్రి శ్రీనివాసు | కొవ్వల రమణయ్య | కర్రి ప్రశాంత్ | రోడ్ | జామ 1, నారింజ 1 |
| 83 | 23 | గ్రామ కంఠం | 2-9 | 65 | కర్రి ప్రశాంత్ కుమార్ తండ్రి సుదర్శన్ రావు | సిమెంటు రేకుల షెడ్ | కర్రి శ్రీనివాసు | కొవ్వల రమణయ్య | కర్రి ప్రవీణ్ కుమార్ | కర్రి సుదర్శన్ రావు | వేప చెట్టు - 1, తాటి చెట్టు - 1 |
| 84 | 23 | గ్రామ కంఠం | 1-106 | 66 | కర్రి ప్రవీణ్ కుమార్ తండ్రి సుదర్శన్ రావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | అరవ రాంబాబు | .. |
| 85 | 23 | గ్రామ కంఠం | 2-10/1 | 67 | కర్రి శ్రీను తండ్రి పుల్లయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ బావి | అరవ వెంకటేశ్వర రావు | కర్రి సుదర్శన్ రావు | ఖాళీ స్థలం | రోడ్ | వేప చెట్టు -1, తాటి చెట్టు - 1, సీతాఫలం 1 |
| 86 | 23 | గ్రామ కంఠం | 1-63 | 68 | అరవ వెంకటేశ్వర రావు తండ్రి సోమయ్య | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ జీ ఐ షీట్ వంట షెడ్ ప్రహరీగోడ | పెల్లంకి హరిబాబు | కర్రి శ్రీను | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 87 | 23 | గ్రామ కంఠం | 2-11 | 69 | పెల్లంకి హరినాధ్ బాబూరావు తండ్రి సత్యం | జీ ఐ షీట్ ఇల్లు జీ ఐ షీట్ బాత్రూమ్ సిమెంటు రేకుల గొడౌన్ | పెల్లంకి విజయ భాస్కర్ | A.వెంకటేశ్వర రావు | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 88 | 23 | గ్రామ కంఠం | 2-12 | 70 | పెల్లంకి విజయ భాస్కర్ రావు తండ్రి సత్యం | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ ..2 సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ (బోర్) | ఇంటి పూర్ణానందం | V.హరినాధ్ బాబూరావు | ఖాళీ స్థలం | రోడ్ | సీతాఫలం 1 |
| 89 | 23 | గ్రామ కంఠం | 2-13/A | 71 | ఇంటి వీరభద్రం తండ్రి వెంకట రత్నం | పెంకుటిల్లు సిమెంటు రేకుల వంట షెడ్ ఆర్‌సిసి రూఫ్ బాత్రూమ్స్-2 ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జీ ఐ షీట్ ఓపెన్ షెడ్ ఆర్‌సిసి బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ బోర్స్ మరియు నుయ్యి లు | సాయిలి చంద్రశేఖర్ | పెల్లంకి విజయ భాస్కర్ | ఖాళీ స్థలం | రోడ్ | కొబ్బరి 1 |
| 90 | 23 | గ్రామ కంఠం | 2-15/1 2-22/A | | ఇంటి నవీన్ తండ్రి పూర్ణానందం | | సాయిలి చంద్రశేఖర్ | ఖాళీ స్థలం | ఇంటి సరస్వతి | ఇంటి వీరభద్రం | కొబ్బరి 1, జామ 3 |
| 91 | 23 | గ్రామ కంఠం | 2-18 | | ఇంటి సరస్వతి భర్త వీరయ్య | | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి ప్రదీప్ | ఖాళీ స్థలం | ఇంటి నవీన్ | .. |
| 92 | 23 | గ్రామ కంఠం | 2-16 | | ఇంటి ప్రవీణ్ తండ్రి పూర్ణానందం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆర్‌సిసి బాత్రూమ్ | ఇంటి నవీన్ | పెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ప్రదీప్ | ఇంటి వీరభద్రం | బాదం(Almond) |
| 93 | 23 | గ్రామ కంఠం | 2-17 | | ఇంటి ప్రదీప్ తండ్రి పూర్ణానందం | జీ ఐ షీట్ ఇల్లు ఆర్‌సిసి బాత్రూమ్ | ఇంటి సరస్వతి | పెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ఆదిత్య | ఇంటి ప్రవీణ్ | నారింజ 1 |
| 94 | 23 | గ్రామ కంఠం | 2-21 | | ఇంటి భాస్కర్ రావు తండ్రి వెంకట రత్నం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల గొడౌన్ ఆర్‌సిసి బాత్రూమ్ పెంకుల గొడౌన్ మోటర్ | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి నవీన్ | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 95 | 23 | గ్రామ కంఠం | 2-14 | | | | ఇంటి వీరభద్రం | పెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ప్రవీణ్ | ఇంటి వీరభద్రం | -- |
| 96 | 23 | గ్రామ కంఠం | 2-14/1 | | | | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఇంటి నవీన్ | ఇంటి వీరభద్రం | కొబ్బరి 1, జామ 1 |
| 97 | 23 | గ్రామ కంఠం | 2-19 | 72 | ఇంటి ఆదిత్య తండ్రి వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు ఆర్‌సిసి బాత్రూమ్ | ఖాళీ స్థలం | పెల్లంకి విజయ భాస్కర్ | భాస్కర్ రావు | ఇంటి ప్రదీప్ | కొబ్బరి 1 |
| 98 | 23 | గ్రామ కంఠం | 2-15 | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | సిమెంటు రేకుల షెడ్ జీ ఐ షీట్ షెడ్ నుయ్యి | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి సరస్వతి | ఖాళీ స్థలం | రోడ్ | సీతాఫలం 1 |
| 99 | 23 | గ్రామ కంఠం | 2-22 | 73 | సాయిలి చంద్ర శేఖర్ తండ్రి సత్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ | కొక్కిరేణి సత్యనారాయణ | ఇంటి పూర్ణానందం | ఖాళీ స్థలం | రోడ్ | నారింజ 1, మామిడి 1, కొబ్బరి 3, బత్తాయి 2 జామ 1 |
| 100 | 23 | గ్రామ కంఠం | 2-23 | 74 | కొక్కిరేణి సత్యనారాయణ తండ్రి రోశయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ | పెండ్యాల సత్యనారాయణ | సాయిలి చంద్రశేఖర్ | కొక్కిరేణి సుమియన్ | రోడ్ | మామిడి 1, నారింజ 1 |
| 101 | 23 | గ్రామ కంఠం | 2-24 | 75 | కొక్కిరేణి సుమియన్ తండ్రి రోశయ్య | సిమెంటు రేకుల ఇల్లు | పెండ్యాల సత్యనారాయణ | సాయిలి చంద్రశేఖర్ | ఖాళీ స్థలం | కొక్కిరేణి సత్యనారాయణ | జామ 1 |
| 102 | 23 | గ్రామ కంఠం | 2-25 | 76 | పెండ్యాల సత్యనారాయణ తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | సాయిలి చిట్టెమ్మ | కొక్కిరేణి సత్యనారాయణ | సాయిలి వెంకటేశ్వర రావు | రోడ్ | వేప చెట్టు - 1, సుబాబుల్ చెట్టు - 1 జామ 2, సీతాఫలం 2 |
| 103 | 23 | గ్రామ కంఠం | 2-26 | | పెండ్యాల కామేశ్వర రావు తండ్రి సత్యనారాయణ | | | | | | |
| 104 | 23 | గ్రామ కంఠం | 2-27 | 77 | సాయిలి వెంకటేశ్వర రావు తండ్రి సత్యం | సిమెంటు రేకుల గొడౌన్ సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి చంద్రశేఖర్ | పెండ్యాల సత్యనారాయణ | -- |
| 105 | 23 | గ్రామ కంఠం | 2-28 | | సాయిలి చంద్ర శేఖర్ తండ్రి సత్యం | సిమెంటు రేకుల గొడౌన్ సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | ఖాళీ స్థలం | మురుకొండ శ్రావణి | సాయిలి వెంకటేశ్వర రావు | -- |
| 106 | 23 | గ్రామ కంఠం | 2-29 | 78 | మురుకొండ శ్రావణి భర్త బ్రహ్మం | జీ ఐ షీట్ ఇల్లు ఆర్‌సిసి బాత్రూమ్ మోటర్ | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సాయిలి చంద్రశేఖర్ | సీతాఫలం 3, |
| 107 | 23 | గ్రామ కంఠం | 2-32 | 79 | ఆకుల అనసూర్యమ్మ భర్త గణపతి రావు (ఆకుల ప్రశాంత్ తండ్రి భాస్కరరావు) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి వెంకటరావు | సీతాఫలం 3, జామ 1, నారింజ 1 |
| 108 | 23 | గ్రామ కంఠం | 2-30 | 80 | సాయిలి చిట్టెమ్మ భర్త చిన్నరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ జీ ఐ షీట్ వంట షెడ్ ప్రహరీగోడ | పునుగుపాటి నారాయణ | రోడ్ | సాయిలి వెంకటరావు | రోడ్ | వేప చెట్టు - 1 , జామ 1 |
| 109 | 23 | గ్రామ కంఠం | 2-31 | 81 | సాయిలి వెంకట రావు తండ్రి చిన్నరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ | ఖాళీ స్థలం | రోడ్ | ఆకుల అనసూర్యమ్మ | సాయిలి చిట్టెమ్మ | జామ 1, నారింజ 1 |
| 110 | 23 | గ్రామ కంఠం | 2-33 | 82 | పునుగుపాటి నారాయణ తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల పశువుల | కొక్కిరేణి వీర్రాజు | సాయిలి చిట్టెమ్మ | పునుగుపాటి రాజేంద్ర | రోడ్ | జామ 1 |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 111 | 23 | గ్రామ కంఠం | 2-34 | | పునుగుపాటి రాజేంద్ర తండ్రి నారాయణ | సిమెంటు రేకుల బాత్రూమ్స్-2 | కొక్కిరేణి వీర్రాజు | సాయిలి చిట్టెమ్మ | ఖాళీ స్థలం | పునుగుపాటి నారాయణ | |
| 112 | 23 | గ్రామ కంఠం | 2-35 | 83 | కొక్కిరేణి సత్యవతి భర్త వెంకట నర్సయ్య | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | కొక్కిరేణి అశోక్ | రోడ్ | వేప చెట్టు - 1 , జామ 1, |
| 113 | 23 | గ్రామ కంఠం | 2-35/1 | | కొక్కిరేణి వీర్రాజు తండ్రి వెంకట నర్సయ్య | | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | కొక్కిరేణి అశోక్ | కొక్కిరేణి సత్యవతి | |
| 114 | 23 | గ్రామ కంఠం | 2-36 | 84 | కొక్కిరేణి అశోక్ కుమార్ తండ్రి వెంకట నర్సయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | ఖాళీ స్థలం | కొక్కిరేణి వీర్రాజు | .. |
| 115 | 23 | గ్రామ కంఠం | 2-37 | 85 | కర్రి సురేష్ కుమార్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ | సాయిలి శ్రీనివాస్ | కొక్కిరేణి వీర్రాజు | ఖాళీ స్థలం | రోడ్ | కొబ్బరి 1 |
| 116 | 23 | గ్రామ కంఠం | 2-38 | 86 | సాయిలి శ్రీనివాస్ తండ్రి సుబ్రహ్మణ్యం | సిమెంటు రేకుల గొడౌన్ | పెల్లంకి సరస్వతి | కర్రి సురేశ్ | ఖాళీ స్థలం | రోడ్ | -- |
| 117 | 23 | గ్రామ కంఠం | 2-39 | 87 | పెల్లంకి సరస్వతి భర్త రాంబాబు | తాటాకుల ఇల్లు | గొలుసుల వెంకట రమణ | సాయిలి శ్రీనివాస్ | పెల్లంకి సతీశ్ | రోడ్ | జామ 1 |
| 118 | 23 | గ్రామ కంఠం | 2-40 | 88 | పెల్లంకి సతీశ్ తండ్రి రాంబాబు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | గొలుసుల వెంకట రమణ | సాయిలి శ్రీనివాస్ | ఖాళీ స్థలం | పెల్లంకి సరస్వతి | .. |
| 119 | 23 | గ్రామ కంఠం | 2-41 | 89 | పాల అన్నపూర్ణ భర్త ఆంజనేయులు | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | కర్రి సావిత్రి | పెల్లంకి సరస్వతి | గొలుసుల వెంకట రమణ | రోడ్ | జామ 1 |
| 120 | 23 | గ్రామ కంఠం | 2-42 | | గొలుసుల వెంకట రమణ భర్త అప్పలరెడ్డి | | కర్రి సావిత్రి | పెల్లంకి సరస్వతి | ఖాళీ స్థలం | పాల అన్నపూర్ణ | |
| 121 | 23 | గ్రామ కంఠం | 2-43 | 90 | కర్రి సావిత్రి భర్త వెంకటేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు జీ ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ మోటర్ | బిల్లంకొండ జ్యోతి | పాల అన్నపూర్ణ | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 122 | 23 | గ్రామ కంఠం | 2-44 | 91 | బిల్లంకొండ జ్యోతి భర్త కామేశ్వర రావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | సాయిలి రామకృష్ణ | కర్రి సావిత్రి | పోడిలి రామారావు | రోడ్ | .. |
| 123 | 23 | గ్రామ కంఠం | 2-45 | 92 | సాయిలి రామకృష్ణ తండ్రి వెంకటరావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | బిల్లంకొండ జ్యోతి | పోడిలి రామారావు | రోడ్ | మామిడి 1 |
| 124 | 23 | గ్రామ కంఠం | 2-46 | 93 | పోడిలి రామారావు తండ్రి అప్పయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | సాయిలి రామకృష్ణ | జామ 1 |
| 125 | 23 | గ్రామ కంఠం | 2-47 | 94 | దాసరి రమణమ్మ భర్త వీరభద్రం (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | దాసరి శివ ప్రసాద్ | దాసరి శ్రీనివాసు | పోడిలి రామారావు | సీతాఫలం 1, జామ 1, బత్తాయి 1 |
| 126 | 23 | గ్రామ కంఠం | 2-47/1 | 95 | దాసరి శివ ప్రసాద్ తండ్రి వీరభద్రం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | దాసరి రమణమ్మ | ఖాళీ స్థలం | దాసరి శ్రీనివాసు | పోడిలి రామారావు | .. |
| 127 | 23 | గ్రామ కంఠం | 2-50 | 96 | దాసరి వీరయ్య తండ్రి సోమయ్య | సిమెంటు రేకుల ఇల్లు ప్రహరీగోడ | రోడ్ | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | జామ 1 |
| 128 | 23 | గ్రామ కంఠం | 2-51 | | దాసరి రాంబాబు తండ్రి సోమయ్య | | దాసరి వీరయ్య | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | |
| 129 | 23 | గ్రామ కంఠం | 2-49 | 97 | దాసరి శ్రీనివాసు తండ్రి సోమయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ మోటర్ (బోర్) | దాసరి రాంబాబు | దాసరి నారాయణమ్మ | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | జామ 3 |
| 130 | 23 | గ్రామ కంఠం | 2-48 | 98 | దాసరి నారాయణమ్మ భర్త సోమయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | కాలిబాట | దాసరి వీరభద్రం | .. |
| 131 | 23 | గ్రామ కంఠం | 2-52 | 99 | అరవ నాగభూషణం తండ్రి బజారయ్య | తాటాకుల ఇల్లు మోటర్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | తాటి చెట్టు - 1 , జామ 2 |
| 132 | 23 | గ్రామ కంఠం | 2-54 | 100 | పద్దం ముత్తేశ్వరమ్మ భర్త సాంబశివరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి సత్యవేణి | కాలిబాట | జామ 2 |
| 133 | 23 | గ్రామ కంఠం | 2-55 | 101 | సాయిలి సత్యవేణి భర్త వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లులు-3 సిమెంటు రేకుల బాత్రూమ్స్-2 సిమెంటు రేకుల షాపు (యస్.బుచ్చిరాజుకి మాత్రమే) | రోడ్ | సాయిలి సత్యవతి | అరవ సత్యవతి | పద్దం ముత్తేశ్వరమ్మ | జామ 1 |
| 134 | 23 | గ్రామ కంఠం | 2-56 | 102 | సాయిలి బుచ్చిరాజు తండ్రి వెంకటేశ్వర్లు | | | | | | |
| 135 | 23 | గ్రామ కంఠం | 2-56/A | 103 | సాయిలి రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు | | | | | | |
| 136 | 23 | గ్రామ కంఠం | 2-57 | 104 | అరవ సత్యవతి భర్త లక్ష్మీపతి | సిమెంటు రేకుల ఇల్లులు-2 సిమెంటు రేకుల బాత్రూమ్ ప్రహరీగోడ | రోడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | సాయిలి రామకృష్ణ | .. |
| 137 | 23 | గ్రామ కంఠం | 2-58 | 105 | అరవ వెంకన్న తండ్రి నాగభూషణం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | అరవ నాగేశ్వర రావు | అరవ సత్యవతి | .. |
| 138 | 23 | గ్రామ కంఠం | 2-53 | 106 | అరవ నాగేశ్వర రావు తండ్రి నాగభూషణం | తాటాకుల ఇలు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | అరవ వెంకన్న | .. |
| 139 | 23 | గ్రామ కంఠం | 1-23 | 107 | నాగులంచ ఈశ్వరమ్మ భర్త రాజు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | ముప్పిడి శ్రీరాములు | ఖాళీ స్థలం | .. |
| 140 | 23 | గ్రామ కంఠం | 2-60 | 108 | ముప్పిడి పుల్లమ్మ భర్త. లేటు శ్రీరాములు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | అయినాల నాగమణి | నాగులంచ ఈశ్వరమ్మ | నారింజ 1, సీతాఫలం 8 |
| 141 | 23 | గ్రామ కంఠం | 2-62 | 109 | అయినాల నాగమణి భర్త భరతమూర్తి | సిమెంటు రేకుల ఇల్లు మోటర్ | రోడ్ | ఖాళీ స్థలం | అయినాల రాంప్రసాద్ | ముప్పిడి శ్రీరాములు | .. |
| 142 | 23 | గ్రామ కంఠం | 2-61 | 110 | అయినాల రాంప్రసాద్ తండ్రి భరతమూర్తి | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్రూమ్స్-2 బోర్‌మోటర | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | అయినాల నాగమణి | వేప చెట్టు - 1 (రెండు కుటుంబాలకు కలిపి) , సీతాఫలం 3, చింత 1 |
| 143 | 23 | గ్రామ కంఠం | 2-63 | | అయినాల రామకృష్ణ తండ్రి భరతమూర్తి | | | | | | |

మిగతా 6వ పేజీలో...

22-07Pg7fVS:Layout 1 1/1/02 6:45 AM Page 1



# మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది

## రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్



రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని,రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావని సిగ్గుతో తలదించు కుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్ చేసారు. అటువంటి ఘట నలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మానవత్వానికి ఇదొక మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషమని, చాలా బాధాకరమని ఇది తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్గార్గులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు న్యాయం జరిగేలా చూడాలని వారికి అండగా ఉంటాయని తాను ఆశిస్తున్నానంటూ ఆవేదనతో ఆమె ట్వీట్ చేసారు.

# మహిళలకు భద్రత కల్పించని మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలి

## నిర్మలా సీతారామన్, స్మృతిఇరానీ ఎందుకు పెదవి విప్పరు?

## మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు తెలిపిన కాంగ్రెస్ మహిళా నేతలు



**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో గిరిజన మహిళలకు భద్రత కల్పించని దేశప్రధాని నరేంద్రమోడి హోం మంత్రి అమిత్‌షా ఇద్దరు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామాచేయాలని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు డిమాండ్‌చేశారు. జాతీయ మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ముదిరాజ్ జెఎన్‌టియు చౌరస్తా, మెట్టిగూడలో నిరసనలో పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశిపర్యటలపై ప్రధానమంత్రి హోం మంత్రి చూపుతున్న శ్రద్ధ మహిళల రక్షణ విషయంలో చూపడం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటై నాటి నుంచి మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ 'ఉన్నావ్' సంఘ టనలో అక్కడి బిజెపి ఎమ్మెల్యే రేప్ చేసి ఆమె తండ్రికూడా చంపి చివరకు ఆమెను కూడా చంపినారని అర్ధరాత్రి పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ఆమెకు దహనసంస్కారాలు చేశారని గుర్తు చేశారు. దళిత,గిరిజన,బలహీన వర్గాల మహిళలపై దాడులు పెరిగాయని ఇవి అన్ని కూడా బిజెపి సంఘ్ పరివార్ అనుయాయులు చేసినవేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్మృతిఇరాని నిర్మాల సీతారామ్ వంటి కేంద్రమంత్రులు కూడా ఈ సంఘటనలో పెదవి విప్పడంలేదని వీరికి దళిత గిరిజన వెనుకబడిన మహిళలు అంటే లక్ష్యంలేదని దుయ్యబట్టారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అసలు శాంతి భద్రలు లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అక్కడ అరచేతిలో ప్రాణం పెట్టుకొని బ్రతుకుతున్నారని ఆమె చెప్పారు. మణిపూర్‌లో గిరిజన కుకి తెగను నిర్మూలించడానికి గుజరాత్ తరహాదాడులు పథకం ప్రకారం జరుగుతున్నాయని ఆమె చెప్పారు. బిజెపికి మహిళలు అంటే విలువలేదని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ సవరణ కూడా చేయడంలేదని ఆమె విమర్శలు చేశారు. మహిళా రెజలర్స్ లైంగిక వేధింపుల విషయంలో కూడా బిజెపి ప్రభుత్వం మౌనంగా వుందని కానీ వార మన్‌కీబాత్ వినడానికి నరేంద్రమోడికి సమయం దొరకడం లేదని ఆమె ఆరోపించారు.

# సిఎం వెల్లడించిన ఖాళీలకు టిఆర్‌టి ప్రకటించాలి

## రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు వెల్లడించిన ఖాళీలకు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని ప్రకటించాలని తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. గత సంవతసర్ం అసెంబ్లీలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. అందులో 15వేల టీచర్ ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక శాఖకి 9370 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ నివేదికను ఇచ్చారని తెలిపారు. టెట్ పరీక్షను నిర్వహించి.. టీఆర్‌టీ ప్రకటన ఇస్తామని సంవత్సర కాలంగా ఊరిస్తూ ఇపుడు మళ్లీ హేతుబద్ధీకరణ పేరుతో టీచర్ పోస్టులు తగ్గిస్తే ఆందోళన చేయక తప్పదని.. మరోసారి డైరక్టరేట్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. టెట్ ప్రకటన త్వరగా జారీ చేసి గత క్లియర్ వెకెన్సీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. హేతుబద్ధీకరణ చేయాలి అనుకుంటే టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేశాక.. టీచర్ల బదలీలు, ప్రమోషన్లతో సంబంధం లేకుండా ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# వరద ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలి

## జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వరద ప్రాంతాల కు చెందిన జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ శుక్రవారం నాడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రాంతాలలో వున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా స్థానిక పౌర అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు. వరద ప్రాంతాల ప్రజలకు కావాల్సి న సహాయాన్ని అందించాలని, ఇందుకోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. వ రదల గురించి ప్రజలకు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని డిజిపి ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో వరదలు ఎక్కువగా వున్నాయని, ఈ పరిస్థితుల్లో పోలీసు శాఖ నుంచి ఆయా ప్రాంతాల ప్రజలు సహాయ సహకారాలు ఆశిస్తారని, వారి ఆశలకు అనుగుణంగా పోలీసులు సమిష్టిగా పనిచేయాలని డిజిపి కోరారు. ఇటువంటి తరుణంలోనే పోలీసులు నాయకత్వ ప్రతిభను చూపి ప్రజలకు చేరువ కావాలని ఆయన ఆకాక్షించారు. భద్రాద్రి కొత్తగూడెంలో వున్న మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డితో డిజిపి మాట్లాడి అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

# హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగించండి

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఎం కెసిఆర్‌కు లేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నుంచి హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగింపుకు చొరవతీసుకోవాలని తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావుకు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖరాశారు. హైదరాబాద్ నగరం హాయత్‌నగర్‌వైపు విస్తరిస్తున్నది. చాలా మంది హాయత్‌నగర్ నుంచి కష్టపడుతూ ఎల్బీ నగర్ వెళ్ళి మెట్రోను ఎక్కుతున్నారు, సాధారణ ప్రజలకు మరియు ఉద్యోగులకు ఇది చాలా అసౌకర్యంగా వుంది. ఈ లైన్ పొడిగించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదనలు వెంటనే పంపాలి. మెట్రో సౌకర్యం లేకపోవడంతో వాహనాల రద్దీపెరిగి ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.
పైగా హైదరాబాద్ లో రోడ్లుకూడా సరిగా లేవు అని ఆయన సలహాలు విమర్శలతో కూడిన లేఖను కెసిఆర్‌కు రాశారు. ఈ 65 జాతీయరహదారి మార్గంను కేంద్రప్రభుత్వం ఆరులైన రోడ్డుగా మార్చుతున్నది, ఇంకా రానున్నరోజులలో ట్రాఫిక్ పెరుగుతుంది. మెట్రో విస్తరణ చేస్తే సొంతవాహనాల వాడకం కూడా తగ్గుతుంది. మెట్రో విస్తరణ కోసం కేంద్ర గృహనిర్మాణ శాఖ పట్టణ వ్యవహారాల మంత్రి హార్దీష్‌కు గతంలో కూడా లేఖలు రాశాను. ఆ లేఖకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యుత్తర స్పందన కూడా మీకు పంపుతున్నాను. ఈ విషయంలో వీలైనంత తొందరగా స్పందించగలరు.

# సహాయక చర్యల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనండి

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** వరదల సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సహాయక చర్యలలో పాల్గొనాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తు న్నాయని వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ సమ యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. ప్రజల వరద కష్టాలను పాలుపంచుకొని వారికి స్వాంతన కలిగించాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగాలోతట్టు ప్రాంతాలు జలమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేంరి వరద ముంపుకు గుర్తై కనీస అవసరాలు తీర్చుకోలేని స్థాయిలో ప్రజలు ఉన్నారని ఆయనతెలిపారు. పసిపిల్లకు పాలు ఆయారం ఇవ్వలేని దుర్భల పరిస్థితులు తెలంగాణలో వరదల వల్ల తలెత్తినదని కాంగ్రెస్ కార్యకర్తలు వెంటనే స్పందించి వారి ఆదుకోవాలని ఆయన కోరారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

## టిపిసిసి ఆదివాసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి గిరిజనులకు భరోసా కల్పించాలని తెలంగాణ పిసిసిసి ఆదివాసి గిరిజన విభాగం అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్‌లో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన తరహాలోనే మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత 75రోజులుగా హింస జరగుతున్నా పౌరులు దినమొక గండంగా బతుకుతున్నా ఎందుకు మణి పూర్‌లో రాష్ట్రపతిపాలన పెట్టడంలేదని ఆయన ప్రశ్నించారు.మోడి మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ప్రధాని మోడీ కనీస ప్రయత్నం చేయడంలేదని ఆరోపించారు. గిరిజన జాతులను ఆదివాసి సంస్కృతిని లేకుండా చేయాలనే లక్ష్యంగా బిజెపి దాడులు చేయిస్తుందని ఆయన ఆరోపించారు. గిరిజన హక్కులనడు కాలరాయడం కోసం కేంద్రప్రభుత్వం కుట్రచేస్తుందని అందులో భాగంగానే మహిళలు పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.మణిపూర్‌లో మహిళలపై దాడులు వందల సంఖ్యలో జరుగుతున్నాయని ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ నిర్లజ్జగా చెబుతున్నారని ఆయన అన్నారు. మణిపూర్ కుకీ జాతులపై దాడులు చేయడం వెనుక కుట్రకోణం వుందని ఆయన అభిప్రాయ పడ్డారు. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ మణిపూర్‌లో మహిళలపై దాడులకు పాల్పడుతుందని దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి వీరి లక్ష్యం కాదని ఆయన అన్నారు. బ్రిటిష పాలకుల తరహాలో బిజెపి ప్రభుత్వం గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటుందని భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ జరగనీ రీతిలో మణిపూర్‌లో మహిళలను వివస్త్రం చేసి వూరేగించి అత్యాచారం చేయడం జరిగిందని ఆవేదన చెందారు.బ్రిటీష కాలంలోజరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

# కారుణ్య నియామకాల భర్తీ

## 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అప్‌గ్రేడ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని కారుణ్య నియామకాల భర్తీ కోసం రాష్ట్ర సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందు కోసం వివిధ శాఖల్లో 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. విధుల్లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1,266 దరఖాస్తులు వచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రస్తుం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. జిల్లాలో ఎన్ని పోస్టులను భరీత చేయాలన్న వివనాలను ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించింది. కాగా రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 117 పోస్టులు ఉండగా, అత్యంత తక్కువగా భూపాలపల్లి జిల్లాలో కేవలం 5 పోస్టులు ఉన్నాయి.

# రాష్ట్రంలో తగ్గుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ క్రమేపీ విద్యుత్ వినియోగం తగ్గుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో కరెంటు వాడకం తగ్గుతూ వస్తోంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 12134 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగగా, మర్నాడు నుండి రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో అది తగ్గుతూ వచ్చింది. ఇందులో భాగంగా 18వ తేదీన 10595 మెగావాట్లకు, 19వ తేదీన 10039 మెగావాట్లకు 20వ తేదీన మరింతగా 8984 మెగావాట్లకు పడిపోయింది. కాగా ఈ నెల మొదటి వారంలో అడపాదదపడా కురిసిన వర్షాలతో విద్యుత్ వినియోగం తగ్గినా, తదుపరి వార్షాలు లేక, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో భారీగా పెరుగుతూ వచ్చింది.
ఈ నెల 1వ తేదీన 9062 మెగావాట్ల డిమాండ్ ఉండగా, అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ నెల 7వ తేదీ నాటికి 11496 మెగావాట్లు, 11 తేదీ నాటికి 11571 మెగావాట్లు, 12వ తేదీన 11979 మెగావాట్లు, 13న 12415 మెగావాట్లు, 14న 12610 మెగావాట్లు, 15న 12489 మెగావాట్లు, 16న 11895 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత వానకాలం సాగుకు సంబంధించి రాష్ట్రంలో బోరు బావులపై ఆధారపడి ఎక్కువగా వ్యవసాయం సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 27 లక్షల బోరు బావులు ఉండగా, వీటి ద్వారా వివిధ పంటలను పండిస్తున్నారు. ఆశించిన మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ విధంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగింది. అయితే గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీ అనుండి అతి భారీ వర్షాలు పడుతుండటంతో మళ్లీ విద్యుత్ వినియోగం తగ్గుముఖం పట్టింది.

# నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారుల అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** విదేశాలకు చెందిన నిషిద్ధ సిగరెట్లను అక్రమంగా అమ్ముతున్న ముగ్గురు వ్యాపారులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గోషామహల్‌కు చెందదిన రాజురాం కుమావత్ (29) అనే వ్యక్తి చిన్నపాటి వ్యాపారి. ఢిల్లీకి చెందిన ఒమర్ అనే వ్యక్తి ను ంచి ఇతను నిషేధించిన విదేశీ సిగరెట్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తనకు పరిచయం వున్న చిన్న వ్యాపారులకు అమ్ముతుంటాడు. ఇందుకోసం గోషా మహల్‌లో ఒక చిన్నపాటి గోదామును ఏర్పాటు చేసుకున్నాడు. భారతీయ సిగరెట్లతో పోలిస్తే నిషిద్ధ విదేశీ సిగరెట్లపై పొగరాయుళ్లు మక్కువ చూపుతుంటారు. అయితే విదేశీ సిగరెట్లలో నాసీరకం పొగాకుతో పాటు మత్తు వచ్చేందుకు కొన్నిరకాల రసాయనాలను కలుపుతుండడంతో వీటిని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధించాయి. ఇదే సమయంలో అసలైన విదేశీ సిగరెట్లు అమ్మాలంటే దానికి సంబంధించి లైసెన్స్ తీసుకోవడంతో పాటే వీటికి పన్నులు చెల్లించాల్సి వుంటుంది. కానీ రాజురాం ఇవేవి పట్టించుకోకుండా నాసీరకం పొగాకుతో తయారు చేసిన నిషిద్ధ విదేశీ సిగరెట్లను తక్కువ ధరకు ఒమర్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి వాటిని పాతబస్తీలోని రియాసత్ నగర్‌కు చెందిన సయ్యద్ అజీముద్దీన్ (45), న్యూ రక్షాపురం కాలనికిచెందిన మహమ్మద్ అజర్ అలీ (28) అనే ఇద్దరు చిరు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మగా వా రు వీటిని పొగరాయుళ్లకు అధిక ధరల కు అమ్మసాగారు. కాగా దీనికి పక్కా సమాచారం సేకరించిన దక్షిణ..తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నే తృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం ఉదయం మొదట అజీముద్దీన్, అజర్ అలీ దుకాణాలపై దాడిచేయగా పెద్ద ఎత్తున నిషిద్ధ విదేశీ సిగరెట్లు దొరికాయి. వీరిని వి చారించగా రాజురాం కుమావత్ గురించి తెలిసింది.

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 144 | 3 | గ్రామ కంఠం | 1-99 | 116 | పచ్చిక వెంకన్న బాబు తండ్రి సీతారామయ్య | తాటాకుల ఇల్లు | బొల్లి నాగేశ్వర రావు | ఖాళీ స్థలం | పాత పంచాయతీ కార్యాలయము | పచ్చిక వెంకన్న బాబు | -- |
| 145 | 3 | గ్రామ కంఠం | 1-95 | 113 | గోరారపు వెంకట రమణ భర్త మల్లేశ్వర రావు (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీ స్థలం | పచ్చిక వెంకన్న బాబు | పచ్చిక అశ్విని | .. |
| 146 | 3 | గ్రామ కంఠం | -- | 112 | గోరారపు అశ్విని భర్త సుధాకర్ | తాటాకుల ఇల్లు | పచ్చిక బంగారమ్మ | ఖాళీ స్థలం | గోరారపు వెంకట రమణ | ఖాళీ స్థలం | -- |
| 147 | 3 | గ్రామ కంఠం | 1-78/1 | 111 | బడిస ముత్తెమ్మ భర్త దేశయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గోరారపు అశ్విని | ఖాళీ స్థలం | గోరారపు వెంకట రమణ | ఖాళీ స్థలం | -- |
| 148 | 3 | గ్రామ కంఠం | 1-97 | 115 | బొల్లి శ్రీనివాస తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | పాత పంచాయతీ కార్యాలయము | ఖాళీ స్థలం | బొల్లి నాగేశ్వర రావు | జామ 2 |
| 149 | 3 | గ్రామ కంఠం | 1-104 | 117 | బొల్లి నాగేశ్వర రావు తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | పచ్చిక వెంకన్న బాబు | బొల్లి శ్రీనివాస | దారి | జామ 1 |
| 150 | 3 | గ్రామ కంఠం | 1-93 | 118 | పచ్చిక బంగారమ్మ భర్త లాలయ్య (లేటు ) | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | పచ్చిక సాయిబాబు | బొల్లి మణమ్మ | ఖాళీ స్థలం | -- |
| 151 | 3 | గ్రామ కంఠం | 1-94 | 119 | పచ్చిక సాయిబాబు తండ్రి లాలయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పచ్చిక బంగారమ్మ | గోరారపు అశ్విని | బొల్లి మణమ్మ | ఖాళీ స్థలం | .. |
| 152 | 3 | గ్రామ కంఠం | 1-103 | 114 | బొల్లి మణమ్మ భర్త వెంకయ్య (లేటు ) | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | గోరారపు అశ్విని | దారి | పచ్చిక బంగారమ్మ | -- |
| 153 | 3 | గ్రామ కంఠం | 1-87 | 120 | ముక్కెర శ్రీను తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 2 |
| 154 | 3 | గ్రామ కంఠం | 1-96 | 121 | బొల్లి వరలక్ష్మి భర్త నరసింహారావు (లేటు ) | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బట్టి దేవి | ముక్కెర శ్రీను | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 2 |
| 155 | 3 | గ్రామ కంఠం | 1-100 | 122 | బట్టి దేవి భర్త రాము (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి దుర్గాప్రసాద్ | బొల్లి వరలక్ష్మి | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 1 |
| 156 | 23 | గ్రామ కంఠం | 1-101 | 123 | బొల్లి దుర్గాప్రసాద్ తండ్రి కోటేశ్వర రావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | బట్టి దేవి | బొల్లి సోమేశ్వర రావు | CC రోడ్ | జామ 1 |
| 157 | 23 | గ్రామ కంఠం | 1-102 | 124 | బొల్లి సోమేశ్వర రావు తండ్రి కోటేశ్వర రావు | తాటాకుల ఇల్లు | CC రోడ్ | బట్టి దేవి | ఖాళీ స్థలం | బొల్లి దుర్గాప్రసాద్ | సరేడు చెట్లు - 1, రాటి చెట్లు - 2 , జామ 1 |
| 158 | 23 | గ్రామ కంఠం | 1-105 | 125 | సాయిలి రాజేష్ తండ్రి సుబ్రహ్మణ్యం | సిమెంటు రేకుల గోడౌన్ | దారి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | -- |
| 159 | 23 | గ్రామ కంఠం | 1-92 | 126 | బొల్లి మంగమ్మ భర్త కోటేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి సత్తెమ్మ | ఖాళీ స్థలం | CC రోడ్ | మేడి రాజేశ్వరి | జామ 1 |
| 160 | 23 | గ్రామ కంఠం | 1-89 | 127 | జలమంతుల శ్రీను తండ్రి వీరయ్య | తాటాకుల ఇల్లు | బొల్లి వెంకటేశ్వర్లు | పిట్ల కృష్ణార్జున రావు | జలమంతుల పద్మావతి | CC రోడ్ | -- |
| 161 | 23 | గ్రామ కంఠం | 1-91 | 128 | బొల్లి సత్తెమ్మ భర్త ఆంజనేయులు | తాటాకుల ఇల్లు | దారి | బొల్లి మంగమ్మ | CC రోడ్ | పిట్ల కృష్ణార్జున రావు | -- |
| 162 | 23 | గ్రామ కంఠం | 1-90 | 129 | పిట్ల కృష్ణార్జున రావు తండ్రి వెంకట అప్పయ్య | తాటాకుల ఇల్లు | జలమంతుల పద్మావతి | ఖాళీ స్థలం | బొల్లి సత్తెమ్మ | ఖాళీ స్థలం | రాటి చెట్టు - 1 |
| 163 | 23 | గ్రామ కంఠం | 1-88 | 130 | జలమంతుల పద్మావతి భర్త వీరయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి వెంకటేశ్వర్లు | పిట్ల కృష్ణార్జున రావు | జలమంతుల శ్రీను | మేడి బంగారమ్మ | .. |
| 164 | 23 | గ్రామ కంఠం | 1-86 | 131 | బొల్లి వెంకటేశ్వర రావు బొల్లి హరినాధ్ తండ్రి సత్యం (లేటు ) | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | జలమంతుల పద్మావతి | CC రోడ్ | మేడి బంగారమ్మ | -- |
| 165 | 23 | గ్రామ కంఠం | 8-85 | 132 | బొల్లి వెంకటేశ్వర్లు తండ్రి రాంబాబు | తాటాకుల ఇల్లు తాటాకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | జలమంతుల పద్మావతి | బొల్లి హరినాధ్ | మేడి బంగారమ్మ | జామ 1 |
| 166 | 23 | గ్రామ కంఠం | 8-84 | 133 | మేడి బంగారమ్మ భర్త భద్రం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | మేడి వెంకన్న | బొల్లి వెంకటేశ్వర్లు | చిలకల సత్యనారాయణ | రాటి చెట్టు - 1 |
| 167 | 23 | గ్రామ కంఠం | 1-81 | 134 | బొల్లి భాస్కర్ రావు తండ్రి లాలయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | మేడి వెంకన్న | పిట్ల కృష్ణార్జున రావు | ఖాళీ స్థలం | చింత చెట్టు -1, రాటి చెట్టు - 1 |
| 168 | 23 | గ్రామ కంఠం | 1-82 | 135 | మేడి వెంకన్న తండ్రి అప్పారావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేడి బంగారమ్మ | మేడి రాజేశ్వరి | బొల్లి మంగమ్మ | ఖాళీ స్థలం | రాటి చెట్టు - 4 |
| 169 | 23 | గ్రామ కంఠం | 1-80 | 136 | చిలకల సత్యనారాయణ తండ్రి రామదాసు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల 1 గది ప్రహరీగోడ | CC రోడ్ | ఖాళీ స్థలం | మేడి బంగారమ్మ | నూజివీటి నారాయణమ్మ | జామ 1 |
| 170 | 23 | గ్రామ కంఠం | 1-79 | 137 | నూజివీటి నారాయణమ్మ భర్త అప్పారావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | CC రోడ్ | ఖాళీ స్థలం | బొల్లి లక్ష్మి | చిలకల సత్యనారాయణ | చింత చెట్టు - 1, |
| 171 | 23 | గ్రామ కంఠం | 1-79/1 | | నూజివీటి వెంకన్న తండ్రి అప్పారావు | | | | | | |
| 172 | 23 | గ్రామ కంఠం | 1-83 | 138 | మేడి రాజేశ్వరి భర్త అప్పారావు | తాటాకుల ఇల్లు | మేడి వెంకన్న | ఖాళీ స్థలం | బొల్లి మంగమ్మ | ఖాళీ స్థలం | -- |
| 173 | 23 | గ్రామ కంఠం | 1-98 | 139 | బొల్లి లక్ష్మి భర్త ఆదినారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | నూజివీటి వెంకన్న | -- |

పైన తెలిపిన రూఢీ ప్రకటన నిమిత్తం వచ్చిన అభ్యంతరములు అన్నియూ పరిశీలించిన పిదప 2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం 30/2013 ప్రకారం బొజ్జరాయగూడెం గ్రామములో నిర్వాసిత కుటుంబముల వారికి పునరావాసం నిమిత్తం యీ క్రింది తెలిపిన గ్రామము నందు భూమి సేకరించుట జరిగియున్నది.

బొగ్గుగనులు, ఇను పరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయివలెను.

పునరావాస మరియు పునఃస్థాపన ప్రతిపాదన ఉత్తర్వులు దీనికి జతపరచడమైనది. ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# ప్లాస్టిక్ నిషేధించిన హోటల్స్‌కు ప్రశంసాపత్రాలు




## మేయర్ చేతుల మీదుగా అందుకున్న హోటల్ ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ చేస్తున్న ప్రయత్నానికి నగరంలోని హోటల్స్ సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కారా ్యలయంలో ఆమె చాంబర్లో ప్లాస్టిక్ నియంత్రణకు సహకరిస్తున్న స్టార్ హోటల్స్ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు మనందరికీ తెలుసని స్వచ్ఛ భారత్ మిషన్ మార్గదర్శకాలు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం విశాఖపట్నం నగరపాలక సంస్థ నగరంలో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపట్టిందని అందులో భాగంగా జీవీఎంసీ యంత్రాంగం ప్లాస్టిక్ నియంత్రణ పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ రెండు బిన్స్ నిర్వహణ తరతర అంశాలపై స్టార్ హోటల్‌లో తనిఖీలు నిర్వహించి వాటిని ఎంపిక చేసి ఎకో-ఫ్రెండ్లీ వైజాగ్ ధృవపత్రాలను నగరంలోని నవోటేల్, మిగతా 11లో

# వచ్చే ఎన్నికలే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ యాక్షన్ ప్లాన్





## కొత్త ప్రక్రియకు జగన్ శ్రీకారం

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

ప్రజలతో పాటు కార్యకర్తలు, నేతల భవిష యత్తుకు గ్యారెంటీ ఉండేలా వైఎస్సా రసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సరికొత్త కార్యాచరణ ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో ఆయన నివాసంలో దాదాపు 1గంటల పాటు సమావేశమై వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వంపై కొంతమంది ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో అనుకూలంగా మార్చుకునే విధానాన్ని నేతలకు వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌చార్జి వరకూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునేలా రూపొందించిన కార్యాచరణను నేతల రూపొందించిన కార్యాచరణను నేతల ముందు ఆవిష్కరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌చార్జి వరకు ప్రతిఒక్కరి పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతినెలా మిగతా 11లో

# అరటి ఉత్పత్తిలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

అరటి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ వెల్లడించారు రాజ్యసభలో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2021-22లో ఆహార వ్యవసాయెత్పత్తుల సంస్థ (ఎఫ్ఏవో) సేకరించిన గణాంకాల ప్రకారం 56.84 లక్షల టన్నులు అరటి ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఆ ఏడాది నమోదైన అరటి ఉత్పత్తిలో ఏపీ ది 16.5 శాతం వాటా ఉన్నట్టు ఆయన తెలిపారు. హార్టికల్చర్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా బనానా క్లస్టర్ కింద ఆంధ్రప్రదేశ్‌లోని అనంతరం పైలట్ దశ కింద ఎంపికైంది. అనంతపురంతో పాటు తమిళనాడులో ధేని జిల్లాను కూడా బనానా క్లస్టర్ పైలెట్ ఫేజ్ కింద ఎంపిక చేసినట్టు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 55 క్లస్టర్‌ను పైలట్ ఫేజ్‌కింద ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచ మొత్తం మీద పండించే అరటి పండ్లలో 26.5 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. దేశంలో పెద్దఎత్తున అరటి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలలో ఏపీ తరువాత స్థానంలో మహారాష్ట్ర (4966.33 మెట్రిక్ టన్నులు) తమిళనాడు (4236.96 మెట్రిక్ టన్నులు) మూడో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 34907.54 మెట్రిక్ టన్నులు అరటి ఉత్పత్తి జరగనున్నట్టు ఎఫ్ఏఓ సంస్థ అంచనా వేసిందని పేర్కొన్నారు. దేశంలో హార్టికల్చర్ రంగం అభివృద్ధికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (ఎంఐడీహెచ్) పథకం అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. అలాగే హార్టికల్చర్ క్లస్టర్ల భౌగోళికపరమైన ప్రత్యేక పంటలు ప్రోత్సహించేందుకు ఉత ్పత్తికి ముందు ఉత్పత్తి సమయంలో పంట దిగుబడి తరువాత లాజిస్టిక ్స బ్రాండింగ్ మార్కెటింగ్ కొరకు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అమలు చేస్తోందని అన్నారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ ఆఫ్ హార్టికల్చర్ కింద అరటి (సకర్) కొరకు డ్రిప్ ఇరిగేషన్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ ప్యాకేజీ కింద మొక్కలు నాటేందుకు డ్రిప్ సిస్టం పందిరి ఏర్పాటు (ఇంటిగ్రేటెడ్ న్యూట్రియెంట్స్ మేనేజ్మెంట్ (ఐపీఎం) రొకు హెక్టార్‌కు చేసి ఖర్చుపై 40శాతం సాయం కింద అందిస్తుందని మంత్రి చెప్పారు. అలాగే ఇంటిగ్రేషన్ లేకుండా హెక్టార్ కు అయ్యే ్య అత్యధిక ఖర్చు 1.25 లక్షల్లో 40శాతం సహకారం అందిస్తుందని అన్నారు. అలాగే కోల్ ్డ స్టోరేజ్‌లు రైపెనింగ్ సెంటర్ల ఏర్పాటు కు రవాణా వాహనాల కొరకు ఎంఐడీహెచ్ కింద క్రెడిట్ లింక్ ్డ సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు.

### సైబర్ దాడుల అరికట్టే బాధ్యత పోలీసులదే:

సైబర్ దాడుల నివారణ సైబర్ నేరాల విచారణ బాధ్యత ప్రాథమికంగా ఆయా రాష్ట్రాల పోలీసు శాఖదే అని ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు సైబర్ నేరాల విచారణలో సాంకేతిక అవగాహన పెంచుకోవడానికి పోలీసు సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని ఆయన చెప్పారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ సైబర్ దాడులు సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించే చేపడుతున్న చర్యల గురించి ఆయన వివరించారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు తమ ఫిర్యాదును దాఖలు చేయడంలో సహకరించే విదంగా హోం మంత్రిత్వ శాఖ 1930టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సైబర్ నేరాల బాధితులు ఈ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే ఫిర్యాదు చేయడానికి వాళ్ళ సొంత భాషలోనే తగిన సాం పొందవచ్చు అలాగే సైబర్‌దోస్ట్ అనే ట్విటర్ హ్యాండిల్ మిగతా 11లో

# జగన్మోహన్‌రెడ్డి పథకాల ప్రజల్లోకి తీసుకెళ్లండి



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు చేరువే విధంగా కృషి చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు అనకాపల్లిలో జరిగిన ప్రజా ప్రతినిధులు సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలనే అన్నారు. జగనన్న సురక్ష పథకం ప్రతి పంచాయితీలో అంగరంగ వైభవంగా జరుగుతుందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలు కూడా వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపు కృషి చేయాలి అన్నారు.

## ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

కొంతమంది వాలంటరీ వ్యవస్థ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాలంటీర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్తున్న వ్యక్తులను విమర్శించడం తగదన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారాన్ని పూర్తి చేస్తానన్నారు. ప్రతి పౌరుడికి జగనన్న సంక్షేమ పథకాలు అన్ని విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ వైఎస్సార్ శ్రేణులు గ్రామాల్లో జగనన్న సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అదే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే విధంగా నేటి నుంచే కార్యచరణ సిద్ధంగా నేటి నుంచి కార్యచరణ సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డేడు ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లిలో పార్టీ ప్రతిష్టకు ప్రతిష్ కార్యకర్త సైనికులలో పనిచేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటీసీలు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి వ్యక్తికి పార్టీ అండదండలు ఉంటాయని ప్రతి ఒక్కరు కూడా పార్టీ విజయాన్ని కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఆదీప్‌రాజు, గొల్ల బాబురావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడుకోలా గురువులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, జడ్పిటీసీ అనురాధ, ఎంపీపీ గొర్ల సూరిబాబు, జిలాలో ఉన్న పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# వైసిపి నేత కోలా గురువులకు డబుల్ ప్రమోషన్

## -పార్టీకోసం పనిచేసేవారికి న్యాయం జరగాలన్నదే ముఖ్యోద్దేశ్యం

## -వైసిపి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవి.సుబ్బారెడ్డి



జగదాంబ, జూలై 21,ప్రభాతవార్త

వైఎస్సార్సీపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరగాలన్న ముఖ్యోద్దేశ్యంతో పార్టీఅధిష్టానం ఎంతో ఆలోచించి కోలాగురువులకు నగర అధ్యక్ష బాధ్యతలతో పాటు, డిసిసిబి చైర్మన్ పదవిని కూడా అప్పగించారని వైసిపి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ రెండు సార్లు ఓటమి టిడిపి కారణంగా ఓటమి పాలైనా మొక్కవోని కార్యకర్తగా పార్టీకోసం అహరి ్నశలు కష్టపడుతున్నాడని అధిష్టానం గుర్తించి ఈ పదవులు ఆయనకు అప్పగించిందన్నారు. అంతేకాకుండా బిసిలకు న్యాయంచేయాలన్న ప్రత్యేక ఉద్దేశ్యంతో ఆయనను రెండు పదవుల ఒకేసారి వరించాయన్నారు. ఆయనకు రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉందని, ఈ రెండు పదవులు చేపట్టడం కష ్టతరం కాదన్నారు. అంతేకాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో బిసిల మద్దతు, ఆయనకు పట్టు ఉన్నాయని, వై.వి.సుబ్బారెడ్డి వివరించారు.ఎన్నికల సమయంలో రెండు భాధ్యతలు ఎలా నిర్వహించగలరని విలేకరులు ప్రశ్నించగా, ఎటువంటి బాధ్యతనైనా ఆయన నిర్వహించగల సమర్థుడని కోలాగురువులను అభినందించారు. రానున్న ఎన్నికల్లో అధిక స్థానాలు సాధించే విధంగా పార్టీకోసం ఆయన పనిచేస్తారన్నారు. పార్టీకోసం పనిచేసే ప్రతికార్యకర్తకు ఏదో ఒక టైమ్‌లో గుర్తింపు లభిస్తుందని వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# యాదవ సంఘం ఆత్మీయ సమావేశం

## ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల యాదవ సంఘాలతో జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గంలో యాదవ్ సంఘం ఆత్మీయ సమావేశం ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశాఖ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు కేటాయించాలని పిలుపునిచ్చారు అదేవిధంగా విశాఖ నగరంలో రెండు అసెంబ్లీ స్థానాలను పార్లమెంట్ స్థానాన్ని కూడా యాదవ సామాజిక మిగతా 11లో

# జగనన్న సురక్ష కార్యక్రమం

## పేదల సమస్యలు పరిష్కారానికి గొప్ప వేదిక అంటున్న అవంతి



12లో

# నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

## జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

నగరంలో పలు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2, 3 జోనల్ పరిధిలోని ఎండాడ సాగర్‌నగర్ ఎంవిపి కాలనీ తదితర ప్రాంతాలలో అభివృద్ధి పరచనున్న పార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేద తీరేందుకు పార్కులు ఎంతో అవసరమని నగరంలోని ప్రతి ప్రాంతంలో పార్కులను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మిగతా 11లో

# గడప గడపలో సంక్షేమం సంతోషం....

## 51వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు మహాత్‌కాలనీ సచివాలయం రాజీవ్‌నగర్ సీతన్న గార్డెన్స్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని ప్రజలే ప్రజాప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజాప్రతినిధులే గడపగడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాత్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, డైరెక్టర్ పైడి శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి



51వ వార్డు నాయకులు రాజంరాజు, పైడి ప్రతాప్, పప్పాల లక్ష్మణ్, శ్యామ్, లతా, రత్నం, రాణి, పైడి రాజు వినోద్, గణేష్ ధర్మేంద్ర, సీనియర్ నాయకులు కృష్ణారావు, మాస్టర్ సాడి కేశవ్, షేఖ్ బాబ్జి, యం సునీల్, సమ్మెటేల వెంకటేష్, జీవీఎంసీ అధికారుల సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు విశాఖ రాక

## ఏపీ ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావుకు విశాఖపట్నం విచ్చేసిన నేపథ్యంలో వాల్తేరు డివిజన్ ఏపీఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఆయన కు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఏపిపిటిడి నేషనల్ మంజ్దూరు యూనియన్ వాల్టేర్ డిపోలో ఏర్పాటు చేసిన సాహమూహిక రక్తదాన శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు అనంతరం ఆయన వాల్తేరు డిపోలోని అమ్మవారి ఆలయాన్ని దర్శించి విశేష పూజలు నిర్వహించారు అందులో భాగంగా ఆయన డిపో సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నాయకులు, డిపో సిబ్బంది ప్రసంగించారు. రక్తదానం చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా వుండటమే కాక ఇతరులకు రక్తం ద్వారా ప్రాణం దానం చేసినట్లు అవుతుందన్నారు.

# ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదు

## మరోసారి బయటపడ్డ అసమ్మతి - మంత్రి బొత్స చొరవతో సమావేశం రద్దు



విశాఖపట్నం, జూలై 21 ప్రభాతవార్త

ఎస్.కోట ఎంఎల్ఎ కడుబండి శ్రీనివాసరావుపై మరో సారి అసమ్మతి సెగరేగింది. ఎంఎల్ఎ కడుబండి తీరు బాగోలేదని ఆయనతో అమీతుమీ తేల్చుకుందామంటూ శుక్రవారం ఎస్.కోటలోని ఎరుకమ్మ పేరంటారు కళ్యాణమండపంలో ఎస్.కోట నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాల నుంచి సైఉమారు రెండు వేల మందితో ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు వర్గీయులు భారీ ఎత్తున సమావేశం నిర్వహించారు. ఎస్.కోట ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు, కార్యకర్తలు మిగతా 11లో

# పరవాడలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు చేదు అనుభవం

## - ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ - ఎన్టీపిసి, ఫార్మాసిటీలో ఉద్యోగాలు కల్పించాలి - తీవ్రంగా ప్రతిఘటించిన నిరుద్యోగులు

జగదాంబ, జూలై 21, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఎన్టీపిసి, ఫార్మా కంపెనీల్లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ధఫ దఫాలుగా విన్నవించి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానిక నిరుద్యోగులు తీవ్ర నిరసనను తెలిపి అదీప్‌రాజ్‌ను నిలదీశారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు ఇటువంటి చేదు అనుభవం ఎదురయ్యింది. ముత్యాలమ్మపాలెం యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పారని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, అడిగితే సమాధానం చెప్పకుండా వెళ్ళడానికి ప్రయత్నించడంతో నిరుద్యోగులు, స్థానికులు అదీప్‌రాజ్‌ను చుట్టుముట్టి సమాధానం చెప్పాలని ప్రశ్నించడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో నిరాశ చెందిన నిరుద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ నాలుగేళ్ళపాలనలో ముత్యాలమ్మ పాలెంలో సచివాలయం తప్ప ఒక్క నిర్మాణం కూడా జరగలేదని, అభివృద్ధి శూన్యం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు రిప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రయత్నించినా వినిపించుకోలేదని స్థానికులు నిరాశచెందారు. పోలీసుల వలయంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అక్కడ నుండి వెళ్ళిపోయారు.

# రహదారి విస్తరణ పనులను పరిశీలించిన కె కె రాజు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవధార నుంచి ఆర్ ఆండ్ బి జంక్షన్ వరకు రహదారి విస్తరణ పున :నిర్మాణం పనులను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి శుక్రవారం నేరుగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు డైరెక్టర్ పైడి శ్రీను, 51వ వార్డు నాయకులు పైడి ప్రతాప్ శ్యామ్, వినోద్, గణేష్, ధర్మేంద్ర, డిఈ భరణి, ఏఈ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# వాతంగి బాలికల ఆశ్రమపాఠశాలను ప్రజాప్రతినిధుల తనిఖీ

**కొత్త మోనూ అమలుకి నిత్యావసర వస్తువులు నేటికీ చేరని వైనం**

## 17 మంది విద్యార్థినులకు కళ్ళుకలకలు



**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ యుపి పాఠశాలను సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్‌లు ఆకస్మిక తనిఖీ చేసారు. 17 మంది విద్యార్థినులు కళ్ళుకలకతో ప్రత్యేకగది ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో మోనూ తయారీని చూసారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. నూతనంగా అమలు చేయాల్సి మోను వివరాలను చూసి వార్డెన్ వెంకటలక్ష్మి, హెచ్.ఎం దుర్గాభవానిలను ఇంకా ఆహార దినుసులు అడుగగా ఆన్‌లైన్ ఇండెంట్ పెట్టామని అన్నారు. బోజనాంతరం ఇవ్వాల్సిన అల్పాహారానికి సామాగ్రి రావాలని వెంకటలక్ష్మి ప్రజాప్రతినిధులకు వివరించారు. విద్యార్థినులు ఉండే గది భవనం 1976 సం.లో నిర్మించడం జరిగింది. ఆభవనం కారిపోతుంది. ఆహారదినుసులు, భవన సమస్యను ఏటిడబ్ల్యుఓ హాసిని ఫోన్‌లో వివరణ కోరగా జిసిసి వారితో మాట్లాడి సరుకులు అందేలా తగు చర్యలు తీసుకుంటానన్నారు. భవన పరిస్థితిపై అక్కడ ప్రజాప్రతినిధులు తమకు అర్జీని ఇస్తే సమస్యను పిఓవారి దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, ప్రధానోపాధ్యాయులు గంగాభవాని, వార్డెన్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# అప్పలరాజుపేటలో దోమలమందు పిచికారీ

**అధికారులు పరిశీలన**



**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రామంలో పిహెచ్‌సి వైద్యాదికారిణి డా.ఉషశ్రీ పర్యవేక్షణలో దోమల నివారణకు ఆల్ఫాసైఫర్ మిత్రిన్ అనే మందు పిచికారీ జరిగింది. పిచికారీని మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు పరిశీలన చేసారు. ప్రతీ ఒక్కరూ ఇంటిలోపల భాగంగా తప్పనిసరిగా దోమల మందు పిచికారీ చేయించుకోవాలన్నారు. 89 గృహాల్లో పిచికారీ పూర్తయ్యింది. కింద్రకాలనీ, చీడిపాలెం, అప్పలరాజుపేట గ్రామాల్లో దోమలమందు పిచికారీ జరిగిందని యం.టి.యస్ పల్లాల సోమరాజురెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలోడా.ఉషశ్రీ, యంపిడిఓ యాదగిరేశ్వరరావు, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి, యంపిహెచ్‌ఇఓ గొడుగు నాగవాసు, యం.యల్.హెచ్‌పి రామారావు, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, ఎఎన్‌ఎమ్‌లు గంగాభవాని, కె.మహేశ్వరి, ఆశవర్కరు గోరా నూకరత్నం పాల్గొన్నారు.

# వాహన ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు



**పాయకరావుపేట రూరల్, జూలై 21 ప్రభాతవార్త**

నక్కపల్లి నుంచి వస్తున్న లోడ్ ఆటో శనివారం ఉదయం పాయకరావుపేట మండలం సీతారామపురం గ్రామం వద్దకు వస్తుండగా మార్గమధ్యం నామవరం సెంటర్ దాటిన తర్వాత అదుపుతప్పి పుట్‌పాత్ మీదకు దూసుకువెళ్ళిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. పిఅప్పలరాజు(32)కుడిచేతివ్రేళ్ళు మొత్తం నుజ్జుగా అవ్వగా బిఅప్పలరాజు(55) గాయపడ్డాడు. గాయపడినఇద్దరు వ్యక్తులను 108 సిబ్బంది ఈఎంటిశ్రీనివాస్, ఫైలట్ నాగార్జున హుటాహుటిన తునిఏరియా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు.

# పేట మండలం శ్రీరాంపురంలో జగనన్న సురక్షాకు 725 ధృవపత్రాల పంపిణీ



**పాయకరావుపేట, జూలై 21 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా అత్యధికంగా 725 దృవపత్రాలను పంపిణీచేశారు. మండలంలో ఇప్పటివరకూ నిర్వహించిన జగనన్న సురక్షాకార్యక్రమంలో అన్నిగామాలలోకంటే శ్రీరామపురంగ్రామంలో 725 అత్యధికంగా కుల, ఆదాయ, బియ్యం కార్డు తదితర దృవపత్రాలను అవసరార్ధులకుఅందజేశారు. ఎంపిడీఓ సాంభశివరావు, ఇఓపిఆర్‌డి సత్యనారాయణ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం



**నక్కపల్లి, జూలై 21 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం గోదాదేవి అమ్మవారి వార్షిక తిరునక్షత్రం సంధర్భంగా ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధానఅర్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు చెప్పారు. దీనిలో భాగంగా శనివారం 5.30 గంటలకు కొండపైగల వెంకటేశ్వరస్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకఅభిషేకం విశేషప్రసాదనివేదనలు తీర్ధగోష్టి అనంతరం భక్తులు అందరికీ దర్శనం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.కొండదిగువునగల ఉపాలయంలోనూ ఆలయ క్షేత్రపాలకుడు శ్రీవేణుగోపాలస్వామివారి సన్నిధిలోనూ నిత్యకార్యక్రమాలు పూర్తిచేసిన తరువాత ఉదయం 9గంటలకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు అలాగే ఉత్సవమూర్తులకు ప్రత్యేకఅభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా విశ్వక్షేణపూజ పుణ్యాహవాచనం షోడశ ఉపచారాలు పంచామృత అభిషేకాలు ద్రవిడవేదప్రబంధపారాయణం విశేష ప్రసాదనివేదనలు తీర్ధగోష్టి ప్రసాదవినియోగం నిర్వహించడం జరగుతుందని చెప్పారు.

# చికిలింతలో డ్రై డే..ఫ్రైడే కార్యక్రమం



**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ఎఎన్‌ఎమ్ సింహాద్రి ఆద్వర్యంలో జరిగింది. మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పెనాయిల్, బ్లీచింగ్ జల్లించారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ళ పరిసరాలల్లో మురుకునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్న రీత్యా ప్రతీ ఒక్కరూ రాత్రి నిద్రించే సమయంలో దోమతెరలను తప్పనిసరిగా వాడాలన్నారు. నీరునిల్వ ఉండే పాత్రలను ప్రతీ శుక్రవారం ఆరబెట్టాలన్నారు. జ్వరం, జలుబు, కళ్ళుకలకలు ఇతర ఏ అనారోగ్య సమస్య వచ్చినా తెలుపాలన్నారు. ఎఎన్‌ఎమ్ సింహాద్రి, యం.యల్.హెచ్.పి మురళి, ఆశవర్కరు సత్యవేణి పాల్గొన్నారు.

# 12 వేల పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు తరలింపు



**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో అన్ని పాఠశాలలకు కలిపి 12 వేల పాఠ్యపుస్తకాలు వచ్చాయని యంఇఓ.2 సూరయ్యరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి సహాకారంతో పౌరసరఫరాల వ్యానులో పాఠ్యపుస్తకాలను సంబందిత పాఠశాలలకు తరలించినట్లు సూరయ్యరెడ్డి అన్నారు. ఇంకా పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సూరయ్యరెడ్డి, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణు, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు..

# నేడు జిసిసి చైర్మన్ మండలానికి రాక



**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

జిసిసి చైర్మన్ డా.శొబా స్వాతిరాణి రాజవొమ్మంగి మండలానికి 22 తేదీ శనివారం వస్తున్నట్లు రాజవొమ్మంగి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు. జెడ్డంగి గ్రామంలో జిసిసి పెట్రోల్ బంక్ నిర్మాణ స్థల పరిశీలన, యం.యల్.యస్ పాయింట్, బ్రాంచ్ కార్యాలయాన్ని చూస్తారని మేనేజర్ వెల్లడించారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన

**చోడవరం, జూలై 21, ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వరలక్ష్మి డిమాండ్ చేశారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని అర్హులైన వారికి వీఆర్వో ప్రమోషన్ ఇవ్వాలని నామినులు గా పని చేస్తున్న వాదరందరినీ వీఆర్వోలుగా గుర్తించాలని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మిలిటెంట్ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కశింకోట,జూలై 21, ప్రభాతవార్త**

గుర్రం అడ్డు వచ్చిందని తప్పించబోయి రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి జరిగింది.కశింకోట అదనపు ఎస్సై జె.నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇన్నాయి.మండలంలోని బయ్యవరం గ్రామనికి చెందిన చామంతుల చంద్రరావు(32) పాల వ్యాపారం చేస్తుంటాడని రోజూ మాదిరి బయ్యవరం నుంచి కశింకోటకు గురువారం రాత్రి 8 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పాలు తీసుకొస్తుండగా సరిగ్గా శ్రీనురెడ్డి పెట్రోలు బంకు వద్దకు వచ్చేసరికి గుర్రం అడుడ వస్తుండడంతో గుర్రాన్ని తప్పించబోయి రోడ్డుపై పడిపోవడంతో తలకు బలైన గాయం కావడంతో స్థానికులు,పోలీసులు అపకాపల్లి ఉషాప్రైమ్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11 గంటలకు మృతి చెంతినట్లు ఎస్సై నాగేశ్వరావు తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకందారులపై ఇన్‌పోర్స్‌మెంట్ టీమ్ దాడులు



**సింహాచలం, ప్రభాతవార్త**

98వ వార్డు, పలు ప్రాంతాలలో జివిఎంసి జోన్ 8 ఇన్‌పోర్స్‌మెంట్ టీమ్ సభ్యులు పి.జగదీష్, డి,కృష్ణ, టి.కృపారావు, కె.అప్పారావు, పలు షాపులపై దాడులు నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ నిషేదం అవగాహన చేపడుతున్నరు. శు క్రవారం 20వేలు, పైన, 18 కేజీలు ప్లాస్టిక్, 11 షాపులు సీజ్ చేసినట్టు చెప్పారు. జోన్‌లో సుమారు 23 షాపులపై దాడి నిర్వహించినట్టు తెలిపారు. ప్లాస్టిక్ ప్రజలు అవగాహన పెంచుకోని ప్లాస్టిక్ నిషేదిస్తూ భవిష్యత్తు తరాలు న్యాయం జరుగుతుంది. అని ప్రస్తుతానికి మార్కెట్ జోన్నతో తయారు చేసిన సంచులు అందుబాటులో వచ్చాయని వాటిని ప్రత్నామయంగా వాడాలని సూచించారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలి

**చోడవరం, జూలై 21, ప్రభాతవార్త**



చోడవరంలో ప్రజలు ఎదుర్కొంటున్న హైలోల్టేజి, లోవోల్టేజి కరెంట్ కోతల సమస్యను పరిష్కరించాలని నర్సయ్యపేట వద్ద పెండింగ్‌లో వున్న దనపు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించాలని రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో జరిగిన విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కార వేదిక న్యాస్థానంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు జిల్లా సహాయ కార్యదర్శి కిల్లి దేముడు, సభ్యులు కోసూరి జగదీశ్వరరావు, లెక్కల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో గణపతి హోమం



**చోడవరం, జూలై 21, ప్రభాతవార్త**

చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో అధిక శ్రావణమాస శుద్ధ చవితి శుక్రవారం సందర్భంగా సామూహికంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేసుకుకుని భక్తిశ్రద్దలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు.

# విద్యార్ధులకు ఆరోగ్య జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం యంపిపి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు బుటారి చంటిబాబు అద్యక్షతన విద్యార్ధులకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. యం.యల్.హెచ్.పి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్ధులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, కళ్ళుకలకలు వస్తే కంటి జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహారం వేడిగా ఉండగా తినాలన్నారు. చేతులు శుభ్రతపై ఆమె వివరించారు. బురద నీటి లోకి వెళ్ళవద్దని తెలిపారు. ఆరోగ్య సమస్యలను ఎఎన్‌ఎమ్ లీలావతి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం బుటారి చంటిబాబు, ఎఎన్‌ఎమ్ లీలావతి, యం.యల్.హెచ్.పి బి.లక్ష్మి, అంగన్వడీ వర్కరు కె.రమాదేవి, ఆశవర్కరు బాలమ్మ, 32 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడేరు స్పందనకు 101 వినతులు



**పాడేరు, జూలై 21,ప్రభాతవార్త**

పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందనలకు 101 వినతులు వచ్చాయి.జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశితోస్ శ్రీవాత్సవ, జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ సంయక్తంగా వివిద మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. స్వీకరించిన వినతి పత్రాలను సంబందిత అధికారులకు అందజేస్తూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిఓ వి.మురళి, గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ.కొండలరావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జమాల్ భాషా,గిరిజన సంక్షేమ శాఖ ఈఈ బివిఆర్‌ఎంరాజు, పిఆర్ ఈఈ కె.లావణ్య కుమార్,హౌసింగ్ ఈఈ బి.బాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒటర్ల వెరిఫికేషన్ పకడ్బందీగా జరగాలి



**టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు**

**పాడేరు, జూలై 21,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఓటర్ల వెరిఫికేషన్ పకడ్బంధీగా చేపట్టి దొంగ ఓట్లు లేకుండా చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు సూచించారు.శుక్రవారం పాడేరు మండలం కిండంగి పంచాయితీ కేంద్రంలో ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దొంగ ఓటర్ల లేకుండా ఓటర్లు లిస్టులో నిజాయితీగా ఉన్న ఓటర్లు మాత్రమే ఉండేలా వెరిఫికేషన్ సభ్యులు దృష్టి సారించాలని బొర్రా నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు కూడా రాజేష్,సోనాయి నాగార్జునన,వాలంటీర్ బుక్కా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 10 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్ట్



**పాడేరు, జూలై 21,ప్రభాతవార్త**

పాడేరు మండలం కందమామిడి జంక్షన్ వద్ద ముగ్గురు వ్యక్తులు గంజాయితో ఉన్నట్టు సమాచారం రావడంతో వెంటనే వారు ఉన్న ప్రదేశానికి వెళ్లి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసకున్నామని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రంజిత్ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు.ముగ్గురు గంజాయి నిందితుల్లో ఒకరు తమిళనాడు కుందిన వ్యక్తి కాగా ఒక మహిళతో పాటు మరోకరిని అరెస్టు చేసామన్నారు. నిందితులు నుంచి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గుముఖం పడుతున్న గోదావరి



**నిలకడగానే శబరినది ప్రవాహం**

**వరద సహాయక చర్యలపై యంయల్‌సి, యంయల్ఎ అధికారులతో చర్చలు**

**చింతూరు జూలై21 ప్రభాతవార్త**

భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం కాస్త తగ్గుముఖం పట్టింది.గురువారం 10గం॥ భద్రాచలం వద్ద 46.9 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం శుక్రవారం రాత్రి 8గం॥ 45.3 అడుగులకు తగ్గింది.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 32 అడుగుల వద్ద నిలకడగా ఉంది.గత వారం రోజులుగా కురుస్తున్న కుంభ వృష్టి శుక్రవారం మధ్యాహ్నం నుంచి కాస్త తగ్గుముఖం పట్టింది.దాంతో చింతూరు,కూనవరం,ఎటపాక,వి.ఆర్.పురం మండలాల్లో ఉన్న వివిధ వాగులు,వంకలు,కాలువల్లో వరద ఉరవడి కాస్త తగ్గింది.అయితే మహారాష్ట్ర నుంచి గోదావరికి వరదనీరు రావచ్చన ప్రచారం జరుగుతుంది.మరి అది ఏమేరకు వస్తుంది ,ఎప్పటికి వస్తుంది అనేది స్పష్టత లేని అంశం.సీలేరు నదిపై ఉన్న ప్రాజెక్టుల్లో పెద్దగా వరద ప్రభావం లేకపోవటంతో ప్రస్తుతానికి వరద ముప్పులేనట్టె.అయినా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,పివో సూరజ్ గనోరె చింతూరులోనే అందుబాటులో ఉండి వరద సహాయక చర్యలను పర్యావేక్షిస్తున్నారు.నాలుగు మండలాల్లోని అన్ని ప్రభుత్వం శాఖల అధికారులు ,సిబ్బంది వరద సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు.కాగా శుక్రవారం ఉదయం చింతూరు ఐటిడిఎకు చేరుకున్న యంయల్‌సి అనంతబాబు,యంయల్ఎ ధనలక్ష్మి,నాలుగు మండలాల జెడ్‌పిటిసి,యంపిపిలతో కల్సి జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పివో వరద సహాయక చర్యలపై చర్చలు జరిపారు.ముంపు గ్రామాల్లో చేపడుగుతున్న సహాయక చర్యలు,ప్రజలు అందించే రేషన్ ,అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమాలోచనలు చేశారు.అనంతరం యంయల్‌సి అనంతబాబు,యంయల్ఎ ధనలక్ష్మిలు కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లో పర్యటించారు.

# పీవీ సురేష్ కుటుంభానికి గంటా పరామర్శ



**గాజువాక, జులై21, ప్రభాతవార్త.**

జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తండ్రి అకాలమరణం చెందిన నేపధ్యంలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం సురేష్ కుటుంభాన్ని పరామర్శించారు. నెల రోజుల వ్యవవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయిన పీవీ సురేష్‌కి గంటా ధైర్యం చెప్పారు.

# కొత్త పైపు లైను నిర్మాణానికి ఆడారి ఆనంద్ చేతుల మీదుగా శంకుస్థాపన



**గాజువాక, జులై21, ప్రభాతవార్త.**

జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురం నందు దిగువున ఉన్న 10గ్రామాలకు సుదీర్ఘకాలంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుచుటకు పాత మంచినీటి పైపులైను స్థానంలో నూతనంగా 50లక్షల రుపాయలతో కొత్త పైపు లైను నిర్మాణం కొరకు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. అనంతరం శ్రీనివాసనగర్ ప్రాంతంలో 24.7లక్షలు సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం స్థానిక నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ గులివిందల లావణ్య, వార్డు వైసీపీ అధ్యక్షులు గులివిందల కృష్ణ, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, చిన్న సత్యనారాయణరెడ్డి, పిలక వెంకటరమణ, ప్రసాద్‌రెడ్డి, ఎదురురాజు, చుక్క వరలక్ష్మీ, శ్రీనివాస్‌రాజు, పెద్దాడ అప్పలరాజు, రామకృష్ణ, సుబ్బలక్ష్మీ, సత్యవతి, సంతోష్, రాంబాబు, కన్నబాబు, జగన్నాధం, కనకమహాలక్ష్మీ, ఎదురిరాజు, రాంబాబు, రామారావు, సుబ్బలక్ష్మీ, సత్యవతి, కన్నబాబు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# వైవీ సుబ్బారెడ్డిని కలిసిన గాజువాక వైసీపీ నాయకులు



**గాజువాక, జులై21, ప్రభాతవార్త.**

విశాఖపట్నం సర్కిల్ ఆఫీస్ వద్ద ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని శుక్రవారం గాజువాక వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో మొదటి నుండి కష్టపడుతున్న కార్యకర్తలకు, నాయకులకు నామినేటడ్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో.. ప్రజల వద్దకే ప్రభుత్వం



**గొలుగొండ జూలై 21, ప్రభాతవార్త**

జగనన్న సురక్షలో ప్రజల వద్దకే ప్రభుత్వం పాలనను మరిత సేరువ చేసేందుకే కార్యక్రమం మఖ్యమంత్రి వైస్ జగన్‌మెహనరెడ్డి ప్రవేశపెట్టారని జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. పాతమల్లంపేట,జోగంపేటలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల ముగిట పరిపాలనే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. కుటుంబ అవసారాలకు అనువైన పత్రాల కోసం కార్యాలయాల చుట్ట ప్రదక్షనలు చేయాల్సి వచ్చేదన్నారు. నేడు అలా కాకుండా నేరుగా ఇంటికే అధికారులు వచ్చి సర్వే నిర్వహించి అవసరమైన పత్రాలు తయారు చేసి మరలా ఇంటికే చేరవేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల్లో బేదాలు లేకుండా అర్హత ఉంటే పథకాలు పోందేలా ప్రభుత్వం చూస్తుదన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వం అందిచే సంక్షేమం,అబివృద్ధి గుర్తించి ప్రభుత్వానికి మద్దత్తుగా నిలవాలని కోరారు. ఉచితంగా 11 రకాలైన సేవలు అందిస్తున్నారని ఇటువటంటి సేవలు గత ప్రభుత్వంలో ఏన్నడు చేయలేదన్నారు. అనతరం గుర్తించిన అవసరాలకు అనువైన పత్రాలను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత,వైస్ ఎంపిపి సుర్ల అదినారాయణ,జక్కు నాగమణి,యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు,సర్పంచ్‌లు జువ్వ లక్ష్మీ, మామిడి అధిలక్ష్మీ,ఎంపిటీసి యమున,ఎంపిడిఓ తహాశీల్దార్ జి అనందరావు,ఇఓపిఅర్‌డి రఘురాం, సచివాలయ, కార్యదర్శి టివి రమరణ, సిబ్బంది,సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# ఈ ప్రశ్నలకు బదులేదీ? పాలనలో చిత్తశుద్ధి ఏదీ?

**ఆదివాసీలను దెబ్బతీయడమే లక్ష్యమా?**

**జనసైనికుల కరపత్రాలు**



**కొయ్యూరు, జూలై 21, ప్రభాతవార్త**

ఈ ప్రశ్నలకు బదులేదీ? అంటూ జనసేన పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి వంపూరు గంగులయ్య వైసిపినేతలకు, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి సంధించించిన 12ప్రశ్నలతో కూడిన కరపత్రాలను శుక్రవారం మండలకేంద్రంలో జనసేననేతలు ఇంటింటికివెళ్లి అందిస్తూ ప్రచారం చేసారు. ఆదివాసీలను అస్థిరపర్చడమే వైసిపిపాలనలక్ష్యమంటూ జనసేననేతలు సాగిన బుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్ ధ్వజమెత్తారు. గిరిజనప్రాంత అభివృద్ధికి వైసిపిచేసింది శూన్యమంటూ ఎండగట్టారు. ఆశ్రమపాఠశాలలో విద్యార్థుల వరసమరణాలు సంభవిస్తున్నా, ప్రభుత్వం నివారణచర్యలు ఎందుకుచేపట్టలేదు?, ఆరోగ్య కార్యకర్తలను ఆశ్రమ పాఠశాలల్లో ఎందుకు నియమించలేదు? ఎస్టీ,ఎస్సీ ఉపప్రణాళికానిధులను నవరత్నాలకోసం వైసిపిప్రభుత్వం దారిమళ్లించిన విషయం వాస్తవంకాదా?, నియోజకవర్గంలో ఎన్ని జగనన్నకాలనీలు కట్టించారు?, ఎంతమంది బతుకులుమార్చారు? ఎంతమంది సొంతింటికల నెరవేర్చారు? అనే ప్రశ్నలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి, అలాగే వ్యాపారస్థులకు అందించి, తద్వారా వైసిపిపాలనను ఎండగట్టారు. రానున్న ఎన్నికల్లో జనసేనకు మద్ధతిచ్చి , వైసిపిని ఇంటికి సాగనంపాలని జనసైనికులు కోరారు. కార్యక్రమంలో సెగ్గెభావనసాయిజయంతి, వాసంసాయిబాబు, గోకిరిశ్రీనుబాబు, కంచంసాయి తదితరులు పాల్గొన్నారు.

# జనంమెచ్చిన, జనానికి నచ్చిన 'జగనన్న సురక్ష'

**యు.చీడిపాలెం, కొండగోకిరిలో వివిధ ధృవపత్రాల పంపిణీ**



**కొయ్యూరు, జూలై 21, ప్రభాతవార్త**

శుక్రవారం మండలంలోని మారుమూల యు.చీడిపాలెంగ్రామసచివాలయంలో జగనన్నసురక్ష కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ దడాలరమేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ తిరుమలరావు, ఇఓపిఆర్డీ ఆర్‌పినాయుడు, స్థానిక పంచాయితీకార్యదర్శి రవీంద్ర, అలాగే స్థానిక సచివాలయ డిఎ, డౌనూరు, ఎం.మాకవరం తదితర సచివాలయాల డిఎలు, గ్రామసచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొని పంచాయితీ పరిధిలోని 24 గ్రామాలకు చెందిన ప్రజలకుగాను 2398 సర్టిఫికెట్లను జనరేట్‌చేయగా, వీటిలో 900 వివిధరకాల సర్టిఫికెట్లు అందచేసారు. ఈ సంధర్భంగా సర్పంచ్ దడాలరమేష్ మాట్లాడుతూ-ఎప్పటినుండో పెండింగ్‌లోనూ, వివిధ సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన దృవపత్రాలను ఈ జగనన్నసురక్ష కార్యక్రమం పేరుతో అర్హులైన ప్రజలకు అందించడం ఎంతోశుభదాయకమన్నారు. జగనానికి నచ్చిన, జనంమెచ్చిన ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు తెలిపారు.

**కొండగోకిరి'లో 'జగనన్నసురక్ష' ధృవపత్రాల పంపిణీ**

మండలంలోని కొండగోకిరిలో శుక్రవారం ఎంపిడిఓ లాలం సీతయ్య నేతృత్వంలో, స్థానిక సర్పంచ్ ముసిలినాయుడు ఆధ్వర్యంలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. వాలంటీర్లసహకారంతో, గ్రామ సచివాలయ సిబ్బంది ముందుగా జనరేట్‌చేసిన వారికి వివిధ దృవపత్రాలు అందజేసారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రాముఖ్యత, ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి వారా నూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, కినపర్తి సర్పంచ్ రీమెలశ్రీను, రత్నంపేటసర్పంచ్ పాటిరత్నం, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు రీమెలగంగాధర్, వైసిపినేతలు గాడి సత్యనారాయణ, పొట్టికపోతురాజు, సడ్డాసావిత్రి, పాటిచంద్రశేఖర్ గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

# 9 కోట్లతో కశింకోట అభివృద్ధి

**వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు**



**కశింకోట, జూలై 21, ప్రభాతవార్త**

కశింకోట మేజరు పంచాయితీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సారధ్యంలో 9 కోట్ల రూపాయలతో అభివృద్ధి చెంది ందని వైసీపీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు. కశింకోటలోని తన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కశింకోట చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 10 ఎకరాల భూమిని 8 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసి 611 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికి 80శాతం మంది ఇంటి ఇర్మాణాలు పూర్తి చేసారని తెలిపారు. గతంలో 135,ఇప్పుడు 611 మందికి సూమారు 750 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసామని తెలిపారు.ఒకొక్కరికి 1లక్షా 80 వేల రూపాయలు ఇంటిస్కీంలు ఇచ్చామని బుల్లిబాబు తెలిపారు. వెదురుపర్తి నుండి పెదపాడుకు 3కోట్ల 50 లక్షలతో రోడ్డు,కశింకోట గ్రామంలో 2 కోట్ల రూపాయలతో 5 కిలోమీటర్ల దూరం డ్రైనేజి నిర్మాణం చేపట్టామని తెలిపారు. కశింకోట జారులో మంత్రి అమర్‌నాథ్ చొరవతో అరవింద ఫార్మా కంపెనీ నిధులతో కల్యాణ మండపం నిర్మాణం చేపట్టామని తెలిపారు.కనకమహాలక్ష్మి వీధి నుంచి జాతీయరహదారి 16 వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు.1కోటి రూపాయలతో అధునాతనంగా పాధుమఠం వద్ద శ్మశానవాటిక తీర్చిదిద్దానని బుల్లిబాబు తెలిపారు.కశింకోట అభివృద్ధి మంత్రి అర్‌నాథ్,కశింకోట ప్రజలు సహాయసహాకారాలతో అభివృద్ధి చేసామని తెలిపారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త




స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలియజేశారు. ముఖ్యంగా పలు ప్రఖ్యాత ఫార్మా కంపెనీస్, రివాన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కాంతా రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్, యోకో హామా టైర్స పాటు పలు కంపెనీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్, ఓ ఎస్ డి డాక్టర్ పి అనిల్ కుమార్, ఆర్జెడి డాక్టర్ యస్ శోభారాణి, డాక్టర్ కవిత, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ స్ సాయి చైతన్య చాముండేశ్వరి జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రాజశేఖర్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో 12కంపెనీలు పాల్గొనగా అందులో పదకొండు వందలమంది విద్యార్థులు కాల్గొనడం జరిగింది. వారిలో 244మంది సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈకార్యక్రమానికి పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఎ వి రమేష్, డాక్టర్ జి లక్ష్మణరావు అధిక సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడిగా రాజబాబు

ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త



విశాఖ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ( డీవీఎంసీ) సభ్యుడిగా అల్లంపల్లి రాజబాబు నియమితులయ్యారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. రామారావు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన టీటీడీ చైర్మన్, వైఎస్సార్సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి,మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జునకు రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

## ప్రజలకు ఆర్థిక భరోసా జగనన్న సురక్ష -కె కె రాజు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం నెలరోజులు పాటు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రజలందరీ కోసం చేపట్టిన ఒక బృహుత్తర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 1.6 కోట్ల కుటుంబాలను ఈకార్యక్రమం కవర్‌చేస్తుందని పరిపాలనను ప్రజల ఇంటి వద్దకే తీసుకువెళ్తుందని రాష్ట్రంలోని 5.3కోట్ల మంది ప్రజలకు చేరవయ్యేందుకు



జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారులకు కావలసిన సర్టిఫికేట్స్ జగనన్న సురక్ష కా ్యంపులో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో 51వ వార్డు కార్పొరేటర్ రేయ్యి వెంకట్ రమణ ఎమ్మార్వో జయ, ఏపిడి పద్మావతి, డిఈ భరణి, ఏఈ అర్చన, జెసిఎస్ మండల కన్వీనర్ నీలిరవి, డైరెక్టర్స్ పైడి శ్రీను, రమేష్ 51వ వార్డు సీనియర్ నాయకులు, పైడి ప్రతాప్ రత్నం, లలిత, వరలక్ష్మీ, సోనీ రాణి, శ్యామ్, ధర్మేందర్ ముఖ్యనాయకులు సచివాలయ కన్వీనర్లు గృహసారధులు మహిళలు ప్రభుత్వ అధికారులు, సచివాలం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర సాధికార సమితి పోరుబాట కార్యక్రమం

## రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం గవరపాలెం సంతోషిమాత గుడి సమీపంలో యల్లప్ప వారి దొడ్డిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు గవర సాధికార సమితి పోరుబాట కార ్యక్రమంలో రాష్ట్ర గవర ఇంచార్జి మళ్ళ సురేంద్ర గవర కులస్తులతో కలిసి పర్యటించారు ఈసందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ గవర కులస్తులకు మొదటి నుంచి ప్రధానిత ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ అని అందులో భాగంగా స్థానికంగా ఎమ్మెల్యే సీటును గత 30సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా తెలుగుదేశం పార్ట్ సీటు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చెందిందని ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారిని మోసం చేసిందని మళ్లీ అనకాపల్లి అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పీలా గోవింద సత్యనారాయణ శాసనసభ్యులుగా గెలిపించుకోవలసిన అవసరం అందిరిపై ఉండని తెలియజేశారు. ఈకార్యక్రమంలో యల్లపు జగన్నాధరావు పీలా శ్రీనివాసరావు కాండ్రేగుల రాజు, యల్లపు శ్రీనివాసరావు, మళ్ళ సూరిబాబు, ఆళ్ల జగదీ, కర్రి మహాలక్ష్మీ నాయుడు, యల్లపు నాయుడు, అధిక స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే విపత్తులను ఎదుర్కొనేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ

అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త



ఆర్మ్డ్ రిజర్వ్‌హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్భంగా జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ ఆర్ డీఎస్పీ పి నాగేశ్వరరావు, సారధ్యంలో పరేడ్ కమాండర్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్ ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆర్మ్డ్ సిబ్బంది క్రమశిక్షణతో ఉంటూ శారీరక దారుడ్యం కలిగి ఉండి ఎటువంటి విపత్తులు ఎదుర్కొనేందుకైనా సంసిద్ధంగా ఉండాలని పారిశ్రామిక ప్రాంతంలో జరిగే ప్రమాదాలు నిరసనలు కార్యక్రమాల బందోబస్తులో లా ఆర్డర్ పోలీసులతో సమన ్యయంతో కలిసి పనిచేయాలన్నారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని రానున్న స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎన్నికలు విధులకు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది వివిఐపి బందోబస్తు ఎస్కార్ట్ ఖైదీ ఎస్కార్ట్ లు ధర్నాలు ర్యాలీలు రాస్తారోకోలు తదితర భద్రతా విధులు నిర్వహించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు ప్రకారం జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడా 8మంది హాజరవారి అనారోగ్య ఉద్యోగ వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకోగా ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి సానుకూలంగా స్పందించి అర్హమైన సమస్యలను స్పందించి అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కారించవలసిదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్పీ పి నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ రామకృష్ణారావు వెంకట్రావు, కిషోర్, ఆర ఎస్సైలు ఆది నారాయణ నాయుడు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996


# 89, 58 వార్డులకు కుల సంఘాల నాయకుల సమస్యలు పరిష్కరించాలి

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారికి విన్నపం



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 89, 58 వార్డులకు చెందిన కుల సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త , ఏపిఎంఎస్ఎంఈ ఈకు డిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌కి విన్నవించుకున్నారు. ఈమేరకు మర్రిపాలెం వుడా లేఔట్‌లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయ నను కలిసి తమ సమస్యలను తెలియ జేసుకుని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరం అవుతుందని ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరాష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుం దని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారా నికి హామీ ఇవ్వడంతో కుల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.




# గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగం సమావేశం

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ ) విద్యార్థి విభాగం శుక్రవారం సమావేశం అయింది. ఈ సమావేశానికి అమెరికాలోని లాస్‌ఎంజల్స్ కేంద్రం గల సేల్స్‌ఫోర్సు కామ్ సంస్థ సాంకేతిక విభాగం డైరెక్టర్ కె శ్యామ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే వారు నూతన అంశాలపై నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. క్లౌడ్ కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ కోడింగ్ కృత్రిమ మేధ వంటివి నూతన అవకాశాలను విద్యార్థులకు అందిస్తున్నాయని తెలిపారు సామాజిక మాధ్యమాలను వినియోగించే సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఆన్‌లైన్‌లో ఉన్నత వ్యక్తిగతంలో వ్యవహరించాలని అనైతిక పోస్టింగ్‌లు జోలిక వెల్లవద్దని సూచించారు. సేల్స్‌ఫోర్స్ కామ్ ద్వారా నైపుణ్యాలను పెంచుకోవడం నెట్‌వర్కింగ్ ఉద్యోగఅవకాధాలను పొందడం ఎలాగో ఆయన వివరించారు. ఈకార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ సిఎస ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరిష ఐఇఇఇ విద్యార్థి విభాగం సలహాదారు ప్రణీల్ అంకిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# దంత వైద్యంలో విప్లవాత్మక మార్పులు

## గీతంలో ఐఓఎస్ జాతీయ అధ్యక్షుడు డా.బల్వీందర్‌సింగ్



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

దంత వైద్య రంగం లో విప్లవాత్మక మార్పులు సంభ విస్తున్నాయని ము ఖ్యంగా త్రిడి ప్రింటింగ్ , కంప్యూటర్ సైన్స్‌లతో పాటు ఇన్‌విజిబుల్ ఆర్థోడాంటిక్స్ వంటివి అందుబాటులోకి రావ డం ప్రజలకు మెరుగైన ,చికిత్స అందించడానికి దోహదపడుతోందని ఇండియన్ ఆర్థోడాంటిక్ జాతీయ స్థాయి సదస్సును శుక్రవారం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్‌విజిబుల్ ఆర్థోడాంటిక్స్ జాతీయ స్థాయి సదస్సును శుక్రవారం 21న ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇతర రంగాల మాదిరి భారతీయ దంత వైద్యులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఐఓఎన్ ద్వారా దేశంలోని పిజి దంత విద్యార్థులకు పరిశోధన నిధులను అందించడం నూతన నైపుణ్యాలపై అవగాహన కలిగించడం స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2025లో విశాఖలో మరో జాతీయ సదస్సు నిర్వహిస్తామన్నారు. ఐఓఎస్ కార్యదర్శి డా.సంజయ్ లాబ్ మాట్లాడుతూ దంత కళాశాల ప్రిన్సిపాల్ డా. డిసీతారామరాజు మాట్లాడుతూ దశాబ్దాల బాద్యత వైద్యులదేనన్నారు. గీతం దంత కళాశాల ప్రిన్సిపల్ డా. డి సీతారామరాజు మాట్లాడుతూ దశాబ్దాల క్రిందటి దంత వైద్య విధానాలలో బోధన పద్ధతులలో విప్లవవాత్మక మారు ్పలు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఓఎస్ పూర్వపు అధ్యక్షుడు డా.చలసాని శ్రీకృష్ణ గీతం దంత వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వై ఎన్ శసిధర్, ఆర్థోడాంటిక్స్ అధిపతి డాక్టర్ ఎస్ షతీష్‌వర్మ, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి ఉజ్వల డాక్టర్ సూర్యకాంత్, దాస్, కోశాధికారి దాజ బి సోమసుధీర్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు కు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్థోడాంటిక్స్ వైద్యులు పరిశోధకులు హాజరయ్యారు.

# 25న విశాఖలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్


విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

గురుగ్రామ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న యూనిఎక్స్‌పర్ట్స్, విదేశాలలో నిపుణులు అనుభవజ్ఞులైన అధ్యయన సంస్థ ఈ రోజు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2023ని ప్రారంభించనట్లు ప్రకటించింది. హైదరాబాద్ అహ్మదాబాద్ కొచ్చి విశాఖపట్నం, విజయవాడలలో గ్లోబల్ ఫెయిర్ నిర్వహించ బడుతుంది విదేశి విశ్వవిద్యాలయాలు కళాశాలలో ప్రవేశ కోరుకునే గ్రాడ్యుయేట్ పోస్ట్ విదా ్యర్థులకు విదేశాలలో అగ్రశేణి అధ్యయన అవకాశాలను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం జూలై 25న నగరంలోని ఒక హోటల్ లో యూఎస్ఏ ఆస్ట్రేలియా యూకే కెనడా, దుబాయ్, జర ్మనీ మరిన్ని వంటి 60కి పైగా విశిష్ట విశ్వవిద్యాలయాలు 10కి పైగా అధ్యయన గమ్యస్థానాల ఆకట్టుకునే లైనప్‌తో ఇంటరాక్టివ్ స్టడీ విదేశీ సెసన్ లు ప్రోగ్రాం ఎంపిక దరకాస్తు ప్రక్రియ వీసా అవసరాలు సాంస్కృతిక సూక్ష్మ నైపుణ్యాలు ప్రవేశానంతర విదా ్యర్థి జీవితం వంటి అనేక అంశాలపై ఆకర్షనీయమైన మెంటర్‌షిప్ నిపుణులు మార్గదర్శకత్వం ఈ ఈవెంట్ అధ్యయనాన్ని ఉత్తేరకపరచడం ప్రేరేపించడం శక్తివంతం చేయడం ప్రారంభించడం లక్ష ్యంగా పెట్టుకుందనియూనిఎక్స్‌పర్ట్స్ ప్రతినిధులు వెల్లడించారు.

# మణిపూర్‌లో ఆడపడుచుల మీద జరిగిన దురాగతానికి ఎవరు బాధ్యత వహించాలి

## మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలి : లంకవానిపాలేం సర్పంచ్ దొరబాబు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



మణిపూర్‌లో కుక్ గిరిజన మహిళలపై సామూహిక అత్యాచారం జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి, ముగ్గురు మహిళలను హత్య చేయడం కిరాతకమని దీనికి బిజెపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హెరిమ్ మోడీ, అమిత్ షాలే బాధ్యత వహించాలని అన్నారు. ఇంత జరుగుతున్నా అక్కడ ప్రభుత్వాలు మానవ హక్కుల సంఘాలు ప్రధాని చేతిలో కీలు బొమ్మలులాగా తయారు అయ్యార య్యారని ఆయన ఆరోపించారు. స్వతంత్ర వచ్చి, దశాబ్దాలు గడుస్తున్నా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలను అంతం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పూర్తిగా విఫలమ య్యాయని ఆరోపించారు. దేశంలో ప్రతి రోజు ఏదో ఒక మూల ఇలాంటి సంఘటనలు జరగడం అన్యాయమని, భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాడులు రోజు, రోజుకు అధికమవుతున్నాయని ఆరోపించారు. ఈ దాడులను ఎదుర్కోవాలంటే బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యం కానంతవరకు ఇలాంటి దాడులు జరుగుతునే ఉంటాయని, ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు మరొక చోట జరగకుండా ఉండాలంటే బాధ్యులైన వారిని ఉరి తీయాలని అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని డిమాండ్ చేశారు.

# వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా 20 లక్షల స్కాలర్ షిప్ అందజేత

## ఎడ్జ్‌ఫ్రెక్స్ నాల్డెజ్‌హట్ ఆప్‌గ్రేడ్ ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



స్వర్ణభారతి స్టేడియం జిఎస్ఎఫ్ (గ్రూవ్ స్నాప్ ఫెస్ట్)ను ఎడ్జ్‌ఫ్రెక్స్ నాల్డెజ్ హట్ ఆప్‌గ్రేడ్ నిర్వహించారు. అందులో ముఖ్యఅతిథిగా వై వి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ విశాఖపట్నం ఐటి పరంగా అభివృద్ధి జరుగుతుందిఅన్నారు. తదుపరి ఆర్థికంగా వెనుక బడిన విద్యారు ్థలు, నిరుద్యోగులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్‌ను ఎడ్జ్‌ఫ్రెక్స్ నాల్డెజ్‌హట్ ఆప్‌గ్రేడ్ ప్రతి నిధులు బీ వేదవ్యాస్ రెడ్డి, డి గౌతం, వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎడ్జ్‌ఫ్రెక్స్ నాల్డెజ్‌హట్ ఆప్‌గ్రేడ్ అనేది ఒక చక్కటి అవ కాశమని విద్యార్థులు నిరుద్యోగులు వినియోగించుకోవాలని అని తెలిపారు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 20కి పైగా కంపెనీలు పైగా 500 జాబ్‌లు అందజేశారు. ఏపిఈటా జనరల్ సెక్రటరీ వి శ్రీధర్‌రెడ్డి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఎంవి పవన్‌కార్తీక్, కోలా గురువులు, సీతంరాజు సుధాకర్ పీలా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# చట్టాలపై న్యాయవాదులకు అవగాహన పెరగాలి

## -అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు

జగదాంబ, జూలై 21,ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా బార్ అసోసియేషన్, కావేటి లా ఫర్మ్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ లా' అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. అమెరికాతో పాటు విదేశాల్లో ఉద్యోగాల పేరుతో బ్రోకర్లు తప్పుడు వెబ్‌సైట్లను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటివాటి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని కోరారు.ఇమిగ్రేషన్‌లో ఇబ్బందులు పడకుండా తాము నా ్యయవాదులకు అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. విదేశాలకు వెళ్ళే ప్రజలు తప్పుడు విసిల కారణంగా మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరావు సూచించారు. వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాలపై అవగాహన కల్పించడం, న్యాయవాద వృత్తిలో ఇమ్మిగ్రేషన్ విభాగంలో ఉపాధి అవకాశాల అవగాహనకోసం శుక్రవారం విశాఖపట్నం బార్ అసోసియేషన్, కావేటి లా ఫర్మ్ సంయుక్త ఆధ్వర్యంలో లైబ్రరీ హాల్‌లో 'ఇంటర్నేషనల్ లా' అంశంపై పలు విషయాలను వెల్లడించారు.వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్‌చట్టాలతోపాటు ప్రవాస భారతీయుల న్యాయవివవాదాలు, అంతర్జాతీయన్యాయవాద వృత్తిలో స్థిరపడాలని యోచిస్తున్న యువ న్యాయవాదులకు ఈ సదస్సులో అవగాహన కల్పించారు. ఇంటర్నేషనల్ లాఫర్మ్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, విదేశాల్లో స్థిరపడే యోజనలోఉన్న ఔత్సాహికులకు సరైన మార్గదర్శనంచేసే ఉద్దేశ్యంతో ఈ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విదేశాల్లో స్థిరపడాలని యోచిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్‌చట్టాలు, అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని కావేటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావేటి శ్రీనివాసరావుతోపాటు విశాఖపట్నం బార్ అసోసియేషన్‌అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు,ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, కోశాధికారిచిగిలిపల్లి భాస్కరరావు కార ్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటింటికి తెదేపా భవిష్యత్తు గ్యారంటీ

ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఆదివారం స్థానిక 9వ వార్డు పరిధిలోగల జోడిగుళ్ళపాలెంలో వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజర య్యారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి మేనిఫెస్టోని వివరిస్తూ ,రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి.. జగన్ రాక్షస పాలనను తరిమికొట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అక్కరబోయిన రాంబాబు, ఉపాధ్యక్షులు మైలిపిల్లి చిన్నారావు, ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, ఐటిడిపి అధ్యక్షులు బాదరు బాలరాజు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో చూపుకోల్పోయిన వ్యక్తికి చూపు రప్పించిన వైద్యులు



జగదాంబ, జూలై 21,ప్రభాతవార్త

పార్వతీపురంకి చెంది శ్రీమోహనరావు అనే వ్యక్తిరోడ్డుప్రమాఆనికిగురై తలకు గాయంతో మెడికవర్‌ఎమర్జెన్సీ విభాగానికి వచ్చాడు. అక్కడ చికిత్సపొంది పూర్తిగా కోలుకునిసాధారణ స్థితికి చేరుకుని డిశ్చార్జ్ అయ్యాడు రెండు రోజుల అనంతరం అకస్మాత్తుగా అతని రెండు కళ్ళలో అసౌకర్యంకలిగింది. 12 గంటల్లో అతని కళ్లు వాచిపోయాయి. దృష్టినికోల్పోయి పూర్తిగా అంధుడిగా మారాడు. అంతేకాకుండా అతన్ని ఆసుపత్రికి తరలించగా, అతను కళ్ళు తెరవలేకపోయాడు. అకస్మాత్తుగా చూపు కోల్పోడంతోఅతను గందరగోళానికి గురై కంగారుపడ్డాడు.వెంటనే డాక్టర్లు అప్రమత్తం అయి అతనికిపరీక్షలు నిర్వహించారు. పరిశోధనలో కరోటికో కావెర్నస్ ఫిస్టులా (సిసిఎఫ్) అనే అరుదైన, సంక్లిష్టమైన న్యూరో వాస్క్యులర్‌వ్యాధి అని గుర్తించారు. ఈ స్థితిలోచీలిపోతుంది. తలకు గాయం అయినపు ఉపడు కరోటిడ్ అంతరాయంకలిగించే అవకాశం ఉది. ఇక్కడ కోరటిడ్‌యొక్క చీలిక, సిసిఎఫ్‌కారణంగా కంటి ఒత్తిడిని బాగాపెంచి రోగిలో ఆకసి ్మక అంధత్వానికి దారితీసింది.సమస్య తీవ్రతను, పరిస్థితిని అర్థం చేసుకుని డాక్టర్ సిబాశంకరదలై, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో వాస్కులర్ ఇంటర్వెన్షన్ ఆధ్వర్యంలో డాక్టర్ టి.వినయ్ భూషణం, డాక్టర అరవింద, డాక్టర్‌మోహన్‌మహారాజ్; డాక్టర్ రాజశేఖర్, డాక్టర్‌మోహన్, డాక్టర్‌రామా నాఉడు పేషెంట్‌కి ఎంబోలైజేషన్‌చేసి ప్రొసీజర్‌చేసి రోగిప్రాణాలను కాపాడారు. కంటి నుండివచ్చే ఒత్తిడి పూర్తిగా తగ్గినందువల్లన అతను నెమ్మెదిగా 7రోజులలో సాధారణ దృష్టి తిరిగి వచ్చింది. పేషెంట్ మోహనరావు,ఆయన కుటుంబసభ్యులు మెడికవర్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండవ రోజుకు చేరిన గ్రామ రెవెన్యూ సేవకుల రిలే దీక్షలు

కశింకోట, జూలై 21, ప్రభాతవార్త

మండల గ్రామ రెవేన్యూ సేవకుల సమస్యలు పరిస్కారించాలని మండల రెవేన్యూ అధికారులు కశింకోటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ కర్యాక్రమం చేపట్టి సకాలంలో జీతాలు వేయాలని,వీఆర ఏ నుండి వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని, న్యాయమైన డిమాండ్‌లు పరిస్కారం చేయాలని నిరసన వ్యక్తం చేసారు.గతంలో తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పూస లోవరాజు, సరిపల్లి శ్రీనివాసరావు,జోగాడు గోవింద,పి.నర్సింహమూర్తి. అప్పలరాజు,దుర్గమ్మ,రత్నం,రేవతి పాల్గొన్నారు.

# కశింకోటలో జగనన్న సురక్ష లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేత

కశింకోట,జూలై 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో శుక్రవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,సర్పంచ్ మంత్రి జయరజని, మండల ప్రత్యేకాధికారిణి రోజామణి పాల్గొని జగనన్న సురక్ష పథకం యొక్క ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం వీరి చేతుల మీదుగా లబ్దిదారులకు దృవీకరణ పత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు తహశీల్దారు జి.సత్యనారాయణ,ఎంపిడిఓ వివి రవికుమార్,ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ రమేష్,డిటి కె.సురేష్‌నాయుడు,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి,మలసాల కిషోర్,వైసీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కైలాసపురం బ్రాంచ్, మల్లా మ్యాన్షన్ -2, డోర్ నెం.49 - 34/5, అక్కయ్యపాలెం, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. ఫోన్ : 99121 11459

### బంగారు నగల వేలము ప్రకటన

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.28-07-2023 అనగా శుక్రవారం సాయంత్రం గం.4-00 లకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", కైలాసపురం బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు సాయంత్రం గం.3-00 లోపు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర. సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | ఆభరణముల వివరములు | గ్రాస్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|---|
| 1 | 39469669968 | ఇ. సర్వమంగళ, 55-13-5, ఎమ్ఎమ్‌టిసి కాలనీ, ఎల్ఐసి క్వార్టర్స్ వెనుక, విశాఖపట్నం - 530022. | ఒక ఉంగరం | 4.06 |
| | | | సింగిల్ స్టోన్‌తో గల ఒక హారం | 69.98 |
| | | | 6 ఇయర్ హ్యాంగింగ్స్ | 12.6 |
| | | | ఒక సింగిల్ రో గొలుసు | 43.51 |
| | | | ఒక పాపిడి బిళ్ళ | 6.35 |
| | | | లాకెట్‌తో గల నల్లపూసల గొలుసు | 28.48 |

తేది: 21-07-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఉప్మాకలో తహశీల్దార్ అంబేద్కర్ తనిఖీ..



నక్కపల్లి, జూలై 21, ప్రభాతవార్త

ఓటరు జాబితాలు పరిశీలనలో భాగంగా శుక్రవారం మండలంలోని ఉప్మాక సచివాలయం పరిధిలో ప్రారంభమైన పరిశీలన కార్యక్రమాన్ని తహశీల్దార్, అంబేద్కర్ తనిఖీ చేశారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో బిఎల్వోలు ఓటరు జాబితాలు పరిశీలనలో ఇంటింటికి వెళ్తున్నారు. ఈ మేరకు ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్‌తో పాటు ఉప తహశీల్దార్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు ఆ గ్రామాలకు చెందిన విఆర్వోలు, పంచాయితీ, కార్యదర్శులు జాబితాల ప్రకారం కుటుంబాలు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. తహశీల్దార్ అంబేద్కర్ ఉప్మాకులోని ఒక ఇంటికి వెళ్లి ఓటర్ జాబితా ప్రకారం వారి వివరాలు అడిగి నేరుగా ఆయన పరిశీలించారు.

## గ్రూపు సభ్యులకు రుణాలు పంపిణీ

### సొసైటీ అభివృద్ధే లక్ష్యం : యలమంచిలి



నక్కపల్లి, జూలై 21, ప్రభాతవార్త

నక్కపల్లి పిఎసిఎస్ పరిధిలో అర్హత కలిగిన ఎనిమిది మంది గ్రూపు సభ్యులకు వివిధ వ్యాపారభివృద్ధిలో భాగంగా రుణాలను శుక్రవారం పంపిణీ చేశారు. సొసైటీ పరిధిలో ఉన్న 8 మంది లబ్ధిదారులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రూ. 40లక్షలు మంజూరు కాగా వారికి చైర్మన్ యలమంచిలి తాతబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తాతబాబు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇప్పటికే రాష్ట్రంలో సొసైటీకి మంచి గుర్తింపు ఉందన్నారు. సొసైటీకి అధిక మొత్తంలో రుణాలను మంజూరు చేసే విషయంలో జిల్లా చైర్మన్, సిఇవోలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావులు ఉన్నారు.

## పాఠశాలలో అన్ని సక్రమంగా ఉండాలి : ఆర్‌జెడి జ్యోతికుమారి



నక్కపల్లి, జూలై 21, ప్రభాతవార్త

విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల్లో భాగంగా ముందస్తుగా అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ కార్యదర్శి ఏ పాఠశాలను పరిశీలిస్తారో అనేది స్పష్టం కాకపోవడంతో అప్రమత్తమైన అధికారులు మండలంలోని అన్ని పాఠశాలలతో పాటు మండల కేంద్రంలో ఉన్న బాలుర, బాలికోన్నత కేజీబివి పాఠశాలలను ముందస్తుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి జ్యోతికుమారి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని, విద్యార్థుల బోధన విషయంలో ఏ మాత్రం ఇబ్బంది కలగకూడదని, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడంపై చర్చించారు. ఆమెతో పాటు ప్రభుత్వం పుస్తకపు విభాగపు డైరెక్టర్ రవీంద్రరెడ్డి, ఎంఇఓ నరేష్ డిఇవో వెంకట లక్ష్మమ్మలు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు : డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ కుమార్



ఎస్.రాయవరం, జూలై21, ప్రభాతవార్త

మండలంలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్ తెలిపారు. ఎస్.రాయవరం తహశీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోముదేవపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక మూటలను రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు, ఈ ఘటనలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా ఇక్కడ పోలీసు పికెట్ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈయన వెంట పలువురు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి : ఏజెన్సీ గిరిజన సంఘం



దేవీపట్నం, జూలై 21, ప్రభాతవార్త

మణిపూర్‌లో ఆదివాసీలను చంపి స్త్రీలను నగ్నంగా ఊరేగించిన మత ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ ప్రజల మధ్య చిచ్చు రగిలించి మారణహోమం సాగిస్తూ అడవుల నుండి ఆదివాసీలను గెంటివేసి దోపిడీ దారులకు అప్ప చెప్ప చూస్తున్న బీజేపీ విధానాలను నిరసిస్తూ ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రంపచోడవరంలో ఊరేగింపు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో మత ఉన్మాది దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఏజన్సి గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం నాయకులు కామ్రేడ్స్ వేట్ల విజయ వంజం జోగారావు వెట్ల శ్రీరాములు వి.స త్యనారాయణ మాట్లాడుతూ మణిపూర్‌లోని కాంగ్‌ఫోక్సీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ కావడంతో మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులో కొచ్చాయి. ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయి. ఈ దుర్మార్గమైన ఘటన జరిగి ఇప్పటికి రెండు నెలలు అయినా కూడా బయట ప్రపంచానికి తెలియ కుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు బంద్ చేసి అడ్డుకున్నారు. జీరో ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి వున్నా పోలీసులు, అధికార పాలనా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఆగ్రహం వెల్లువెత్తకుండా ఆ గుంపులో ఒకరిని, సాయంత్రానికి మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఇప్పటిదాకా నోరెత్తని ముఖ్య మంత్రి, ప్రధాన మంత్రులు తాము తీవ్రంగా బాధపడుతున్నా మంటూ మొసలి కన్నీళ్ళు కారుస్తున్నారు. నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగే వుంటే ఈ ఘటనను సుమో మోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఆదివాసీ మహిళగా రాష్ట్రపతి గారు మాత్రం ఇంకా స్పందించలేదు. దేశంలో ఏదో ఒక చోట ఏదో ఒక ఆరని చిచ్చు రగులుకుంటూనే వుండాలని భావించే ఆరెస్సెస్, బిజెపి శక్తులు పాతబడిన పాకిస్థాన్, కాశ్మీర్ సమస్యలతో ఇక లాభం లేదని ఆదివాసీల చిచ్చు రగిలిస్తున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తామే అధికారంలో వున్న రాష్ట్రాల్లో కూడా హింసను రెచ్చగొడుతున్నారు. మే నెలలో మణిపూర్ మైదాన ప్రాంతంలో మెజారిటీగా వుండే మైతేయి జాతికి ఆదివాసీ హోదా కల్పిస్తామన్న హామీ ఇచ్చి వారికి, అడవి ప్రాంతాలలో వుండే కుకీ, నాగా జాతి ఆదివాసీల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టారు. అప్పటి నుంచి మణిపూర్‌ని ఆరని జ్వాలలా మండిస్తూనే వున్నారు. అక్కడున్న తెగల మధ్య విద్వేష పూరిత ఘర్షణలను పెంచి పోషిస్తున్నారు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 150 మంది మరణించారని అధికారిక లెక్కలు చెపుతున్నాయి. వాస్తవ లెక్కలు ఎప్పటికీ మనకు తెలిసే అవకాశం లేదు. అక్కడ ఎంతోమంది మహిళలు అత్యాచారాలకు, వేధింపులకు గురవుతూనే వున్నారు. ఇల్లు, ఆస్తుల్ని కోల్పోయారు. దారుణమైన హింసను అనుభవిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఆదివాసీల మీద దాడులకు పాల్పడుతున్న వారిని రక్షించడంలో అధికార, పాలనా యంత్రాంగం అంతా కలిసికట్టుగా వ్యవహరిస్తున్నారు. వారికి కావాల్సింది మెజారిటీ ఓట్లు. ఆర్టికల్ 370 పేరుచెప్పి కాశ్మీర్లో భూములను, విలువైన గనులను కార్పొరేట్లకు అప్పగించినట్టుగానే మణిపూర్ వంటి కొండ ప్రాంతాల్లో సంపదలను కూడా కార్పొరేట్ల పరం చేయడానికే ఈ తరహా విద్వేషాలను ఆరని చిచ్చులా రగిలిస్తున్నారు. దేశంలో అశాంతిని రగిలించి, ప్రజల్ని రక్షించడానికి కొత్త చట్టాలు చేస్తామంటున్నారు. ఎప్పటికప్పుడు ప్రజలను వంచిస్తున్నారు. ఆదివాసీలకు , రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదు. ప్రజలంతా తమ హక్కుల రక్షణ కోసం ముందుకు రాక తప్పదు. కాంగ్‌ఫోక్సీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అడవుల నుండి ఆదివాసీలను గెంటివేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా, ఆదివాసీ తెగల, ముస్లిం. మైనార్టీల సంస్కృతి సాంప్రదాయాలను దెబ్బ తీసే ఉమ్మడి పౌర సత్వ చట్టాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపు ఇచ్చారు. సర్పంచ్ వేట్ల విజయ, వంజన్ జోగారావు, వి.సత్యనారాయణ ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా

### గడపగడపకు మన ప్రభుత్వంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జూలై 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం సొలభం గ్రామ సచివాలయం-1 పరిధిలోని ఎస్.పెదబయలు, కొత్త కుండలు, వనభరంగి పాడు, సొలభం కొత్తూరు, తాసరు బయలు, గ్రామాలలో శుక్రవారం గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 180 గడపలను సందర్శించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి వివరించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గడపలోనూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి మేము రుణపడి ఉంటామని ఎదురొచ్చి చెబుతున్న ప్రజానీకాన్ని చూస్తుంటే ఇటువంటి ముఖ్యమంత్రి ప్రభుత్వంలో శాసనసభ్యులుగా చేస్తు న్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా నిలబడితే ఆ కుటుంబం అభివృద్ధి బాటలో పయనిస్తుందనే ఉద్దేశంతో పథకాల్లో ప్రతి లబ్ధిని మహిళల బ్యాంకు ఖాతాలకే దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జమ చేయడానికి ప్రజానీకం స్వాగతిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి గడపలను పూజిస్తున్న పరిస్థితి నేడు కనిపిస్తుందన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతిదీవెన పాటు గోరుముద్ద పథకాలతో పేద ఇంట్లో కూడా ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వచ్చిందని స్పష్టం చేశారు. విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి వెలుగులో తీసుకొచ్చారన్నారు. స్థానిక సర్పంచ్ ఐసారం హనుమంతరావు, ఎంపీటీసీ చిన్నారావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మండల అధ్య క్షుడు మత్యకొండం నాయుడు, మండల కన్వీనర్ లంకేల కళ్యాణ్, జి.మాడుగుల సర్పంచ్ రాంబాబు, లువ్వసింగి ఎంపీటీసీ సన్యాసి దొర, గెమ్మెలి సర్పంచ్ సీదరి కొండబాబు, వైఎస్‌ఆర్పిపి సీనియర్ నాయకుడు, గొరవ చిరంజీవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శరభవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం



దేవీపట్నం, జూలై 21, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం శరభవరం గ్రామంలో ఎంపీపీ కుంజం మురళి జెపిఎస్ అధ్యక్షులు కందులు బాబ్జి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో సుమారు 50 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నకుమారి డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ శరభవరం సర్పంచ్ జడ్పిటిసి శిరసం సత్యవేణి వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ తుర్రం జగదీష్ కట్ట సత్తిబాబు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో చేతివాటం చూపిన వాలంటీర్‌పై చర్యలు

### సొమ్ము రికవరీ చేసి విధుల నుండి తొలగించిన అధికారులు



గూడెంకొత్తవీధి, జూలై 21, ప్రభాతవార్త

మండలంలో సీలేరు గ్రామపంచాయితీ సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీలో చేతివాటం చూపిన వాలంటీర్‌పై చర్యలు చేపట్టారు. పలు పత్రికలలో వాలంటీర్ పై వచ్చిన పెన్షన్ చేతివాటం ఆరోపణ కథనాలకు స్పందించిన కలెక్టర్ సుమిత్ కుమార్ సొమ్ము రికవరీ చేసి బాధితులకు అందించి విధుల నుండి తొలగించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేయడంతో సీలేరు సచివాలయ పరిధి కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ వల్లి ప్రసాద్, ఎంపీటీసీ సాంబమూర్తి సమక్షంలో వాలంటీర్ దగ్గర నుండి 12250 సొమ్ము రికవరీ చేసి పెన్షన్ దారులకు అందజేసి విధులనుండి తొలగించారు. అదేవిధంగా జగనన్న సురక్ష కార్యక్రమలను నిర్లక్ష్యం వహిస్తున్న మరో వాలంటరీ తన వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేసి విధుల నుండి తప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బాధ్యతగా రహితంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి భంగం కలిగించే ఏ ఒక్కరిని క్షమించేది లేదని అన్నారు. ఈ రెండు వాలంటీర్ ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని కార్యదర్శి శ్రీనివాస్ మీడియా తెలిపారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం



హుకుంపేట, జూలై 21, ప్రభాతవార్త

ఈ నెల 21వ తేదీ నుండి ఆగస్టు 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు పూర్తి సమాచారం అందించి ఆకరించాలని విఆర్వో డి.కొండబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సమాచారం కోసం తమ గ్రామంలో తమ ఇంటి వద్దకు వచ్చిన పంచాయతీ సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పేర్ల తప్పు పడిన లేదా ఇంటి పేరు తప్పు పడిన లేక ఫోటోలు సక్రమంగా లేకపోయినా, 18సం.లు నిండిన వారు కూడా వెంటనే ఓటర్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఒక గ్రామంలో ఉండి ఇంకో గ్రామంలో తప్పుడు ఓటరుగా ఉన్న యెడల వారిని తొలగించడం జరుగుతుందని అటువంటివారి సమాచారం తప్పక తెలియజేయాలన్నారు. ఒకవేళ రెండు గ్రామాలలో ఓటర్ పేరు ఉన్నట్లయితే ఏ గ్రామంలో ఉండాలో తమకు వెంటనే తెలియజేయలన్నారు. ఈ వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో ద్వారా దొంగ ఓటర్లను నియంత్రించే అవకాశం ఉందని చెప్పారు. డి.చింతల వీధి దిగుడుపుట్టు గ్రామాల్లో ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఓటార్ వెరిఫికేషన్ చేశామని తెలిపారు.

## మర్రిచెట్టు ఊడలలో వెలసిన దుర్గమ్మ తల్లి



హుకుంపేట, జూలై 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల శతకం పట్టు వద్ద మర్రిచెట్టు ఊడలలో దుర్గమ్మ తల్లి వెలిసిందంటూ గ్రామంలోని కొందరు మహిళలు పూజలు నిర్వహించారు. ఈ పరిసరాలలో చెత్తాచెదారాలు వెయ్యరాదని మర్రిచెట్టు ఊడల మధ్యలో దుర్గమ్మ తల్లి ఉందని ఊహాగానాలు వెలువడడంతో గ్రామంలోని మహిళలందరూ అక్కడికి చేరుకుని పరిసరాలు శుభ్రం చేసి పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ అక్కడకు చేరుకుని పంచాయతీ కార్మికుల చేత ఆ స్థలంలో వ్యర్థ పదార్థాలను తొలగించి శుభ్రపరిచారు. ఈ పరిసర ప్రాంతాలలో ఎవరు చెత్తాచెదారాలు వేసిన వారిపై పంచాయితీ వారుతగు చర్యలు తీసుకుంటారని దండోరా వేయించారు.

## బాలాభాను విద్యాలయ కెప్టెన్‌షిప్ గ్రూపులకు పేర్లు



మాధవధార, జూలై 21, ప్రభాతవార్త

బాలాభాను విద్యాలయం ఈ సంవత్సరం 2023-24 అకాడమిక్ ప్రారంభంలో విద్యాలయ కెప్టెన్షిప్స్ తక్షశిల, వారణాసి, పాటలీపుత్ర, ఉజ్జయిని అనే పూర్వము గొప్పగా పరిపాలింపబడిన వైభోవోపేతమైన విశ్వ విద్యాలయాలు పట్టణాలనే పేర్లుగా పార్వతి కుమార్ నాలుగు గ్రూపులకు పేర్లు పెట్టినారు. ఈ విద్యా సంవత్సరాన్ని అంత వైభవోపేతంగా నిర్వహించాలనే దృక్పధంతో కొంతమంది విద్యార్థులకు ప్రిన్సిపాల్, శుభశ్రీ వైస్ ప్రిన్సిపాల్, టి.మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు చోడవరపు రమణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.

## గోదావరి వరదల పట్ల ఆందోళన చెందవద్దు...

### ఆదుకునేందుకు మేమున్నాం : ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మి



వి.ఆర్.పురం, జూలై 21, ప్రభాతవార్త

గోదావరి వరదల నేపథ్యంలో, ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, ఎలాంటి విపత్కర పరిస్తితులు ఎదురైనా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, ఎంఎల్‌సి అనంత బాబు, రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మిలు వరద బాదితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మిలు రేఖపల్లిలోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. వరద బాదితులకు అందిస్తున్న సహాయ, సహాకారాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ముంపు గ్రామాల ప్రజలు వరదలు కొంత తగ్గుముఖం పట్టినా, అధికారులు సూచించే వరకు పునరావాస కేంద్రాల నుండి వెళ్ళవద్దని చెప్పారు. వరద ముంపు గ్రామాల నుండి ఇంకా పునరావాస కేంద్రాలకు రానివారు, పునరావాస కేంద్రాలకు రావాలని వారు కోరారు. పర్యటనలో ఎంఎల్‌సి, ఎంఎల్ఏ వెంట స్దానిక తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ రత్నకుమారి, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు ముత్యాల శ్రీనివాస్ రావు, చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ, ముత్యాల మురళి, మాచర్ల గంగయ్య, మాదిరెడ్డి సత్తిబాబు, ముత్యాల గౌతం, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు తదితరులు, వరద బాధితులు పాల్గొన్నారు.

## రేఖపల్లి గ్రామాన్ని 41.5 కాంటూరులో చేర్చెందుకు కృషి చేస్తాం

### ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మి



వి.ఆర్.పురం, జూలై 21, ప్రభాతవార్త

రేఖపల్లి గ్రామాన్ని పోలవరం ముంపు 41.5లో చేర్చెందుకు ప్రత్యేక కృషి చేస్తామని, ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళటం జరిగిందని, ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మిలు పేర్కొన్నారు. శుకృవారం గోదావరి ముంపు ప్రాంతాల పరిశీలనకు వచ్చిన ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మిలను, స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో రేఖపల్లి ప్రజలు పెద్ద సంఖ్యలో తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని, తమ గ్రామాన్ని 41.5 కాంటూరులో చేర్చి, పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనా కారులనుద్దేశించి, అనంతబాబు మాట్లాడారు. రేఖపల్లి గ్రామాన్ని ముంపులో చేర్చుతామని హామి ఇచ్చారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానానికి తావులేదని, రేఖపల్లి ప్రజలు నిర్భయంగా ఉండవచ్చని ఆయన భరోసా ఇచ్చారు.

## జగనన్న సురక్షలో 450 పత్రాలు పంపిణీ



మాడుగుల, జూలై 21, ప్రభాతవార్త

సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగుల మండలం తాటిపర్తి సచివాలయం పరిధిలో సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసిల్దార్ పీవీ రత్నం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు అల్లంగి గౌరీదేవి సంజీవరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ ద్రవ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న 450 మందికి సురక్ష పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా లబ్ధిదారుడు ఇంటి వద్దకే సురక్ష పత్రాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని చెప్పారు. తహసిల్దార్ రత్నం మాట్లాడుతూ గతంలో ధృవపత్రం పొందాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురయ్యావని కానీ నేడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కోరిన వెంటనే ధ్రువపత్రాలు అందిస్తుందని ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే పాఠశాల నిర్మాణానికి 35 కోట్లు మంజూరు



చోడవరం, జూలై 21, ప్రభాతవార్త

చోడవరం మండలం జన్నవరం గ్రామంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలకు సొంత భవన నిర్మాణం కొరకు 35 కోట్లు రూపాయలు మంజూరు చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. దీంతో స్పందించిన అవతల గల ఆరు గ్రామాలు నాయకులు ఎందుకు ఎమ్మెల్యే ధర్మ శ్రీ కృషి ఫలితమేనని కొనియాడారు. దీంతో వారంతా శుక్రవారం జన్నవరం కోపరేటివ్ సొసైటీ ప్రాంగణంలో డీసీసీబీ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావు ఆధ్వర్యంలో ధర్మ శ్రీ, జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, కోసం సన్యాసిరావు, గొర్లి శ్రీను,పోతల ప్రసాద్, సాలాపు శ్రీను, కోన గోవిందు, గంటా కృష్ణ, బెన్నవోలు సచివాలయం కన్వీనర్ మూడెడ్ల సుధీర్ పాల్గొన్నారు.

## వరద ముంపులో ఉన్న వడ్డిగూడెంకి మరపడవ లేదని ఎంపిపి, జడ్‌పిటిసిల ఆరోపణ



వి.ఆర్.పురం, జూలై 21, ప్రభాతవార్త

గోదావరి వరద చుట్టుముట్టి జల దిగ్బంధనంలో ఉన్న వడ్డిగూడెం గ్రామానికి వెళ్లడానికి మర పడవ లేదని ఎంపిపి కారం లక్ష్మి, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డిలు ఆరోపించారు. శుకృవారం ఎంపిపి, జడ్ పిటిసి, టిడిపి, సిపిఎం నేతలు వరద గుప్పెట్లో చిక్కుకున్న ఒడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరద బాదితులు నేతల ఎదుట తమ గోడు వెళ్ళబోసుకున్నారు. పునరావాస కేంద్రాలకు సొంత ఖర్చుతో వాహనాలు పెట్టుకొని జోరు వానలో బాధలు పడ్డామన్నారు. గత ఏడాది వరద సహా యం ఇప్పటి వరకు అందలేదని, ఇప్పుడు ఏంచేస్తారోనని బాధితులు నేతల ముందు అనుమానం వ్యక్తం చేశారు. ఎంపిపి, జడ్‌పిటిసి మాట్లాడా రు. తక్షణ చర్యల్లో భాగంగా జల వలయంలో ఉన్న గ్రామాల మధ్య వరద తగ్గే వరకు రాకపోకలు, వైద్య సేవలు కోసం మర పడవలను అవసరమైన మేర ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు. పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులకు కిరోసిన్ కూరగాయలు, బరకాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాశ్ రావు, మాజీ ఎంపిటిసి గూటాల శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, సోడి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## వరదలపై మండల స్థాయి సమీక్ష సమావేశం



ఎటపాక, జూలై 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి విపత్తు నిర్వహణ సమావేశంలో వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫ్లడ్ స్పెషల్ ఆఫీసర్ బాపన దొర వరదలపై ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకున్నారు. గోదావరి వరదలు ప్రతి సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వస్తూ ఉంటాయని అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించవచ్చని అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి ఒక బోటును ఏర్పాటు చేయాలి అని ప్రజా ప్రతినిదులు అధికారులకు తెలిపారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి గ్రామస్తుల సహకారంతో వాహనాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు. క్యాండిల్స్ నిత్యవసర వస్తువులను, మెడికల్ సిబ్బందిని ఫ్లడ్ రిలీఫ్ కేంద్రాల దగ్గర నిత్యం ఉంచాలని అన్నారు. సచివాలయ సిబ్బందిని వాలంటీర్ లను వరదలు తగ్గేవరకు నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక తహసీల్దార్ వేణుగోపాల్ ఎంపీటీసీ, సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి బియ్యం నగదు సహాయం



అడ్డతీగల, జూలై21, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం రాయపల్లి పంచాయతీ పరిధిలోగల వెదుళ్ళ కొండ గ్రామంలో సోమవారం సాయంత్రం తాటాకుల ఇల్లు దగ్ధమైంది. వెదుళ్ళ కొండ గ్రామంలో నివాసం ఉంటున్న మడకం కృష్ణ తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ చెదల విశ్వనాథం, ఎంపీటీసీ సతీష్, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ బత్తుల సత్యనారాయణలు పరామర్శించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, జడ్పిటిసి మద్దాల వీర్రాజుల దృష్టికి తీసుకెళ్లారు. ఇల్లు కాలిపోవడంతో సర్వం కోల్పోయిన వారి కుటుంబానికి ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే ధనలక్ష్మిల ఆదేశాల ప్రకారం శుక్రవారం బియ్యం పప్పు దినుసులు, వంట పాత్రలు మరియు నగదు రూపంలో సహాయం చేయడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ చెదల విశ్వనాథం, ఎంపీటీసీ సతీష్, ఏపీఆర్డిసి డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, అర్జున్, కర్రోతు అబ్బులు, వెదుళ్ళ కొండ యూత్ సభ్యులు ఆకుల రమణ, మామిడి సురేష్, కుంజం సతీష్, మిరియాల లీల, లోవ ప్రసాద్ పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గుముఖం పట్టిన గోదావరి


### - వరద ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి



కూనవరం, జూలై 21, ప్రభాతవార్త

గోదావరి, శబరి వరద ఉధృతి నిలకడగా కొనసాగుతూనే స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. శుక్రవారం కూనవరంలో గోదావరి నీటిమట్టం 18.48 మీటర్ల నుండి18.47 మీటర్లకు చేరుకుంది. కేవలం ఒక సెంటీమీటర్ మాత్రమే తగ్గడం జరిగింది. ఇక ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో గోదావరి నీటిమట్టం రెండు అడుగులు తగ్గి 42 అడుగులకు చేరుకుంది. దీంతో అక్కడ మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించడం జరిగింది. ఇక్కడ పోలవరం కాపర్ డ్యాం కారణంగా స్వల్పంగా తగ్గడం ప్రారంభించింది. స్థానికంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న ఉదయ భాస్కర్ కాలనీ వాసులను వంద కుటుంబాల వారిని అధికారులు కోతుల గుట పునరావాస కేంద్రానికి తరలించడం జరిగింది. కూనవరం మండలం లోని వరద ప్రాంతాలను కోతుల గుట్ట వద్ద ఉన్న పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మిలు సందర్శించారు. ముందుగా పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ వరద బాధితులను పరామర్శించారు. బియ్యం, నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని ఆందోళన చెందవద్దని అన్నారు. అనంతరం శబరి బ్రిడ్జి నుండి వరద ఉధృతిని పరిశీలించారు. పర్యటనలో వీరి వెంట జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ, జిసిఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, ఎంపీటీసీ అనంతలక్ష్మి, కొండలరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మండల శాఖ అధ్యక్షుడిగా సీరం



నక్కపల్లి, జూలై 21, ప్రభాతవార్త

నక్కపల్లి మండల వైకాపా అధ్యక్షుడిగా సీనియర్ పార్టీ నాయకుడు సీరం నరసింహమూర్తినీ ఎంపిక చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి జరిగిన పార్టీ సమావేశంలో ప్రకటించారు. ఈ మేరకు నరసింహమూర్తి పాటు కోటవురట్ల మండల పార్టీ అధ్యక్షులుగా కిల్లాడ శీను, పాయకరావుపేట మండల అధ్యక్షుడిగా చిక్కాల రామారావులను నియమించినట్లు తెలిసింది. నరసింహమూర్తినీ పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధులు అభినందించారు.

## అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది


### మండలంలో రూ.20 కోట్లతో 29 పనులు మంజూరు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,జూలై 21,ప్రభాతవార్త

వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజా సేవ చేస్తున్నారని, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కొనియాడారు. వారు ప్రజలకు మరింత చేరువై మరిన్ని సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం మండలంలోని నుర్మతి, భీరం సచివాలాయల ఫరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనసభ్యురాలు మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు లక్షా 23 వేల మందికి వివిధ రకాల దృవపత్రాలను ఉచ్తంగా జారీ చేయడం జరిగిందని, ఒక్క రోజులోనే దృవపత్రాలు జారీ చేయటం దేశ చరిత్రలోనే గొప్ప విషయమన్నారు. అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందని వారికి లబ్ది చేకూర్చటానికే జగనన్న సురక్ష ద్వారా అవసరమైన దృవపత్రాలు జారీ చేయటం జరుగుతుందని ఆమె స్పష్టం చేసారు. నాడు- నేడు కార్యక్రమాల ద్వారా కోట్లాది రూపాయలుతో పాటశాలలు, ఆరోగ్యకేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలు అభివృద్ధి చేయటం జరుగుతోందని ఆమె వివరించారు. అదేవిధంగా రూ.19.20 కోట్లతో 29 రకాల వివిధ పనులు జి.మాడుగుల మండలంలో మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇటీవల కిల్లంకోట-కొడిమామిడి వంతెనను రూ.2.30 కోట్లతో శంకుస్థాపన చేసానని, త్వరలోనే అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. బొయితిలి, మద్దిగరువు, జీడిగుల, తదితర ప్రాంతాలలో సుమారు ఏడు కోట్ల రూపాయల అంచనాతో వంతెనల నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు, మరో రూ.5.20 కోట్లతో ఎన్ఆర్ఇజిఎస్ అనుసంధానంతో రహదారులు నిర్మాణ పనులు మంజూరయ్యాయని వివరించారు. అదేవిధంగా ఎంపి నిధులు రూ.50 లక్షలతో రహదారి ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. మండల ప్రత్యేకాధికారి డిపిఆర్ఓ గోవింద రాజులు మాట్లాడుతూ, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత కలిగి దృవపత్రాలు లేక పథకాలు మంజూరు కాని వారికి ముఖ్యమంత్రి అందిస్తున్న గొప్ప వరమని, ఈ పథకం ద్వారా అవసరమైన దృవపత్రాలను ఉచితంగా పొందవచ్చని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నుర్మతి సచివాలయ ఫరిధిలో 1762, భీరం సచివాలయ ఫరిధిలో 465 దృవపత్రాలు మంజూరు చేయగా, సుమారు 650 దృవ పత్రాలను శాసన సభ్యులు, అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేసారు. మిగిలిన దృవపత్రాలను వాలంటీర్ల ద్వారా లబ్దిదారుల ఇంటికే అందజేయటం జరుగుతుందని, తహసిల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో నుర్మతి, భీరం సర్పంచ్లు సూరిబాబు, రత్నకుమారి, ఇతర పంచాయతీల సర్పంచ్లు కె.రాంబాబు, కొనబాబు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఎంపిటిసిలు, సన్యాసి దొర, జేఎస్ఎస్ ఇంచార్జ్ లెంకల కళ్యాణ్, ఐసిడిఎస్, వెలుగు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలు, హక్కులపై అవగాహన : జడ్జి ఎం.శివ కిరణ్




పాడేరు,జూలై 21ప్రభాతవార్త

పాడేరు ఏపిటిడబ్ల్యుఆర్ కాలేజీ నందు మండల న్యాయ సేవధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ప్రధమ శ్రేణి జ్యూడిషల్ కోర్ట్ ఇంచార్జి జడ్జి ఎం.శివకిరణ్ హాజరై చట్టాలు, హక్కులపై అవగాహనా కలిగి ఉండాలని, మండల న్యాయ సేవధికార సంస్థ యొక్క విధి విధానాలు కొరకు విద్యార్థులకు వివరించారు. ముందుగా జడ్జి మొదట కళాశాల ప్రాంగణన్ని పరిశీలించి, అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు కోసం అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కరిస్తామని మాట్లాడడం జరిగింది. ఈకార్యక్రమంలో పాడేరు కోర్ట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రొసీక్యూటర్ వాగుపల్లి రమేష్, మండల న్యాయసేవాధికారసంస్థ సభ్యులు తమర్భ ప్రసాద్ నాయుడు, న్యాయవాధులు, కోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ కె.ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధించిన హోటల్స్‌కు ప్రశంసాపత్రాలు

7వ పేజీ తరువాయి

రాడిసన్ బ్లూ, గ్రాండ్ బే గెట్ వే, ది పార్క్, డాల్ఫిన్, ఫోర్ పాయింట్స్, ఫైయిర్ ఫీల్డ్స్ హోటల్స్‌ల ప్రతినిధులకు అందించమన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక నిషేధానికి సహకరిస్తున్న ప్రతి చిన్న పెద్ద హోటల్స్‌లను ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, వైయస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ యాక్షన్ ప్లాన్

7వ పేజీ తరువాయి

నివేదిక ఇచ్చే ప్రక్రియకు జగన్ శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు కమిటీలు యాక్షన్‌ప్లాన్ ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతి నియోజకవర్గం బ్యాక్ ఆఫీస్ బృందంగా దాదాపు 10 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్, కమిటీలు పనితీరును కమిటీ సభ్యులు మదింపు చేయనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలోనే సరిదిద్దుకునేలా కమిటీలు ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. నాలుగు స్థాయిల్లో ప్రతీ ఒక్కరి పనితీరును పరిశీలించి వారికి పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.

## అరటి ఉత్పత్తిలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్

7వ పేజీ తరువాయి

ద్వారా సైబర్ నేరాలకు సంబందించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సైబర్ నేరాల విచారణ, ఫోరెన్సిక్ పరీక్షలు నేరస్తులకు శిక్షలు వంటి కీలకమైన అంశాలపై పోలీసులు న్యాయాధికారులకు ఆన్‌లైన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ సైట్రెన్ అనే పోర్టల్‌ను ప్రారంభించిందని మంత్రి వైష్ణవ్ వెల్లడించారు. అలాగే సైబర్ నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించి నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా చూసేందుకు వీలుగా పోలీసు సిబ్బంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయధికారులకు శిక్షణ ఇచ్చే కురికులమ్‌ను కూడా రూపొందించడం జరిగింది. దీనికి సంబందిగా ఆయా రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలను కొరినట్లు మంత్రి చెప్పారు. సైబర్ దాడుల ప్రమాదం పటాని దీటుగా ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్ ఇన్) ఎప్పటికప్పుడు అలర్ట్ లు జారీ చేస్తుంటుందని తెలిపారు.

### ఏపీలో వన్ డిస్ట్రాక్ట్ వన్ ప్రొడక్ట్ కింద 38 ఉత్పత్తులు

దేశంలోని అన్ని జిల్లాల్లో సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా ప్రవేశపెట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) విధానం కింద వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోం ప్రకాష్ వెల్లడించారు రాజ్యసభ లో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగ జవాబిస్తూ మంత్రి ఈ విషయం తెలిపారు. ఓడీఓపీ కింద అనంతపురం జిల్లాలో కాటన్ జీన్స్ ప్యాంట్లు, చిత్తూరు జిల్లాలో వెంకటగిరి చీరలు మామిడి గుజ్జు తూర్పుగోదావరిలో పచ్చళ్ళు మ్యాంగోల బెల్లీ పండల గుజ్జు, నిమ్మ వంటి పండ్ల ఆధారిత ఉత్పత్తులు గుంటూరులో కారం కిష్ణా జిల్లాలో మచిలిపట్నం కలంకారి క్రిష్ణా జిల్లాలో మచిలీపట్నం కలంకారి కర్నూలులో రాయి నుంచి తొలచిన ఉత్పత్తు ప్రకావం నుంచి గ్రానైట్ నెల్లూరు నుంచి ఉదయగిరి కర్రతో తయారు చేసే కత్తులు చాకుల శ్రీకాళం నుంచి లోహ సామాన్లు, జీడి పిక్కలు, విశాఖపట్నం నుంచి షీఫుడ్స్ క్లస్టర్ విజయనగరం, నుంచి మ్యాంగో జెల్లీ, పశ్చిమ గోదావరి నుంచి ప్రాసెస్ చేయబడిన రొయ్యిలు ష్రింఫ్ నర్సాపూర్ క్రోకెట్ లేసెస్ కడప నుంచి బౌరైట్స్ బేరియం కాంపౌండ్స్ అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి అరకు కాఫీ, అనకాపల్లి నుంచి ఏటికొప్పాక చెక్క బొమ్మలు, అన్నమయ్య జిల్లా నుంచి కాటన్ జీన్స్ ప్యాంట్లు బాపట్ల నుంచి గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఏలూరు నుంచి బంగారు అభరణాలు కాకినాడ నుంచి ఉప్పాడ జందాని చీరలు, జీడీ పిక్కలు కొనసీమ నుంచి కొబ్బరి పీచు, ఆయల్ అండ్ నేచురల్ గ్యాస్ ష్రింప్ పార్వతిపురం మన్యం నుంచి బొబ్బిలి వీణ, ధాన్యం, ఎన్టీఆర్ జిల్లా నుంచి కొండపల్లి బొమ్మలు నంద్యాల నుంచి కొండపల్లి బొమ్మలు నంద్యాల నుంచి బంగినపల్లి మామిడి, అళ్లగడ్డ స్టోన్ కార్వింగ్ మసాలా ఉత్పత్తులు తిరుపతి నుంచి శ్రీకాళహస్తి కలంకారి హస్తకళలు వెంకటగిరి చేనేత వస్త్రాలు సత్యసాయి జిల్లా నుంచి ధర్మవరం పట్టు చీరలు నిమ్మలకుంట తొలుబొమ్మలాటను గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే దేశ వ్యాప్తంగా ఓడీఓపీ ఇనిషియేటివ్ కింద 761 జిల్లాల నుంచి వ్యవసాయం ఫుడ్ ప్రాసెంగ్ టెక్స్ టైల్స్ హస్తకళలు ఇతర రంగాల నుంచి 1093 ఉత్పత్తులు గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు.

## యాదవ సంఘం ఆత్మీయ సమావేశం

7వ పేజీ తరువాయి



వర్గానికి రాజకీయ పార్టీలు సీట్లు కేటాయింపు చేయాలని యాదవ సంఘాలు అన్నీ కూడా తీర్మానం చేశాయి. ముఖ్యంగా నగరంలో యాదవ సామాజిక వర్గం ఏకతాటిపైకి వచ్చి విశాఖ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆదేవిధంగా యాదవ జాతిని రాజకీయంగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముప్పల లక్ష్మి సురేష్, అక్కరమాని రోహిణి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శీతల గోవింద్ 28వ వైకాపా ఇన్‌చార్జి పల్లా దుర్గారావు రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ కొంతారావు సీనియర్ యాదవ నాయకులు ఒమ్మి జగ్గారావు, సుమన్, పోరాలభాగ్యారావు, చంద్రశేఖర్, కనకమ్మ దేవాలయ ఛైర్మన్ కొయ్యలకు, వెంకటేశ్వరదేవాలయ డైరెక్టర్ వడ్డి, ఈగల శ్రీను, విశాఖ తూర్పు నియోజకవర్గం యాదవ సంఘం పెద్దలు యాదవ యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

7వ పేజీ తరువాయి

ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు వివిధ ప్రతిభావంతులతో పాటు అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా ప్లే గ్రౌండ్లు, వాకింగ్ ట్రాక్ ఉండేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ఎంవిపి బీచ్ రోడ్ ప్రాంతంలో పామ్ థీమ్ పార్కు కొరకు సుమారు రూ. 1.5 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎంవిపి కాలని ఏఎస్ రాజు స్టేడియం ఎదురుగా కోటి రూపాయల వ్యయంతో పార్కును అభివృద్ధి పరచేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అలాగే ఎంవిపి లో సెక్టర్ 6 వద్ద గల ఏసుయల పార్కు నిర్వహణ పరిశుభ్రత సరిగా లేనందున పార్కును శుభ్రపరచాలని ఆదేశించారు. సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని దగ్గరుండి పారిశుధ్య పనులు పరిశీలించాలని ఏఎంఓహెచ్ డా. ఎస్ కిషోర్ ను ఆదేశించారు ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, శ్యాంసన్ రాజు కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్ ప్రసాద్ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదు

7వ పేజీ తరువాయి



మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎంఎల్ఏ కడుబండి పార్టీ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులను పిలవడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎంఎల్ఏకు నచ్చిన విధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మండల పార్టీ అధ్యక్షులు, మండల జెసిఎస్‌లను నియమించడంలో ఎంఎల్ఏ కడుబండి పక్షపాతం చూపిస్తున్నారని, గతంలో మండల జెసిఎస్‌గా నియమించిన వారి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు వెంకటరావును అసమ్మతి వర్గం నుంచి తప్పించారని ఎంఎల్ఏకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు పదవులు అప్పగించడం ఎంత వరకు సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించారు. ఎంఎల్ఏ కడుబండి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తుల పదవులను తొలగిస్తున్నారని అలాగే ఎస్.కోట మండలంలో ఎంఎల్ఏకు వ్యతిరేకంగా ఉన్న అధికారులకు కింది స్థాయి సిబ్బందిని కూడా బదిలీ చేయిస్తున్నారని వారు ఆరోపించారు. గత ఎన్నికల్లో ఎంఎల్ఏ కడుబండిని గెలిపించేందుకు ఆహర్నిశలు కృషి చేసామని, గెలిచిన తర్వాత ఎంఎల్సీ రఘురాజు వర్గమంటూ తమను ఎంఎల్ఏ చిన్న చూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఎంఎల్ఏ ఉంటే రానున్న ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందుతుందని వారు మండిపడ్డారు.

### మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో సమావేశం రద్దు

ఎంఎల్ఏ కడుబండి పై ఎంఎల్సీ రఘురాజు వర్గీయులు అసమ్మతి సెగ సమావేశం నిర్వహిస్తున్నారనే విషయం మంత్రి బొత్స సత్యనారాయణ తెలియడంతో వెంటనే ఎంఎల్సీ రఘురాజు మంత్రి బొత్స ఫోన్ చేసి సమావేశాన్ని రద్దు చేయాలని రెండు రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు వెంటనే సమావేశం జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. మంత్రి బొత్స పై తమకు పూర్తి నమ్మకం ఉందని అందువల్ల సమావేశాన్ని రద్దు చేయాలని రఘురాజు పార్టీ శ్రేణులను కోరారు. దీంతో సమావేశాన్ని రద్దు చేశారు. మొత్తం మీద ఎంఎల్ఏ కడుబండి పై అసమ్మతి సెగ రోజు రోజుకూ పెరుగుతుంది. ఇదే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో వైసిపి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని అక్కడ పలువురు నుంచి అభిప్రాయం వ్యక్తమవుతున్నాయి.

## కార్ టెక్నాలజీస్‌లో ఇంటర్న్‌షిప్ పొందిన సిమాట్స్ విద్యార్థులు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

సిమాట్స్ డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ సిమాట్స్ లో ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న 19మంది విద్యార్థులు కార్ టెక్నాలజీస్‌తో ప్రత్యేకమైన పెయిడ్ ఇంటర్న్‌షిప్ అవకాశం కోసం ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయం ప్రసిద్ధ ర్యాంకింగ్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్, విద్యార్థుల అసాధారణ నైపుణ్యాలు ఈ గౌరవనీయమైన ఇంటర్న్‌షిప్ కు అవకాశాలు తెరిచాయి. దీనితో పాటుగా ఆ తర్వాత 8ఎల్‌పిఎ ఆకర్షణీయమైన ప్యాకేజీతో ప్లేస్‌మెంట్లను వారు పొందనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సిమాట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ డా ఎన్ ఎం వీరయ్యన్ అభినందించారు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి జీవితంలో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ గ్లోబల్ ఐటి కన్సల్టింగ్ సంస్థ కార్ టెక్నాలజీస్ విభిన్న ఖాతాదారులకు అత్యాధునిక పరిష్కారాలను సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిందని ఈ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు విలువైన పరిశ్రమ అనుభవాలను తెలుపడంతో పాటుగా వారి సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి అనువైనటువంటి నిపుణుల మార్గదర్శకత్వంలో వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులను చేయడానికి అద్భుతమైన వేదికను అందిస్తుందని చెప్పారు.

## ఆదివాసుల భూములు జోలికొస్తే ఖబడ్దార్

### పాడేరు ఐటిడిఏ ఎదుట ధర్నా : ఆదివాసి గిరిజన సంఘం



పాడేరు, జూలై21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో విజయనగరం పీవిజీ మహరాజులకు ఆదివాసిరైతులు భూములు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలి. ఆదివాసి రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాడేరులో ర్యాలీ నిర్వహించి అనంతరం ఐటిడిఏ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అనంతగిరి జెడ్పిటిసి డి.గంగరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో ఎగువసోభ, అనంతగిరి, టోకూరు, కొండిబ పంచాయితీల పరిధిలో ఎగువశోభ పంచాయితీ కొత్తవలస ఎక్కాగుడ రెవెన్యూ గ్రామాల్లో 25 ఎకరాల 3 సెంట్లు అనంతగిరి పంచాయతీ అనంతగిరి రెవెన్యూ గ్రామంలో 33 ఎకరాల 94 సెంట్లు ముండి జాముగుడ రెవెన్యూ గ్రామంలో 15 ఎకరాల 48 సెంట్లు కొండిభ పంచాయతీ ముచ్చంవలస రెవెన్యూ గ్రామంలో 52 ఎకరాల 91 సెంట్లు డముకు రెవెన్యూ గ్రామం లో10 ఎకరాల 48 సెంట్లు రాయవలస 1 ఎకరాల 93 సెంట్లు టోకూరు పంచాయతీ కంబవలస రెవెన్యూ గ్రామం లో 49 ఎకరాల 55 సెం ట్లు మొత్తం 189 ఎకరాల 15 సెంట్లు ఇది కాకుండా ప్రభుత్వం అదినంలో ఉన్న మరో 172 ఎకరాల 68 సెంట్లు మొత్తం కలిపి 361 ఎకరాల 83 సెంట్లు భూములు ఆదివాసులు ముత్తాతల కాలం నుండి సాగు చేస్తున్నారని విజయనగరం రాజులు ఈ భూములపై కన్నేసి కాజేయాలని దురుద్దేశంతో సుప్రీం కోర్టు ద్వారా అధికారులకు ప్రభావితం చేస్తూ ఆదివాసులకు భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. ఈ భూమిలో కొంత మందికి జిరాయితీ పట్టాలు మరి కొంత మందికి డి పట్టాలు కొండపోడు పట్టాలు ఇచ్చి ఉన్నారనిపై తెలిపిన విజయనగరం మహరాజులు 5వ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజన రైతులు సాగులో ఉన్న భూములు బలవంతంగా లాగుకోవ్వాలని ప్రయత్నం చేస్తుంటే ఆదివాసుల తరఫున అండగా నిలబడాల్సిన ప్రభుత్వ అధికారులు అనంతగిరి తాసిల్దార్ రాజులకు కొమ్ము కాస్తూ షేర్ మాట్లాడుకుండని ఆదివాసులకు సలహా ఇవ్వడం అత్యంత దుర్మార్గమని ఈ విషయమై పాడేరు ఐటిడిఏపి ఓ దృష్టికి తీసుకెళ్లగా ఒక అంగుళం భూమి కూడా రాజులకు చెందదని 1/70 చట్టం అమల్లో ఉండగా భూములకు రాజులకు చెందవని ఈ విషయమై డిప్యూటీ కలెక్టర్ ద్వారా పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అవసరమైతే కోర్టులో ప్రభుత్వం ద్వారా అపీలు వెళ్తామని ఆదివాసులు సాగు చేస్తున్న భూములు సర్వేలు చేసి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోశ్యా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సివేరి కొండలరావు ఉపాధ్యక్షులు పాలికిలకు సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు మాజీ సర్పంచ్ సార దున్ను ఎగువ శోభ సర్పంచ్ కుర్ర సింహాద్రి భూసాధన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సుబ్బారావు జి.రమేష్ కృష్ణ లక్ష్మణ్, భీమరాజు నారాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

మాడుగుల, జూలై 21, ప్రభాతవార్త



గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మాడుగుల మండల వీఆర్ఏలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, దళిత నాయకుడు మరోడు ఈశ్వరరావు శిబిరాన్ని సందర్శించి వీఆర్ఏలకు మద్దతు ప్రకటించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు కనీస వేతనం 21000 ఇవ్వాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతి కల్పించాలని, నామినులుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా లుగా గుర్తించాలని, తమను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉప తహశీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో సిజిఆర్ఎఫ్ అవగాహన సదస్సు



చోడవరం, జూలై 21, ప్రభాతవార్త

చోడవరం పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం, (సిజిఆర్ఎఫ్) తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ వి.సత్య నారాయణ, ఫైనాన్స్ నెంబరు, ఇండిపెండెంట్ నెంబరు, నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ రామకృష్ణ చోడవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉప్పులూరి కుమార్ గౌరీ ప్రసాద్ చోడవరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని విద్యార్థులకు విద్యుత్ వినియోగం సమస్యలు పరిష్కారం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యుత్ వినియోగదారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## చోడవరంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

చోడవరం, జూలై 21, ప్రభాతవార్త



చోడవరం విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం, (సిజిఆర్ ఎఫ్) తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ వి.సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ఫైనాన్స్ నెంబరు, ఇండిపెండెంట్ నెంబరు, నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, చోడవరం డిఈ ఉప్పులూరి కుమార్ గౌరీ ప్రసాద్ చోడవరం ఏఈ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని విద్యుత్ వినియోగదారుల నుండి సమస్యలు స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ చెప్పారు. ఇందుకు సంబంధిత అధికారులు వెంటనే చెల్లి చేపట్టాలని ఆదేశించారు.



## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

చోడవరం, జూలై 21, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో అధిక శ్రావణమాస శుద్ద చవితి పురస్కరించుకొని శుక్రవారం సామూహిక శ్రీ లక్ష్మిగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చలపతి అర్చక బృందం దేవదాయ శాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ హోమాన్ని నిర్వహించారు అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాల స్వీకరించి హోమాన్ని తిలకించారు అంతకముందు స్వయంభూ స్వామి వారికి ప్రత్యేక పూజలు వివిధ అభిషేకాలు నిర్వహించారు.

## మణిపూర్ సంఘటనపై నేరస్తులకు ఉరిశిక్ష విధించాలి

మాడుగుల, జూలై 21, ప్రభాతవార్త



సుమారు రెండు నెలలు క్రితం మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలు పై జరిగిన దాడీని దేశం మొత్తం తలదించుకోనే విదంగా ఉందని మహజన సోషలిస్టు పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం మాడుగుల మండలం ఒమ్మలి గ్రామంలో అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎలుసూరి గాటీలు మాట్లాడుతూ దోషులను వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష విధించాలని కోరారు. ఈ సంఘటన పై సుప్రీం కోర్టు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలాకు హెచ్చరిక చేసిన విధానం చూస్తే న్యాయము బ్రతికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ అనకాపల్లి నియోజకవర్గం కన్వీనర్ కోల్లి చిన సుబ్బారావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనకాపల్లి జిల్లా యువసేన అధ్యక్షులు ఎలకా మల్లిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ స్వర్ణలతకు బెయిల్ మంజూరు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నోట్ల మార్పిడి దందా కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ఆర్ఐ స్వర్ణలత,మరో ముగ్గురికి బెయిల్ మంజూరు అయ్యింది. విశాఖ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్ట్ సిఐ స్వర్ణలతతో పాటుగా మరో ముగ్గురికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరు జామీనుతో పాటుగా పూచికత్తు సమర్పించాలని ఆదేశించింది. మాజీ నేవల్ ఉద్యోగి కొల్లి శ్రీనుకి ఆరిలోవ ప్రాంతానికి చెందిన వి.సూరిబాబు(37) రూ.2 వేల నోట్ల మార్పిడి చేసేందుకు ఒక డీల్ ఇచ్చాడు.రూ.500 ల నోట్లు ఇస్తే 10 శాతం లాభంతో రూ.2000 నోట్లు ఏర్పాటు చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో ఈ డీల్ వ్యవహారాన్ని మాజీ నేవల్ ఉద్యోగి కొల్లి శ్రీను అతని స్నేహితుడు మరో మాజీ నేవల్ ఉద్యోగి శ్రీధర్‌కు తెలియజేసాడు. వీరిద్దరూ కలిసి అత్యాశకు పోయి నోట్ల మార్పిడి చేసుకొని కమిషన్ పొందాలని నిర్ణయించుకొన్నారు. ఈ నెల 6న ఇద్దరి మాజీ నేవల్ ఉద్యోగులు తమ కారులో రూ.12 లక్షల నగదుతో సీతమ్మధారలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రి వెనుకకు వెళ్లారు. అప్పుడు సూరిబాబు అక్కడకు వచ్చి డబ్బులు చూపించమని వారిని అడిగాడు. ఆ సమయంలో మహిళా సీఐ స్వర్ణలత, ఏఆర్ కానిస్టేబుల్ హేమసుందర్, హోమ్ గార్డ్ వి.శ్రీనివాసరావులు పోలీసు జీపులో అక్కడికి వచ్చారు. మాజీ నేవల్ ఉద్యోగి కొల్లి శ్రీనుతో పాటుగా అతని స్నేహితుణ్ని సీతమ్మధార కొండ ప్రాంతం వైపు తీసుకెళ్లారు. తాము కమిషన్ ప్రాతిపదికన నోట్లు మారుస్తున్నట్లు ఇద్దరు వ్యక్తులు సిఐ స్వర్ణలతకు చెప్పారు. వారి దగ్గర నుండి రూ.12 లక్షలను సీఐ స్వర్ణలత తీసుకుని బెదిరించారు. ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని వారిని బెదిరించారు. అనంతరం బాధితులు తమ దగ్గర ఉన్న ఆధారాలతో విశాఖ సీపీ త్రివిక్రమ్ వర్మకు ఫిర్యాదు చేశారు. దీంతో సీపీ ఆదేశాలతో ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేసి మహిళా సీఐపై ద్వారకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 61/2023లో నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అలాగే బాధితులను చంపేస్తామని బెదిరించి డబ్బు గుంజుకున్నట్టు ఎక్స్‌టార్షన్ సెక్షన్ 386 ఐపీసీతో పాటుగా 341, 506 రెడ్ విత్ 34 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి నిందితులను నుండి రూ. 12లక్షల 10 వేలు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం సిఐ స్వర్ణలతతో పాటు కారు డ్రైవర్, ఏఆర్ కానిస్టేబుల్ మెహర్, హోంగార్డు శ్రీనుతో పాటు బ్రోకర్ సూరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. విశ్రాంత నేవీ అధికారులు తీసుకొచ్చింది రూ.90 లక్షలు కాదు. రూ.12 లక్షలు అని పేర్కొన్నారు. అసలు ఆ రూ.90 లక్షలు సంగతేంటనే ప్రశ్న మొదలైంది. రిమాండ్ రిపోర్టులో కూడా ఎక్కడా ఆ రూ.90 లక్షల ప్రస్తావన రాకపోవడం చర్చనీయాంశమైంది.

## మణిపూర్ ఇద్దరు కుకీ మహిళలకు నగ్న ప్రదర్శన చేయించిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి

పాడేరు,జూలై 21,ప్రభాతవార్త

సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్‌లో ఇద్దరు కుకీ మహిళలకు అత్యంత అవమానంగా దుర్మార్గంగా నగ్న ప్రదర్శన చేయించిన ఉన్మాద అల్లరి మూకలకు కఠిన చర్య తీసుకోవాలని ఆది వాసీ గిరిజన సంఘం ఆదివాసి మహిళా సంఘం సిఐటియు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ ఎదుట శుక్రవారం నిరసన తెలియజేశారు. ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హైమావతి మాట్లాడుతూ గత రెండు మాసాలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసకాండ అల్లర్లతో అట్టడుకుతుందని కుకీ తెగకు చెందిన ఇద్దరు మహిళలను నడి రోడ్డుపై నగ్నంగా నడిపించడం సామూహిక అత్యాచారానికి పాల్పడడం అత్యంత హేమమైన చర్యని ఈ విషయమై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం చర్య తీసుకోకుండా ఉన్మాద అల్లరి మూకలకు అప్పగించడం అన్యాయమని డబల్ ఇంజన్ సర్కార్ బిజెపి మహిళలపై అత్యాచారాలు అరాచకాలు జరుగుతున్న రెండు నెలల నుండి కనీసం స్పందించకపోవడం అత్యంత దారుణమని ఈ సంఘటన 2023 మే 4 జరిగినప్పటికీ అరాచకముకలకు కాపాడుందుకే బిజెపి ప్రభుత్వం ఈ విషయం బయటకు రానీయకుండా దాచి పెట్టిందని సోషల్ మీడియాలో దుర్మార్గమైన వీడియో ప్రచారంతో దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు రగిలిన నేపథ్యంలో బిజెపి బీరేన్ సింగ్, నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్య తీసుకుంటామని ప్రకటించడం పచ్చి దుర్మార్గమని మణిపూర్ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు మహిళా సంఘం నాయకులు ఈశ్వరి సుబ్బలక్ష్మి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే మసియా శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సివిల్ పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ తమ కార్యాలయంలో నగర సివిల్ పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నగర ఎల్ అండ్ ఓ, ట్రాఫిక్, క్రైమ్ సిబ్బంది శాఖా పరముగా తమ సమస్యలను నేరుగా సి.పికి వినతులుగా ఇచ్చేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సమస్యలు ఉన్న సిబ్బంది నిర్దేశించిన సమయంలో నగర కమిషనర్ కార్యాలయంనకు వచ్చి సి.పికి తమ వినతులు తెలియజేయవచ్చు. శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆరుగురు సిబ్బంది తమ వినతులను సి.పికి తెలియపరిచారు. క్వార్టర్స్ రద్దు చేసి హెచ్.ఆర్.ఏ మంజూరు చేయాలనీ, ఆరోగ్య సమస్యలు దృష్ట్యా లా అండ్ ఆర్డర్ నందు కొన్ని దినాలు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని, ఆసుపత్రి ఖర్చుల బిల్లుల రీయింబర్స్‌మెంట్ నందు జాప్యం జరుగుతుందని వంటి వినతులు అందజేశారు, సి.పి వినతులను పరిశీలించి అవసరమైన వాటికి వెంటనే పరిష్కారించవలసినదిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు.

## రౌడీ షీటర్ సావుల శంకరరావుకు ఆరేళ్ళ జైలు

### -నేరస్తుడికి కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రశంసించిన సీపీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గాజువాకకు చెందిన రౌడీ షీటర్ సావుల శంకరరావుకి ఆరు సంవత్సరాలు జైలు శిక్షతో పాటుగా రూ.1500ల జరిమానా విధిస్తూ గాజువాక పదమూడవ అదనపు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్. పి.గోవర్ధన్ శుక్రవారం తీర్పునిచ్చారు. గత ఏడాది సెప్టెంబర్ 21న సుమారు 12.30గం.ల సమయంలో మెడికల్ ఆఫీసర్‌గా వై.ఎస్.ఆర్ అర్బన్ క్లినిక్‌లో పనిచేస్తున్న అతనిపై, అతని సిబ్బందిపై సావుల శంకరరావు అనే గాజువాకకు చెందిన రౌడీ షీటర్ మద్యం సేవించి ఉండి కూడ వాక్సిన్ వేయమని గొడవ చేసి అక్కడ ఉన్న వారిని తిట్టి, కొట్టి, అక్కడ ఉన్న వస్తువులను విరగగొట్టి చంపేస్తానని కత్తితో బెదిరించదు. ఈ విషయంపై గాజువాక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ బి.బి.ఎస్.గణేష్ కేసును దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేసారు. నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ ఈ కేసు నందు కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పావని, సీఎంఎస్ కానిస్టేబుల్‌ను, కోర్టు కానిస్టేబుల్‌ను, కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినం దుకు గాను అభినంధించారు. డి.జి.పి ఆదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ, కేసుల విషయంలో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

## అమేజాన్ ప్రైమ్ డే 2023

## భారతదేశంలో అతి పెద్ద ప్రైమ్ డే

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

అమేజాన్ ఇండియా ప్రకటించిన ప్రైమ్ డే 7వ ఏడిషన్ అతి పెద్ద ప్రైమ్ డే ఘటన జూలై 15, 16 లలో గొప్ప డీల్స్ కొత్త విడుదలలు బ్లాక్ బస్టర్ వినోదం ద్వారా ఆనందాన్ని కనుగొనడానికి ప్రైమ్ సభ్యులకు వీలు కల్పించింది. రూ.300కోట్ల అతిపెద్ద ఆదాలు చేయడానికి వేలాది సెల్లర్స్ బ్రాండ్స్ బ్యాంక్ భాగస్వాములు ఈ ప్రైమ్ డే కి ఒక చోట చేరారు. అత్యధిక సంఖ్యలో అదే రోజు డెలివరీస్ తో ఈ ప్రైమ్ డేకి అత్యంత ఆనందించారు. ఈ ప్రైమ్ డే ఘటన ప్రైమ్ సభ్యత్వంలో శక్తివంతమైన పెరుగుదల చూపించింది గత ఏడాది ప్రేమ్ డే కంటే ఈ ఏడాది 14శాతం ఎక్కువ సభ్యులు షాపింగ్ చేశారు. ఈ షాపింగ్ ఘటన సాధించిన విజయం పై వా ్యఖ్యానిస్తూ అక్షయ్ సాహి డైరెక్టర్ ఎక్స్‌పీరియెన్స్ అమేజాన్ ఇండియా ఇలా అన్నారు. ఇండియా వ్యాప్తంగా 2,3 పట్టణాలు నగరాల్లో మెట్రోస్ లోని ప్రైమ్ సభ్యులు నుంచి బ్రాండ్స్ సెల్లర్స్ గొప్ప ప్రతిస్పందన అందుకున్నారు.

## అమెజాన్ ఇన్ 22నుంచి 26వరకు తన రెండవ ఎడిషన్ ది బ్యూటీ సెల్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

అత్యద్భుతమైన అందాల షాపింగ్ మహోత్సవం తిరిగి వచ్చింది. కొనుగోళ్లు చేసేందుకు మీ క్యాలెండర్‌పై తేదీని గుర్తు పెట్టుకుని సిద్ధంగా ఉండండి. ఈనెల బ్యూటీ ఈవెంట్ రెండవ ఎడిషన్ 22నుంచి26వరకు నిర్వహిస్తుంది. బయోటిక్‌తో కలిసి మేబెల్లైన్ సేల్ కు మద్దతు ఇస్తున్నాయి. ఉత్తమమైన మేకప్ చర్య సంరక్షణ లగ్జరీ బ్యూ ్యటీ బ్రాండ్‌లను మీ ఇంటి వద్దకు తీసుకువస్తుండగా వీటిలో కాంబోస్ కిట్‌లపై 50శాతం వరకు తగ్గింపు, కొత్త గ్లోబల్ బ్యూటీ స్టోర్ మీ ముందుకు తీసుకువస్తున్నాము అని వినియోగదారల ప్రపంచంలోని ప్రతి మూల నుంచి విస్తృతమైన ప్రామాణికమైన ఉత్పత్తులను అన్వేషించేందుకు చూస్తున్నాము. బ్యూట ఈపర్సనల్ కేర్ లగ్జరీ బ్యూటీ డైరెక్టర్ జెబా ఖాన్ మాట్లాడుతూ ది బ్యూటీ సేల్ రెండవ ఎడిషన్ ను అవిష్కరించడం మాకు చాలా ఆనందంగా వుందన్నారు. ఒన్‌స్టాప్ షాప్ జీవితాలలో అందం స్వీయ సంరక్షణ ఆనందానిన అనుభవించేందుకు అవకాశం కల్పిస్తోంది. సున్నితమైన చర్య సంరక్షణ సంపదలు సంపన్నమైన మేకప్ అవసరాల నుంచి విలాసవంతమైన సువాసనల వరకు విభిన్న ప్రాధాన్యతలను వినియోగదారుల అసరాధరణమైన ఎంపికను మేము అందిస్తున్నాము.

## పిఎల్‌పురంలో రైస్‌మిల్లును పరిశీలించిన జెసి జాహ్నవి

పాయకరావుపేట, జూలై 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పిఎల్‌పురంగ్రామం వద్ద ఉన్న రైస్‌మిల్లును జెసి జాహ్నవి శుకృవారం పరిశీలించారు. రైస్‌మిల్లుకు సంభందించిన రికార్డులు, అలాగే విద్యుత్‌బిల్లులను పరిశీలించారు. ఇందుకు సంభందించిన వివరాలపై ఆరాతీసారు. ఆమె వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో ఆర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్ఆర్థ్రైటిస్ అంటారు. సోరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సోరియాటిక్ ఆర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ ఆర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ ఆర్థ్రైటిస్(కీళ్ళ వాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువుగా పట్టిపీడించే ఈ కీళ్ళ వాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.

## సుదర్శన్ పట్నాయక్‌కు ఘన సన్మానం



పీఎం పాలెం, జూలై 21, ప్రభాతవార్త

తుమ్మపాలా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా చేసి బదిలీ అయిన సుదర్శన్ పట్నాయక్‌ను ప్రజలు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో క్రమశిక్షణ పెంపొందించారని వైస్సార్సీపీ జిల్లా సేవాదళ్ కన్వీనర్ ఎరుబండి సత్యనారాయణ కొనియాడారు. ఏపీజీఫ్ జిల్లా అధ్యక్షులు జెఎం నాయుడు మాట్లాడుతూ అనునిత్యం సేవ కార్యక్రమాలలో మాస్టారు చేస్తారని పేర్కొన్నారు. స్కూల్ క్యాంప్లెక్స్ చైర్మన్ శంకరరావు మాట్లాడుతూ తక్కువ సమయంలో పాఠశాల అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ జగదీశ్ పాఠశాల చైర్మన్ సంధ్య వైస్ చైర్మన్ రవీంద్ర డా.నరేంద్ర కుమార్ హెమ్ శాస్త్రి జోగాంబ కామేశ్వరి ప్రసంగించారు.

## జిల్లాలో ఫ్లోరిసిస్ నివారణ, నియంత్రణ కమిటీ ఏర్పాటు

### జాతీయ ఫ్లోరిసిస్ నివారణ, నియంత్రణ కార్యక్రమం



పీఎం పాలెం, జూలై 21, ప్రభాతవార్త

కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఆదేశాలు మేరకు జాతీయ ఫ్లోరిసిస్ నివారణ, నియంత్రణ కార్యక్రమం విశాఖ జిల్లాలో జిల్లా సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లోరిసిస్ ఆనవాలు గుర్తించడం జరిగిందని తాగునీరు, పారిశుధ్య శాఖ విడుదల చేసిన సమాచారం ద్వారా తెలుస్తోందని పిల్లల దంతాల్లో ఫ్లోరోసిస్ ఆనవాలు కనిపించినట్లు సమాచారమని మిగతా రాష్ట్రాల పిల్లలతో పోలిస్తే ఏపీలో ఫ్లోరిసిస్‌తో బాధపడుతున్న పిల్లల సంఖ్య తక్కువే అయినప్పటికీ దేశంలోని తాగునీటిలో ఇంకా ఫ్లోరోసిస్ ఉందన్న చేదు విషయం మరవకూడదని జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఛైర్మన్‌గా, అసంక్రమిత వ్యాధులు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ వారు సెక్రెటరీగా, రూరల్ వాటర్ సప్లయ్ సూపరింటెండెంట్ ఇంజనీర్, విద్య శాఖ అధికారి, డెంటల్ డాక్టర్, ఆర్థోపెడిక్ డాక్టర్, ఫ్లోరిసిస్ కన్సల్టెంట్ వారు మెంబర్స్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారు మాట్లాడుతూ జిల్లాలో ఫ్లోరిసిస్ నివారణ, నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ వాటర్ సప్లయ్ వారు మాట్లాడుతూ జిల్లాలో అన్నీ చోట్ల త్రాగు నీటిని ల్యాబ్‌లో పరీక్షించు చున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జగదీశ్వరరావు, డా.సమత, మెడికల్ ఆఫీసర్స్ సూపర్‌వైజర్ స్టాఫ్, ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ వారు పాల్గొని యున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, స్టాఫ్ పాల్గొన్నారు.

## సీతంలో ప్రాంగణ నియామకాలు



మాధవధార, జూలై 21, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఈరోజు జయభేరి మారుతి సుజుకి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ నియామకాల ఎంపికలో డిప్లొమా ఇన్ ఆటో మొబైల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, బి.బి.ఎ, ఎంబిఎ విద్యార్థులు పాల్గొన్నారు. జయభేరి సంస్థ ఎంపికచేసి చేసిన విద్యార్థులకు టెక్నీషియన్ గాను, రిలేషన్షిప్ మేనేజర్ విభాగాలలో శిక్షణ ఇచ్చి వారిని పలు శాఖలలో నియిమించు కుంటారు. ఈ నియామకాలను నిర్వహించడానికి జయభేరి విశాఖపట్నం మానవవనరుల శాఖ క్లస్టర్ ఇన్‌చార్జ్ మజ్జి రాంనాయుడు, విజయనగరం మానవవనరుల శాఖ క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి సాయి కిషోర్, ట్రైనీ హెచ్.అర్ దినేష్ పంచగట్ల పాల్గొన్నారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు జయభేరి సంస్థ వారు మంచి అవకాశం కల్పించారాని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి బాట వేసుకోవాలి అని సూచించారు. అలాగే జయభేరి సంస్థ నుంచి వచ్చిన వారికి ధన్యవాదములు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు డి.వి.రామమూర్తి మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం కావున శ్రద్దగా పని నేర్చుకొని అనుభవం సంపాదించి జీవితంలో వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, ప్లేసెమెంట్ ఆఫీసర్ బి.కె.రావు, డి.అవినాష్ పర్యవేక్షించారు.

## లైన్ కొత్తూరులో జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త

యలమంచిలి మండలం లైన్ కొత్తూరుగ్రామం సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిని పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాలు సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, వైస్ ఎంపీపీ శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణిరాము యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, లైన్ కొత్తూరు సర్పంచ్ రజిని ఎంపీడీవో అప్పలనాయుడు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోలు ఓటర్ పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించిన తహాశీల్దార్ రాణి అమ్మాజీ



యలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను అనుగుణంగా శుక్రవారం నుండి బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి వాటర్ నమోదు కార్యక్రమం ఎంతమంది ఓటర్లు ఉన్నారు. ఆ ఇంటిలోని ఎంతమంది ఉన్నారు. అన్నది క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఇందులో భాగంగా యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో బిఎల్‌వోలు ఓటర్ లిస్ట్ పనితీరును ఏ విధంగా చేస్తున్నారన్నది తహశీల్దార్ రాణి అమ్మాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ఇంటిలో ఉన్న నమోదైన వాటర్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించారు. బిఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్లి డోర్ టు డోర్ ఓటర్ నమోదును పరిశీలించాలని బిఎల్వోలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వలు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక గ్రామంలో పర్యటించిన డిప్యూటీ సీఈఓ



యలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో శుక్రవారం డిప్యూటీ సీఈఓ డి.సత్యనారాయణ పర్యటించారు. ఒకటి రెండు సచివాలయాలు పూర్తిగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమతులు పొందిన పనులను ఏ మేరకు పూర్తి చేశారు అడిగి తెలుసు కున్నారు. జడ్పీ హైస్కూల్ ఏటికొప్పాక బొమ్మల షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణిరాము ఆశాఖ్యాతో కూడిన బిల్లులు మంజూరు చేయవలసిందిగా సీఈఓ ను కోరారు. బండిమాంబ ఆలయం వద్ద కమ్యూనిటీ హాలును సందర్శించారు. జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి గ్రామంలో ఇంటింటికి కుళాయిల గురించి సీఈఓ చర్చించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ మండల ఎంపీవో ప్రసాద్ జీఈ సోమశేఖర్ వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలరాజు ఇంజనీర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజన ప్రాంతం అభివృద్ధి

### ఎంపిపి అనూషాదేవి, జడ్పిటిసి బాలయ్య



చింతపల్లి,జూలై 21, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలతోనే మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, వాటిని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎంపిపి కోరాబు అనూషదేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్యలు అన్నారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఆశాజ్యోతి పర్యవేక్షణలో చింతపల్లి-2 సచివాలయం చిన్నగెద్ద గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగిలిన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుని పథకాలు పొందాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో సుమారు 493 దరఖాస్తులు ఆన్‌లైన్ లో అప్లోడ్ చేయడమైనది, 319 ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాలను పొందిన వారెవరైనా ఉంటే నేరుగా సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని, తద్వారా ఆ పథకాలను అర్హులందరూ పొందాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్, వీఆర్వోలు చల్లంగి చిన్ను, చిరంజీవి, చింతపల్లి-3 సచివాలయం కార్యదర్శి కోరాబు శివకుమార్, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలీ, మండల వైకాపా నాయకులు పాంగి గణబాబు, సచివాలయం హెల్త్ సెక్రెటరీ దిబ్బ వెంకట రమణమ్మ, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ నాగమణి, వెలుగు సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపేట గ్రామంలో మంచినీటి బావి పనులు



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

దారెల పంచాయితీలో పెద్దపేట గ్రామంలో మండల పరిషత్ నిధులతో లక్ష 30 వేల వెచ్చించి పెద్దపేట గ్రామంలో వాటర్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని స్థానిక ఎంపీటీసీ నిధులతో మంచినీటి బావి పనులు చేయిస్తున్న స్థానిక ఎంపిటిసి పాంగి మల్లికార్జున్ గత 20సం.ల కిందట తవ్విన మంచినీటి బావి పూర్తిగా పాడైపోయి మట్టి మొత్తం కూరుకుపోయింది. ఆ విషయం ఎంపిటిసి దృష్టికి తీసుకురాగా మండల పరిషత్ నిధులు కొంత తీసుకొని బావి మరమ్మత్తు పనులు చేసి మరల అందుబాటులో తీసుకురావడం జరిగింది. బావి పనులు చేయించినందుకు గ్రామస్తులు ఆశ వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు గౌరీ కామేష్ పుర్రే చిరంజీవి పాల్గొన్నారు.

## భవిష్యత్తులో గెలుపు టీడీపీదే

### మండల కమిటీ సమావేశంలో తీర్మానం -టీడీపీ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం: మండల టీడీపీ నాయకులు



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుల బాలరాం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టాలని 2024లో తెలుగుదేశం పార్టీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసి తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురా వేయాలని రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ అరాచకాపాలనా వైసీపీ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలోకి తీసుకువెళ్లాలని గ్రామలో టీడీపీ బలోపేతానికి మండల నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలనీ రాబోయే ఎన్నికలో గెలుపే లక్ష్యాంగా పని చేయాలనీ మండల కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. అనంతరం దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి నాలుగున్నర సం.లు గడిచిన కనీసం గ్రామాలలో అభివృద్ధి శూన్యమని గత తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన ప్రాంతంలో పుష్కాలంగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని పాదయాత్ర ఇచ్చిన హామీలు కనీసం నెరవేరాచలేని దుర్మార్గ పాలన వైసీపీ ప్రభుత్వం చేస్తుందని గత తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన ప్రాంతంలో జీవో నెం.3 అమలులో తెచ్చిన జీవో నెం.3ని నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు మిగిలిపోతున్నారని గుండె కాయలంటీ జీవో నెం.3 కోసం కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు గెలిపించిన గిరిజన ప్రాంతంలో గెలిచినా ఎమ్మెల్యేలకు చీమ కుట్టినట్టు కూడా లేదని రాబోయే ఎన్నికలో వైసీపీ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, సెక్రటరీ కొంతేరి జగత్రయ్, ఉపాధ్యక్షులు సమర్ల బాబాజీ, రాష్ట్ర సీనియర్ నాయకులు గడ్డంగి రమూర్తి, అడికటియ తిరుపతి, పార్లమెంట్ ఆర్గనైజేషల్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు, అసెంబ్లీ మహిళ ఉపాధ్యక్షురాలు కీల్లో సన్యసమ్మ, సర్పంచులు వండెడపు లక్ష్మణ్, కొడ శివశంకర్, పాంగి పాండురంగ స్వామి, వంతాల దనియా, వరితో పాటు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పాల్గొన్నారు.

## విఆర్‌ఏల దీక్షకు టీడీపీ సంపూర్ణ మద్దతు

### విఆర్‌ఏల డిమాండ్లను తక్షణమే పరిష్కరించండి లేదా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: టీడీపీ నాయకులు



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో విఆర్‌ఏల డిమాండ్‌లను పరిష్కరించాలని చేస్తున్న దీక్షకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ విఆర్‌ఏలకు పేస్కెల్ తక్షణమే అమలు చేయాలనీ అదే విధంగా డిఏతో కూడిన వేతనం ఇవ్వాలని ఆరు సంవత్సరాలుపై బడిన విఆర్‌ఏలకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఎగ్జామ్స్ లేకుండా గ్రేడ్-1 విఆర్‌ఏలకు ప్రమోషన్లు వర్తించేలా ఇవ్వాలి అదే విధంగా విఆర్‌ఏల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి లేని పక్షాన తెలుగుదేశం పార్టీ తరపున విఆర్‌ఏలకు అండగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు కిల్లో బలరాం, సెక్రటరీ కొంతేరి జగత్రయ్, ఉపాధ్యక్షులు సమర్ల బాబాజీ, రాష్ట్ర సీనియర్ నాయకులు గడ్డంగి రమూర్తి, అడికటియ తిరుపతి, పార్లమెంట్ ఆర్గనైజేషల్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు, అసెంబ్లీ మహిళ ఉపాధ్యక్షు రాలు కీల్లో సన్యసమ్మ, సర్పంచులు వండెడపు లక్ష్మణ్, కొడ శివశంకర్, పాంగి పాండురంగ స్వామి, వంతాల దనియా, కిశోర్, లైకోన్, సుకంజి, చిన్నిబాబు, కృష్ణ, ప్రభ, కామరాజు, చిన్న, భీమన్నా గాపాల్, చంద్ర శేఖర్, కామేష్, సుబ్రహ్మణ్యం, బి.గోపాల్, లొకినాథ్, యూ కామేష్ భగత్ రామ్, త్రినాధ్, గంగాధర్, అశోక్ కుమార్, చిరంజీవి, వరితో పాటు క్లస్టర్, మోహన్, రాందేవ్, బాబూజీ, సోమరా, రఘుపతి పాడల్, రాము, ఈశ్వర్ రావు, చేత్రపాలుడు, సిహెచ్ గోపాల్, ఆనంద్ సహాదేవ్, సూర్య, కోమోలైచోన్‌లు యూనిట్, బూత్ ఇంఛార్జిలు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువత పాల్గొన్నారు.

## మాకవరం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం మాకవరం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో గత ఏడు రోజులుగా సిబ్బంది వాలంటీర్స్ గ్రామ సచివాలయ కన్వీనర్స్, గృహసారధుల ఆధ్వర్యంలో ప్రతి గడపకు వెళ్లి క్యాంపెయిన్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అర్హత ఉన్న లబ్ధిదారులు ఏ ఒక్కరు కూడా మిగిలిపోకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా వారి నుండి వినతులను స్వీకరించడం జరిగింది. దాని అనుగుణంగా 11 రకాలైన సర్టిఫికెట్లను 800 పైచిలుకు మంది లబ్ధిదారులకు మండల అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదగా అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వంతల గంగదర్ మాకవరం సర్పంచ్ కిముడు వసంత, దోడిపుట్టు సర్పంచ్ వంతల సొయిత, ఎంపిటీసీ పంగి జగత్, మాకవరం ఉప సర్పంచ్ పరమేశ్, దోడిపుట్టు ఉప సర్పంచ్ నర్సమ్మ ఎంఆర్ఒ చిన్నన ఈఒపీఆర్డి, పంచాయతీ కార్యదర్శి మాకవరం విఆర్ఒ పంగి మల్లికార్జునరావు మండల వైకాపా అధ్యక్షులు, దారేల ఎంపిటీసీ అరబిరు జగబంధు, మండల సీనీయర్ నాయకులు వారణాసి మణి, బీసీ డైరెక్టర్ దొర నీలకంటం జోలపుట్టు సర్పంచ్ శివ, దోడిపుట్టు సూపర్ సర్పంచ్ సిరాగం నరసింగరావు, ఏనుగురాయి సర్పంచ్ తిరుపతి, సత్యనారాయణ, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఈసీ నవానిర్మాణ సమితి సభ్యులు మాకవరం, దోడిపుట్టు వార్డు సభ్యులు వాలంటీర్లు సచివాలయం ఉద్యోగులు ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఉద్యోగులు గృహసారధులు సచివాలయం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేగలపుట్టులో వైద్య శిబిరం కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

జర్రెల పంచాయితీ, దేగలపుట్ గ్రామంలో సుమారు 60మందికి 104 వైద్య అధికారిని శిరీష ఆధ్వర్యంలో వైద్య సేవలందించారు. ఈ వైద్య శిబిరానికి పంచాయితీ సర్పంచ్ బురగం భాగ్యవతి పర్యవేక్షించారు. దేగలపుట్టు గ్రామంలో వైద్య శిబిరం కార్యక్రమంలో గర్భిణులు, ఆరోగ్యం బాగోలేని వారు రావడం జరిగిందని వారికి సర్పంచ్ ఈ సందర్భంగా ఈ సీజన్ వర్షాకాలం ప్రతి ఒక్కరూ మీ ఆరోగ్యం జాగ్రత్తలు పాటించాలి. చల్లటి నీరు తాగడం వల్ల టైపేడు, మలేరియా, జలుబు, దగ్గు, జ్వరము, తలనొప్పి, ఒళ్ళునొప్పి, రకరకాలు జబ్బులు వస్తుంటాయి, కావున ప్రతి ఒక్కరూ నీరు వేడిచేసి చల్లార్చి నీరు తాగాలి, ప్రతి ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి వర్షాకాలంలో తీసుకొని జాగ్రత్తలు అవగాహన కల్పించాలని సర్పంచ్ సూచించారు. అనంతరం సర్పంచ్ గ్రామాలలో సందర్శించారు. మండిభ, బొడ్డగొంది, డెగలపుట్టు, గ్రామలలో అంగన్వాడి కేంద్రంలో సందర్శించి మెనూచార్ట్ ప్రకారం పోషక ఆహారం పిల్లలకు బాలికలు బాలింతలు గర్భిణులకు అందుతుందా లేదా స్టాకు ఇస్తున్నారా లేదా అనేది పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. డా.శిరీష, సూపర్‌వైజర్ కృష్ణవేణి ఎఎన్ఎం వసుధ, ఈశ్వరమ్మ, ఎంఎల్ అసిస్టెంట్ మోహన్‌రావు, ఎంఎల్‌హెచ్‌పి ఉషారాణి, ఆశ వర్కర్లు, ఆరోగ్యం బాగా లేని వారు 46మంది వచ్చారు.

## పలక పంపిణీ కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూలై 21, ప్రభాతవార్త

జర్రెల పంచాయితీ పరిధిలో గల గ్రామలలో మండిభ జిపి టిడబ్ల్యు స్కూల్, బొడ్డగొంది టిడబ్ల్యు స్కూల్‌లో జర్రెల సర్పంచ్ బోరగం భాగ్యవతి, 44 మంది స్కూల్ పిల్లలకు పలక పంపిణీ చేశారు. మండిభ, బోడ్డగొంది, మంచం రాయ్, చేరువీధి, కొత్తూరు గ్రామ పిల్లకు పలక పంపిణీ చేశారు. సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ మంచిగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలని విద్య, క్రమశిక్షణ, జ్ఞానం, బుద్ధితో పాటు అన్నిరంగంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని పిల్లలకు కోరడమైనది. నేను నాకు తోచినంత వరకు మీ గురించి విద్యా సంబంధించింది మెటీరియల్ కానీ నేను అందించుటకు కృషి చేస్తాను. మీరు మంచిగా చదివి విద్యావంతులుగా ఎదగాలని కోరడమైనది. స్కూల్ చైర్మన్ చంటి, వార్డు మెంబరు నీలకంఠం, స్కూల్ టీచర్, విద్యా వాలటీర్ దేవి, సచివాలయం కన్వీనర్ రాంప్రసాద్, సురేష్, మహిళా పోలీసు గిరిజా, వాలంటరీ బృందము, శంకర్, అశోక్, పెద్దలు గ్రామస్తుల పాల్గొన్నారు.

## జెట్టీ, ఫిష్‌ల్యాండింగ్ సెంటర్స్‌కై స్థల పరిశీలన చేసిన జెసి జాహ్నవి



నక్కపల్లి, జూలై 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం నెలకొల్పే జెట్టీ, ఫిష్‌ల్యాండింగ్ సెంటర్స్ స్థల పరిశీలన విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక సర్వే నెంబరు 26లో ఉన్న ఐదు ఎకరాల భూమిలో జెట్టీ నిర్మాణానికి సంబంధించి, రాజయ్యపేట శివారు బోయపాడు చందనాడల రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 170లో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నెలకొల్పేందుకు 3.50 ఎకరాల భూమికి సంబంధించి ప్రతిపాదనలు తహాశీల్దార్ నుంచి ఆర్డీవోకు పంపించగా ఆ భూములను పరిశీలించగా దీనికి సంబంధించిన వివరాలను తహాశీల్దార్ అంబేద్కర్, డిటి నీరజ, సర్వేయర్ మూర్తిలు వివరించారు. ఈ మేరకు రాజయ్యపేటకు చెందిన మత్స్యకారులు పెద్ద గ్రామమైన రాజయ్యపేట వద్ద జెట్టీ నిర్మాణం చేపడితే మంచిదని, స్థలంకూడా ఇస్తామని జెసి దృష్టికి తీసుకువెళ్లారు. పెదతీనార్ల, దొండవాక, రాజయ్యపేట గ్రామాల మత్స్యకారులు, నాయకులు జెసి జాహ్నవిని కలసి పలు విషయాలు దృష్టికి తీసుకువెళ్లారు. జేసితో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞానేశ్వరి విఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## జాబ్ మేళాకు అరకు డిగ్రీ కళాశాలల విద్యార్థులు



అరకులోయ జూలై 21 ప్రభాతవార్త

విశాఖపట్నంలో మెగా జాబ్ మేళా కమిషనర్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అరకులోయకు చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల నుండి సుమారు 59 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు అరకు కళాశాలల నుండి 59 మంది విద్యార్థులు పాల్గొనడం శుభపరిణామం అని కమిషనర్ డా.పోలా భాస్కర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, కెమిస్ట్రీ అధ్యాపకురాలు అనిత, అధ్యాపకులు కామేష్, పిడి అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 23న కొత్తవలసలో ఉచిత వైద్య శిబిరం

### సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంఘం వినతి

అరకులోయ, జూలై 21, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని బొండాం పంచాయితీ పరిధిలోకి వచ్చే కొత్త వలస గ్రామంలో ఈ నెల 23న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న, గిరిజన మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ కొత్తవలస గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం సేవలను గిరిజనులందరూ వినియోగించుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో అవసరమైన వాటికి పరీక్షలు నిర్వహించి దానికి తగ్గట్టుగా మందులను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కావున గిరిజనులు అందరు కొత్త వలస గ్రామంకు వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## 10వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్



భీమునిపట్నం, జూలై 21, ప్రభాతవార్త

భీమునిపట్నం పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధి, జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ అడ్వైజర్ జర్జాపు సురేష్ కుమార్ (హైదరాబాద్) పి.ఎన్.ఎం. హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, జి.వి.ఎం.సి. హైస్కూల్ యందు 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, హెల్త్ టిప్స్ స్కిల్ డెవలప్‌మెంట్ అన్ని అంశములపై పలు సూచనలు, సల హాలు తెలియజేయడమైనది. ఇవి ప్రస్తుత విద్యార్థులకు ఎంతో అవసరమని గత సంవత్సరం వల్లే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలయందు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు ఈ క్యారియర్ గైడెన్స్ ప్రోగ్రామ్ చెబుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా హెడ్ మాస్టర్స్ సింహాచలం, తిరుమల శ్రీదేవి, రమణ, ఉపాధ్యాయులు రామకృష్ణ, అల్లాడ శ్రీనివాస రావు, వి.నాగభూషణం, పి.శ్రీనివాసరావు, భారతి, లక్ష్మి, పూర్వ విద్యార్థుల బృందం కార్యనిర్వాకుడు సంకురుభుక్త జోగారావు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం- పేదల సమస్యలు పరిష్కారంకి గొప్ప వేదిక : అవంతి



భీమునిపట్నం, జూలై 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆనందపురం మండలం, భీమిలి మండలం మామిడిలోవ - గండిగుండం - తాటితూరు - దాకమర్రి పంచాయితీలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జగనన్న ఆలోచన ఎప్పుడూ ప్రజలకు మేలు చేయాలనేదే అని, ఈ నాలుగు ఏళ్ళలో సంక్షేమం కోసం రాష్ట్రం మొత్తం మీద 2లక్షల కోట్లు ప్రజలకు నేరుగా వాలంటీర్లు వ్యవస్థ అందించారని, జగనన్న పాలనలో మునుపెన్నడూ లేని విధంగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పేదరిక నిర్మూలనలో దేశంలోనే 5వ స్థానంలో నిలిచిందని, పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని తెలిపారు. నేడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంకా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని తక్షణ పరిష్కారం చేస్తుండటం ప్రజలు పట్ల ముఖ్యమంత్రి జగనన్నకి ఉన్న అమితమైన ప్రేమ జగనన్న సురక్ష కార్యక్రమం లా కాకుండా ఓ ఉద్యమంలా వాడవాడలా సాగుతుండటంతో ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని దీనిని మరింత బాధ్యతతో తీసుకుని అధికారులు నాయకులు సచివాలయం సిబ్బంది పని చేసి వైసిపి ప్రభుత్వంకి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా జగనన్న సురక్ష లో సమస్యలు పరిష్కరించిన లబ్ధిదారులకు ధృవపత్రాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ప్రభుత్వ అధికారులు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.


## 24న చిట్టివలస జ్యూట్ మిల్ సమస్యలపై స్పందనలో ఫిర్యాదుకు పిలుపు



భీమునిపట్నం, జూలై 21, ప్రభాతవార్త

విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో 24న చిట్టివలస జ్యూట్ మిల్ మారుపేరు కార్మికుల సమస్యపై స్పందనలో పెట్టుట కొరకు చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం, ఎ.ఐ.టి.యు.సి.టి. ఎన్.టి.యు.సి. సంఘాలు పిలుపునిచ్చాయి. చిట్టివలస జ్యూట్ మిల్‌లో మారుపేరులతో పనిచేసిన కార్మికులు ఎవరైనా ఉంటే 24న ఉదయం 9గం.కు తగరపువలస పెట్రోల్ బంక్ వద్దకు వారి వద్ద వున్న ఆధార్ జెరాక్స్, జ్యూట్ మిల్ వివరాలు (జీతం టికెట్టు, రేషన్ కార్డు) తీసుకొని రావలసిందిగా కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం జె.వి.కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, టి.కూర్మారావు, బోరా రామారావు, ఎ.ఐ.టి. యు.సి.కొండపు ఈశ్వరరావు, అల్లు బాబురావు, కె.రాంబాబు, టి.ఎన్.టి.యు.సి. మద్దిల వెంకట గురుమూర్తి, నరవ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం



ఎస్.రాయవరం, జూలై 21, ప్రభాతవార్త

తన అసమర్థ, నిరుంకుశ పాలనతో గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షులు యేజర్ల వినోద్ రాజు అన్నారు. శుక్రవారం పెదగుమ్ములూరులో గల తన స్వగృహంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 12900 మంది సర్పంచులు, 12000 ఎంపిటిసిలు, 690 మండల పరిషత్ అధ్యక్షులు, గల ఈ రాష్ట్రంలో 2019 నుండి గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్ళించి గ్రామాభివృద్ధికి తీరని అన్యాయం చేస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఈ నాలుగేళ్ళ కాలంలో సుమారు రూ.15 వేల కోట్లను, అలాగే 15వ ఆర్థిక సంఘం సూచనలతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.980 కోట్లను స్వాహా చేసిన ఈ ప్రభుత్వానికి సిగ్గు శరం ఉంటే దారి మళ్ళించిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వానికి గ్రామ పంచాయతీలు, గ్రామ సర్పంచులు అంటే ఉత్సవ విగ్రహాలుగా భావిస్తున్నారని, ఆర్టికల్ 73,74రాజ్యాంగం ప్రకారం సర్పంచులు తమ అధికారాలను నిలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఆఖరికి గ్రామ పంచాయతీలకు ఉండే జనరల్ ఫండ్‌ను కూడా మింగేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వరస చూస్తుంటే మరికొద్ది రోజులకు పంచాయతీ అనే పదమే వినడానికి లేకుండా చేసేటట్టుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పరిస్థితులపై పోరాడాల్సిన అవసరం ఉన్నదని, పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర పంచాయతీ సంఘం ఆధ్వర్యంలో 24న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద సమస్యల పరిష్కారానికై 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను జిల్లా కలెక్టర్లకు అందుచేస్తున్నామని ఈ కార్యక్రమానికి కుల, మత, పార్టీలకతీతంగా రాష్ట్రంలో గల సర్పంచులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు దాడి ఎరుక నాయుడు, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి



ఎస్.రాయవరం, జూలై 21, ప్రభాతవార్త

మూసి వేసిన ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి కార్మికులకు చెల్లించాల్సిన 6 కోట్లు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఫ్యాక్టరీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఫ్యాక్టరీ ఎకౌంటెంటు ఆఫీసర్ మురళీకృష్ణనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి కో ఆపరేటివ్ లో ఏర్పడిన ఘనమైన చరిత్ర కలిగిన ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూసివేసి చరిత్ర సృష్టించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పక్ష నాయకులుగా ఉన్నప్పుడు చేసిన మహాసంకల్ప పాదయాత్రలో 2018 ఆగష్టు 18న ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన సభలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ని ఆధునీకరించి నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ అదికారంలోకి వచ్చి 4సం.లు గడుస్తున్నా ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టుకోలేదని, పైగా ఫ్యాక్టరీని మూసి వేసి కార్మికులకు, రైతులకు తీవ్ర అన్యాయం చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఏటికొప్పాక ఫ్యాక్టరీని తెరిపించి నడిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రైతులు చెరుకు సాగుచేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ, ఏ.నారాయణమూర్తి, కె.రమణ, పి.గోవిందు, జి.రమణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం త్రినాధరావు, జి.డేవిడ్ రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డవర వాలంటీర్ల ఒక నెల జీతం కట్? సంబంధిత అధికారులకు తెలియదట

శృంగవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త




వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వాలంటీర్లు నిత్యం ప్రజా సేవకే అంకిత మవుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం ఇచ్చే వేతనం తక్కువైనా ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారు. అలాంటిదివాలంటీర్ల ఒక నెల జీతాన్ని నిలిపివేయడం విచారకరం. ఈ పరిస్థితి మండలంలోని మూలబొడ్డవర సచివాయలంలో చోటు చేసుకుంది. మూలబొడ్డవరసచివాలయ పరిధిలో 16 మంది వాలంటీర్లు ఉన్నారు. మేనెలకు సంబంధించి ఒక నెల వాలంటీర్ల జీతాఉల నిలిపివేసినట్లు సమాచారం. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ల ఒకనెల జీతాలు ఎందుకు నిలిపివేశారు. ఇంతకీ ఎవరి వత్తిళ్లు, ప్రమేయం వల్ల జీతాలు నిలిపివేశారో తెలియాల్సి ఉంది. విదులు సక్రమంగా నిర్వహిస్తున్నా మా జీతాలు ఎందుకు నిలిపివేశారనే ప్రశ్నించే హక్కు వాలంటీర్లకు ఉన్నప్పటికీ వారు ఎందుకు మౌనంగా ఉన్నారో తెలియని పరిస్థితి. ఇది బొడ్డవర సచివాలయంలో వాలంటీర్లకు జరిగిన దుస్థితి. ఈ విషయాన్ని 'ప్రభాతవార్త' ఎంపిడివో శేషుబాబు దృష్టికి తీసుకెళ్ళగా వాలంటీర్ల జీతాలు నిలిపివేసిన సంగతి మాదృష్టికి రాలేదని తెలిపారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది : తెదేపా మహిళా నేతలు

రాజాం, జూలై 21 ప్రభాతవార్త



మాజీమంత్రి, రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్ సూచనల మేరకు, రాజాం పట్టణంలో మహిళలు వైసీపీ ప్రభుత్వంపై మండిపడుతూ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా నిత్యం మహిళలపై, యువతులపై, అత్యాచారాలు, దాడులు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని రాజాం తెలుగు యువత మహిళా అధ్యక్షురాలు లచ్చుబుక్తా ధనలక్ష్మి, పార్లమెంటరీ తెదేపా యువత ఉపాధ్యక్షురాలు మంతెన ఉషారాణి ప్రభుత్వంపై మండిపడ్డారు. ముందుగా వైసీపీ ప్రభుత్వం నయవంచన పాలన అంతం కావాలని, రాజాం బస్టాండ్‌లో ఉన్న శ్రీనవదుర్గ అమ్మవారికి పూజలు చేశారు. రాష్ట్రంలో మహిళలు వైసీపీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా మాట్లాడిన వాళ్లపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు చేసి రక్షణ లేకుండా చేస్తుందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ, భద్రత తగిన గౌరవం రావాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్క మహిళలు, యువత పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలకు సంబంధించి మహిళ కార్యకర్తలు, యువత, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సిఐ ఉపేందర్

రాజాం, జూలై 21 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో ఎటువంటి గొడవలు, అల్లర్లు, దౌర్జన్యాలు లేకుండా ముందస్తుగా పోలీసులకు దత్తత ఇచ్చిన గ్రామాల్లో తగిన సమాచారం తీసుకోవాలని, రాజాం గల ఒక కళ్యాణమండపంలో రూరల్ సిఐ ఉపేందర్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వంగర, రేగిడి ఆమదాలవలస, సంతకవిటి, రాజాం మండలాలకు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదు!

## మరోసారి బయటపడ్డ అసమ్మతి సెగ

శృంగవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త



ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై మరోసారి అసమ్మతి సెగ రేగింది. ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదని ఆయనతో అమీతుమీ తేల్చుకుందామంటూ శుక్రవారం ఎస్.కోటలోని ఎరుకమ్మ పేరంటాలు కల్యాణ మండపంలో ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాలు నుంచి సుమారు రెండు వేల మందితో ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు భారీఎత్తున సమావేశం నిర్వహించారు. ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ఎంపిపి సుధారాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సర్పంచ్, ఎంపిటిసిలు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదని పార్టీ కార్యక్రమాలు నిర్వహించేప్పుడు కనీసం స్థానిక ప్రజాప్రతినిధులను పిలవడంలేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎమ్మెల్యేకు నచ్చిన విధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సమావేశంలో పలువురు సర్పంచ్, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు ఆరోపించారు. మండల పార్టీ అధ్యక్షులను, మండల జేసీఎస్‌లను నియమించడంలో ఎమ్మెల్యే కడుబండి పక్షపాతం చూపిస్తున్నారని గతంలో మండల జేసీఎస్‌గా నియమించిన వశి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వెంకటరావును ఆకస్మాత్తుగా పదవి నుంచి తప్పించారని ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు పదవులను అప్పగించడం ఎంతవరకూ సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కడుబండికు వ్యతిరేకంగా ఉన్న వ్యక్తుల పదవులను తొలగిస్తున్నారని అలాగే ఎస్.కోటమండలంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న అధికారులను కింద సిబ్బందిని కూడా బదిలీలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు.గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కడుబండిని గెలపించేందుకు అహర్నిశలు కృషి చేశామని గెలిచిన తరువాత ఎమ్మెల్సీ రఘురాజు వర్గమంటూ మమ్మల్ని ఎమ్మెల్యే చిన్నచూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే రానున్న ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందుతుందని వారు మండిపడ్డారు. మంత్రి బొత్స చొరవతో సమావేశం రద్దు, ఎమ్మెల్యే కడుబండిపై ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు అసమ్మతిసెగ,సమావేశం నిర్వహిస్తున్నారనే విషయం మంత్రి బొత్సకు సమాచారం అందడంతో వెంటనే ఎమ్మెల్సీ రఘురాజుకు మంత్రి బొత్స ఫోన్ చేసి సమావేశాన్ని రద్దు చేయాలని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పడంతో వెంటనే ఎమ్మెల్సీ రఘురాజు సమావేశం జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. మంత్రి బొత్సపై మాకు పూర్తిగా నమ్మకం ఉందని అందువల్ల సమావేశాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్సీ రఘురాజు పార్టీ శ్రేణులను కోరారు. దీంతో సమావేశాన్ని రద్దు చేశారు. మొత్తం మీద ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ రోజురోజుకూ పెరుగుతోంది. ఇదే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో వైసిపి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని అప్పుడే పలువురు నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వంలో అందని ద్రాక్షగా విద్య వైద్యం


సాలూరు, జూలై 21 ప్రభాతవార్త



దేశంలో ఎక్కడా లేని విధంగా 17 ప్రభుత్వ వైద్యకళాశాలలు,ఈ ఏడాది ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభించడం ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని వారి కలలు నెరవేరకముందే వైద్య కళాశాలల్లో యాభై శాతం బీసీ కేటగిరిలకు విక్రయిస్తున్నట్టు సి.ఎం జగన్మోహనరెడ్డి ప్రకటించడం రాజ్యాంగ, రిజర్వేషన్ హక్కులను భ్రష్టు పట్టించడమేనని టిడిపి పార్టీ రాష్ట్రకార్యదర్శి గొంప ప్రకాశరావు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిసి కేటగిరీలలో వందకి యాభై సీట్లు అమ్ముకుంటే 500 విద్య వైద్య సీట్లలో సుమారు 250 పోతాయని ఎస్.సి, ఎస్.టి. బిసీ మైనారిటీలకు చెందిన 150 సీట్లు కోల్పోతారని ప్రకాష్‌రావు తెలిపారు. అంతేకాకుండా వందకు 100 శాతం రిజర్వేషన్ ప్రకారం వైద్యసీట్లు భర్తీ చేయాలని,కార్పొరేట్ వైద్య కళాశలలో ప్రభుత్వ సీట్లు అమ్ముకోవటమేనని ప్రశ్నించారు. ఇలా విద్యపై కూడా అనేక విషయాలపై మాట్లాడారు. అనవసరమైన పథకాలకు బటన్ నొక్కకుండా ఆ డబ్బు విద్య,వైద్య సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని కోరారు.

# పారదర్శకంగా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం


పార్వతీపురం, జూలై 21 ప్రభాతవార్త




జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార అన్నారు. శుక్రవారం కలెక్టరేట సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉద్యోగుల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఇదోకమంచి ప్రయత్నమని తెలిపారు. ప్రభుత్వం నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని వివరించారు. ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 12 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదికారి జె.వెంకటరావు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యా సంకల్పన సభ

కొత్తవలస, జూలై 21 ప్రభాతవార్త



మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గొంప కృష్ణ విద్యా సంకల్పం ప్రచార సభ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు ఎస్.కోట తెలుగుదేశం యువనేత టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్.కోట పరిధిలో ఐదు మండలాల వారికి ఎస్.కోటపట్టణంలో ప్రవేశ పరీక్షకు వంద మార్కులకు అబ్జెక్టివ్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన తొలి 175 మందిని విజేతలుగా ప్రకటించడం జరుగుతుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎంపిక చేసుకున్న పరీక్ష ఆధారంగా ప్రశ్నాపత్రం ఇవ్వబడుతుందన్నారు. ఎస్.కోటనియోజకవర్గంలో అన్ని విభాగాలు కలిపి 175 మందిని విజేతులుగా ఎంపిక చేయడం జరుగుతుందని వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని అందరూ ప్రతి ఒక గ్రామానికి తీసుకెళ్ళి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ అవకాశం కల్పించాలని సూచించారు. వివరాలకు గొప్ప దుశ్యంత్ కుమార్ 9885577145 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొరపల్లి రాము, బాలకృష్ణ జగ్గారావు, లెంక శ్రీను, వల్లపు ఈశ్వరరావు, కర్రి నూకరాజు, గుమ్మడి కోటి బీశెట్టి ప్రసాద్, తదతరులు పాల్గొన్నారు

# సీనియర్‌పై శీతకన్ను

## 'చనమల్లు' కు దక్కని పదవులు -అధిష్టానం తీరుపై అభిమానుల అసంతృప్తి -గాలిలో కలిసిన అధినేత హామీ -డిసిసిబి పీఠం ఆశలపై నీళ్లు

నెల్లిమర్ల, జూలై 20 ప్రభాతవార్త



వైసిపి అధిష్టానం సీనియర్‌లపై శీతకన్ను వేసిందని విమర్శలు వస్తున్నాయి. పదవుల పందేరంలో సీనియర్‌లకు న్యాయం జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దశాబ్దాల కాలంగా రాజకీయంలో ఉండి పార్టీ పటిష్టతలో అకుంఠిత దీక్ష వహించిన నాయకులకు సైతం సముచిత స్థానం దక్కడం లేదని అభిమానుల్లో ఆందోళనలు చెలరేగుతున్నాయి. అధిష్టానంపై అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. పార్టీలో జూనియర్‌లకు సైతం అందలం ఎక్కిస్తున్న అధిష్టానం సీనియర్‌లను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నదన్న ప్రశ్నలకు సమాధానాలు దొరకడం లేదు. నెల్లిమర్ల నియోజక వర్గంలోని నెల్లిమర్ల మండలంలో అధికార వైసిపి పార్టీకి మండల కమిటి అద్యక్షుడు గా వ్యవహరిస్తున్న చనమల్లు వెంకటరమణకు అధిష్టానం ఉత్త చేతులే చూపిస్తున్నదనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. నాలుగు దశాబ్దాలుగా రాజకీయ రంగంలో ఉండి తొలుత కాంగ్రెస్, తర్వాత వైసిపిలోనికి వచ్చి సేవలందిస్తున్నా పార్టీ అధిష్టానం ఆయన్ను గుర్తించలేదని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తను ఎన్నో ఆశలు పెట్టుకున్న జిల్లా సహకార కేంద్రబ్యాంకు (డిసిసిబి) చైర్మన్ పదవి ఊరించి ఊరించి దూర మవుతున్నది.పార్టీ రాష్ట్ర స్థాయి అధిష్టానం తగిన స్థాయిలో చనమల్లును గుర్తించకపోవడం, జిల్లా పెద్దలు పెద్దగా పట్టించుకోకపోవడం వల్లనే చనమల్లుకు పార్టీ పరంగా మంచి జరగలేదని స్పష్టమవుతున్నది.మూడు రోజుల క్రితం జరిగిన పలు జిల్లాల డిసిసిబి చైర్మన్‌ల సర్దుబాటు ప్రక్రియలో కూడా చనమల్లుకు అవకాశం దక్కకపోవడంతో ఆయన అభిమానులు నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత, అంతకు ముందు పాదయాత్ర సమయంలో కూడా అధినేత జగన్మోహనరెడ్డికి చేసిన అభ్యర్ధనల మేరకు అధినేత రాష్ట్ర స్థాయి పదవితో సముచిత స్థానం కల్పిస్తానన్న హామీ కూడా నేటికీ గాలిలో కలిసిపోయిందనే చెప్పాలి. 27ఏళ్ల లో పిఎసిఎస్ అధ్యక్షుడుగా రెండు సార్లు, డిసిసిబి డైరెక్టర్‌గా రెండు సార్లు , డిసిసిబి వైస్ చైర్మన్‌గా ఒక సారి పదవులు నిర్వర్తించి అపార అనుభవం గడించిన చనమల్లుకు చివరిగా డిసిసిబి చైర్మన్ పదవిపైనే ఆశలు ఉండిపోయాయి. ఇదే విషయాన్ని సిఎం జగన్‌తో పాటు జిల్లా పెద్దలు మంత్రి బొత్స సత్యనారాయణకు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను)కు కూడా పలుసార్లు నేరుగా కలిసి విజ్ఞప్తి చేశారు. సాధారణ ఎన్నికలకు ముందయినా ఆ ఆశలు నెరవేరుతాయని అనుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న పాలకవర్గాన్నే తిరిగి మరో ఆరు నెలల పాటు కొనసాగించేలా ప్రభుత్వం మూడు రోజులు కిందట ఉత్తర్వులు జారీ చేయడంలో చనమల్లు ఆశలు ఆవిరైపోయాయి. కనీసం డిసిసిబి చైర్మన్ పదవి కాకపోయినా అధిష్టానం హామీ ఇచ్చిన రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి రాకపోవడంతో ఆయనతో పాటు ఆయన అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తున్నది. 1984లో రాజకీయ అరంగేట్రం చేసిన చనమల్లు 1985లోనే యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పదవిని చేపట్టారు. ఆ సమయంలో బొత్స సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుగా పనిచేశారు. 1992లో నెల్లిమర్ల మండలం సతివాడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) అధ్యక్షుడుగా తొలిసారి పదవిని చేపట్టారు. ఆ సమయంలో బొత్స సత్యనారాయణ డిసిసిబి చైర్మన్‌గా ఉండగా, అదే పాలక వర్గంలో చనమల్లు వెంకటరమణ డైరెక్టర్‌గా పనిచేశారు. 1995లో రెండో సారి పిఎసిఎస్ అధ్యక్షుడుగా పదవిని చేపట్టి మళ్లీ బొత్స సత్యనారాయణ అధ్యక్షుడుగా వ్యవహరించిన డిసిసిబి పాలక వర్గంలో చనమల్లు డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2010లో చనమల్లు మళ్లీ సతివాడ పిఎసిఎస్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తూ డిసిసిబి వైస్ చైర్మన్‌గా పదోన్నతి పొందారు. 2004 ఎన్నికల తర్వాత 2009 మధ్యలో అప్పటి ఎంఎల్ఎగా ఉన్న పి.సాంబశివరాజుకు మంత్రి పదవి రాకపోవడంతో ఆయన పార్టీకార్యక్రమాలకు కాస్తంత దూరంగా ఉండడంతో చనమల్లు పార్టీ శ్రేణులను సమన్వయ పరిచి ముందుకు నడిపించారు. తర్వాత చనమల్లుకు 2009లో ఎన్నికల్లో ఎంఎల్ఎ టిక్కెట్ ఇస్తున్నట్లు జిల్లా పెద్దలు తీపి కబురు చెప్పడంతో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారు. ఆ కొద్ది రోజుల్లోనే రాజకీయ పరిణామాలు వేగంగా మారి ఆ అవకాశం బడ్డుకొండ అప్పలనాయుడుకు మళ్లింది. అయినా చనమల్లు అవమానంగా భావించకుండా పార్టీ విజయానికి కృషి చేశారు. 27 సంవత్సరాల పాటు చనమల్లుకు డిసిసిబి తో ఉన్న అనుబంధంతో చైర్మన్ పదవి ఆశతో వస్తున్నారు. అయినా ఆయన సేవలను అధిష్టానం గుర్తించలేదన్నది అబిమానుల వాదన.2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి డాక్టర్ సురేష్‌బాబు ఓటమి తర్వాత 2018 డిసెంబరు వరకు వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్‌గా పెనుమత్స సాంబశివరాజు వ్యవహరించారు. ఆ సమయంలో మండల కమిటి అధ్యక్షుడు గా చనమల్లు వ్యవహరించారు. ఆసమయంలో నెల్లిమర్ల మండలంలో జరిగిన జగన్మోహనరెడ్డి పాదయాత్రను విజయవంతం చేయడంలో చనమల్లు కీలక పాత్ర పోషించారు.2018 డిసెంబరు 31న జగన్ పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా మందస ప్రాంతంలో కొనసాగుతుండగా నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా సాంబశివరాజును తొలగించి బడ్డుకొండ అప్పలనాయుడుకు పేరును కన్వీనర్‌గా ప్రకటిస్తూ నియోజక వర్గంలోని సీనియర్‌లను సముచిత స్థానంలో ఉంచి గౌరవిస్తానని జగన్ మిగిలిన వారిని సముదాయించారు. అధికారంలోనికి వచ్చిన తర్వాత జగన్ ఆ హామీతోనే సాంబశివరాజు మరణించిన రెండు రోజుల్లోనే ఆయన కుమారుడికి ఎంఎల్‌సి పదవి కట్టబెట్టారు. అలాగే యువ నాయకుడు గదల సన్యాసినాయుడు తల్లికి ఐదు జిల్లాల పరిధిలోని ఎపిఎస్ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్సన్ పదవిని ఇచ్చారు. సాంబశివరాజు , గదల సన్యాసినాయుడుతో పాటు పాదయాత్రలో మందసలో జగన్‌ను కలిసిన చనమల్లుకు ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదు. పదవి కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న చనమల్లు 2022 అక్టోబర్‌లో సారిపల్లి నిర్వాసితుల సమస్యపై సిఎం క్యాంప్ కార్యాలయంలో జగన్‌ను కలిసినపుడు డిసిసిబి చైర్మన్ కోసం విజ్ఞప్తి చేశారు. ఎంఎల్ఎ బడ్డుకొండ కుమారుడి వివాహానికి హాజరైన సమయంలోనూ, .భోగాపురం విమానాశ్రయ శంకుస్థాపన కు మే 3న భోగాపురం వచ్చిన సమయంలోనూ చనమల్లు బయోడేటాలు ఇచ్చారు.డిసిసిబి కాకపోయినా రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి అయినా ఇస్తానని అధినేత ఇచ్చిన మాట అమలు కోసం చనమల్లు, ఆయన అభిమానులు ఇంకా ఎదరుచూస్తూనే ఉన్నారు.

# టిడిపి నేత అనిత దీక్షకు వనజాక్షి సంఘీభావం

నెల్లిమర్ల, జూలై 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, అగాత్యాలు, దాడులకు నిరసనగా, మహిళలపై అసభ్యకరంగా పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తూ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ ధర్నా చౌక్ దగ్గర టిడిపి రాష్ట్ర మహిళా అద్యక్షురాలు వంగలపూడి అనిత చేపట్టిన దీక్షకు పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి సంఘీభావంగా అనితతో పాటు శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజాక్షి ఇక్కడి విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై పోస్టుల సంస్కృతికి తెర దించాలని అన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం తీసుకున్న రక్షణ చర్యలు శూన్యమని ఆమె ఆరోపించారు. నిత్యం ఏదో చోట అత్యాచారాలు, దాడులు, అఘాయిత్యాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఆయన వివరించారు అయినా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు మహిళలే నడుంకట్టి సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత చేపట్టిన దీక్షకు మహిళల నుంచి విశేష స్పందన లభించిందని వనజాక్షి వివరించారు.

# ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా వ్యవహరించాలి

## టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల రాజారావు

నెల్లిమర్ల, జూలై 21 ప్రభాతవార్త



ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో టిడిపి ప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు అన్నారు. మండలంలోని దన్నానపేట పంచాయితీ పరిధిలోని కోరాడపేటలో శుక్రవారం బిఎల్ఓ సునీత ఆధ్వర యంలో ప్రారంభమయిన ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమంలో రాజారావు పాల్గొన్నారు. బిఎల్ఓతో పాటు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాజారావు విలేకర్లతో మాట్లాడారు.అన్ని గ్రామాల్లోనూ శుక్రవారం నుంచి ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ప్రారభించాలని కేంద్ర ఎన్నికలసంఘం ఆదేశించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరు కావచ్చని ఎన్నికల సంఘం సూచించిందని ఆయన వివరించారు.అందువల్ల ప్రతి గ్రామంలో టిడిపి శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. 18 ఏళ్లు వయసు నిండిన వారిని ఓటరు గా నమోదు చేయించాలని, అలాగే మరణించిన ఓటర్ల పేర్లను తొలగించాలని రాజారావు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ తాడ్డి సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు కోరాడ అప్పలనాయుడు, కోరాడ రామారావు,కొండపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిపిఎస్‌సి సభ్యుడు శంకర్‌రెడ్డిని కలిసిన రేగాన

నెల్లిమర్ల , జూలై 21 ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా నియమితులైన ఎవి శంకర్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం డెవెలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు శుక్రవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ అరిమండ వర ప్రసాదరెడ్డి,ఎం.డి కన్నబాబు, ఈడి మల్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రవీణ్‌రెడ్డి, కిషోర్ రెడ్డి, సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నట్లు రేగాన తెలిపారు.

# ఎంటిఎస్ ఉపాధ్యాయుడుకు ఘన సత్కారం

నెల్లిమర్ల, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని పూతికపేట ప్రాథమిక పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయుడుగా పనిచేసి పదవీ విరమణ పొందిన సురకాశి సుదర్శనరావుకు ఆ పాఠశాలలో శుక్రవారం ఘన సత్కారం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్, మొయిద ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.మహలక్ష్మి చేతుల మీదుగా సుదర్శనరావుకు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఏప్రిల్ 13న ఎంటిఎస్ ఉపాధ్యాయుడుగా చేరిన ఈయన జూన్ 30న పదవీ విరమణ చేయడం గమనార్హం.అలాగే పాఠశాలలో పనిచేసి ఇటీవల బదలీ అయిన ఎన్.ఎల్లంనాయుడును కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉండ్రు శ్రీనివాసరావు,స్కూల్ కమిటి చైర్‌పర్సన్ కె.సంతోషి కుమారి,మొయిద ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కడలి సత్యసాయి గణేష్,ఉపాధ్యాయులు ఎన్‌వి రమణ, పివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదు

## మరోసారి బయటపడ్డ అసమ్మతి... మంత్రి బొత్స చొరవతో సమావేశం రద్దు



విజయనగరం, జూలై 21 ప్రభాతవార్త

ఎస్.కోట ఎంఎల్ఎ కడుబండి శ్రీనివాసరావుపై మరో సారి అసమ్మతి సెగరేగింది. ఎంఎల్ఎ కడుబండి తీరు బాగోలేదని ఆయనతో అమీతుమీ తేల్చుకుందామంటూ శుక్రవారం ఎస్.కోటలోని ఎరుకమ్మ పేరంటారు కళ్యాణమండపంలో ఎస్.కోట నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాల నుంచి సైఉమారు రెండు వేల మందితో ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు వర్గీయులు భారీ ఎత్తున సమావేశం నిర్వహించారు. ఎస్.కోట ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎంఎల్ఎ కడుబండి తీరు బాగోలేదని పార్టీ కార్యక్రమాలు నిర్వహించేటపుడు కనీసం స్థానిక ప్రజా ప్రతినిదులను పిలవడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎంఎల్ఎలకు నచ్చిన విధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మండల పార్టీ అద్యక్షులను, మండల జెసిఎస్‌లను నియమించడంలో ఎంఎల్ఎ కడుబండి పక్షపాతం చూపిస్తున్నారని, గతంలో మండల జెసిఎస్‌గా నియమించిన వశి గ్రామానికి చెందిన వైసిపి సీనియన్ నాయకులు వెంకటరావును అకస్మాత్తుగా పదవి నుంచి తప్పించారని ఎంఎల్ఎకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు పదవులను అప్పగించడం ఎంత వరకు సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించారు. ఎంఎల్ఎ కడుబండికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తుల పదవులను తొలగిస్తున్నారని అలాగే ఎస్.కోట మండలంలో ఎంఎల్ఎకు వ్యతిరేకంగా ఉన్న అధికారులను కింది స్థాయి సిబ్బందిని కూడా బదిలీ చేయిస్తున్నారని వారు ఆరోపించారు. గత ఎన్నికల్లో ఎంఎల్ఎ కడుబండిని గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేసామని, గెలిచిన తర్వాత ఎంఎల్ఎ రఘురాజు వర్గమంటూ తమను ఎంఎల్ఎ చిన్న చూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఎంఎల్ఎ ఉంటే రానున్న ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందుతుందని వారు మండిపడ్డారు.

## మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో సమావేశం రద్దు

ఎంఎల్ఎ కడుబండిపై ఎంఎల్‌సి రఘురాజు వర్గీయులు అసమ్మతి సెగ, సమావేశం నిర్వహిస్తున్నారనే విషయం మంత్రి బొత్స సత్యనారాయణ తెలియడంతో వెంటనే ఎంఎల్‌సి రఘురాజు మంత్రి బొత్స ఫోన్ చేసి సమావేశాన్ని రద్దు చేయాలని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పడంతో ఎంఎల్‌సి రఘురాజు వెంటనే సమావేశం జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. మంత్రి బొత్సపై తమకు పూర్తి నమ్మకం ఉందని అందువల్ల సమావేశాన్ని రద్దు చేయాలని రఘురాజు పార్టీ శ్రేణులను కోరారు. దీంతో సమావేశాన్ని రద్దు చేశారు. మొత్తం మీద ఎంఎల్ఎ కడుబండిపై అసమ్మతి సెగ రోజు రోజుకూ పెరుగుతున్నది. ఇదే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో వైసిపి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని అప్పుడే పలువురు నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సహకార సంఘాల్లో హెచ్.ఆర్.పాలసీ అమలు : డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు

విజయనగరం కార్పొరేషన్, జూలై 21 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో హెచ్.ఆర్.పాలసీ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జివోఎంఎస్ నెంబర్ 36, 90 ప్రకారం సహకార సంఘాల్లో హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ఆదేశించిందన్నారు. ఈ జీవో ప్రకారం బిజినెస్ లెవెల్స్ ఆధారంగా సహకార సంఘాలను నాలుగు కేటగిరీలుగా విభజించామన్నారు. ఆయా కేటగిరీలకు ఉండాల్సిన సిబ్బంది సామర్థ్యాన్ని బట్టి వారి జీత భత్యాలు, వారికి ఉండాల్సిన కనీస విద్యార్హతలు పదవీ విరమణ తరువాత రిటైర్‌మెంటు బెనిఫిట్స్, సర్వీసు రెగ్యులైజేషన్స్ తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకున్నామన్నారు. సహకార సంఘాల్లో హెచ్ఆర్ పాలసీని అమలు చేయడంలో సంఘ సిబ్బందికి బహుల ప్రయోజనాలు ఉంటాయన్నారు. డీసీసీబీ సిఈఓ కెంబూరి జనార్థన మాట్లాడుతూ పదికోట్ల రూపాయలకు పైబడి వ్యాపారా లావాదేవీలు నిర్వహించిన సంఘాలను ఎ కేటగిరి గాను, ఐదు నుంచి పది కోట్ల రూపాయల వరకు వ్యాపారాలు చేస్తున్న సంఘాలను బి కేటగిరిగాను, రెండు నుంచి ఐదు కోట్లు వ్యాపారాలు చేస్తున్న సంఘాలను సి కేటగిరిగాను, రెండు కోట్ల రూపాయలలోపు వ్యాపారాలు చేస్తున్న సహకార సంఘాలు డి కేటగిరిగాను, విభజించామన్నారు. డీసీఓ పి.రమేష్ మాట్లాడుతూ సహకారసంఘాల్లో హెచ్ఆర్ పాలసీని అమలు చయడం ద్వారా సహకారసంఘాల్లో పారదర్శకమైన సేవలను అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ జి.ఎం, డీసీసీబీ ఓఎస్‌డీ జి.ఎస్.ఎన్.రాజు, బ్యాంకు పాలకవర్గ సభ్యులు చనమల్లు వెంకటరమణ, శివుకు కాంతరావు, డిపిడిఎం జె.తేజశ్విని, ప్యాక్స్ డెవలప్‌మెంటు సెల్ హెచ్.ఆర్.అసిస్టెంట్ మేనేజర్ బి.ఎస్.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో 239 మంది ఎంపిక

పార్వతీపురం, జూలై 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గ స్థాయిలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళ నిర్వహించడం జరిగింది. జాబ్‌మేళాకు 17 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. శుక్రవారం జరిగిన జాబ్‌మేళాకు సుమారు 504 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 239 మంది వివిధ కంపెనీలో ఎంపిక కావడం జరిగింది. జాబ్‌మేళ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.చలపతిరావు హాజరయ్యారు. అలజంగి జోగారావు నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు అనుగుణంగా నియోజకవర్గంలో ఉద్యోగ మేళా నిర్వహించడం చాలా సంతోషకకరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశం అంది పుచ్చుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు మాట్లాడుతూ ఇలాంటి జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించడం ఇది రెండవసారి అని, ఇలాంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నా మన్నారు. ఇలాంటి అవకాశాలని నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్‌మేళ్ళా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరిన్ని నిర్వహిస్తామని అన్నారు.

इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్
పెందుర్తి శాఖ
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891-2549504

## స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. యండ్రపు విజయ్ కుమార్,** తండ్రి : దేముడు, 8-93, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, ఎస్.కోట రోడ్డు, కొత్తవలస, విజయనగరం - 535183. **2. వై. గాయత్రి దేవి,** భర్త : వై. విజయ్ కుమార్, 8-93, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, ఎస్.కోట రోడ్డు, కొత్తవలస, విజయనగరం - 535183. **3. ఒమ్మి కనక రాజు,** తండ్రి : ఆనందరావు, డి.నెం.8-103, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, కొత్తవలస, విజయనగరం జిల్లా., వారు మా **పెందుర్తి శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,18,403/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-09-2017న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.18-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.18.07.2023 నాటికి రూ.41,02,866/-** (అక్షరాల నలభై ఒక్క లక్షల రెండు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, వీరభద్రపురం గ్రామ పంచాయితీ, వీరభద్రపురం గ్రామం, సర్వే నెం.54-2 లోని 419.14 చ॥గ॥ల విస్తీర్ణం అందు అసంపూర్ణ ఇంటి (75% నిర్మాణం పూర్తయినది) యావత్తు ఆస్తి **హద్దులు: ఉత్తరం:** యండ్రపు రమణ గారి ఖాళీ స్థలం, **దక్షిణం:** యండ్రపు అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, **తూర్పు:** 12 అ॥ల కామన్ రోడ్డు, **పడమర :** 10 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 18-07-2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏలు దీక్షలు

పార్వతీపురం రూరల్, జూలై 21 ప్రభాతవార్త



మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు దీక్షలకు సంఘీభావం తెలియజేస్తూ జూలై 21న మాట్లాడిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, సిఐటియు కోశాధికారి గొర్లె వెంకటరమణ ఉపాధ్యక్షులు వి.ఇందిరా విఆర్ఎలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిష్కారం చేస్తారని ఓట్లు వేసి నందుకు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అందుకోసం రెండు రోజులు నిరాహారదీక్ష చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అలాగే వచ్చే నెలలో ఆగస్టు 7,8తేదీలలో పార్వతీపురం మన్యం కలెక్టరేట్ వద్ద జరుగుదర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కృష్ణ ఆదినారాయణ, నిర్మల తదతరులు పాల్గొన్నారు.

## క్షేత్రసహాయకురాలును విధులు నుంచి తొలగింపు

దత్తిరాజేరు, జూలై 21 ప్రభాతవార్త

మండల పరిధిలో గల వి.కృష్ణాపురం గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో క్షేత్ర సహాయకురాలిగా పని చేస్తున్న యాగాటి లక్ష్మిని విధులు నుంచి తొలగించినట్లు ఎంపిడివో సుబ్రహ్మణ్యం తెలిపారు. అదే గ్రామానికి చెందిన రాయి గౌరి జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం అన్న స్పందన కార్యక్రమానికి ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేశారు. విచారణలో క్షేత్రసహాయకురాలపై జిల్లాలో నివాసం ఉంటున్న వారి పేరుమీద మస్తర్లు వేసినట్లు అభియోగం రుజువైందని క్షేత్రసహాయకురాలు తప్పిదాలు స్పష్టంగా కనబడుతున్నాయి. కాబట్టి విధుల నుంచి తొలగించడమైంది.

## బిఎల్ఓల సమక్షంలో ఓటర్ల జాబితా పరిశీలన

గుమ్మలక్ష్మీపురం, జూలై 21 ప్రభాతవార్త



మండలంలోని 27 పంచాయతీల్లో బూత్‌లెవెల్ అధికారుల సమక్షంలో ఓటరు జాబితాల పరిశీలన కార్యక్రమం చురుకుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రమైన ఎల్విన్‌పేట గ్రామ సచివాలయ కార్యాలయంలో విఆర్ఓ, బిఎల్ఓ అమరావతి సమక్షంలో ఓటరు జాబితా పరిశీలనను నిర్వహించారు. ఈ పరిశీలనకు అధికార వైసీపీ తరపున, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తరపున పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఎల్ఓ అమరావతి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని ఓటర్ల చేర్పులను, మార్పులపై నేటి నుంచి ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు జాబితాలో మార్పులు చేర్పులపై హాజరైన ఇరు పార్టీల నాయకులు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట గ్రామ సర్పంచ్, కన్వీనర్ ఆర్ఎస్ చైతన్యస్రవంతి, సచివాలయ కన్వీనర్లు కె.సూర్యప్రకాష్, బి.అగ్గన్న, ఎ.సంఘమేష్‌లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున హాజరు కాగా తెలుగుదేశం పార్టీ తరపున మేడిబోయన కృష్ణారావు, చిన్నారావు వాలంటీర్స్ పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు ఆరోగ్యానికి శ్రీరామరక్ష

గరుగుబిల్లి, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి ప్రకృతి అదిదేవో ప్రాంగణంలో జట్టు వ్యవస్థాపకులు డాక ్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన 50 మంది రైతులకు చిరుధాన్యాలు సాగులో మెళకువలు, విత్తన ఎంపికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ ఫెడరేషన ఆఫ్ ఫార్మర్స్ ప్రొక్యూర్మెంట్ ప్రొసెసింగ్, రిటైలింగ్ కో ఆపరేటివ్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సలహదారు ముఖేష్‌దవే మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు కూడా చిరుధాన్యాల ప్రాముఖ్యతను గుర్తించడం జరిగిందని అందుకు 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుదాన్యాల దినోత్సవంగా ప్రకటించడం నిజంగా మనమందరం గర్వించదగ్గ విషయమని, చిరుధాన్యాలలో ముఖ్యంగా క్యానోవ రకానికి చెందిన చిరుధాన్యం 9 రకాల పోషకాలు కలిగి ఉంటాయని మనిషి అవసరానికి, జీవనానికి పరిపూర్ణంగా ఈ రకం పూర్తిగా ఉపయోగపడుతుందని ఈ రకం విత్తనాలను ఇవ్వడంతో పాటు పండించే పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామని, అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకోవడంతో పాటు 90 నుంచి వంద రోజుల్లో పంట కోతకు వస్తుందని ఎకరాకు ఆరు నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఒక ఎకరాకు ఒక కేజీ విత్తనం సరిపోతుందని క్వినోవ రకం చిరుదాన్యంలో వివిధ రకాల ఆహార ఉత్పత్తులతో పాటు కాసోమోటిక్స్ షాంపూలు తదితర వాణిజ్యపరంగా తయారు చేసే ఉత్పత్తులకు ఉపయోగపడుతుందని, గిరిజన ప్రాంతంలోని రైతులు, మిగతా రైతులు ఎంతో మొత్తంలో పంటలు పండించడానికి సిద్దంగా ఉనాన కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆనందరావు, అడిషనల్ డి.పి.ఎం ధనుంజయరావు, జట్టుఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజు, జట్టు కోడైరెక్టర్ ఎం.నూకంనాయుడు, ఎస్.ఎప .ఎ జి.అన్నపూర్న, మార్కెటింగ్ ట్రైనర్ నిర్మల, సిబ ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఐదవ విడత వైస్సార్ నేతన్న నేస్తం నిధులు విడుదల

విజయనగరం, జూలై 21 ప్రభాతవార్త



మగ్గానికి మహర్దశ తీసుకొచ్చి నేతన్నల జీవితాలలో వెలుగు నింపే ఐదవ విడత వైఎస్సార్ నేతన్న నేస్తంను రాష్ట్ర వ్యాప్తంగా 80,686 మంది నేతన్నలకు రూ.193.64 కోట్లను తిరుపతి వెంకటగిరి సభ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, చేనేత, జౌళిశాఖ ఏడి మురళీకృష్ణ, నేతన్న నేస్తం లబ్ధిదారులు తదితరులు వీక్షించారు. ఐదవ విడత వైస్సార్ నేతన్న నేస్తంలో జిల్లా వ్యాప్తంగా 754మంది చేనేతలకు ఒక్కొక్కరికి 24 వేల రూపాయలు చొప్పున రూ.1,80,96వేలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు.అందుకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్ నాగలక్ష్మి ఏ.డి మురళీకృష్ణ పద్మశాలి సంఘం డైరెక్టర్ లలితకుమారి తదితరులు లబ్ధిదారులకు అందజేశారు.

## మైనర్ బాలికపై అత్యాచార కేసులో నిందితుడు అరెస్టు

గరివిడి, జూలై 21 ప్రభాతవార్త



మండలంలోని వెదుళ్లవలస గ్రామానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వర్రి శివరాం (25) అనే యువకుడు కిడ్నాప్ చేసి శారీరకంగా అనుభవించిన నేరం కింద శివరాంపై ఫోక్సో చట్టంపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి వెల్లడించారు. వారం రోజుల క్రితం ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి 17 ఏళ్ల బాలికను ఏలూరు, రాజమండ్రి తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి బాలికపై శివరాం అత్యాచారం చేసినట్లు డిఎస్పీ విలేకర్ల సమావేశంలో తెలిపారు. రాజమండ్రిలో బాలిక ఆచూకీ తెలియడంతో తల్లిదండ్రులు బాలికను స్వగ్రామానికి తీసుకొచ్చారు. తల్లిదండ్రులు బాలికను స్వగ్రామానికి తీసుకొచ్చారు. నిందితుడు శివరాం గుర్ల మండలం పెనుబర్తి జంక్షన్ వద్ద గురువారం పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. మైనర్ బాలిక తనపై పలుమార్లు శివరాం అత్యాచారం చేసినట్టు పోలీసుల సమక్షంలో వెల్లడించిన నేపథ్యంలో శివరాంపై ఫోక్సో చట్టంపై కేసు నమోదు చేశారు. సమావేశంలో చీపురుపల్లి సి.ఐ సంజీవరావు, ఎస్.ఐ దామోదర్ పాల్గొన్నారు.

## నేడు రైతుభరోసా కేంద్రం ప్రారంభం

రామభద్రపురం, జూలై 21 ప్రభాతవార్త

రామభద్రపురం సచివాలయం 1 దగ్గరలో రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు,ప్రజలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమం ఉదయం పది గంటలకు ప్రారంభమౌతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఓటర్ల నమోదుపై అప్రమత్తంగా ఉండాలి

కురుపాం, జూలై 21 ప్రభాతవార్త



నియోజకవర్గ ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగాలని అందుకు తెలుగుదేశం పార్టీబూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ ఇన్‌చార్జిలు ఆయా బూత్ పరిధిలో అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లను అడ్డుకట్ట వేయాలని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి పిలుపునిచ్చారు. గురువారం మండలంలో గల చినమేరంగి గ్రామ శత్రుచర్ల కోటలో జి.ఎం.వలస మండల బూత్ ఏజెంట్లు, బూత్ ఇన్‌చార్జీలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ బూత్ ఏజెంట్లు ఓటర్లు నమోదు తొలగింపు సవరణ తదితర అంశాలపై అవగాహన పొంది అధికార పార్టీ దురాగతాలను నిలువరించాలని ఆమె అన్నారు. ప్రతి బూత్‌కను సంబంధించి ప్రతి పంచాయతీ ఓటర్లకు ఒక మహిళ, ఒక పురుషుడు, గృహ సారథులను నియమించినందుకు ప్రతి గ్రామ పంచాయతీ నుంచి జాబితా తయారు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వైరిచర్ల వీరేశ్‌చంద్రదేవ్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, పార్టీ నాయకులు నందివాడ కృష్ణబాబు, గురన శ్రీరామ్మూర్తినాయుడు, జోగి భుజంగరావు, మూడడ్ల సత్యనారాయణ, లంక గోపాలం, బొత్త ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివంగత మాజీ ఎమ్మెల్యే వి.టి జనార్దన థాట్రాజ్ చిత్రపటాలకు అర్పించిన తోయక జగదీశ్వరి, తెలుగుదేశం నాయకులు, పలువురు మాట్లాడారు. జనార్దన్ థాట్రాజ్ ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని థాట్రాజ్ సేవలు మరువలేనివని కొనియాడారు.

## ఓటరు జాబితాను పక్కాగా తయారు చేయాలి

దత్తిరాజేరు, జూలై 21 ప్రభాతవార్త



గ్రామాల్లో ఓటరు జాబితాను పక్కాగా తయారు చేయాలని తహశీల్దార్ గురుమూర్తి అన్నారు. దత్తిరాజేరులో బిఎల్ఓ ఇంటింటి సర్వే చేస్తుండుగా శుక్రవారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కును చేర్పించాలని ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీ ఉన్న పేర్లను తొలగించాలని, చనిపోయిన వారు పేర్లు ఉంటే తొలగించాలని ఇంటిపేరు అడ్రస్ వంటి తప్పు ఒప్పులున్నా సరిచేయాలని ఇంటింటికి వెళ్ళి సర్వే పక్కాగా చేసి ఓటరు జాబితాలో ఎటువంటి అవకతవకలు లేకుండా సరి చేయాలని ఎన్నికలు వచ్చేనాటికి అన్ని సిద్దంగా ఉంచాలన్నారు.

## అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

లక్కవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త



మండలంలోని రంగరాయపురం గ్రామ కేంద్రంగా పని చేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి నెల సేవలో భాగంగా జులై నెలకు సంబంధించి పలు సేవా కార్యక్రమలు నిర్వహించారు. ట్రస్టు ముఖ్య సభ్యులు కోసూరి తాతారావు అందించిన 6800 రూపాయలు ఆర్థిక సహయంతో 12 మంది పేదలకు నిత్యవసర సరుకులు ఇద్దరు డయాలసీస్ రోగులకు ఆర్థిక సాయం ట్రస్టు సభ్యులు అందజేశారు. అలాగే ట్రస్టు సబ్యులు మూడు వేలు అందించగా మరో ఏగుగురు పేదలకు నిత్యావసర సరుకులు అదించారు. రంగారాయపురం గ్రామ సర్పంచ్ అందించిన వెయ్యి రూపాయలు ఒక యాచకునికి భోజనం నిమిత్తం హోటల్‌లోకి అంద జేశారు. అలాగే పిల్ల రమన ఇచ్చిన 500 రంగారాయపురంలో పెరలాసిస్‌తో బాధపడుతున్న ఒక ఆమెకి సభ్యులు అందజేశారని ట్రస్టు అధ్యక్షుడు ఈశ్వర రాఘవ తెలిపారు. గత కొన్నేళ్లుగా ఈ ట్రస్టుదాతల ఇస్తున్న సహాయాన్ని నిరుపేదలకు నేరుగా అందిస్తున్నది దాతలకు ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, జూలై 21 ప్రభాతవార్త

బొబ్బిలి పురపాలక సంఘంలో గల 14వ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా 14వ సచివాలయ పరిధలో వారం రోజులు పాటు ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు సర్వే చేపట్టి ప్రజలకు అవసరమైన దృవీకరణ పత్రాలు కోసం నమోదు చేయగా మంజూరైన దృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, బుడా చైర్మన్ ఇంటి పార్వతి, గోపాలరావు, వార్డు కౌన్సిలర్ పాలవలస ఉమ శంకరరావు, జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, వైసిపి నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి వీరఘట్టం మండలం కేరాఫ్‌గా నిలవాలి : ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం, జూలై 21 ప్రభాతవార్త



అభివృద్ధికి వీరఘట్టం మండలం కేరాఫ్‌గా నిలవాలని, అభివృద్ధిని చూసి అందరూ నివ్వెరపోయేలా ఉండాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని చిదిమి రహదారి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. గత 15 ఏళ్లుగా ఈ రహదారిని పట్టించుకున్న దాఖలాలు లేవని, దీని కారణంగా మూడు గ్రామాలకు చెందిన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. 15 ఏళ్ల కిందట అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జిల్లా పరిషత్ చైర్మన్ పావలస రాజశేఖరం సహకారంతో ఈ రహదారిని నిర్మిస్తే నేడు వైఎస్ తనయుడు నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం చుట్టడం ఎంతైనా శుభపరిణామమేనని వారన్నారు. ఈ రహదారి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని గుత్తేదారులు చంద్రశేఖర్‌కు సూచించారు. ఈ రహదారి దుస్థితిని ప్రాధాన్యతను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఉపాధిహామీ పథకం నిధుల నుంచి కోటి 40లక్షల రూపాయలు వెచ్చించి మంజూరు చేశారన్నారు. వీరు ముందుగా కొబ్బరికాయ కొట్టి పనులను లాంచనంగా ప్రారంభించారు. ఎమ్మెల్సీ విక్రాంత్ జెసిబి ఎక్కి ఆపరేట్ చేయడం అందరినీ ఆకర్షించింది.

### గడపగడపకు నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం...

వీరఘట్టం మండల కేంద్రంలో ఇటీవల గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా నాలుగు సచివాలయాలకు మంజూరైన 80లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి శంకుస్థాపన పనులు చేశారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్యే పాలవలస విక్రాంత్‌లు పలు వీదుల్లో సిమెంట్ రోడ్లు, కాలువలను ఈ నిధులు వెచ్చించి నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వీరఘట్టం ప్రధాన రమదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఈ పనులు పూర్తయితే వాణిజ్యపరంగా వీరఘట్టం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రహదారి పూర్తయితే వీరఘట్టం రూపురేఖలే మారిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కర్రి లీలాప్రసాదరావు, చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, ఎఎంసి ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, నీటి పారుదల శాఖ డిఇ దమలపాటి రవికుమార్, తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, ఎంపిడిఓ జి.జయంత్‌ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖరరావు (మణి), వైకాపా నాయకులు నీలం సత్యంనాయుడు, శొంఠ్యాన సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

రాజాం, జూలై 21 ప్రభాతవార్త



రాజాం మండలం అంతగాపల్లి మొగిలివలస గ్రామానికి చెందిన హరి అనే యువకుడు వ్యాయామం చేస్తుండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతుడు పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో భాగంగా అంతకాపల్లి మొగలివలస నుంచి నడుచుకుంటూ వచ్చి ఫైర్‌స్టేషన్ దగ్గర వ్యాయామం చేస్తుంటాడు. చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా పడిపోవడంతో అతడిని గమనించిన స్థానిక ఫైర్ సిబ్బంది సపర్యలు చేసి స్థానిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు చెప్పారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తల్లి చనిపోవడంతో తండ్రి టీ దుఖాణం నడుపుతూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. కలిసొచ్చిన కొడుకు ఇలా మరణించడంతో తండ్రి, బంధువులు,కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## గిరిజన మహిళకు ప్రసవం పోసిన 108

రేగిడి, జూలై 21 ప్రభాతవార్త



రేగిడి 108 సిబ్బంది మన్యం జిల్లా సీతంపేట మండలం రాయిమానుగూడ గ్రామం చేరుకుని గిరిజన మహిళకు ప్రసవం పోసి ఆడబిడ్డకు జన్మనిచ్చేలా ప్రాణం పోశారు. వివరాల్లోకి వెళితే మన్యం జిల్లా సీతంపేట మండలం రాయిమానుగూడ గ్రామంకు చెందిన సవర భారతి మూడవ కాను ్పలో పురిట నొప్పులు రావడంతో 108కు కుటుంబీకులు సమాచారం ఇవ్వడంతో దగ్గర ఉన్న చుట్టుప్రక్కల 108లు కేసుల్లో ఉండడం వలన రేగిడి మండలం 108 అంబులెన్స్‌కు స్థానికులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రేగిడి 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటన గ్రామం కొండ చివరన ఉండడం వలన అతికష్టం మీద చేరుకోవడం జరిగిందని అప్పటికే నొప్పులు ఎక్కువ కావడం బేబి బయటకు రావడం వలన ఇంటి వద్దనే సిహెచ్ఓ కుమారి సహాయంతో డెలివరీ చేయడం జరిగిందని ఈఎంటీ మీసాల ఈశ్వరరావు తెలిపారు. ఆ తల్లి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమాచారం అందుకుని సరైన సమయానికి 108 సిబ్బంది చేరుకున్నారని తల్లిబిడ్డకు ప్రాణాపాయం తప్పించి సహాయం చేశారని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లిబిడ్డను దగ్గర ఉన్న కుసుమ ప్రాథమిక వైద్యశాలలో చేర్చడం జరిగిందని 108 సిబ్బంది తెలిపారు. ఈఎంటి మీసాల ఈశ్వరరావుతో పాటు ఫైలెట్ గర్భాపు నారాయణరావు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో మళ్ళీ వైసిపి పాలనే : ఎమ్మెల్యే కడుబండి


శృంగవరపుకోట, జూలై 21 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ వైసిపి పాలనే జరుగుతుందని ఇది అక్షర సత్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కడుబండికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి గడపగడపకు వెళ్ళి సీఎం జగన్ అమలు చేసి సంక్షేమ పథకాలు అభివృద్ధిపై వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే ఒక ఉద్దేశ్యంతో సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి వెంకటరమణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రంలో విద్యాలక్ష్మికి పంచామృత అభిషేకాలు

విజయనగరం టౌన్, జూలై 21 ప్రభాతవార్త



ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలోక్ష్మి సమే ఐశ్వ్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విద్యాలక్ష్మికి పంచామృతి అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయంఅర్చకులు నామర్తి రమేష్ ఆచార్యులు, చామర్థి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా విద్యాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం దర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందివ్వడమే ధ్యేయం

కోటబొమ్మాళి,జూలై 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ధ్యేయమని టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం మండలంలోని నిమ్మాడ గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున ్నప్పటికీ పేద, బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు ధృవపత్రాలు అందని వారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సచివాలయాల్లో సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్‌రాజు భాయ్, దండాసి సింహాచలం కింజరాపు అప్పన్న, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, వైసీపీ కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయసిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## విఆర్ఏలకు సంఘీభావం

మెళియాపుట్టి, జూలై 21 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా విఆర్ఏలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంపై నిరసన తెలియజేస్తూ మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలకు మద్ధతుగా పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సంఘీభావం తెలిపారు.

## డ్రైవర్ రామారావుకు ఆర్థిక సహాయం

హిరమండలం, జూలై 21 ప్రభాతవార్త

మండల కేంద్రమైన హిరమండలం పెద్ద కోరాడవీధికి చెందిన రెల్ల రామారావు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఓ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో స్థానికులు స్పందించి రామారావును శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కెజీహెచ్‌కు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హిరమండలం టాటా గ్లూకోజ్ కంపెనీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు శుక్రవారం వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం చేయగా, ట్రాక్టర్ డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు రూ.14వేలు ఆర్థిక సాయాన్ని శుక్రవారి పెద్దకోరాడ వీధికి చెందిన సురేష్ మాస్టారుకు అందించారు. సాయం చేయాలంటే దాతలు 9491383098, 9010402442, 9440252527 నెంబర్లుకు సంప్రదించాలన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్

జలుమూరు, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని అల్లాడ, రామకృష్ణాపురం, తిమడాం, అచ్యుతాపురం, యలమంచిలి, శ్రీముఖలింగం, చల్లవానిపేట పలు ఉన్నత పాఠశాలలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతిరావు కిషోర్‌కుమార్ అధ్యక్షతన యుటిఎఫ్ బృందం పర్యటించి అటు విద్యారంగ సమస్యలను ఇటు ఉపాధ్యాయ సమస్యలను సేకరించడం జరుగుతుంది. ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ పాఠశాలలు బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు కేడర్ స్ట్రెంత్ అప్‌డేట్ కాలేదన్న నెపంతో జీతాలు చెల్లించకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తీసుకున్న నిర్ణయాలపై విద్య, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. జీఓ నెంబరు 117ను అడ్డుపెట్టి ఉన్న పాఠశాలను ఉపాధ్యాయులు పోస్టులను కుదించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా కేడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేసి జీతాలు చెల్లించాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా 12వ పిఆర్‌సి ప్రకటించడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తుందని ముందుగా 11వ పిఆర్‌సికి సంబంధించిన ఎరియర్స్‌ను సరెండర్ బిల్లులను డీఏలను చెల్లించాలని యుటిఎఫ్ డిమాండ్ చేశారు. సిపిఎస్‌కు బదులుగా జిపిఎస్ అనే వింత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్దరణ యుటిఎఫ్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు,జిల్లా నాయకులు డి.రాము, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.హర్షవర్ధన్, ఎం.పురుషోత్తం, మండల కోశాధికారి ఎం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కడుము జెడ్.పి.ఉన్నత పాఠశాలలో బదిలీ టీచర్లకు ఘన సన్మానం

కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం జరిగింది. ఉపాధ్యాయులు గొర్లె తిరుమలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల జరిగిన బదిలీల్లో ఈ పాఠశాల నుంచి స్థానచలనం పొందిన 8 మంది ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా, గణిత ఉపాధ్యాయులుగా సేవలందించిన బిడ్డిక దుర్గాప్రసాద్ భామిని మండలం పెద్దదిమిలి జెడ్పీహెచ్ఎస్‌కు బదిలీ అయ్యారు. ఆంగ్ల ఉపాధ్యాయుడుగా సేవలందించిన జావాపు శ్రీనివాసరావు నివగాం జెడ్పీహెచ్ పాఠశాలకు బదిలీ అయ్యారు. జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పని చేసిన కోట శోభారాణి ఆమదాలవలస మండలం తొగరాం జెడ్పీహెచ్ పాఠశాలకు బదిలీ అయ్యారు. గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేసిన గేదెల రాము పాలకొండ మండలం ఎం.సింగుపురం జెడ్పీహెచ్ పాఠశాలకు బదిలీ అయ్యారు. హిందీ ఉపాధ్యాయునిగా పని చేసిన కలమట గోవిందరావు ఇదే మండలం మెట్టూరు జెడ్పీహెచ్ పాఠశాలకు బదిలీ అయ్యారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా సేవలందించిన యలకల రవికుమార్ రేగిడి ఆమదాలవలస మండలం కోడిశ జెడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేసిన బిడ్డిక ప్రసాదరావు సోంపేట మండలం ఇసకలపాలెం జెడ్పీహెచ్ఎస్‌కు బదిలీ అయ్యారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినిగా సేవలందించిన దుర్గాశి లావణ్యకుమారి మెట్టూరు జెడ్పీ హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు మాట్లాడుతూ దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, శోభారాణి, రాము, గోవిందరావు, రవికుమార్, ప్రసాదరావు, లావణ్యకుమారిలు అంకితభావంతో పని చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు వీరి సేవలను కొనియాడుతూ విద్యార్థుల గుణాత్మక విద్యాభివృద్ధికి, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేశారని అభినందిస్తూ ప్రసంగించారు. అనంతరం దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, శోభారాణి, రాము, గోవిందరావు, రవికుమార్, ప్రసాదరావు, లావణ్యకుమారిలను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికుల ప్రశంసలు పొందాయి. తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎనిమిది మంది సన్మాన గ్రహీతలూ ప్రసంగించారు. మదిల శంకరావు ప్రార్ధనా గీతంతో మొదలైన ఈ కార్యక్రమానికి వల్లూరు లక్ష్మనాయుడు వందన సమర్పణ గావించారు.

## పెద్దగొత్తిలో ఉచిత వైద్య శిబిరం

కురుపాం, జూలై 21 ప్రభాతవార్త

కురుపాం మండలం పెద్దగొత్తిలి పంచాయతీ వెంపటాపురం గ్రామంలో 104 ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కన్సెప్ట్ నిర్వహించారు. డాక్టర్ ప్రజ 65 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శారీరక ఆరోగ్య, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షకాలంలో వ్యాధుల ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోజు వేడి నీళ్ళు మరగపెట్టుకుని చల్లార్చిన నీరు తాగాలని ఫీల్ట్‌స్టాఫ్ రోజు ఫీల్ట్‌కి వెళ్ళి జ్వరాలు సర్వే చేయాలని, గర్భిణీలకు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చెప్పడం జరిగింది. బాలింతల పట్ల ఫీల్ట్‌స్టాఫ్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి లలిత హెల్త్ అసిస్టెంట్ కన్నారావు, ఆనంద్, ఎ.ఎన్.ఎం ప్రభ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గుమ్మలో ఓటరు లిస్టు పరిశీలన

కురుపాం, జూలై 21 ప్రభాతవార్త :

ఎన్నికల కమిషన్ ప్రవేశ పెట్టిన ఓటరు వెరిఫికేషన్ హౌస్‌మ్యాపింగ్ కార్యక్రమం మండల గుమ్మ పంచాయతీ సెక్రటరీ (బిఎల్ఒ) విజయకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. శుక్రవారం ఇందులో గుమ్మ వాలంటీర్లు, కురుపాం నియోజకవర్గ టీడీపీ పార్టీ మహిళా విభాగం కార్యదర్శి వెంపటాపు భారతి పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన పిఓ

గుమ్మలక్ష్మీపురం, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని సవరకోటపాడు వన ఉద్యాన కేంద్రంలో ఒక కోటి రూపాయలు నిధులతో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులు తీరును పరిశీలించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అలాగే ఈ పనులను ఆగస్టు మాసాంతానికి పూర్తి చేయాలని పిఓ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పిఓ వెంట ఐటిడిఎ ఈఈ శాంతి ఈశ్వరరావు, డిఈ సింహాచలం, ఏఈ అప్పారావు తదితరులు ఉన్నారు.

## మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణం

సాలూరు, జూలై 21 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులు, స్త్రీలపై హింసలు, ఆడపిల్లలను అవమానం పరచడం, ఆడపడుచుల మనోభావాలు, ఆత్మగౌరవం దెబ్బతీయడం, సోషల్ మీడియాల్లో అసభ్యకరమైన పోస్టులు పెట్టడం దారుణమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్త పరిచారు. శుక్రవారం ఉదయం పట్టణ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై సంధ్యారాణి బైఠాయించి టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు వెలగపూడి అనిత మీద ఎమ్మెల్యే భవాని మీద ఇంకా టీడీపీ మహిళలపై అనుచితమైన వాఖ్యలతో కూడిన పోస్టులు పెట్టడం ఎంవరకు సమంజసమన్నారు. ఇన్నాళ్లు వంటింటికే పరిమితమైన మహిళలు రాజకీయంగా, ఉద్యోగస్తులుగా బయటకు వచ్చి సేవలు అందిస్తుంటే ఇలా వారిని కించపరచడం వైసిపి ప్రభుత్వంలోనే చూస్తున్నామని సీఎం జగన్ మహిళలను దిశయాప్ ద్వారా కాపాడుతామని మహిళలపై హత్యలు, అత్యాచారాలు, పెరిగిపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, చిట్టి, సీతమ్మ, శైలజ, అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది బదిలీలు అమలు చేయాలి : ఎమ్మెల్సీ చిరంజీవరావు

విజయనగరం, జూలై 21 ప్రభాతవార్త

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలోగల కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తున్న నాన్‌టీచింగ్ సిబ ్బంది బదిలీలను తక్షణం అమలు చేయాలని, జాప్యం తగదని ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత నెల 24న జరిగిన రిక్వెస్ట్ బదిలీల ఉత్తర్వులు ఐదు వారాలు దాటినా నేటికీ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సంబంధిత ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ చిరంజీవరావు సూచించారు.

# రోడ్లు కూడా సరిగా లేని మున్సిపాలిటీకి సెంటర్ లైటింగ్ సొగసులెందుకు?



ఇచ్ఛాపురం, జూలై 21 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో చాలా వార్డులలో ఇప్పటికే రోడ్లు, కాలువలు పూర్తిస్థాయిలో లేవని అటువంటి మున్సిపాలిటీకి సెంటర్ లైటింగ్ అంత అత్యవసరం ఏముందని కౌన్సిలర్లు ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నుంచి టైడ్ గ్రాంట్ కింద 72.58లక్షల రూపాయలు, అన్‌టైడ్ గ్రాంట్ కింద 48.38 లక్షల రూపాయలు నిధులు విడుదలయ్యాయి. మొత్తం 1.21 కోట్ల రూపాయలతో చేపట్టవల్సిన పనులపై ఈ సమావేశం నిర్వహించారు. టైడ్ గ్రాంట్‌లో నీరు మరియు పారిశుధ్యంనకు మాత్రమే నిధులు వినియోగించాలనే నిబంధన ఉంది. అన్‌టైడ్ గ్రాంట్‌లో రోడ్లు, కాలువలు వేయవచ్చని కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. దీనిపై కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ 48లక్షలు ఒకేచోట వినియోగించి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తన అభిప్రాయాన్ని సూచనగా వెల్లడించారు. ఈ విషయమై కౌన్సిలర్లు ఆశి లీలారాణి, గువ్వాడ ప్రదీప్‌కుమార్ తదితర ఇతర కౌన్సిలర్లు చాలా వార్డులలో కాలువలు, రోడ్లు సరిగా లేవని, మౌళికసదుపాయాలు పూర్తి చేసిన తర్వాత సెంటర్ లైటింగ్ అందాలకు మెరుగులు దిద్దవచ్చని ప్రస్తుతం అంత అత్యవసరం కాదని చెప్పారు. ఏఐఐబి గ్రాంటుతో తాగునీటి సౌకర్యంపనులు జరగుతున్నందున కమిషనర్ ఆధ్వర్యంలో వార్డులో పర్యటించి అత్యవసర పనులను గుర్తించి ఆ మేరకుపనులు చేపట్టాలని నిర్ణయించారు.

# రైతు బజారు ఏర్పాటుకు సన్నాహాలు

ఇచ్ఛాపురం, జూలై 21 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో రైతుబజారు ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా గల పాత క్వార్టర్స్ ఖాళీ స్థలాలను మార్కెటింగ్ అధికారులు పరిశీలించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి టెక్కలి పర్యటనకు వచ్చిన నేపథ్యంలో శ్యాంప్రసాద్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు స్థలపరిశీలన చేశారు. త్వరలో కార్యాచరణ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక సంతోష్, కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టండి



ఇచ్ఛాపురం, జూలై 21 ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్‌కోర్సులు ప్రవేశపెట్టాలని సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ కోల భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం బిఏ తెలుగు, ఒరియా మీడియం, బిఎస్సీ, బోటనీ, మ్యాథ్స్, జువాలజీ, మైనర్ కోర్సులు అందిస్తున్నారని బిఎస్సీ ఫిజిక్స్ మేజర్, కెమిస్ట్రీ మైనర్ కోర్సు ఈ ఐదు కోర్సులకు అదనంగా మంజూరు చేయాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం : తిలక్

నందిగాం, జూలై 21 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం కణితివూరు గ్రామంలో సర్పంచ్ పేరాడ విమలయుగంధర్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారందని ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో జగన్మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు నిరంతరం పాడు పడుతున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, నందిగాం మండల పరిషత్ ప్రతే ్యక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, సర్పంచ్ ముళ్ల సీతారాం, ఎంపీటీసీ సభ్యులు మెట్ట శ్యామలరావు, ఎంపీడీఓ శివప్రసాద్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, మండల జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ తమిరి ఫల్గుణరావు, ఎంపీటీసీ అంబోడి విష్ణు, కణితి రామచంద్రుడు, సర్పంచ్‌లు, మండపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, కణితి నారాయణమూర్తి, కవిటి ఎర్రన్న, తమిరి దేవేంద్రరావు, చింతాడ శ్రీనివాస్, బోలుభద్ర సోమేశ్వరరావు, శంభాన దానయ్య, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య



సోంపేట, జూలై 21 ప్రభాతవార్త

సోంపేట పట్టణంలో గల ఏపీ మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ విద్యను అందించాలని ఉద్దేశ్యంతో ఆదర్శ పాఠశాలకు చేరిన స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ప్రారంభించారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో విద్యాబోధనలో విద్యార్థులలో అవగాహనస్థాయి పెరిగే విధంగా విద్యాభివృద్ధికి డిజిటల్ బోధన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద జోగారావు, ఎంఈఓ జోరాడు, కృష్ణారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వర్మ, ఛైర్మన్ గేదెల శ్రీనివాసరావు, మాజీ ఛైర్మన్ పాలశెట్టి రవి, తిరుపతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# కిడ్నీ బాధితుడికి కన్నారావు ఆర్థిక సహాయం

మందస, జూలై 21 ప్రభాతవార్త



మండలంలో హరిపురం గ్రామ నివాసి రోకల అనిల్‌కుమార్ కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్నాడని ప్రముఖ వ్యాపారవేత్త, బిజెపి నాయకుడు, గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొర్ల కన్నారావుకి కొద్ది మంది వ్యక్తులు ఈ విషయాన్ని అందించారు. వెంటనే స్పందించిన కన్నారావు అనిల్‌కి పరీక్షలు నిమిత్తం 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనిల్‌కుమార్‌కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంచాడ సురేష్, చిరంజీవి, మురళి పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




మందస, జూలై 21 ప్రభాతవార్త

కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సుధీర్ఘంగా పని చేస్తూ ఇటీవల కాలంలో బదిలీపై వెళ్లిన పూర్వ ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి, ఆంగ్ల ఉపాధ్యాయులు చుక్క కోటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, ఇతర గ్రామపెద్దలు, పాఠశాల ఎండిఎం సిబ్బంది, ఆయాలు కూడా వారిని సన్మానించారు. స్థానిక ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్య, న్యాయవాది జి.పున్నయ్య, కోఆప్షన్ సభ్యులు వై.నాగేశ్వరరావు, ఎస్.ప్రకాశరావు, ఉన్నతపాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎం.దామోదర్ మరియు ఉపాధ్యాయులు జి.భీమారావు, జి.గోపాలకృష్ణ, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, యం.చిత్రసేను, బి.రమేష్ పాఠశాల పిఎంసి ఛైర్మన్ తెప్ప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రంను పరిశీలించిన జెసి నవీన్

పాతపట్నం, జూలై 21 ప్రభాతవార్త



పాతపట్నం మండలం కొరసవాడలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పోలింగ్ కేంద్రంను శుక్రవారం పరిశీలించారు. నేటి నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి డోర్‌టుడోర్ వెరిఫికేషన్ చేసి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా చేర్చుకుని చనిపోయిన వారిని, వివాహం అయిన వారిని తొలగించుటకు బూత్‌లెవల్ ఆఫీసర్లుకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు లిస్టులో పేరులో గాని ఇంటిపేరులో గాని అడ్రస్‌లు తప్పుగా ఉన సరి చేయించవల్సిందిగా ఆదేశించారు. ఆయనతో పాటు పాతపట్నం తహశీల్దార్ కె.రవిచంద్ర, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాదరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సివిల్ సప్లయ్ డ్యూటీ భీమారావు, సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# తైక్వాండో పోటీల్లో సుబ్బారావు ప్రతిభ



ఆమదాలవలస, జూలై 21 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామానికి చెందిన గురుగుబెల్లి సుబ్బారావు బ్యాంకాక్ థాయిలాండ్‌లో ఈ నెల 15 నుంచి జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో తన ప్రతిభను చూపించాడు. సుబ్బారావు 80కిలోల కేటగిరిలో కయోరుజీ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించాడు. బ్యాంకాక్‌లో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన తైక్వాండో అంతర్జాతీయ పోటీల్లో 8 దేశాల నుంచి వివిధ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వ్యక్తిగత పోటీలో సుబ్బారావు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ కైవసం చేసుకుని జిల్లా కీర్తిని చాటి చెప్పాడు. సుబ్బారావు తల్లిదండ్రులు గురుగుబెల్లి వెంకటరమణ, కృష్ణవేణి వ్యవసాయ కూలీలు రోజువారీ కూలీ పనులు చేసుకుంటేనే సుబ్బారావుకు క్రీడలపై ఆసక్తి ఉన్నందున హైదరాబాద్‌లో గల సోమాపిట్ వరల్డ్ తైక్వాండో అకాడమీలో శిక్షణను అందించారు. సుబ్బారావు ఇంజనీరింగ్ పూర్తి చేసి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపుతూ రాణించడం వలన తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నాడు. మొత్తంగా అంతర్జాతీయ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించడంపై అక్కులపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగనన్న సురక్షతో సమస్యలకు పరిష్కారం

ఆమదాలవలస, జూలై 21 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మార్గంగా నిలుస్తుందని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో టి.జొన్నవలస గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా అందించే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. పేద ప్రజలకు ఉచితంగా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొంటి అనిల్‌కుమార్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, ఎఓ మెట్ట మోహనరావు, ఎపిఓ లక్ష్మినరసమ్మ, ఎపిఎం కూర్మారావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు గొంటి కృష్ణ, రెడ్డి నర్సింగరావు, బగాది ఎర్రంనాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నారుమళ్లు ముంపు నివారణ కోసం చర్యలు

వార్త ప్రభావం



సంతబొమ్మాళి, జూలై 21 ప్రభాతవార్త

తంపరలో వరద నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న స్టోన్ క్రషర్ స్తంభాలను (గట్టర్స్) శుక్రవారం అధికారులు దగ్గరుండి తొలగించారు. కాకరాపల్లి క్రషర్ నుంచి ఈస్ట్‌కోస్ట్ పవర్‌ప్లాంట్ కోసం మెటల్ తరలించేందుకు అప్పట్లో కన్వీనర్ బెల్ట్ ఏర్పాటు చేశారు. ప్లాంట్ ఆగిపోయాక బెల్ట్ తీసేసిన యాజమాన్యం స్తంభాలు వదిలి వేశారు. దీంతో వరద ప్రవాహానికి ఈ స్తంభాలు అడ్డంకిగా మారాయి. దీనిపై 'స్టోన్ క్రషర్ స్తంభాలతో వరినారు మళ్లు ముంపు' అనే శీర్షికతో వార్త దినపత్రికలో శుక్రవారం వెలువడిన కథనంపై టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ మేరకు తహశీల్దార్ చలమయ్యను పంపించి నివారణ చర్యలు చేపట్టి నారుమళ్లు ముంపు బారి నుంచి తప్పించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. దీనిపై తహశీల్దార్ కొంత మంది రైతులతో కలిసి వెళ్లి స్టోన్‌క్రషర్ కన్వీనర్ బెల్ట్ కోసం వాడిన స్తంభాలను (గట్టర్స్) పరిశీలించారు. వెంటనే స్టోన్ క్రషర్ సిబ్బందిని పిలిపించి నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించాలని తహశీల్దార్ ఆదేశించారు. ఈ మేరకు ప్రోక్లయిన్ తెప్పించి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఆరు స్తంభాలను తొలగించారు. అలాగే స్తంభాలు చుట్టూ పేరుకుపోయిన గుర్రపుడెక్కను కూడా రైతుల సహకారంతో తొలగించారు. దీని వల్ల తంపరను ఆనుకుని ఉన్న వేలాది ఎకరాలలో నారుమళ్లు ముంపు బారి నుంచి కొంత వరకు తప్పింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు ఆర్ఐ చంద్రమౌళి, రైతు నాయకులు కోత మధుసూధనరావు, కోత సతీష్, శిమ్మ కృష్ణ, కొండాల లక్ష్మణరావు, వెంకటరావు, భీమారావు, షాద్గుణ పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి రహదారు(ణా)లు

## -గుంతలు, గోతులే దర్శనం -చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బి శాఖ

ప్రభాతవార్త-సంతబొమ్మాళి



సంతబొమ్మాళి మండలంలో ఏ గ్రామీణ రహదారి చూసిన బురద గుంటలు, గోతులే దర్శనం ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోని పలు రహదారులు పాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే సంతబొమ్మాళి-కోటబొమ్మాళి, వడ్డితాండ్ర-టెక్కలి, బోరుభద్ర-మేఘవరం, ఉదయపురం, నౌపడ-వెంకటాపురం రహదారులు పూర్తిగా పాడయ్యాయి. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రహదారిలో అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. ఈ రహదారిలో బురద గుంటలను తప్పించబోయి వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. కోటబొమ్మాళి చెరువు వద్ద ఈ వర్షాలకు పెద్ద గుంటలు పడి చెరువులను తలపిస్తున్నాయి. అలాగే చిన్న ఖానాల వద్ద, పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రహదారి వెంబడి మూలపేట పోర్టుకు భారీ వాహనాలతో గ్రావెల్, ఇసుక, రాళ్లు తరలిస్తుండడంతో మరింత దారుణంగా తయారయ్యాయి. ఇకపోతే వడ్డితాండ్ర నుంచి రావివలస మీదుగా టెక్కలి వెళ్లే రహదారి గత కొన్నేళ్లుగా మరమ్మతులు లేక పరమ అధ్వానంగా మారింది. అలాగే బోరుభద్ర నుంచి మేఘవరం, ఉదయపురం రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. లక్ష్మీపురం జంక్షన్ నుంచి కాపు గోదాయవలస రోడ్డు నాలుగేళ్లు అయినా నేటికీ పూర్తి కాలేదు. నౌపడ-వెంకటాపురం రోడ్డు, భావనపాడు అడ్డురోడ్డు వరకు పూర్తిగా పాడయ్యింది. రహదారి మధ్యలో పెద్దపెద్ద గోతులు పడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి వెంబడి బెర్ములు సక్రమంగా లేకపోవడంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవే కాకుండా ఏ గ్రామ రహదారులు చూసినా వాటి సొగసు చూడతరమా అన్న చందంగా ఉన్నాయి. గ్రామీణ రహదారులు ఇంత దుర్భరంగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా పట్టించుకునే నాథుడే కరువయ్యారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి ఉన్నతాధికారులు చొరవ చూపి పాడైన రహదారులను మరమ్మతులు చేయాలని పలువురు ఆటోడ్రైవర్లు, వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# కళాశాలలో అధ్యాపకుల మౌళిక వసతుల సమస్యలపై విద్యార్థుల రాస్తారోకో


కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త




కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలపై అలాగే కొత్తూరు విద్యారంగంలో ఉండే సమస్యలపై, కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి బి.హరీష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సంతోష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్ మాట్లాడుతూ కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తక్షణమే అర్ధశాస్త్ర అధ్యాపకులను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫారమ్ ఇవ్వాలని, ఇంటర్మీడియెట్ విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు శ్రీకాకుళం జిల్లాలో ఉండే ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉండే అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా విద్యార్థుల సమస ్యలు ప్రభుత్వానికి పట్టవా అని సూటిగా ప్రశ్నించారు. ఇంకో రెండు వారాల్లో ఇంటర్ విద్యార్థులకు యూనిట్ పరీక్షలు కూడా వస్తున్నాయి కానీ విద్యార్థుల దగ్గర పాఠ్యపుస్తకాలు లేకపోతే వాళ్లు ఏ విధంగా రాణిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీల్లో నాడునేడు నిధులు ఇంకా విడుదల కాకుండా మౌళిక సదుపాయాలు లేకపోతే విద్యార్థులు సౌకర్యంగా ఏ విధంగా చదువుకుంటారని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే విద్యార్థి ఉద్యమ పోరాటాలు పెద్దఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తూరు జూనియర్ కాలేజీ అధ్యక్ష, కార్యదర్శులు యోహాన్, తరుణ్, కమిటీ సభ్యులు దేవేంద్ర, శివ, మహేష్, సాయి, గణేష్, చందు, కృష్ణ, సంతు, విష్ణు, నీరజ, శిరీష, మాధురిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సోంపేట, కంచిలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా తిరుపతి

కంచిలి, జూలై 21 ప్రభాతవార్త



సోంపేట, కంచిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వెదుళ్ల తిరుపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం సోంపేట పట్టణంలో ఎస్‌కె కళ్యాణ మండపంలో జరిగిన కంచిలి, సోంపేట మండలాల ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట నవీన్‌కుమార్, అధ్యక్షుడుగా పర్రి కృష్ణారావు, సహాయ కార్యదర్శిగా పొట్టి శివకుమార్, కోశాధికారులుగా నరేష్‌కుమార్, త్రినాధ్‌పట్నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బత్తుల కామేశ్వరరావు, మాదిన ప్రసాద్, పిరియా ధర్మేంద్ర, బల్ల జానకిరావు, కె.చంద్రశేఖరరావు, రత్నాల ఈశ్వరరావు, గార రాజేంద్రప్రసాద్, రాంబాబు, సంతోష్‌కుమార్, బల్ల మోహన్, మహేష్‌కుమార్, తిరుమలరావు, మామిడి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# పైడిగాం ప్రాజెక్ట్‌ను సందర్శించిన డాక్టర్ సీపాన గుణవతి

సోంపేట, జూలై 21 ప్రభాతవార్త



బీసీ రైతులు అత్యధికంగా లబ్ధి పొందుతున్న పైడిగాం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని నగురువారం అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి సందర్శించారు. ఈ ప్రాజెక్ట్‌పై రిజర్వాయర్ నిర్మించినట్లయితే రైతులు పంటల ఉత్పత్తిలో ఆశాజనికమైన ఫలితాలు సాధిస్తారని ఆమె అన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి లెడ్డి గుడ్డి అనువైన ప్రాంతమని ఆమె అన్నారు. పైడిగాం ప్రాజెక్ట్ నిర్మించే ఖ్యాతి అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డికి దక్కిందని, లెడ్డిగుడ్డి వ్ద రిజర్వాయర్ నిర్మించే ఘనత ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కాలని ఈ దిశలో ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆమె ముఖ్యమంత్రిని కోరారు. ఈ రిజర్వాయర్ కార్యరూపం దాల్చినట్లయితే రైతులు ఏడాది పొడవునా ఖరీఫ్, రబీ సీజన్ పంటల ఉత్పత్తుల ద్వారా వారి ఆర్థిక ప్రయోజనాలు మెరుగుపడతాయని ఆమె చెప్పారు. లాభసాటి పంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని డాక్టర్ గుణవతి వ్యవసాయ విభాగం అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బతకల విశ్వనాథం, కీళ్ల రామారావు, పల్లి హరిచంద్రరావు (బిడ్డుస్వామి), నరసింహులుయాదవ్, భాస్కరరావు, తదితర రైతులు పాల్గొన్నారు. అనంతరం పొత్తంగి పోత్తేశ్వర ఆలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బీసీ రైతుల సమావేశంలో డాక్టర్ గుణవతి పాల్గొని వారి సమస్యలపై చర్చలు జరిపారు.

# కీ.శే. రెడ్డి నాగభూషణరావు సేవలు మరువరానివి

## కొత్తూరు వైకాపా నేతలు



కొత్తూరు, జూలై 21 ప్రభాతవార్త

పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి భర్త కీ.శే రెడ్డి నాగభూషణరావు పార్టీకి చేసిన సేవలు మరువరానివని కొత్తూరు వైకాపా నేతలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తూరులో దివంగత రెడ్డి నాగభూషణరావు తృతీయ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కొత్తూరు వైకాపా నేతలు మాట్లాడుతూ 2019 నాటి సార్వత్రిక ఎన్నికల్లో రెడ్డి నాగభూషరావు సతీమణి ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి గెలుపు కోసం ఆయన అహర్నిశలు పాటుపడి కృషి చేసిన సంగతి గుర్తు చేశారు. పార్టీ ఆదేశాలే పరమావధిగా భావించి పని చేసేవారిని అందరినీ కలుపుగోలుగా నడిపిస్తూ కార్యకర్తలకు పెద్దపీట వేసేవారని ఈ సందర్భంగా వీరంతా గుర్తు చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా పలకరించి అందరినీ ఏకత్రాటిగా ముందుకు నడిపించేవారని అన్నారు. భర్త ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే బాధ్యతలను ఎమ్మెల్యే రెడ్డి ఆచరిస్తున్నారని వీరంతా చెబుతున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో పార్టీలో దివంగత రెడ్డి నాగభూషణరావు లేని లోటు పూడ్చలేనిదని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో రెడ్డి నాగభూషణరావు ఆశయ సాధనకు ప్రతి వైకాపా కార్యకర్త ముందుకు వచ్చి ఎమె ్మల్యే రెడ్డి శాంతికి సహకరించి రానున్న 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రెడ్డి శాంతమ్మను తిరిగి గెలిపించి రెడ్డి నాగభూషణరావు ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అనంతరం దివంగత రెడ్డి నాగభూషణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, బమ్మిడి సర్పంచ్ ప్రతినిధి వంబరవెల్లి సూర్యనారాయణ, కొత్తూరు మాజీ సర్పంచ్ దూళి అప్పన్న, పంకజ్‌దాస్‌లతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనతో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు



## ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూలై 21 ప్రభాతవార్త

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనసుతో పరిపాలన సాగిస్తున్న సిఎం జగన్ మనసున్న మారాజు అని, గడప వద్దకే మంచి పాలన తీసుకు వచ్చిన ఆయన దేశంలోనే అత్యుత్తమ సిఎంగా చరిత్ర సృష్టించారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేసి మామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకుని లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, నాడు-నేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ వాహనమిత్ర, చేయూత, మత్స్యకార భరోసా, కాపునేస్తం లాంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశ వ్యాప్తంగా సీఎం మన్ననలు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వైస్ ఫ్లోర్‌లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, సున్నపు చిన్నారరావు, సాదు కామేశ్వరరావు, బొడ్డేపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల టీడీపీ నేతల ఫ్లెక్సీలను చించారు... ఇది వైసీపీ పనే

పాతపట్నం, జూలై 21 ప్రభాతవార్త

పాతపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిడి గోవిందరావు రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఎంజీఆర్ అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎంజీఆర్ ఎదుగుదలను ఓర్వలేని ప్రత్యర్థులు గురువారం రాత్రి ఫ్లెక్సీలను చించి పైశాచిక ఆనందం పొందారని ఎంజీఆర్ అభిమాన సంఘాలు ఆయన అనుచరులు, కార్యకర్తలు, నాయకులు టీడీపీకి చెందిన ఒక వర్గీయులు ఆందోళన చెందుతూ స్థానికపోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణకు చెందిన ఫ్లెక్సీలను కూడా చించి వేశారు. ఇది వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పని అని, తెలుగుదేశం పార్టీ ఎదుగుదలను చూడలేక ప్రజాదారణ పెరుగుతున్న నేపథ్యంలో కొందరు దుండగులు ఈ పని చేసి ఉంటారని పట్టణ అధ్యక్షులు ఎస్.సతీష్, ఎంజీఆర్ తరపున ఎస్.బాబూరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో పాతపట్నంలో ఇటువంటి చర్యలు ఎప్పుడూ జరగలేదని వారు వాపోయారు. ఇప్పటి వరకు బాయ్‌బాయ్‌గా పాతపట్నంలో అని ్న పార్టీల వారు ఎన్నికల సమయం తప్ప స్నేహభావంతో ఉన్న ప్రాంతాన్ని బాహిబాహికి కొందరు దుష్టశక్తులు ప్రయత్నాలను తిప్పికొట్టాలని పోలీసు వర్గాలను ఆశ్రయించారు.

# బోగాబెణి సిఎఫ్‌పై చర్యలు తీసుకోవాలి

## మండల సమావేశంలో ధ్వజమెత్తిన సర్పంచ్ సింహాచలం

కంచిలి, జూలై 21 ప్రభాతవార్త




కంచిలి మండలం బోగాబెణి సిఎఫ్ భారతి డ్వాక్రా మహిళల లావాదేవీల్లో అక్రమాలు రుజువైనా అధికారులు చర్యలు తీసుకోకుండా తాత్సారం ఎందుకు చేస్తున్నారని ఆమెపై చర్యలు తీసుకుని తొలగించాలని బొగాబెణి సర్పంచ్ గనప సింహాచలం కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో కోరారు. ఎంపీపీ దేవదాసురెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల పనితీరు మెరుగుపర్చుకోవాలని, అంగన్వాడీలకు సరఫరా అవుతున్న వస్తువులు నాణ్యత లోపిస్తుందని అన్నారు. మఠం కంచిలిలో నిర్వహిస్తున్న అంగన్వాడీకేంద్రాలు 1, 2 లు ఒకే భవనంలో ఉంటున్నాయని రెండు వేర్వేరుగా నిర్వహించాలని కోరారు. చిన్నారులకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు అంగన్వాడీ కేంద్రాలకు నిధులు వెచ్చిస్తున్నారని కాని సరుకుల పంపిణీలో మాత్రం నాణ్యత లేకపోతే ఉన్నతాధికారుల ఎదుట ఫిర్యాదు తప్పదని అని అంగన్వాడీ అధికారులకు హెచ్చరించారు. చిన్నకొజ్జిరియా సర్పంచ్ మాట్లాడుతూ తమ పాఠశాల భవనం పూర్తిగా శిధిలం చేశారని ప్రస్తుతం కమ్యూనిటీ భవనంలో నడిపిస్తున్నామని వెంటనే పాఠశాల పనులు జరిగేలా చూడాలని చెప్పారు. ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

22-07Pg10exHMNWJQEL:Layout 1 1/1/02 6:46 AM Page 1





## పిన్నవయసులోనే రిటైర్మెంట్

### పాక్ క్రికెటర్ ఆయేషా నసీమ్

**కరాచి:** పిన్నవయసులోనే పాక్‌జట్టులో చోటు సంపాదించి స్టార్‌గాఎదిగిన ఆయేషా నసీం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. 18ఏళ్ల వయసులోనే కెరీర్‌కు గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించింది. తను ఇస్లాం నిబంధనలకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు తెలిపింది. ఇదే అంశాన్ని పాక్‌క్రికెట్ బోర్డుకుకూడా ఆమె తెలిపింది. పాక్‌లో మహిళా క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈక్రమంలో ఆమె భవిష్యత్తు స్టార్‌గా ఎదిగే అవకాశం ఉందని చాలామంది కితాబునిచ్చారు. తనుమాత్రం క్రికెట్‌ను వదిలి ఇస్లాంకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు ఆయేషా షాకింగ్‌నిర్ణయం ప్రకటించింది. తన ట్యాలెంట్‌తో పాకిస్తాన్‌మహిళా జట్టుకు ఎంపికయింది. 2020లో ఈ టీమ్ తరపున అరంగేట్రంచేసిన ఆమె ఇప్పటివరకూ 30 టి20లు నాలుగు వన్డేల్లో పాక్‌కు ప్రాతినిధ్యం వహించింది.

# రెండోరోజు జోరుతగ్గిన భారత్

## రెండో టెస్ట్‌లో ఆరువికెట్ల నష్టానికి 373 పరుగులు



**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ భారత్ మధ్యజరుగుతున్న రెండో టెస్టుమ్యాచ్‌లో రెండోరోజు ఆటప్రారంభం అయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఓవర్‌నైట్ స్కోరను 288/4తో ఆటను కొనసాగించింది. తొలిరోజు తొలిసెషన్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించింది. రెండోసెషన్‌నుంచి మాత్రం జోరు కొనసాగించలేకపోయింది. రెండోరోజు భారత్‌స్కోరు ఆరు వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. తొలిసెషన్‌లో దూకుడు చూపించిన విరాట్‌కోహ్లీ 121పరుగులు వ్యక్తిగత పరుగులవద్ద రనౌట్ అయ్యాడు. కాసేపటికే జడేజా 61 పరుగులు చేసి వెనుదిరిగాడు.

108 ఓవర్లు పూర్తికాగా ప్రస్తుతం క్రీజులో ఇషాన్ కిషన్ 18 పరుగులు, అశ్విన్ ఆరుపరుగులతో కొనసాగారు. 104వ ఓవర్‌లో రోచ్‌వేసిన బంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్ కీపర్ డిసిల్వాకి క్యాచ్ ఇచ్చి జడేజా 61 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అంపైర్‌మొదట నాటౌట్ ప్రకటించగా విండీస్ డిఆర్‌ఎస్‌కు వెళ్లింది. ఫలితంగా ఔట్‌అని ప్రకటించారు. సెంచరీ బాదిన విరాట్‌కోహ్లీ 121పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. వారికన్ వేసిన 99వ ఓవర్‌లో రనౌట్ అయ్యాడు.

స్ట్రైక్‌లోఉన్న కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించగా విండీస్ ఆటగాడు జోసెఫ్ నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో వికెట్‌కు నేరుగా బంతిని విసిరాడు. శతకం దాటి భారత్‌కు మంచి స్కోరు అందించిన కోహ్లీ పెవిలియన్‌కు చేరడంతో ఇషాన్‌కిషన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రెండోరోజు ఆటలో కోహ్లీ శతకంతోపాటు రవీంద్రజడేజా అర్థశతకంతో మెరుపులు మెరిపించారు.




## యాషెస్ సిరీస్‌లో చెలరేగిన ఇంగ్లండ్ బ్యాటర్లు

### తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ,జులై 21:** యాషెస్ నాలుగో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు చెలరేగారు. ఒకరితర్వాత ఒకరు భారీ షాట్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీనితో ఆజట్టు తొలి ఇన్నింగ్స్‌లోభారీ ఆధిక్యం సాధించింది. ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 317 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కువచ్చిన ఇంగ్లండ్‌కు అనుకున్న ఆరంభం దక్కలేదు. బెన్‌డకెట్ ఒకే ఒక్కపరుగుచేసిక్రీజులో నిలవలేదు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ 189 పరుగులతో ధనాధన్ ఆటతో రెచ్చిపోయాడు. ఆతని అండతో మొయిన్ ఆలీ 54, జోరూట్ 84పరుగులతోరాణించారు. తర్వాత వచ్చిన కెప్టెన్ బెన్‌స్టోక్స్ 51, హ్యారీబ్రూక్ 61 కూడా ఆడారు. చివరిలో టెయిలెండర్ల సాయంతోజానీ బెయిర్‌స్టో 99 పరుగులకు నాటౌట్‌గా నిలిచి విశ్వరూపంచూపించాడు. బౌండరీలు బాదిన ఆతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. ఆతడిని ఔట్‌చేయడం ఆసీస్ వల్లకాలేదు. ఎంతమంది బౌలర్లను మార్చినా ఫీల్డింగ్‌సెట్‌చేసినా బెయిర్‌స్టో దూకుడుకు మాత్రం కళ్లెం వేయలేకపోయారు. చివరిలోజేమ్స్ ఆండర్సన్ ఐదు పరుగులకే ఔట్‌చేయడంతో బెయిర్‌స్టో సెంచరీపూర్తిచేయలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్‌ఐదు వికెట్లతో చెలరేగాడు. ఆతనితోపాటు కామరూన్ గ్రీన్ మిచెల్‌స్టార్క్ చెరో రెండు వికెట్లుతీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ధాటిగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో జట్టు 592 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్‌పై 275 పరుగుల ఆధిక్యంలోనిలిచింది. ఈ స్కోరు అధిగమించి మ్యాచ్ గెలవడం ఆసీస్‌వల్ల అయ్యేపనికాదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

## విండీస్‌పై మూడోసారి కోహ్లీ సెంచరీ



**పోర్టావుప్రిన్స్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగాడు. మొత్తం 101 పరుగులు చేసాడు. తొలిరోజు 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రెండోరోజు ఆటను ప్రారంభించిన విరాట్ సెంచరీ పూర్తిచేసాడు. విండీస్‌పై ఇది మూడో సెంచరీ తన కెరీర్ లోనే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న విరాట్‌సెంచరీతో చిరస్మరణీయం చేసుకోవడంవిశేషం. ఇప్పటికే అత్యధిక టెస్టు పరు గుల్లో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించిన విరాట్ ఇపుడు ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ 8643 పరుగులుకూడా దాటేశాడు. విరాట్‌కోహ్లీ 8655 పరుగులతో కొనసాగుతున్నాడు. టెస్టు కెరీర్‌లో ఈ సెంచరీతోకలిపి విరాట్‌ఖాతాలోకి 29 చేరాయి. దీనితో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్‌కేన్ విలియ మ్సన్ 28,మైకేల క్లార్క్ 28, హాషీమ్ ఆమ్లా 28 టెస్టుల మార్క్‌ని అధిగమించాడు. అలాగే సెంచరీల జాబితాలోక్రికెట్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 29తో కలిసి సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్‌కేవలం 52 టెస్టుల్లోనే 29 సెంచరీలు బాదగా విరాట్‌మాత్రం 11 టెస్టులు తీసుకున్నాడు.

## అతడిబౌలింగ్ స్పీడ్‌గన్ కంటే వేగం

### ఆసీస్ మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ



**ముంబయి:** స్టార్ క్రికెటర్ స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా సేవలు మిస్‌కావడంపై ఆసీస్‌మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ స్పందించాడు. ఇలాంటి పేసర్ జట్టులో ఉంటే ఎంతోప్రయోజనకరంగా ఉంటుందని, ఆతడు స్పీడ్‌గన్ కంటే వేగంగా బౌలింగ్ చేస్తాడన్నాడు. గాయాలనుంచి కోలుకుని రావడం పేసర్లకు సవాల్‌తో కూడుకున్నదేనన్నారు. బుమ్రా జట్టులో లేకపోవడం టీమిండియాకు పెద్ద షాక్ అన్నాడు. ప్రపంచంలోనే ఉత్తమ బౌలర్లలో బుమ్రా ఒకడు. ప్రధాన బౌలర్‌ను కోల్పోవడం ఏజట్టుకైనా నష్టమే. మరీ ముఖ్యంగా బుమ్రా వంటి బౌలర్‌సేవలను భారత్ ఏడాదిపాటుమిస్ అయింది. ప్రత్యేకమైన శైలి కలిగిన బుమ్రా స్పీడ్‌గన్‌కంటే వేగంగా బంతులను సంధిస్తాడు. ప్రపంచంలోని చాలామంది బ్యాటర్లనుంచి సేకరించిన వివరాలప్రకారం బుమ్రా బౌలింగ్ ఎదుర్కొనడం చాలా కష్టం. గన్‌నుంచి వచ్చే బులెట్‌కంటే వేగంగా ఆతడి బంతి వస్తుందనేది వారి అభిప్రాయం ఇలాంటి బౌలర్లు ఉండటం జట్టుకు ఎంతో బలం. త్వరలోనే ఆతడు కోలుకుని పూఐర్తిస్థాయిలో బరిలోకి వస్తాడని అశిస్తున్నట్లు చెప్పాడు.

## 211 పరుగులకే ఎమర్జింగ్ ఇండియా ఏ-జట్టు ఆలౌట్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ వన్డే టోర్నమెంట్‌లోభాగంగా బంగ్లదేశ్‌తో జరుగుతున్న సెమీఫైనల్‌లో భారత్‌ఏ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 49.1 ఓవర్లు ఆడి 211 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ యష్‌ధుల్ 66 పరుగులతో అర్థసెంచరీచేస్తే ఓపెనర్లు సాయి సుదర్శన్ 21, అభిషేక్‌శర్మ 34 పరుగులతో ఔట్ అయి నిరాశపరి చారు. బ్యాటింగ్‌ప్రారంభాఇంచిన భారత్ తొలుత నిలకడగానే ఉన్నా జట్టుస్కోరు 29 పరుగులవద్ద హసన్ షకీబ్ వేసిన ఏడో ఓవర్‌చివరి బంతికి భారీ షాట్ ఆడిన సాయిసుదర్శన్ అక్బర్ ఆలీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలిడౌన్‌లో వచ్చిన నికన్‌జోస్ 17పరుగులు, మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ కలిసి ఇన్నింగ్స్ సర్దుబాటుచేసారు. కానీ ఒక్క ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్ బాటపట్టారు. దీనితో ఒక్కసారిగా జట్టు కష్టాల్లోకి వెళ్లింది. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ యష్‌ధుల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ నిర్మించాడు. క్రీజులో నిలదొక్కు కుంటూ ఆడాడు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. అయితే రిఫన్ మండల్ వేసిన 49.1వ బంతికి భారీ షాట్ ఆడి రకీబుల్ హసన్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. ధుల్ నిలకడగా ఆడినా ఆవలి ఎండ్‌లో వచ్చిన నిషాంత్ సింధు ఐదు, రియాన్‌పరాగ్ 12, ధ్రువ్‌ఒకటి, హర్షిత్‌రాణా తొమ్మిది మనవ్‌సుతార్ 21, మంగార్గేకర్ 15 తక్కువపరుగులకే వెనుదిరగడంతో భారత్ 211పరుగులకే రిమితం అయింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్, హసన్ షకిబ్, హాకీబుల్ హసన్ తలో రెండువికెట్లు తీయగా సైఫ్ హస్సన్ సౌమ్య సర్కార్, రిపన్ మండల్ ఒక్కో వికెట్ తీసారు.

# డీమార్ట్ చేతికి హెల్త్ అండ్ గ్లో


**బెంగళూరు, జులై 21:** అవెన్యూ సూపర్‌మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ వ్యాపారాన్ని నడుపుతున్న రాధాకిషన్ దమానీ, బెంగళూరుకు చెందిన బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో ను కొనుగోలు చేశారు. రాజన్ రహేజా, హేమేంద్ర కొఠారి నుంచి దమానీ ఈ డీల్ పూర్తి చేశారు. ఈ డీల్ రూ.700-750 కోట్లకు జరిగినట్లు విషయం తెలిసిన వ్యక్తుల ద్వారా వెల్లడైంది. దీంతో బ్యూటీ ఉత్పత్తుల రంగంలో కూడా దమానీ అడుగుపెట్టారు. బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో, బాంబే స్వదేశీ స్టోర్స్ తర్వాత రాధాకిషన్ దమానీ చేసిన రెండవ పెద్ద డీల్. దమానీ 2015లో బాంబే స్వదేశీ స్టోర్స్‌ని కొనుగోలు చేసిన విషయం విదితమే. హెల్త్‌అండ్ గ్లో 1997లో ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఫిజికల్ స్టోర్ చెన్నైలో ప్రారంభించింది.




అప్పటి నుంచి హెల్త్ అండ్‌గ్లో బెంగళూరు, మంగళూరు, పుణె, ముంబో, కొచ్చి, కోల్‌కతా, భోపాల్, భువనేశ్వర్, హైదరాబాద్‌లలో మొత్తం 175 స్టోర్లను ప్రారంభించింది. ప్రస్తుతం రాధాకిషన్ దమానీ నికర విలువ రూ.1,66,949 కోట్లుగా ఉంది. జూన్ 2023 త్రైమాసికం వరకు దమానీ 14 కంపెనీల షేర్లలో పెట్టుబడులను కలిగి ఉన్నట్లు కార్పొరేట్ షేర్ హోల్డింగ్ డేటా వెల్లడించింది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో దమానీకి గరిష్ట వాటా ఉంది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో ఆయన అతిపెద్ద వాటాదారుగా ఉన్నారు. ఇదే క్రమంలో ఇండియా సిమెంట్స్‌లో 21శాతం వాటా కలిగి ఉన్నారు. రాధాకిషన్ దమానీ ఇండియా సిమెంట్స్‌లో అతిపెద్ద పబ్లిక్ పెట్టుబడిదారు. అలాగే దమానికి టాటా గ్రూప్ చైన్ ట్రెంట్‌లో కూడా వాటాలున్నాయి.

## చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ 'పవర్'!


**చైనా, జూలై 21:** ఆగ్నేయాసియా దేశాల్లో చైనా పలుకుబడికి చెక్ పెట్టేందుకు భారత్ సరికొత్త 'పవర్‌వ్యూహాన్ని' సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో భారత్ పెంచుకొంటున్న పునరుత్పాదక విద్యుత్ వనరులను ఇందుకోసం వాడుకోవాలని చూస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కీలక వ్యక్తులు వెల్లడించారు. ఈ విద్యుత్‌ను మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తున్నారు. ఈ గ్రిడ్ అనుసంధానతను పూర్తి చేసేందుకు ఎంతలేదన్నా కనీసం నాలుగేళ్లు పడుతుందని అంచనా. భారత్‌ద పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలను మరింత పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. పారిశ్రామిక రంగానికి ఆయువుపట్టైన విద్యుత్తును ప్రత్యేక గ్రిడ్ అనుసంధానం ద్వారా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా



ఇందుకు తాజాగా గోవాలో జరుగుతున్న జీ-20 మంత్రివర్గ స్థాయి సదస్సులను వేదికగా వాడుకొంటోంది. పవర్‌గ్రిడ్ అనుసంధానంపై తాజాగా వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా దీనిలో బ్యాంకుల మద్దతు, డెవలపర్ల పెట్టుబడిని సాధించడానికి జీ20 సభ్యుల నిర్ణయాలు కీలకమని వారు పేర్కొన్నారు.

## శ్రీలంక అధ్యక్షుడితో అదానీ భేటీ..

**న్యూఢిల్లీ, జులై 21:** భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైనట్లు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. ఈ భేటీలో కొలంబో పోర్టు అభివృద్ధి పనులతో పాటు శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. 'శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో సమావేశం కావడం గొప్ప గౌరవం. ఈ భేటీలో శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న పలు ప్రాజెక్టుల గురించి చర్చించడం జరిగింది. కొలంబో పోర్టు వెస్ట్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధి, 50 మెగావాట్ విండ్ ప్రాజెక్ట్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ గురించి చర్చించాం' అని గౌతమ్ అదానీ ట్వీట్‌లో పేర్కొన్నారు.



కొలంబో పోర్టు వెస్ట్ టెర్మినల్ అభివృద్ధికి సంబంధించి మార్చి 2021న శ్రీలంక అధికారులు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారు. శ్రీలంక పోర్టు అథారిటీ, జాన్ కీల్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో కలిసి అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ వెస్ట్ కంటైనర్ టెర్మినల్ నిర్మాణాన్ని చేపట్టనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో 35యేళ్లలో డబ్ల్యూసిటిని అభివృద్ధి చేయనున్నారు.

# మెక్‌డొనాల్డ్స్‌కు రూ.6 కోట్ల ఫైన్!

## వాణిజ్యం

**వాషింగ్టన్, జులై 21:** చికెన్ నగెట్స్ తిందామని ఆశపడిన చిన్నారికి విపరీతమైన వేడిగా ఉన్న ఆహారం అందించినందుకు ప్రముఖ ఫుడ్ చెయిన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్‌కు భారీగా జరిమానా పడింది. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. ఒలివియా కారబల్లో అనే నాలుగేళ్ల చిన్నారి 2019లో ఫొరిడాలోని ఫోర్ట్ లాడర్‌డేల్ సమీపంలో మెక్‌డొనాల్డ్స్ డ్రైవ్ ఇన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లింది. అక్కడ హ్యాపీ మీల్ ను కొనుగోలు చేసింది. దానిని తినేందుకు కారులో బాక్స్ తెరవగా విపరీతమైన వేడిగా ఉన్న ఓ నగెట్ ఆమె కాలుపై పడింది. ఈ ఘటనలో ఆమె కాలుకు స్వల్ప గాయమైంది. దీనికి తోడు ఆమె భయంతో చాలా సేపు ఏడుస్తూనే ఉంది. దీంతో ఒలివియా కుటుంబ సభ్యులు మెక్‌డొనాల్డ్స్‌పై ఫ్లోరిడాలోని న్యాయస్థానంలో కేసు ఫైల్ చేశారు. కోర్టుకు చిన్నారి గాయం ఫొటోలు, ఆ సమయంలో పాప బాధతో ఏడుస్తున్న ఆడియోను అందించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ చిన్నారికి గతంలో పడిన ఇబ్బందికి నాలుగు లక్షల డాలర్లు, భవిష్యత్తు కోసం మరో నాలుగు లక్షల డాలర్లు చెల్లించాలని మెక్‌డొనాల్డ్స్‌ను ఆదేశించింది. ఇది భారత కరెన్సీలో రూ.6.5 కోట్లకు సమానం. ఈ కేసులో మెక్‌డొనాల్డ్స్ తరపు లాయర్ స్పందిస్తూ కాలిన గాయం మూడు వారాల్లో తగ్గిన తర్వాత నొప్పి కూడా పోయిందని బాధితురాలి కుటుంబీకులు చెప్పారని వాదించారు. ఆమెకు 1.56 లక్షల డాలర్లు సరిపోతాయన్నారు. ఆ పాప ఇప్పటికీ మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్లకు వెళ్లి చికెన్ నగెట్లను తింటోందని చెప్పారు. కానీ న్యాయస్థానం మాత్రం 8,00,000 డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. పాప తల్లి కోర్టు బయట మాట్లాడుతూ, ఈ తీర్పు కీలకమని తాము న్యాయస్థానం నుంచి ఏమీ ఆశించలేదని చెప్పారు.




## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

### రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో మార్కెట్లు ఊహించని నష్టాలను చవిచూశాయి. ప్రధానంగా ఐటి, మెటల్స్, ఎఫ్‌ఎంసిజి రంగాలు మార్కెట్లను కిందకు లాగాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 888 పాయింట్లు క్షీణించి 66,684.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 234.20 పాయింట్లు క్షీణించి 19,745 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ గరిష్ఠంగా 1000 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ సమయంలో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.2 లక్షల కోట్లు ఆవిరైంది. గత కొంతకాలంగా గరిష్టాలకు చేరుకున్న సూచి వారాంతంలో చతికిలపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 46 పాయింట్లు, నిఫ్టీమిడ్‌క్యాప్ సూచి 136 పాయింట్ల మేర నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి.



ప్రధానంగా మార్కెట్లో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లలో తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నెలకొనడం, రిలయన్స్ ఆదాయాలపై ఇన్వెస్టర్ల ఆందోళనలకు కారణమయ్యాయి. ఆదాయ అంచనాలు తగ్గించుకోవడం ఇన్వెస్టర్లను అమ్మకాల వైపు నడిపించింది. దీనికి తోడు అమెరికా కీలక సూచీలు ఆర్థిక మాంద్యం రావొచ్చని సూచించడం, అక్కడి మార్కెట్లు నష్టాల్లో ముగియడం భారత పెట్టుబడిదారులను ప్రభావితం చేస్తోంది.

## టెస్లాతో రూ.1.64 లక్షల కోట్లు మస్క్‌కు షాక్

**వాషింగ్టన్, జులై 21:** ట్విట్టర్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. టెస్లా షేర్లు భారీ పతనంతో మస్క్ ఒక్కరోజే ఏకంగా 20.3బిలియన్ డాలర్ల అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1.64 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. అయినప్పటికీ ఇంకా ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ధరలను మరింత తగ్గించాలని యోచిస్తున్నట్లు టెస్లా ప్రకటించింది. వడ్డీరేట్లు ఇలాగే కొనసాగితే విద్యుత్ వాహనాల ధరలను మరింత తగ్గించకతప్పదని మస్క్ వెల్లడించారు. దీంతో గురువారం నాటి అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేర్ల ధర భారీగా క్షీణించింది. షేరు ధర ఏకంగా 9.7శాతం కుంగింది. దీంతో ఒక్కరోజే ఎలాన్ మస్క్ సంపదలో 20.3 బిలియన్ డాలర్లు ఆవిర య్యాయి. ఈ యేడాది జూన్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌విఎంహెచ్ షేర్లు భారీగా పతనమవ్వడంతో ఆయన సంపద తరిగిపోయింది. దీంతో మస్క్ మళ్లీ బెర్నార్డ్‌ను దాటి ప్రపంచ కుబేరుడి జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పుడు టెస్లా షేర్ల నష్టంతో వీరిద్దరి సంపదల మధ్య వ్యత్యాసం తగ్గింది. అయినప్పటికీ మస్కే ఇంకా తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

## ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 21:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఈ ఐపిఓ బిఎస్ఇలో 59.80 శాతం ప్రీమియంతో రూ.39.95 వద్ద లిస్టింగ్ చేయ బడింది. అదే సమయంలో ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు రూ.40 వద్ద లిస్టింగ్ జరిగింది. బ్యాంకింగ్ కంపెనీ తన షేర్లను రూ.23 నుంచి రూ.25 ధరకు విక్రయించింది. అయితే లిస్టయిన తొలిరోజే మార్కెట్లలో ఐపిఓకు మంచి స్పందన లభిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఓ 12 జులై నుంచి 14 జులై 2023 వరకు తెరవబడింది. పెట్టుబడిదారులు దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి 3 రోజుల కాలంలో కొనుగోలు చేయడానికి లాట్ పరిమాణం 600 షేర్లుగా నిర్ణయించబడింది. అంటే ఐపిఓలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో కంపెనీ షేర్లు 133 సార్లు సభ్యత్వం పొందింది. ఐపిఓ జులై 14న 110.77 సార్లు సబ్‌స్క్రిప్షన్ చేయబడింది. రిటైల్ విభాగంలో 78.38 శాతం, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 135.71 రెట్లు నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 88.74 రెట్లు సబ్‌స్క్రిప్షన్ ఐపిఓ పొందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.